భారతి

మాసపత్రిక

★

సంపాదకుడు

శివలెంక శంభుప్రసాద్

ఫిబ్రవరి 1964

సంపుటము 4 .

విడిపత్రిక వెల ఒక రూపాయి

విషయానుక్రమణిక

ఫిబ్రవరి 1964

జడికారు

★

శ్రీ తుమ్మల సీతారామమూర్తి

వేసవికి డస్సి వసుమతి
చేసినతపమునకు సిద్ధి చేకూరె ననన్
డాసె వియదంచలమ్మున
వాసిత జీమూతశకల మాషాఢమునన్

అది జవరాలికంటికొన కద్దినకాటుక రేకకైవడిన్
ముదితలలాటభాగమున మూఁగినముంగురులట్లు, సుందరీ
పృథుజఘనాగ్రలంబి యగు పెన్జడవోలె మనోజ్ఞమూర్తియై
పొదలుకొనంగ సమ్మదముపొందిరి కాఁపులు తేఱిచూపులన్.

నలుగడ నయ్యెడ దళమై
యలమినచీఁకటియె వెన్నెలై తనరారెన్
పెళపెళ నుఱిమినయుఱుములె
కలకలనాదమ్ము లయ్యెఁ గర్షకతతికిన్.

కడఁగి జగద్భయంకరముగా వెలువడ్డ హాలాహలమ్ము నిం
పడరఁగ మ్రింగి విశ్వహితుఁడై నుతులందినచంద్రచూడున
ట్లిడుమలు సైఁచి లోకమున కింతప్రసాదము పెట్టు రైతుమ
న్గడ సఫలమ్ము కాఁగ జడికారు దిగెన్ దెలుఁగుంబొలమ్మనన్.

హాలికకన్యలు వర్షా
కాలప్రభురాక కలరి కమ్మనిగీతం
బాలాపించిన లయకున్
వీలుగఁ బింపిళ్లుగునిసెఁ బెంపుడునెమిళుల్

చిటిపొటిచిన్కులు పడెఁ బి
మ్మట జల్లులు సాగె నవల మాతంగకర
స్ఫుటపటుధారావళి ను
త్కటమై పెనువాన గురిసి కాల్వలు పఱచెన్

వాగులు పొంగె నదీనద
వేగం బవిరుద్ధ మయ్యె విశ్వశ్రేయో

రాగమున వేల్పు తనకృప
నీగతిఁ బరఁగించె ననిరి వృద్ధులు హాలికుల్

అంత నిగ్రక్కు వేసంగియదటు నొక్క
జల్లుతో డించ మహి కహింసామహత్త
నెఱుక చేసినస్ని కెవ్వ రీ డటంచు
మెచ్చెఁ గప్పలు వర్ష నామ్రేడితముగ.

బక్కచిక్కియున్న పసరమ్ములకుఁ గప్ప
విచ్చునట్లు బీళ్లు పచ్చగిల్లె
నొంటిపూఁటపడిన యొసపరిపెయ్య మై
మఱచి పొదుఁగు రేపు మాపుఁ జేపె.

కాఁపుబిడ్డలు మందలకాపు పట్టి
పుంజలో గ్రామదేవతాపూజ సల్పి
రంబకై పాయసము వండినట్టియవ్వ
తృప్తిపడ రాల్చి రల్లోనేరేడుపండ్లు.

తోఁక లెత్తి కోడెదూడలు బీటిలోఁ
జెంగనాలుకొట్టఁ జిఱుత లుబ్బి
"యాఁగుఁ డోసి కాఁడి కంటఁదీసెదము లే
రే" ప టంచు హెచ్చరించి రపుడు.

ఊపిరాడకపోయె నూరివడ్రంగికిఁ
బగలు రే నాఁగటిపనంతఁ దీర్చ
కఱ్ఱు చెక్కుడుపాఱ కాల్చుచో నెగసిన
పొగలోనఁ గమ్మరి బ్రుంగువడియె
'రే పేమి' టని రైతు కోపింప నెట్టిటో
వాటెనల్ గొడగరివాఁడు పెనఁచె
చేతితో నోటితో సెనగవిత్తులు దుల్చి
గాసిల్లెఁ జిన్నారికాఁపువెలఁది
పలుపు పగ్గాలు సంతనపఱుచుపనికిఁ
జిక్కి చిడిముడి పడ సాగె జీతగాఁడు
కర్షకునిపాట్లు వివరింపఁగాఁ బ నేమి
యతనితలఁమీఁద నుండెఁ గొండంతబరువు.

జడికారు

పసపుజగ్గులు కుంకుముపస లెసంగ
ఎదురువచ్చిన ముదియవ్వ కెరఁగి కరఁగి
చేలఁ జేనికి రైతు కోలేరుతోడ
నొత్తుకొను క్రొత్తసేద్యంపుటూపుతోడ.

మేఁడి నదిమి గిత్త త్రాడు చేకొని మహా
యోగివోలె దృష్టి నునిచి కాఁపు
కొండ్ర వేయ గోటికొనపాటివంక లే
దామె నతని బ్రతుకునందుఁ బోలె.

మెట్టపని పల్లపుంబని
నెట్టుకొనన్ సవ్యసాచినెఱి నతఁ డొప్పెన్
పట్టుదల యున్నవానికి
నెట్టన కార్యంబులెల్ల నెఱవేఱుఁగదా!

అలసి సొలసి యింటి కరుదెంచినంతన
కాఁపు మఱచిపోయెఁ గష్టమెల్ల
నింతినెనరుతోడ నిల్లా లొసంగిన
పాలపాపతొక్కుఁబలుకుతోడ.

ఆకుమడిలోనిగోంగూర నతివ యెంత
కమ్మగా వండి తీర్చెనో కలిపి కలిపి
యన్న మంతయు దానితో నారగించి
కొసకు గ్రుక్కెఁడు మజ్జిగ గ్రోలె రైతు.

సోమరికి తుష్టియుంగని
గోమరికై దాఱు వఱయుఁ గూరలు; కృషిపైఁ
ప్రేమము గల పాటుపడన్
గామము గలవాని కొక్కకారమ చాలున్.

ఆఁకటికంటెను రుచి గల
పాకము కన్పడునె మడఁక పట్టిన - చెమటన్.
ఊకిన - త్రేఁకన కోర్చిన -
దూఁకినవారలె యెఱుంగుదురు దానిచవిన్.

తిన్న మెతుకు గొంతుదిగెనో లేదో గట్టు,
గనుము సవరచేయఁ జనియెఁ గాఁపు

చిగురు తగులకుండ జగడాలు రాకుండఁ
జెక్కి నొక్కి చేనిచెలువు నింపె.

పాడినారుమడికి నీ రిడి
కుడియెడమల నొడిసి పిడుల గూఁడులుపాడిచేశా
నడుముబిగి దప్ప హాలికుఁ
డడుసున మోఁకాళ్ల నిల్చి యాకుజా దిగిచేశా.

సాగె నూడ్పులు బీదలసంబరమ్ము
కడలుకొనఁ బ్రాఁతగిలినకోకకు మెఱుంగు
దిద్ది తల దువ్వకొని కూటిముద్దతోడఁ
గదలెఁ గూలికిఁ బేదరాల్ కన్నెతోడ.

మల్లెపూ లుజ్జగిలె నన్న మాటె కాని
కొమ్మలకు నేఁడు కల్గినకోఱంత యేమి
మొగలివిరి విచ్చి ధమ్మిల్లమునకు వచ్చి
కమ్మకమ్మనితావులు గ్రుమ్మరింప.

ఉవిద యోర్తు పాడు నుయ్యాలపాటలో
నలఁత మఱచి నూడ్చు నెలఁత లెల్లఁ
దెల్లవాఱియున్న పల్లపుఁ జేనిమో
మదిర! పచ్చవాఱె నంతనంత.

చిట్లుచున్న కుసుమచేనిలోఁ గ్రమ్మిన
కలుపు దీయఁ దొడంగెఁ గర్షకుండు
పగటిబువ్వ దెచ్చుపడఁతియు మునుములో
వంగ నొక్కనాఁడు వరునిసరస.

పుబ్బయుబ్బ కుడికి బుసకొట్టునీటిలో
నడుగు నిలుపలేక జడిసె లేమ
గట్టుఁజేరి యెంతగాసి కోర్చెద! వని
మగఁని గుస్తరించె దిగులుతోడ

నిప్పసెగను సైఁచు నీకంటె నీ నీటి
వెట్ట నోర్చు నేను దిట్టనటవె
అగుడుఁగాక కష్ట మనుభూతమై కదా
కదియు సుఖ మటంచుఁ గాఁపు నవ్వె

సాహిత్య భవితవ్యం

✱

శ్రీ జి. వి. కృష్ణరావు

న సంసారస్య నిర్వాణాత్కించి దస్తివిశేషణం
న నిర్వాణస్య సంసారా త్కించిదస్తివిశేష
ణమ్॥
నిర్వాణస్యయా కోటిఃకోటిః సంసరణస్యచ
నతయోరంతరం కించి త్సుసూక్ష్మమపి
విద్యతే॥

—మూల మాధ్యమక కారికలు.

'సుకవితా యద్యస్తి రాజ్యేనకిమ్' అని భర్తృహరి కాబోలు అన్నాడు. ఈ వాక్యం కొన్ని సంవత్సరాల క్రిందట విడ్డూరంగా కనిపించింది. ''ప్రజాస్వామిక రాజ్యాలలో వ్యక్తులకు రాజ్యాలు లభించవు. కాని మంత్రిపదవులు, శాసనసభా సభ్యత్వాలు, రాయబారుల పదవులు, ఇంకా ఇతర పదవులు కోరుకోవచ్చును; లభించనూ వచ్చును. కాని, అవి అక్కరలేదు. కవిత్వం ఒకటి ఉంటే చాలు ననుకోవడ మేమిటి? ఇది ఆలోచించి అంటున్న మాటేనా?'' అని నాడు అనిపించింది. ఏ కొలదిమంది మాత్రమో తక్క తక్కిన సమాజమంతా నేడు ఇలాగే భావిస్తున్నది.

ఇంతకూ కవిత్వానికిగాని, మరితర లలితకళలకుగాని ఇంత ఉత్తమ స్థానం ఇవ్వవచ్చునా? ఇవ్వవచ్చునంటే ఎందుకు ఇవ్వాలి? 'నాలుంజాలు గవిత్వముల్ నుడువుచో సత్యంబు సాధింతురా?' అని మరొక కవి ప్రశ్నిస్తున్నాడు. ఈ వాక్యం భర్తృహరి తాత్పర్యాన్ని అనుగమిస్తున్నదా, ఖండిస్తున్నదా?

కవిత్వమంటే ఏమో చెప్పుకొనక యీ ప్రశ్నకు పసియైన సమాధానం పొందలేము. మరి కవితా నిర్వచనానికి ప్రయత్నించటమంటే మహా కూపంలో పడటమే. అత్యంత ప్రాచీనకాలం నుంచి నేటివరకూ ఎందరో మనీషులు కవిత్వాన్ని ఎన్నోవిధాల నిర్వచిస్తూ వచ్చారు. అవిసంవాదకమై అందరికీ ఆమోదనీయమైన నిర్వచనం కనిపించటంలేదు.. ఒకవేళ అలాంటిది ఉన్నదేమో తెలియదు. కాని, కవిత్వం విన్నప్పుడు గుర్తించవచ్చు ననుకొంటాను.

'ఇంతకూ కవిత్వాన్ని గుర్తించే పద్ధతి ఏమిటి? అంతరాత్మ ఏమైనా చెబుతుందా? ఏమని చెబుతుంది? ఆ రహస్యం కొంచెం మాకుగూడ చెప్పండి' అని అనవచ్చును. ఎవరు ఎలా వెక్కిరించినా ఏది కవిత్వమో, ఏది కాదో చెప్పవలసింది హృదయమే. అయితే ఎవరి హృదయం చెప్పాలి? నా హృదయమా, మీ హృదయమా, సమాజ హృదయమా?

నా హృదయం మీకుగాని, మీ హృదయం నాకుగాని, సమాజ హృదయం మనకుగాని చెప్పలేదు. ఎవరి హృదయం వారికే చెబుతుంది. తన హృదయం తనకు ప్రమాణంకాని అన్య హృదయం కాదు. ప్రత్యయనేయ బుద్ధులు పొందేది శాస్త్రార్థమైతే కావచ్చునుగాని, కావ్యానుభూతి మాత్రం కాదు.

మరి కవిత్వ విషయంలో హృదయం ఏమి చెబుతుంది? శబ్దపూర్వమైన రచన విన్నప్పుడుగాని, చదివినప్పుడు గాని సమాధ్యవస్థ ఏర్పడాలి. ఆ సమాధ్యవస్థ కల్పించిన రచన కవిత్వమౌతుంది. కల్పించనిదో, కవిత్వం కాదు. ఇప్పుడు సమాధ్యవస్థ అంటే ఏమో వివరిస్తేనే కాని సుస్పష్టం బోధపడదు.

గ్రహణము, గ్రాహ్యము, గ్రహీత అన్న భేదాలు పోయి గ్రహణం మాత్రం మిగిలివున్న స్థితిని సమాధి అంటారు. ఇలా అనగానే ఏదో మాటల గారడీ ప్రారంభమైనట్లు కనిపిస్తుంది. దృష్టాంతం చెప్పుకొంటే ఈ చిక్కు తొలగుతుంది.

'ఒకసారి ద్రోణుడు తన శిష్యుల అస్త్రవిద్యా తెల్సుకొనగోరి పిట్టబొమ్మను చెట్టుకొమ్మకు గట్టి ధర్మరాజాదులను పిలిచి—''మీరు ఆ పిట్టపై గురి పెట్టుకుని సిద్ధంగా ఉండండి. నేను చెప్పినప్పుడు కొట్టండి' అని హెచ్చరించాడట. అంత అందరూ వింద్లెక్కుపెట్టుకొని సిద్ధంగా ఉన్నారట. అప్పుడు ద్రోణుడు ధర్మరాజును సంబోధించి 'పిట్ట తల కనబడుతున్నదా?' అని ప్రశ్నించాడుట. 'ఆఁ కనిపిస్తున్నదండి',-'మరి నేనో?' - 'ఆఁ'- 'మరి నీ తమ్ములు?'- 'ఆఁ—'

వెంటనే ఆహార్యుడు లక్ష్మణుడు సంబోధించి—'పిట్ట తల కని బడుతున్నదా ?' అని అడిగాడుట. అతడు లక్ష్యనిష్ఠుడట. మరి నేనో ? అని ప్రశ్నించగా దేనిని లక్ష్యము చెప్పెను. ఒక్కొక్కరికి అప్పుడు కల్పించిన దానిని సమాధ్యవస్థ అంటారు.

ఇలాంటి సమాధ్యవస్థను కల్పిస్తున్నదాని కవిత్వమని చెప్పుకోవచ్చును. అంతే పాఠకుడు బాహ్య ప్రపంచం మరచి పోయి తనలో నిమగ్నుడు కావాలి. ఇలా అప్పుడు ఒక ప్రశ్న ఉదయించవచ్చును. లెక్కలు చేసుకొనే వ్యాపారి, శాస్త్రజ్ఞ నిశ్చయం గాఢంగా ఉండేటువంటి శాస్త్రకారుడు, మరి నిమగ్నుడైన శ్రామికుడు బాహ్య ప్రపంచాన్ని మరచిపోతున్నారు. వారికి కల్పిస్తున్నది కూడ కవిత్వ మవునా ?

కావు—ఇవి బాహ్య ప్రపంచాన్ని మాత్రమే మరపిస్తున్నవి కాని, సమస్త ఉపయుక్తుడు, నేను ఉన్నాను, చేస్తున్నాను అన్న వాటిని మరపించలేవు. గ్రహణ గ్రాహ్య గ్రహీతృభేదం ఉంటున్నది.

కొన్ని సందర్భాలలో నేను అన్న జ్ఞానం లోపించవచ్చును. తన్ను తాను మరచిపోయి ఒక విషయాన్ని గూర్చి ఆలోచించవచ్చును. అప్పుడు గూడ గ్రాహకము గ్రాహ్యము అన్నవి రెండూ ఉంటున్నవి. కవిత్వమని చెప్పబడే రచన చదువుతున్నప్పుడు పాఠకుడు తన్ను తాను మరచిపోతాడు. ఆ స్థితిలో ఏ సంగతి స్ఫురించదు. ఆలోచించడానికి స్థాన ప్రశ్నాపాలు గమనంలో ఉండవా ? కావ్య పానంలో గూడ అంతే. కావ్యార్థం మాత్రమే పాఠకుని మనో ముకురంలో భాసిస్తుంది.

అలా భాసిస్తున్నప్పుడు వాల్మీకి వ్యాసాదులు పాటించబడుతున్నారని కాని, ఉల్లంఘించబడుతున్నారని గాని, కాళిదాసాదులు అనుకరింపబడుతున్నారని కాని తోచదు. గుణ దోషాలు గూడ ప్రత్యేకంగా కనిపించవు. అనుకూలమైన ఒక పుస్తకం చదువుతున్నప్పుడు అల్పమైన అక్షర స్ఖాలిత్యాన్ని గమనించము. అది జి. పి. బాడీలో అచ్చయిందో, ఇం. వి. బాడీలో అచ్చయిందో, పాయింట్ టైపులో అచ్చయిందో అన్న విషయం స్ఫురించదు. ఇలాంటివే కావ్యానుభవ అనుభవంలోనైన గుణదోషాలు.

ఆ భాసించే అర్థము ఏమిటి ? అది ప్రత్యక్షాది ప్రమాణాలచేత పొందిన జ్ఞానం కాదు. శుక్తిలో రజితం వంటి భ్రాంతి కాదు. ఒక్కొక్కప్పుడు ఇదా అదా అన్న సంశయం కలుగుతుంది. సాహిత్యానుభూతి అలాంటి సంశయ ప్రతీతి కాదు. స్వప్నంలో గజ తురగాదులను చూస్తాము. కావ్యంలో భాసించబడుతున్న అర్థం అలాంటిది కాదు. కనుకనే ప్రాచీనులు కావ్యమందు ఆస్వాదించబడే అర్థం లౌకిక పదార్థ వ్యతిరిక్తమని, అది అపూర్వ ప్రతిబింబ అలేఖ్య సౌసదృశ్య ఆరోప అధ్యవసాయ ఉత్ప్రేక్షా స్వప్నమాయా ఇంద్రజాలాది విలక్షణమని పాఠకునకు కలుగుతున్న అనుభవం సమ్యక్ జ్ఞాన భ్రాంతి సంశయ అనవధారణ అనధ్యవసాయ విజ్ఞానభిన్న వైలక్షణ్యాస్వాదన రూపసంవేదనమని అన్నారు.

ఇలాంటి అనుభవమే కాక రామాయణం, భారతం, షేక్స్పియర్ నాటకాల వంటి రచనలు మరికొంత విశేషానుభవం కలిగిస్తున్నవి. వానిని పూర్తిగా చదివేటప్పటికి పాఠకుడు ఉభయ ప్రాంతమందు తన్మయీభావ స్థానీయావస్థ పొందటమే కాక విషయరహితమైన స్థితి పొందుతున్నాడు. ఆ స్థితి ఆర్య నాగార్జునుడు పేర్కొన్నట్లు చతుష్కోటి సదసదుభయానుభయాంతాలు, వినిర్ముక్తం, అందు ఏ దృష్టి ఉండదు. అదే నిర్వాణం. అట్టి స్థితి కేవలం కరుణం వల్లనో శాంతం వల్లనో మాత్రమే ప్రాప్యమేమో అనిపిస్తున్నది. కనుకనే కరుణం ఒక్కటే 'రసమని భవభూతి, శాంతమే మహా రసమని అభినవగుప్తుడు పేర్కొన్నారు. వీరిరువురకంటె అత్యంత ప్రాచీనుడైన నాగార్జునుడు కావ్యతత్త్వాన్ని ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ప్రస్తావించకపోయినా సర్వోపశమాన్ని ఉపదేశించటంవల్ల అతని మతంలో శాంతమే రసరాట్టని చెప్పుకోవచ్చును. కావ్యంవల్ల పొందబడుతున్న ఈ స్థితి సుషుప్తి, అపస్మారం, మదిరాపాన వైవశ్యం, మూర్ఛ వంటి వాటి కంటె ఎలా విలక్షణమని అనిపించవచ్చును. సుషుప్త్యాద్యవస్థలలో పంచేంద్రియ వ్యాపారం ప్రవర్తిల్లదు. కావ్యాస్వాదన కాలంలో జ్ఞానేంద్రియాలు జాగరూకమై ఉంటవి. చక్షురక్షర సంయోగాదులు సాగుతుంటవి. అనౌచిత్యం అసంభావ్యత పొడకట్టగానే మనసు ఎదురుతిరిగి బాహ్య జగత్తులో వచ్చి పడుతుంది. కనుక కావ్యానుభూతికి సుషుప్త్యాదులకూ పోలికలేదు.

ఇంతకూ ఇలాంటి కావ్యానుభవం దేనికి ? కూడు పెడుతుందా ? గుడ్డ ఇస్తుందా ? జాతిని వీర్యవంతం చేస్తుందా?

కావ్యానుభవం అలౌకికం. ఇలాంటి అనుభవం శాస్త్రాల వల్ల గాని, ఇన్ని ఉపనిషదుల వంటి [illegible] గ్రంథాల వల్ల గాని, కలుగదు. ఈ అనుభవం అమృతం. శాస్త్రాలు అనంతమని (infinity) చెబుతున్నవి. [illegible] ఆ అనంత స్థితి స్వరూపం ఇది అని [illegible]. కావ్యం [illegible] మనల్ని మానుష్య ప్రపంచం నుంచి అమానుష ప్రపంచానికీ, ఆ అమానుష ప్రపంచంనుంచి అనంతానికీ చేరవేస్తుంది. ఇలా చేరవేయబడుతున్నప్పుడు పాఠకుడు పొందే ఆనందం ఇదమిత్థ

సాహిత్య భవితవ్యం

ప్రాప్తివల్ల కలుగును. విమానంలో ఎక్కి తిరిగితే రాదు. చంద్రమండలంలో మొదటిసారిగా అడుగు మోపినా పొంద లేడు. సహృదయుడు పొందే ఆ ఆనందం అనుభవైకవేద్యం.

భోజ్య పదార్థాలకు ఉప్పు రుచి కల్పిస్తున్నట్లే మానవ జీవితానికి లలితకళలే అర్థం, విలువ కల్పిస్తున్నవి. కవియొక్క వ్యక్తియందు సాధారణంగా మనకు జిజ్ఞాస కలుగుతుంది. ఆ కవియొక్క వ్యక్తి సాధించిన ధర్మవ్యాప్తికి లోకఖ్యాతి సంప్రాప్తించింది. వ్యక్తిత్వం లేకపోతే అది సాధ్యమయేదా ? అలాగే దొంగలను, దొంగతనాన్ని కూడా క్షమించలేము. దాస్తొవోస్కీ ఆనెస్ట్ థీఫ్ అన్న కథ వ్రాసి ఆ వ్యక్తిపోయినందుకు మా చేత అశ్రు తర్పణం విడిపించాడు. లేడీ మాక్బెత్ అన్న కథలో మరొక రష్యన్ రచయిత దారుణబంధకిస్తై మన కరుణాదృష్టి కురిపించాడు. మన దేశంలోని సాహిత్య ప్రజానీకాని కున్న విలువలన్నీ భారత రామాయణాలవల్ల కలిగినవే. శాస్త్రం వస్తువుల ప్రయోజనం నిర్ణయిస్తే, కావ్యాది లలితకళలు వాటికి విలువలను కల్పించి వ్యాప్తి కలిగిస్తున్నవి.

కావ్యం పాఠకులకు లక్ష్యమైన జ్ఞానం కలిగిస్తున్నది. కనుక, అది అతని సంకుచిత దృష్టిని విశాలం చేసి మనో వైశద్యం కల్పించాలి, సకలత్వం దర్శింపజేసి పరిపక్వం దాక సానుభూతితో గ్రహించగలమన్నారు. ఈ మూల సిద్ధాంతాలకు విరుద్ధాలైనప్పుడు ప్రియురాలి ఉపదేశాలైనా పాఠకుడు ప్రియురాలి వచనంతో ఒప్పుకొని పోవచ్చును. కాని కావ్యమందట్లుగాదు కావ్యాత్మనే వ్యాకరించాలె పోతుంది. నాగార్జునుని పరిభాషలో చెప్పాలంటే ఏకే సంసారానికి మూలం భూతలమైన దృష్టి సమూలంగా నిరోధించబడినా ఛిద్రం ఉన్నది ఉంది. ఈ ప్రమాదం గురించి ప్లేటో ఈ దృష్టితోనే గూఢంగా వ్రాయబడి కవులందరినీ రాజ్యం నుండి బహిష్కరించమన్నాడు. కాని అదృష్టవశాత్తూ అతనికి ఆ అధికారం సంక్రమించలేదు. నియంతృత్వ రాజ్యాధినేతలు లలిత కళలందున్న యీ శక్తిని గుర్తించి వాటిని అణగద్రొక్కుతున్నారు. దీనివల్ల లలితకళా ఖండాలు లోపించి వాటి ఆభాసాలు మాత్రమే ఆయా ప్రజలకు లభిస్తున్నవి.

పురుషార్థాల పర్యంతఫలం ఆనందమే కదా. ఆ ఆనందాన్ని సాహిత్యం అప్పటికప్పుడే సహృదయునకు అందిస్తున్నదని అభియుక్తుని అభిభాషణం. అలా కాదు, కావ్యం ఉపదేశమే ఇవ్వాలనటమంటే అమృతం అక్కరలేదు. మకరందమే కావాలని కోరటమే కదా !

ఈ సందర్భంలో మమ్మటుడు జ్ఞప్తికి రాకమానడు.

"కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యః పరనిర్వృతయే కాంతా సమ్మితతయోపదేశయుజే."

అని ఆయన అన్నాడు. కీర్తి, అర్థసిద్ధి, వ్యవహార జ్ఞానము, అమంగళ పరిహారము కవిత్వ ప్రయోజనాలని అందరి అభిమానం కొలదీ ఆయన చెప్పుకొన్నాడు. కాని వాస్తవానికి ఇవి నైకాంతికాలు. కవులకు మార్గాలు చూపిన మహాకవులు నామరూపాలు లేకుండ గడించినట్లు చరిత్రనుబట్టి ఊహించవలసి వస్తున్నది. హోమరు భిక్షాటనం చేసి జీవించినట్లు ప్లేటో చెబుతున్నాడు. వ్యవహారజ్ఞానం, శివేతరక్షతి శాస్త్రాలవల్లనూ సిద్ధిస్తవి. కనుక ఆయన చెప్పిన ప్రయోజనాలలో అసందిగ్ధమైనది సద్యఃపర నిర్వృతి ఒక్కటే.

మరొక విశేషం—ఏ శాస్త్రానికైనా ఏ విద్యకైనా మూలం భావన. ఈ భావనను పరిపుష్టి చేసేవి స్వప్నాలు, కవిత్వాది లలిత కళలు మాత్రమే. ఇంతేకాదు కవిత్వాది లలితకళల వల్ల అలౌకిక అనంవృత్త్యనుభవం, జీవితానికి అర్థం, దృష్టి వైపుల్యం, సహానుభవం, సద్యఃపరనిర్వృతి, భావుకత లభిస్తవి.

ఇంతవరకూ సిద్ధాంతాన్ని బట్టి నిష్పన్నమైన కావ్య స్వరూపం చెప్పుకొన్నాము. కాని సిద్ధాంతానికీ, ఆచరణకూ తేడా ఎప్పుడూ ఉంటుంది. త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం 180 డిగ్రీలు ఉండాలి. కాని, కొలిచి చూచినప్పుడు కొంత వ్యత్యాసం కనిపించటం విద్యార్థుల అనుభవ సిద్ధమే. అలాగే కవిత్వ విషయంలో గూడ.

మనస్సు లక్క వంటిది. లక్కకు ఘనత్వము, శైథిల్యం, ద్రవము అని మూడు అవస్థ లున్నవి. ఘనావస్థలో లక్క ఏ ముద్రనూ స్వీకరించదు. శైథిల్యావస్థలో వేసిన ముద్రను స్వీకరిస్తుంది. కాని, గట్టి బిరుసై కరిగితే ఆ ముద్ర నిలువదు. ద్రవావస్థలో మరొక ద్రవ్య కణం లయంలో పడి ఘనీభవించినప్పుడు ఆ కణం దానిలోనే రాలక అందే నిలిచిపోతుంది.

మనస్సుకు గూడ ఈ అవస్థలు చెప్పుకోవచ్చును. కొన్ని రచనలను కబుర్లు విన్నట్లు వింటాము. శబ్దాలంకార ప్రధానమైన పద్య కవిత్వం, ఆమూలాగ్రం చదివించటం ఒక్కటే విశేషంగా గల కథలు, నవలలు, నాటకాలు, ఈ కోవలో చేరుతవి. కొన్ని రచనలు చదువుతున్నప్పుడు మనశ్శైథిల్యం కలుగుతుంది. ఈ స్థితిలో బాహ్య ప్రపంచం మరచిపోతాము, కాని తన్మయీభావం కలుగదు. అహంతకు చ్యుతి ఉండదు. వర్ణక కవిత తెలుగు ప్రబంధాలు (తన్మయీభావం కలిగించే ఘట్టాలు వినా), షా నాటకాలు, సాంఘిక వ్యక్తిత్వాలను మరపింపక చదివించే కథలు, నవలు, నాటకాలు, ఈ కోవకు చెందుతవి.

ఈ మాట కొందరికి కోపకారణం కావచ్చును. కాని ఎవరి అనుభవాన్ని వారు పరిశీలించుకొని పఠన సమయంలో అహంత లయించినదో లేదో గుర్తుకు తెచ్చుకోవాలి. తన్మయులై వర్ణనీయార్థంలో కరగిపోయా మనుకొంటే ఈ స్పైని చెప్పినది అయదార్థమే.

ఇంక మూడవజాతి రచనలు సమాధ్యవస్థను కల్పించి అహంతను లయింపజేసి తమ తమ పాత్రలలోనో, సన్నివేశాలలోనో, వర్ణనీయార్థాలలోనో దాదాపు మిళితం చేసివేస్తవి. ఈ స్థితిలో మనస్సు పూర్తిగా కరగిపోయిన లక్కవలె రచనా ప్రతిపాద్యాలైన అర్థా లన్నిటినీ తనలో లీనం చేసుకొంటుంది. ఇలా లీనమైపోయిన అర్థాలు అమరణం మనసులో నిలిచి పోతవి. ఉత్తర కాలంలో తిరిగి ద్రవత్వం పొందినప్పుడు గూడ వెనుకటివాటిని కోల్పోక క్రొత్తవాటిని గ్రహిస్తుంది. ప్రాత వాటితో క్రొత్తవాటిని చేర్చుకొని పరిపుష్టి పొందుతుంది. ఈ స్థితిని కల్పించే రచనలకు లక్ష్యాలుగా కాళిదాసుని కావ్యాలు, సంస్కృత నాటకాలు, టాల్‌స్టాయి, డాస్టవోస్కి, చెకోవ్, టాగూరుల ఉత్తమ కథలు, వేలూరి శివరామశాస్త్రిగారి డిప్రెషన్ చెంబు, ఇబ్సన్, యు. జి. ఒనీల్, సింజ్, ఒకేసీల రూపకాలు పేర్కొనవచ్చును.

ఇక నాలవజాతి రచనలు సబీజ సమాజ వ్యవస్థ కల్పించి క్రమక్రమంగా నిర్బీజ సమాధ్యవస్థకు కొనిపోతవి. ఈ రచనలు పాఠకునకు తన్మయీభావం కలిగించి కట్టకడపట విషయ రహితమైన సమాధ్యవస్థ కల్పిస్తవి. సంస్కృతంలో భారత భాగవత రామాయణాలు, తెలుగులో భారతం, ఇంగ్లీషులో షేక్స్పియర్ విషాదాంత నాటకాలు, ముఖ్యంగా హేంలెట్,— కాఫ్కా వ్రాసిన ట్రయల్, కాజిల్ అన్న రచనలు ఈ కోవకు చెందుతవి. ఈ జాతి రచనలు ఉత్తమోత్తమాలు.

మొత్తంమీద సాహిత్యంగా పరిగణింపదలచిన రచనలను నాలుగు తరగతులుగా విభజించవచ్చును. మనఃకాఠిన్యం సడల్చక ఆసక్తిని మాత్రం కలిగించే రచనలు సామాన్యాలు. మనఃశ్శైథిల్యం మాత్రమే కల్పించేవి మధ్యమాలు. చిత్తద్రుతి కలిగించి తన్మయీభావ మాపాదించేవి ఉత్తమాలు. నిర్బీజ సమాధ్యవస్థ కల్పించేవి ఉత్తమోత్తమాలు.

ఈ విభాగం సామాజికుల హృదయస్పందనంపై ఆధారపడుతున్నది. మరి యీ హృదయాలు మనస్సులు ఒకే స్థాయిలో ఉండవు. కొందరి మనస్సులు సుశ్లథాలు, సుద్రవాలు, మరికొందరివి యీషచ్ఛ్లథాలు, యీషద్ద్రవాలు, వేరొక కొందరివి దుశ్శ్లథాలు, దుర్ద్రవాలు. దీనికి తోడు ఆగంతుకాలైన ఆధివ్యాధులు, కళత్రదృష్టులు, విప్లవాలు స్వాభావిక మానసిక స్వాస్థ్యమును చెరిచి కావ్యార్థాలను యథాతథం గ్రహించనీయవు. ఈ చిక్కులన్నీ పరిహరించటంకోసమే 'యేషాం కావ్యానుశీలనాభ్యాస వశాద్విశదీభూతే మనోముకురే వర్ణనీయ తన్మయీభావ యోగ్యతాతే సహృదయ సంవాద భాజః సహృదయాః' అని అభినవగుప్తుడు నిర్వచించాడు. ఈ నిరుక్తిలోని కావ్య శబ్దాన్ని కొందరు సంస్కృత కావ్యానికి పరిమితం చేయాలంటారు. వీరు—"గుణాః ప్రమాణం నదిశాం విభాగః" అన్న సూక్తిని విస్మరించి సంవృతిని వరిస్తున్నారు. కనుక అభినవగుప్తుని నిర్వచనం యథాతథం గ్రాహ్యం.

ఈ సందర్భంలో మరొక అంశం సంస్మరణీయం. మానవుని మనస్సు కొంతవరకు అతని వయస్సుమీద ఆధారపడుతున్నది. బాల్యంలో వీరాద్భుతాలు రుచించినంతగా శృంగారాదులు రుచించవు. యౌవనంలో శృంగారాదులు మరులు కొలిపినంతగా అద్భుతాదులు మరులుకొలుపవు. కౌమారంలో కరుణాదులు నచ్చినంతగా ఇతరాలు నచ్చవు. వార్ధక్యంలో శాంతాదులు హత్తినట్లు శృంగారాదులు హత్తవు.

ఇంతవరకు పేర్కొన్న అంశాలను గమనించినప్పుడు రచనలోని ఉత్తమోత్తమాది భేదాలను అసందిగ్ధంగా సర్వజన సమాదరణీయంగా నిర్ణయించటం దుష్కరమని బోధపడక మానదు. వ్యవస్థాభిలాషియైన సహృదయుడు రచనలలోని తారతమ్యాలను నిర్ణయించుకొనేటప్పుడు తన వయస్సును, అభిమతాలను స్మరించి, వాటికి విపరీతాలై ఇంతకు పూర్వం పేర్కొన్న అవస్థలలో కలుగుతున్న వాటినిబట్టి ఆయా కోవలకు చెందిన కృతులుగా పరిగణించవలసి ఉంటుంది. వయస్సు ముప్పగువానికి అనుగుణాలైన రచనల విషయంలో పాఠకుడు తన నిర్ణయాన్ని ప్రామాణికంగా భావించుకోకపోవటం మేలు. దీనివలన ప్రమాదానికి తావుండదు.

విశిష్ట అనుభవ నిష్పాదకమైన సాహిత్య ప్రపంచానికీ, లౌకిక ప్రపంచానికీ సంబంధం ఏమిటి? లౌకిక ప్రపంచవాసియైన కవి అలౌకిక అనుభవ ప్రతిపాదకమైన సాహిత్య సంసారానికి ఎలా ప్రజాపతి అవుతున్నాడు?

సాహిత్యం శబ్దరూపి. శబ్దాలు, అర్థాలు లౌకికాలు. వీటి గుణదోషాలు లౌకికాలు. రసదోషాలు కూడ లౌకికాలే. కనుక సాహిత్యం గూడ లౌకికం కావాలి. ఇలా అన్నప్పుడు కొన్ని సందేహాలు కలుగక మానవు. కవిత్వంలో రెక్కల గుర్రాలు, చల్లని నిప్పులు, పగటి వెన్నెలలు మున్నగువి ఉంటవి. లోకంలో కనిపించే కార్యకారణ భావం కావ్యలోకంలో కనిపించదు. లోకంలోని వస్తువులు సుఖమో, దుఃఖమో కలిగిస్తుంటే

కావ్యంలోని అర్థాలు ఆనందం మాత్రమే కలిగిస్తున్నవి. కనుక సాహిత్యం లౌకిక మెలా అవుతుంది ?

స్వప్నంలో ఈ విశేషాలు కనిపిస్తున్నవి. అయితే ఎల్ల స్వప్నాలు ఆనందప్రదాలు కావు కాని కదాచిత్కంగానైనా ఆనంద ప్రద స్వప్నాలు కలుగకపోవటంలేదు. ఇలాంటి స్వప్నం కూడ అలౌకికం కావాలి. కాని స్వప్నం కూడ లౌకికమే. సాపేక్షాలు లేదా హేతుప్రత్యయ సంజాతాలన్నీ లౌకికాలే. జాగ్రదవస్థ లేక నిద్ర, నిద్ర లేక స్వప్నం ఉండవు. వాస్తవానికి జాగ్రదవస్థలో ప్రవేశించిన అర్థాలే సంరూపాన [1]ప్రాజ్ఞసంస్కారంలో (Unconscious) నిలిచిఉండి నిద్రితుని తీరని కోరికలచే ప్రేరితాలై తైజసుని (Preconscious) శాసనాన్నిబట్టి వ్యత్యయంపొంది స్వప్నంలో గోచరిస్తున్నవి. అంతేకాని, ఆ భావం నుంచి ఉత్పన్నం కావటంలేదు. కనుకనే యోగదర్శనం స్వప్నాన్ని భావిత స్మర్తవ్యంగా పరిగణిస్తున్నది.

కనుక స్వప్నంవలెనే కావ్యమూ లౌకికమే. లౌకికమైన కావ్యం అలౌకికమైన అనుభూతిని ఎలా కలిగిస్తున్నది. ఈ ప్రశ్న కార్య కారణ భావం వలెనే అత్యంత క్లిష్టం, వివాదాస్పదం, బీజంవలని అంకురసిద్ధి అనుభవ ప్రసిద్ధం. అలాగే కావ్యపఠనం వలని అలౌకికానుభవం కూడ.

అయితే కావ్యావిర్భావానికీ, స్వప్నోద్భవానికీ కొంత సాదృశ్యం కనిపిస్తున్నది. అదూరవర్తి అయిన (స్వప్నానికి క్రిందటి పగటివేళగాని మూడు నాలుగు రోజులలోపల గాని జరిగిన) జాగ్రదవస్థాంతర సన్నివేశం అవలంబనంగా గొని స్వాపి అవాప్తకామం ప్రాజ్ఞ నిహిత సంస్కారాలలో తనకు అనుకూలమైన వాటిని మేలుకొలిపి వైశ్వానరునకు (Conscious) అవిరుద్ధమైన చతుర్విధాభినయం పట్టించి, తైజసుని సమక్షంలో నాటక మాడిస్తుంది. ఈ నాటకానికి తీరని కోరిక కవీ, సూత్రధారుడూ అవుతున్నాడు. కోరికకు ఇష్టమైన సంస్కారాలు నటులు. ప్రాజ్ఞతైజసులు సామాజికులు. ఈ నాటక ప్రయోగంతో సంతృప్తి పొందుతున్నది ప్రాజ్ఞతైజసులు మాత్రమే. మాండూక్యం ప్రాజ్ఞునకు దీనితో సంబంధం లేదని చెబుతున్నది. ఫ్రాయిడ్ ఉన్నదంటాడు. ప్రాజ్ఞునకు సంబంధం ఉన్నదా లేదా అన్న విషయం మనకు ముఖ్యం కాదు. వైశ్వానరునకు మాత్రం ఇందు కర్తృత్వం కాని, భోక్తృత్వం కాని లేదు. ఇది అటు మాండూక్యానికీ ఇటు ఫ్రాయిడ్‌కు సమ్మతమే. ఈ హేతువు వలన మందవేదనాత్మైన స్వప్నాలు వైశ్వానరుని ధారణలో నిలువవు. తీవ్ర వేదనాత్మైన స్వప్నాలు వైశ్వానరునకు గుర్తుంటవి. స్వప్నాలు తీవ్రతర వేదనా త్మైనప్పుడు అతడు మేల్కొంటున్నాడు. వైశ్వానరునకు గుర్తున్న స్వప్నాలు అర్థరహితంగా విచిత్రంగా కనిపిస్తవి. సంగ్రహంగా చెప్పాలంటే స్వప్నాలు ప్రాయికంగా తీవ్రతమ వేదనాలు కావు. పైగా జాగ్రదవస్థా బాధితాలు అవుతున్నవి. వాటిలో సాధారణీకృతి ఉండదు. స్వాపికోరుకొన్నప్పుడు కోరుకొన్న తీరున కోరుకొన్న స్వప్నాలు పొందలేడు. అంటే స్వప్నాలు స్వాపి ఇచ్ఛానువర్తులు కావు. వాటిని అతడు శాసించలేడు. అతడు వలదనుకొన్నా స్వప్నాలు రావచ్చు.

ఇక కావ్యావిర్భావం—జీవితంలో విన్న విశేషంకాని, కన్న విశేషంగాని రచయితను ఆకర్షిస్తుంది. ఒక్కొక్కప్పుడు అది అతనిని కలవరపెట్టవచ్చును. అలాంటి విశేషాన్ని రచయిత విమర్శక మననం చేస్తాడు. ఆ మననంతో ఒక విధమైన దృష్టి భావ తీవ్రత రచయితలో బయలుదేరుతుంది. దృష్టి ప్రబలమై విస్పష్టమైన కొలది ప్రాజ్ఞ భూమిలో భావనలు మొలకెత్తుతవి. ఇలా బయలుదేరుతున్న భావనాంకురాలను వైశ్వానరగత చిత్యానౌచిత్యజ్ఞానం, గుణదోష వివేచనాశక్తి పరిశీలిస్తూ అనర్థాలను సమయించి తక్కినవానికి బలం సమకూరుస్తుంది. దీనిలో భావ తీవ్రత అధిక మవుతుంది. అంటే తాపశక్తి పెరుగుతుంది. తపనం అతిశయించిన కొలది జంతుసదృశమైన మనస్సు క్రమంగా కాఠిన్యం కోల్పోయి శిథిలమై ద్రవించిపోతుంది. ఈ క్రమంలోనే అహంత శిథిలమై ద్రవించగా వర్ణనీయార్థం విస్పష్టతరమైన వికృతి పొందుతుంది. అంటే మథనపయోధి నుంచి లోకోత్తర వస్తువు ఉద్భవించి దేవదానవులను అద్భుతానందాలలో ముంచినట్లు మథిత ప్రాజ్ఞ సముద్భూత వర్ణనీయార్థాలు లోకోత్తరాలై భాసిస్తూ ప్రాజ్ఞతైజస వైశ్వానరులను ఆనంద పరవశులను చేస్తవి. సంగీత లయతాళ నృత్త వశగతుడైన నటుడు వహౌళిస్థకుంభ పరిరక్షణలో, ప్రేలుమాలనట్లు రచయిత ఆ స్థితిలో రచనాప్రక్రియను మానడు. తనకు కలుగుతున్న అనుభవాన్ని అతడు వ్రాస్తాడు. అయితే రచయిత ఎప్పుడు వ్రాస్తాడు ? అనుభవం కలిగిన తరువాత దానిని గ్రంథస్థం చేస్తాడా ? లేక అనుభవిస్తూ గ్రంథస్థం చేస్తాడా ? కాక రచనకు ఉపక్రమించిన తరువాత ఆ అనుభవమే రచనను నడుపుకొని పోతుందా ?

---

1. జాగరితస్థానో బహిఃప్రజ్ఞః....స్థూల భుగ్వైశ్వానరః. స్వప్నస్థానోఽన్తః ప్రజ్ఞః ప్రవివిక్త భుక్తైజసః—యత్ర సుప్తో నకంచన కామం కామయతే నకంచన స్వప్నం పశ్యతి తత్ సుషుప్తం సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞాన ఘన ఏవానందమయో హ్యానంద భుక్చేతోముఖః ప్రాజ్ఞః—

మాండూక్యం, 3—5 మంత్రాలు.

ఈ ప్రశ్నలకు ఇదమిత్థమని సమాధానం చెప్పలేము. ఇవి రచయిత స్వభావంమీద రచనమీద ఆధారపడుతాయి. ధారణ కలిగిన రచయిత తన కృతి చిన్నదైనప్పుడు ముందుగా తను ధ్యానం పొంది ఉత్తర కాలంలో దానిని గ్రంథస్థం కావించవచ్చును. లేదా కృతి పరిమాణంలో పెద్దదైతే అనుభవం పొందుతూ రచన సాగించవచ్చును—కాక మనస్సులో జరుగవలసిన వ్యాపారమంతా కాగితంమీదనే సాగించవచ్చును.

రచయిత కావిస్తున్న యీ సృష్టికీ, స్వాపి పొందు తున్న స్వప్నానికీ కొన్ని సాధర్మ్యాలు, మరికొన్ని వైధర్మ్యాలు ఉన్నవి. కావ్యార్థాలు స్వప్నార్థాలు జాగ్రదవస్థాంతర అర్థాల మీద ఆధారపడుతున్నవి. జాగ్రదవస్థ, లోకమూ లేక కవిత్వమూ లేదు. స్వప్నమూ లేదు. ఈ రెంటియందునూ బాహ్య జగత్తు విస్తృతమవుతున్నది. కావ్య స్వప్నార్థాలు రెండూ విచిత్రాలు, లౌకిక ధర్మాతిక్రమకాలు, ప్రమాతకు పారవశ్య కారకాలు, ఈ రెంటి అవిర్భావానికీ మూలం ప్రాజ్ఞుడే. ఒకసారి పొందిన కలను యథాతథంగా స్వాపి వేరొకసారి పొందలేడు. అలాగే రచయిత ఒకసారి సృష్టించిన అనవధారిత కృతిని వేరొకసారి యథాతథంగా సృష్టించలేడు. కాకున్న ఆ తాత్పర్యంలో వేరొక కృతిని సృష్టించవచ్చును.

ఇక వైధర్మ్యాలు—స్వాపి తన కోరని కోరికలకు దాసుడై కలలు కంటున్నాడు. కవి నిజ ప్రదర్శనీయ దృష్టి ప్రచోదితుడై రచన సాగిస్తున్నాడు. స్వాపికి కల అనివార్యం. అందరి వేదనలూ అనివార్యాలే. కృతి సముత్పత్తి అట్టిది కాదు. రచయితకు ఇష్టంలేనప్పుడు అది సంకల్ప బలం మీదనే ఆధారపడుతున్నది. కనుకనే 'అపారే కావ్యసంసారే కవి రేవ ప్రజాపతిః యథాస్మై రోచతే విశ్వం తథేదం పరివర్తతే' అని ప్రాచీనులు చెప్పినారు. స్వప్నం వైయక్తికం, దురవబోధం, మార్మికం, జాగ్రదవస్థా బాధితం. కావ్యార్థం విశ్వజనీనం, సుజ్ఞానం, అర్థవంతం, జాగ్రదవస్థాఽబాధితం. స్వప్నం కుంభగత నశ్వర దీపమైతే, కావ్యం స్నేహస్నిగ్ధవస్తువును వెలిగించే బాహ్యోజ్జ్వలదీపం.

కవి శ్రుత దృష్టార్థ ప్రబద్ధుడై ప్రదర్శనీయ నవ్య నవ్య దృష్టితో సమాధ్యవస్థ పొంది కృతి నిర్మిస్తున్నాడు. కావ్యార్థం ప్రాజ్ఞునిలో నుండి బయల్వెడలి తైజస వైశ్వానర గత సంస్కార పరిష్కృతమై శబ్దార్థరూపం పొందు తున్నది. కవి తన రచనలో వైశ్వానరగత సంస్కార పరిష్కృతాంశం మాత్రమే వివరించగలడు గాని ప్రాజ్ఞ సముద్భూతాంశం వివరించలేడు. అంటే ప్రతిభా సముత్పన్నాంశం వివరించలేడు. దానిని మరొకనికి నేర్పనూ లేడు. ఛందో వ్యాకర ణాలంకారాది శాస్త్రాలు కూడా ఇక్కడ తను అనుస రించక తప్పదు. 'రాజన్ భోజ కుల ప్రదీప' అన్న సమస్యాపూర్తి ఏ శాస్త్రం కవిత్వంగా మార్చగలదు? ఒక్క కవి హృదయం మాత్రమే ఆ పని చేయగలదు. అయితే కవులందరు ఒకే తీరున దానిని కవిత్వంగా మార్చలేరు. ఒక్కొక్క కృతి వైశిష్ట్యం పొందుతుంది.

ఇక లోకానికీ, కవిత్వానికీ కవికీ లోకానికీ ఉన్న సంబంధం పరిశీలనార్హం, లోకానికి అత్యంత యిష్టమైన గోవు కావచ్చు. సర్వం యిమిడ్చి గమ్యంకాని విశ్వగత విషయాలు సంఖ్య ప్రయోజనాలు కాని బోధపడవు. ఈ విషయాన్ని విజ్ఞాన శాస్త్రాలన్ని ముక్తకంఠంతో ఘోషిస్తున్నవి. తత్త్వశాస్త్రాల లోని కొన్ని మతాలు దీనిని అంగీకరించకపోవచ్చును. అయితే ఇవి నాగార్జునుడు, శంకరుడు, రామానుజుడు మున్నగువారి ప్రశ్నలకు సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది. ఏది ఎలా ఉన్నా లోకాలు ఎన్ని నక్షత్రాలు ఉన్నవో, ఎందుకున్నవో ఎవరు చెప్పగలరు? అగ్నికి ఔష్ణ్యం, జలానికి శైత్యం, పృథ్వికి గంధవత్త్వం, జ్వాలకు ఊర్ధ్వ ప్రసారణం దేనికి అంటే సమాధానం దొరకదు. ఆయా గుణకర్మలు వానికి స్వాభావికాలని సరిపెట్టుకోవాలి. ఇలాంటి లోకం కార్య కారణబద్ధమై వివిధ వ్యక్తుల వివిధ ప్రవృత్తులకు హేతు వవుతున్నది. సాహిత్య సంసారం అలాంటిదే కాని ఏకకావ్య ప్రతిపాదిత ప్రపంచం ఆదిమధ్యాంత సహితం—అందలి సన్నివేశాలు, పాత్రలు, పరిమితాలు, సప్రయోజనాలు. లౌకిక నియతి కార్య కారణ భావం కావ్యంలో ఉల్లంఘితాలు అవుతాయి. నదీ ప్రవాహంలో తామరలుంటవి. అగ్నులు చందన శీతలాలవుతాయి. శిలలు ద్రవిస్తాయి. చెట్లు అశ్రుపాతం కావిస్తాయి. సహృదయులు విభిన్నప్రవృత్తులు అయినా కావ్యం నియతంగా ఆనందం కలిగి స్తున్నది.

లోకానికీ, సాహిత్యానికీ, ఇన్ని వ్యత్యాసాలున్నా లోకం కావ్యానికి మూలమవుతున్నది. సూర్యకిరణం స్ఫటిక విశ్లేషితమై వర్ణసప్తకాన్ని ప్రసరిస్తున్నది గదా. ఇక కవికీ లోకానికీ ఉన్న సంబంధం—లోకానుభవ సంపత్తివల్ల కవికి రాగాది రంజిత ప్రదర్శనీయ దృష్టి ఏర్పడుతున్నది. శ్రుతదృష్ట లౌకికార్థాలవల్ల యీ దృష్టి ప్రబుద్ధమై కవికి సమాధ్యవస్థ కల్పిస్తున్నది. ఈ దశలో అతని దృష్టి ప్రాజ్ఞ నిలీన శక్తిసంభూతాలకు అర్థానుగుణాలైన కాల పాత్రాదికముతోబాటు ఆదిమధ్యాంతాలు కల్పించి కవిచే వాటిని ఆస్వాదింపజేస్తూ కృతిని రచింపజేస్తుంది. ఇలా శబ్దనిబద్ధమైన కృతి లౌకికం, అన్యదృశంలో మాత్రమే ఇది ప్రాచీనులు చెప్పినట్లు అలౌకికం.[2]

---

2. కావ్యార్థ నిష్ఠా రత్యాద్యాః స్థాయినః సంతి లౌకికాః,
తద్బోధ నిష్ఠాస్త్వపరే తత్సమా అప్యలౌకికాః.
భక్తిరసాయనం - త్రి. 2. 4.

సాహిత్య భవితవ్యం

[illegible] హితుడై సమాధ్యవస్థ పొందక కావ్యం నిర్మించలేడు. ఇందులో ఏది లోపించినా కావ్యత్వం లోపించక తప్పదు. [illegible] సముచిత్తులు లోకాన్ని ఆనందమయంగా దర్శించి [illegible] కావచ్చును. కాని, అలాంటివారు కావ్య నిర్మాతలు [illegible]. గాఢవ్యుత్పత్తి కలితులు [illegible] అయినా [illegible] భావం పొందలేరు. తన్మయీభావయోగ్యత లేనందువల్ల వీరు కృతి నిర్మించినా అది శుష్కపాండిత్యం [illegible] కాని కావ్యంకాదు. కావ్యాస్వాదనకు వ్యుత్పత్తి అక్కరలేదు కాని తన్మయీభావయోగ్యత మాత్రం అవసరం.

ఆధివ్యాధి పీడితులు, క్షుత్పిపాసార్తులు అయినవారు యోగానికి [illegible] అన్నారు. [illegible] సాహిత్య భవిష్యత్తు గురించి [illegible] ?

కావ్యనిర్మాతకు [illegible] అవసరం. కావ్యాస్వాదనకు పాఠకునియందు తన్మయీభావ యోగ్యతా సిద్ధత్వం ముఖ్యం. [illegible] ఎంతవరకు పోషకంగా ఉన్నాయి ?

1914 నుంచి ఇంతవరకూ జరిగిన ప్రపంచ యుద్ధద్వితయంవల్ల ప్రాచీన [illegible] సిద్ధాంతాలు, [illegible]లు, ఆదర్శాలు [illegible] అవ్యవస్థితి పొందాయి. ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి పూర్వం రచయితలకు సోషలిజంలోనో, కమ్యూనిజంలోనో, సంపూర్ణ ప్రజాస్వామ్యంలోనో విశ్వాసం ఉండేది. ఆణ్వాయుధాలు వచ్చిన వెనుక ఆ విశ్వాసం సడలిపోయింది. సాయుధ సంఘర్షణ పరిహరింపగలిగిన [illegible] సర్వజన [illegible] కోసం రచయితలు ఎదురుచూస్తున్నారు. ఇంతవరకూ వారికి ఒక నిర్దిష్టదృష్టి ఏర్పడలేదు. నిర్దిష్టదృష్టి లేనప్పుడు రచన ఎలా సాగుతుంది? సాగినా అందులో జీవం ఎలా ఉంటుంది ?

వెనుకబడిన దేశాలకు ఈ చిక్కు లేకపోవచ్చును. ఆ దేశ రచయితలకు సోషలిజంలోనో, కమ్యూనిజంలోనో, [illegible] జాతీయ స్వాతంత్ర్య సముద్ధరణంలోనో వ్యవస్థిత దృష్టి ఉండి ఉండవచ్చును. నిజానికి అలాగే ఉన్నది. కాని, ఆ దృష్టి ఆ [illegible] [illegible]. నిజానికి ఆ [illegible] పోవు. దీనినిబట్టి అగ్రగామి దేశాలలో గాని, వెనుకబడిన దేశాలలో గాని ఉత్తమ కృతులు వెలువడటానికి [illegible] అవకాశాలు [illegible] చెప్పటమే ప్రకృత తాత్పర్యం.

ఇక రెండవ అంశం—కావ్యత్వం ఆస్వాదనలో గాని నిరూపితం కాదు. నేటి ప్రజలకు భౌతిక భోగాలలో ఉన్న ఆసక్తి మరి దేనిలోనూ లేదు. ప్రభుత్వాలు కూడ తమ ప్రజలు సగటున తల ఒకటికి వాడుకొన గలుగుతున్న విద్యుచ్ఛక్తి, వస్త్రాలు, ఆహార పదార్థాలు, మందులు, కార్లు, నివేశన ప్రదేశాలు, రేడియోలు మున్నగు గల వస్తువుల పరిమాణాలనుబట్టి తాము సాధించిన అభ్యుదయాన్ని నిర్ణయిస్తున్నవి. [illegible] భోగి [illegible] అధికారమో, ఐశ్వర్యమో తత్సాధనమో అనుగ్రహించే దేదైనా అభిలషణీయమని ఈనాడు సామాన్య ప్రజానీకమంతా భావిస్తున్నది. ఇప్పటి జీవిత వ్యవస్థ కూడ ఐశ్వర్య అధికార రూపసద్యః ఫలమివ్వని కర్మను పూర్తిగా త్రోసి వేస్తున్నది. కావ్యంవల్ల గాని [illegible] లలితకళాఖండాలవల్ల గాని లోకోత్తరానుభూతి కలుగుతున్నదే కాని లౌకికమైన సద్యః ఫలం మరొకటి కలగటంలేదు. కనుక భౌతిక భోగాసక్తమైన ప్రజానీకం కావ్యాస్వాదనకు దూరమౌతున్నది.

భౌతికభోగాలు పరమార్థాలైనప్పుడు తృష్ణా [illegible] తప్పదు. దానివల్ల వ్యగ్రత, సంశయం, ఆందోళన, భీతి కలుగుతున్నవి. వీటివల్ల మైత్రి కరుణ లోపిస్తున్నవి. ఈ లోపంవల్ల పాఠకులు కావ్య పఠన కాలంలో పొందవలసిన సమాధ్యవస్థ పొందలేక పోతున్నారు. ఈ దుఃస్థితికి రాజకీయ [illegible] అపూర్వ దోహదం కల్పిస్తున్నవి. వివిధ దేశాలలో కమ్యూనిస్టుపార్టీలు అవతరించిన తరువాత మత సాంఘిక సాంస్కృతిక రంగాలు స్వాతంత్ర్యం కోల్పోయాయి. తమ పక్షాలను బలపరచుకోవటానికి కమ్యూనిస్టుపార్టీలు విజ్ఞానశాస్త్ర తత్త్వంనుంచి లలితకళల తత్త్వందాకా [illegible] తమకు అనుగుణంగా ఉన్నవే యోగ్యాలనీ, విరుద్ధాలనీ [illegible] జన విరోధకాలని ప్రచారం ప్రారంభించాయి. ఆ పక్షాలననుసరించి ఇతర రాజకీయ పక్షాలుకూడ తమ తమ ఆశయాలకు అనుగుణమైన దురభిమానాలు రేకెత్తిస్తున్నవి. దీనిమూలాన ప్రజలలో సహనం, తన్మయీభావ యోగ్యత క్షీణిస్తున్నవి. ప్రాచీనులు [illegible] కావ్యాస్వాదనకు అయోగ్యులని అన్నారు. ఇవాళ అలాంటి వారు రాజకీయపక్ష దురాభిమానులంటే అతిశయోక్తి కాదేమో.

రాజకీయ పక్షాలకు నేడు రాజ్యం కూడ తోడ్పడుతున్నది. అంతర్గత శాంతిన్యాయ సంరక్షణమూ, విదేశ దండయాత్రా ప్రమాద నిరోధమూ మాత్రమే తన కర్తవ్యమని 19వ శతాబ్దాంతం వరకూ భావిస్తూ వచ్చిన రాజ్యం 20వ

శతాబ్ది ప్రథమపాద అంతిమభాగం నుంచి వివిధ రంగాలలో విశేషాధికారాలను స్వాయత్తం చేసుకొని విశ్వరూప ప్రదర్శనం ప్రారంభించింది. అమెరికా (యు. ఎస్. ఎ) వంటి రాజ్యం కూడ సాంస్కృతిక రంగంలో ప్రవేశించి తన విధానానికి సమ్మతాలైన కృతులనే ఇతర దేశాలలో ప్రచారం చేస్తున్నది. ఇక కమ్యూనిస్టు రాజ్యాలు నిర్వహిస్తున్న పాత్ర చెప్పనక్కరలేదు. ఆ దేశాలలో ప్రభుత్వానికి వంతపాడే కృతులే ప్రచురణభాగ్యం పొందుతున్నవి. ఆ ప్రభుత్వాలు రచయితలను లలితకళా స్రష్టలనూ పూర్తిగా అనుశాసిస్తున్నవి. ఆ అనుశాసనాన్ని ఉల్లంఘించిన కృతులు అణచివేయబడుతున్నవి. ఎదురు తిరిగిన రచయితలు కారాగారాలకు వెళ్లక తప్పటంలేదు. భావ స్వాతంత్ర్యము లేనిచోట ఉత్తమ కృతులు ఎలా వెలువడుతవి? విప్లవానికి పూర్వం తన సాహిత్యంలో ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన రష్యా ఆ విప్లవానంతరం చెప్పుకోదగిన కృతులను ఉత్పాదించలేకపోయింది.

ప్రజాస్వామిక రాజ్యమైన భారతదేశంలో గూడ ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలోను, అఖిల భారత స్థాయిలోను అకాడమీలను నియమించి తన అధికారాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది. కొన్ని రాష్ట్రాలు పాఠ్యగ్రంథాలను గూడ తామే ప్రకటిస్తూ ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకూ గల చదువు సంధ్యలను గుప్పిట బిగించుకొన్నవి. విశ్వవిద్యాలయాలు కూడ మరెంతోకాలం స్వతంత్రంగా ఉండవు. అయితే కమ్యూనిస్టు రాజ్యాలలో ఉన్న కఠిన శాసనాలు ఇంతవరకూ లేకపోవటం ఒక్కటే అభినంద్యం. ఇక మన అకాడమీలచే సమాదృతి పొందుతున్న కావ్యాల విశిష్టత ఎవరికి వారే ఊహించుకోవచ్చును. ముంజేతి కంకణం ఉండగా అద్దం దేనికి?

ఇంతకుముందే పేర్కొన్న వాటికంటె ప్రబలమైన విశేషం మరొకటి ఉన్నది. ఉత్తమ కృతుల ఆవిర్భావానికి సమాజంలో కొంత నిలుకడ అవసరం. సాంకేతిక విద్యా విజృంభణంతో మున్నెన్నడూ ఊహించనంత త్వరితంగా ఏ ఒక దేశమందో కాక ప్రపంచమందంతటా విపరీత పరిణామాలు వస్తున్నవి. వెనుకటి సామాజిక వ్యవస్థలన్నీ బదాబదలయ్యాయి. నిన్నటి స్థితిగతులు నేడు లేవు. నేడున్నవి రేపుండవు. ఈ పరిణామం అంతకంతకూ తీవ్రతరం, శీఘ్రతరం అవుతోంది. భౌతిక సుఖలాలసుడైన మానవుడు ఈ విపరీత త్వరిత పరిణామాలకు స్వాగతం చెబుతాడే గాని శ్రేయోదాయకాలు కావని విరోధం కల్పించగలడా? మన దేశం శాంతిని కాంక్షించి సైనిక వ్యయం తగ్గించుకొని తాను కోరుకొన్న మార్గాన జీవించటానికి యత్నించింది. కాని చైనా తన సైన్యాలను పంపి దురాక్రమణ జరిపింది. దీనితో ఆత్మరక్షణకోసం మన దేశం సైన్యాన్ని పెంచుకోవలసి వచ్చింది. అత్యాయిక స్థితిని ప్రకటించి చైనా అనుసరించిన మార్గాలే అనుసరించి యుద్ధ సన్నద్ధం కావలసి వస్తున్నది. స్వాతంత్ర్యం కాపాడుకోదలచిన దేశాలకు సాంకేతిక విద్యా బలిష్ఠ రాజ్యాల ప్రమాదం నుంచి రక్షించుకోవాలంటే ఆ సాంకేతిక విద్యాభివృద్ధి కంటె గత్యంతరం ఉన్నదా? ఏది ఎట్లా ఉన్నా ప్రపంచవ్యాప్తంగా విపరీత పరిణామం మహా ప్రవాహంవలె వచ్చిపడుతున్నప్పుడు ఏకైకంగా వ్యక్తులుగాని, రాజ్యాలుగాని దానిని నిరోధించటం అసంభవంగా కనిపిస్తున్నది.

స్థితిగతులు ఇంత త్వరితంగా మారుతున్నప్పుడు రచయితకుగాని, పాఠకునకు గాని విస్పష్ట దృష్టి, విలువలు ఉండటానికి వీలున్నదా? ఈ ఇరుపక్షాలు విభ్రాంతులై ప్రతిదీ తాత్కాలికమని భావించవా? ఇంతమాత్రాన లలితకళాసృష్టి మొదలంటు స్తంభించిపోతుందని చెప్పలేము. చెప్పరాదు. కాని జీవితం నిలుకడలేక త్వరితగతిని మారుతున్నప్పుడు తదనుగుణమైన మార్పులే సాహిత్యంలోను తక్కిన లలితకళలలోను వస్తవి. సమాధ్యవస్థాపాదకాలైన కృతులకు అవకాశం తక్కువ. తదాస్వాదన శక్తి గూడ సన్నగిల్లక తప్పదు. వెనుకటిలో వలె నవ్య కృతులు ఇకమీదట మూడు కాలాలపాటు నిలవటం అసంభవంగా కనిపిస్తున్నది. ఇంతకుమున్ను సమాదృతాలైన కృతులనే బడులట్లు, కాసట్లు విశ్వవిద్యాలయాలు ఆదరించవచ్చును. క్రొత్తగా వెలువడే రచనలు స్వల్పకాలం నిలిచి ఆమీద విస్మృతిపథంలో లీనమైపోతవి. ఈ రచనలయందలి వస్తుశిల్పాలు కూడ పత్రికా వార్తలవలె ఉద్వేజకాలుగా ఉంటవి. అంటే పత్రికా రచనమే (Journalism) సాహిత్యంగా చెలామణి అవుతుంది. ఈ లక్షణాలు ఇప్పుడే కొంతవరకు గోచరిస్తున్నవి.

కవిత్వము - ఛందము

★

శ్రీ కె. వి. రాఘవాచార్య

నవ్యాధునిక విమర్శకులు శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు గత డిసెంబరు భారతిలో "కవిత్వానికి ఛందస్సుతో, అలంకారంతో, శ్లేషతో, ప్రాసతో, సమాసంతో పనిలేదు" అని విలక్షణమైన అభిప్రాయమును వెలిబుచ్చారు. కవిత్వమునకు ఛందస్సునకు గల సంబంధమేమి? కవిత్వమునకు ఛందోలంకారములు ఆవశ్యకములు గావా? దని చర్చించుటయే ఈ రచనోద్దేశము.

రసాత్మకమైన భావము కవిత్వము. ఆ భావమును వ్యక్తీకరించునది భాష. కవిత్వమునకు భావము ప్రాతిపదిక. భావము లేని రచనయందున్న గాని కవిత్వము పరిణతి పొందదు. సమగ్రత నొందజాలదు. కవిత్వమునకు భావము ఆత్మవంటిది యగు అంతరంగము; భాష శరీరమువంటిదియగు బహిరంగము. భావము భాష అనిర్వచనీయమగు విలక్షణతతో శ్రేష్ఠముగా నున్న గాని కవిత్వ మనబడదు.

> కడు పసిబిడ్డ వీ వొకటి గా దపునా తెలుగంగ నుండదే
> ద్యోడ నొకపా టెఱుంగ వెద యొంతయు గోవుల మెప్పు
> డైన నే
> గుడువగ బిల్చు గాని తనకుం గల యాకటి ప్రద్దెఱుంగ డీ
> కొడు కిటు పోకకున్ మనము గుందెడు పన్గని యూఱ
> డిల్లెడున్.
>
> —భారతము. విరాటపర్వము.

ఇట్టి భావమునే యెందరో తల్లులు ప్రకటింపగలరు! ఇందు కుంతియొక్క పుత్రవాత్సల్యము, దీనత, ద్రౌపది యందు గల నమ్మకము మొదలగు భావములు విలక్షణ రూపములో ఛందోబద్ధమైన పద్యమున వ్యక్తీకరింపబడి నందున సహృదయుడగు పాఠకునియందు భావ సంచలనము కలిగించి, రసానందమునను భవింపజేయును. కావున కవిత్వ మంటున్నాము.

కవిత్వమందలి భావము, భాష అన్యోన్యాశ్రయములు. ఇవి ఒకటి కొకటి అనుకూలములే గాని ప్రతికూలములుగావు.

విశిష్ట సమయములందు ప్రకృతి తన స్వరూపమును, గుణములను విశేషమైన శక్తితో విస్పష్టముగ [illegible] బఱచును. అప్పుడు ప్రకృతిచే ఆవరింపబడినవాడగు వ్యక్తి హృదయము సూర్యోదయముచే పద్మములు వికసించినట్లు వికసించి, మేఘసందర్శనమున నాట్యమాడు మయూరివలె పరవశత్వముచే చిందులు త్రొక్కును. హృదయములో తానే [illegible] కొని [illegible] తనకు [illegible] కలదు [illegible] దాచక [illegible] బహిరంగముగ [illegible] ప్రకటింపజాలరు. సర్వత్ర జాగరితమైన భావన, ఆవేశముచే [illegible] ఆ భాషయందున వ్యక్తీకరింపగలరు. భావనాశక్తి సమగ్రమైన హృద్గతాభిప్రాయమును సక్రమముగ [illegible] ప్రకటింపగలవారే కవులు. [illegible] హృదయమునందు ప్రజ్వలించిన సత్యమైన [illegible] [illegible] [illegible]. ఇట్టి [illegible] [illegible] హృదయాంతర్గతమై [illegible] నున్న భావములు [illegible] [illegible] [illegible] ర్గత [illegible] [illegible] [illegible]. [illegible] కవిత్వమునకై [illegible] [illegible].

[illegible] తీవ్రమైన భావములు, ఉద్వేగములు [illegible] [illegible] ఛందోబద్ధమైన భాషలో వెలువడుట [illegible]. ఆ భావము ఎంత తీవ్రమైన, దివ్యమైన, ఆ భాషయు అంత నియమబద్ధమై, వైలక్షణ్యము గల్గియుండును.

నిషాదునిచే నిహతమైన క్రౌంచముతోడి వియోగము వలన క్రౌంచికి దుఃఖము గలిగినది. ఆ సన్నివేశమును చూచుట చేత, క్రౌంచి ఆక్రందన మున్నగు భావముల చర్యలచేత సహృదయుడగు వాల్మీకికి తన్మయత్వము గలిగి, అతని హృదయమున వాసనా రూపములో నున్న స్థాయి యగు లౌకిక శోకము యుద్వేలమై [illegible] రూపత నందినది. వాల్మీకి హృదయమున జనించిన కరుణరసము చిత్స్ఫూర్తి ప్రభావముచే కల్లోలితమై, తీవ్రమై, వాగ్రూపమున వెలువడి కుద్యమించి,

> మానిషాద ప్రతిష్ఠాం త్వమగమ శ్శాశ్వతీస్సమా
> యత్క్రౌంచ మిథునాదేక మవధీః కామమోహితమ్.

అను శ్లోకముగ పరిణమించినది. ఈ ఇతిహాసమువలన సహృదయుడగు వ్యక్తియందు తీవ్రమగు ఆవేశ ముదయించి నప్పు డది— "ఈ భావమును [illegible] [illegible] ప్రకటింపుము" అను ప్రేరణను [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible], [illegible] [illegible] [illegible] వాగ్రూపమున ప్రకాశ [illegible] తెలియు చున్నది. పాశ్చాత్యసాహిత్య విమర్శకుడగు Watts Dunton- "Poetry is the Concrete and artistic expression of the human mind in emotional and rhythmical language" అన్నారు. కావున తీవ్రమైన

భావావేశము ఛందస్సులో [illegible] వ్యక్తమగుచున్నను, అట్టిది కవిత్వ మనబడునని యిది విదితము.

భావావేశమునకు ఛందస్సునకు అవినాభావ సంబంధ మున్నది. భావావేశము ఛందమును ప్రేరేపించును. [illegible] ఛందస్సు [illegible] భావావేశమును ప్రేరేపించును. [illegible] భావావేశమును [illegible] శ్రోతల హృదయమును [illegible] భావ సంపదను [illegible]. ఛందోబద్ధమైన [illegible] హృదయములందు భావ [illegible]. కవి [illegible] విశిష్ట [illegible] పొందింప శక్తి ఛందస్ [illegible] లేదు.

ఉదాహరణ :-

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
—[illegible], భారతము.

ఈ వసంత వర్ణనయందలి ఛందము, సమ్యక్ఛందోఘటిత ముతైన పదములు భావ ద్యోతకములై పఠితల, శ్రోతల హృదయముల రంజింపజేయుచున్నవి. ఇందు భావము మనసు [illegible] నాదము [illegible]. ఛందము [illegible] ముఖ్య [illegible]. "Orderly and regular flow of rising and falling sound is called rhythm. Rhythm is, infact, an absolute essential for poetic expression. No great poetry can be produced without it"—అని పాశ్చాత్య కవిత్వ తత్వవేత్తల అభిప్రాయము. [illegible] శ్రోతను [illegible] శక్తి గలదు. [illegible] 'పాడవే [illegible]' [illegible] !

[illegible] భావావేశము [illegible] ఛందము [illegible]. ఛందముయొక్క [illegible], [illegible] భావావేశమును [illegible] లేదు. "Metre to be the proper form of poetry and poetry imperfect and defective without metre" అను Coleridge అభిప్రాయము ప్రామాణిక మైనదే! భావము, భాష, ఛందము వీని సమ్యగ్ [illegible] కవిత్వము [illegible]. కవుననే కవిత్వము యొక్క [illegible].

[illegible] ఛందము [illegible] యుతో వ్యాప్తి [illegible] మనోహరమైన నాదమును [illegible], భావమును [illegible] హృదయములందు ప్రతి [illegible]. శబ్దములకు అర్థము, నాదమును [illegible]. ఈ నాదము శబ్దసారము. శబ్దములకు, శబ్దసారమగు నాదము నకు పూర్వాపరములు, [illegible] గల సంబంధ మున్నది. శబ్దసారము [illegible] మహాకవులు ప్రతిఘటించిత [illegible] వీను [illegible] !

[illegible]
[illegible]
ఘరి ప్రతి
ఘ [illegible]
[illegible]
—[illegible], టీక,.

[illegible] "[illegible] ప్రతిఘటించిత శబ్దసారములు, నాదనాదము [illegible]" అని తెలియజేయుచున్నారు. [illegible] "[illegible]" యూ నాద [illegible]. [illegible] మహా గాయకులు నాద బ్రహ్మోపాసకులు. త్యాగరాజ యూ నాద బ్రహ్మమును మనోహరముగ కీర్తించినారు. కావ్యార్థమునకు నాద [illegible] శ్రోతల హృద యముల [illegible] ఉదహరణముగా [illegible].

[illegible]
[illegible]
[illegible]
[illegible]
—[illegible] (ల. [illegible])

ఇందు [illegible], [illegible] (ఉ [illegible])ఈ [illegible] చేయును. [illegible] 'అథం తరంగ స్తుఖ్వం' అనుచోట వ్యాపింప జేయు [illegible] సమావేశము, [illegible] 'వరిఖ్ల కలాప [illegible]' [illegible]

కవిత్వము ఛందము

ములు, 'ఘృతాచీ సమాలింగనము' అనుచోట నిజముగా నట నాటురచాశ్యము స్పష్టమగుచున్న ట వర్ణయుక్త పదముల అన్వయిత సమావేశము, సన్నివేశము ప్రతిభ కనుల ముందుంచుటకు, ఆయా పదముల నాదము సన్నివేశమునకు జీవముగ పెద్దనకవి ప్రయోగించెను. ఆ పాట మధురమగు నీ నాద మాధుర్యము గల్గియుండుట వలననే సంగీతము రసికజన హృదయమును దోచుచున్నది !

తీవ్రమైన భావము, ఛందము అన్యోన్యాశ్రయములు. ఛందోబద్ధముగాని కవిత్వమున భావము బిగువు, బలము గల్గి యుండదు. అట్టి కవిత్వము వలన పాఠకులకు రసానందము లభింపదు సరిగదా భావోద్రిక్తత కూడ కలుగదు. భావమునకు, ఛందమునకు అవినాభావ సంబంధ ముండుటచేత కవిత్వము నకు ఛందము విశిష్టమైన, ఆవశ్యకమైన లక్షణమని తెలియుచున్నది.

ఇంత ఛందశ్శాస్త్రము, ఇన్ని వృత్తములు, జాతి ప్రాసాదులు యెట్లేర్పడినవి ? విద్వత్ప్రశంసనీయమైన భవ్య కవితా వేశము గలవారు చెప్పిన పద్యములను సమగ్ర పరిశీలన జరిపి లక్షణవేత్తలు ఛందశ్శాస్త్రమును సృష్టించి, పెంపొందించారు. లక్షణము లక్ష్యానుగామి గదా !

సర్వ ఉద్రిక్త భావములు, భవ్యావేశములు లయాన్విత మగు ఛందోబద్ధమైన భాషలో వెలువడుట సహజ మన్నచో ఛందోబద్ధముగాని అనిదంపూర్వమైన వచన పద్య కవిత్వము నకు భావములు సహజములుగాకుండుట, కవి హృదయమున భావావేశమును ఉద్వేజపరచు ప్రేరణలు ఉదాత్తములు, భవ్య ములు గాకుండుట, ప్రతిభా వ్యుత్పత్తుల లేమి, ప్రకాశక సామర్థ్యలోపము, ప్రకృతిని రసమయ దృష్టితో కాక శాస్త్ర జ్ఞాని దృష్టితో దర్శించుట (మైక్రోస్కోపు, టెలిస్కోపు లాంటి కన్నులతో ప్రకృతిని పరిశీలిస్తే సౌందర్యముగాక అంతర్గత దోషములు మొదలగునవి కనిపిస్తాయి) కవిత్వము నకు ఆధారము ఆలోచన, స్థానము మెదడుగా నుండుట, వ్యక్తిగత భావములనే ప్రకటించుట, భావములందు విశ్వ జనీనత్వము లేకుండుట— ఇత్యాదులు ఏవైనా హేతువులై యుండునేమో పరిశీలింపవలసి యున్నది.

అలంకారములు కావ్యమునకు శోభను కల్గించునని ప్రాచీన కావ్య తత్త్వవేత్త లందరు అంగీకరించిరి. "యో హేతుః కావ్య శోభయాః సో లంకారః ప్రకీర్తితః" అని ప్రతాప రుద్రీయము. అలంకారము కావ్యాత్మ యని భామహాదులు వక్కా ణించిరి. అర్థాలంకారములు లేని కవిత విధవవలె నుండునని అగ్నిపురాణమున జెప్పబడినది ! చమత్కారావహములగు అలం కారములు కావ్యలక్ష్మికి నిజముగా అలంకారములే యగును.

పదార్థ విజ్ఞానమువలె కవిత్వము నిరలంకారముగా నుండుట అసమంజసము. భావములను శక్తివంతముగా, అందముగా ప్రతిపాదించుటకు మనోహరమైన సన్నివేశ చిత్ర ణకు చిత్రలేఖనమునందు వర్ణములు వలె కవిత్వమున అలంకార ములు తోడ్పడును. ఉపమ, రూపకము మొ॥గు అలంకార ముల మూలమున భావములు ప్రత్యక్షములగుచుండును. మానవునకు వస్త్రధారణవలె భావములు అలంకారములు అత్యావశ్యకములు.

కలి దమయంతి బాప సమకట్టు నలిం బతి వాయునోప డా
లలన సుదీర్ఘ సౌహృద బలంబున నిట్టలు రెంటజేసి యు
న్నలుడు విమోహరజ్జుల బెనంగి గతాగతకారియైన యు
య్యెలయును బోలె మాఱడక యెంతయు బొద్దు
వినిశ్చితాత్ముడై.

—నన్నయ భారతము.

నెఱయ రసవంతమగు కృతి కెఱుగ నేర
రల్ప రసకృతి కెఱగుదురలువు లెల్ల
జెఱకు విడిచిన రసమున కెఱగిరాక
పిప్పి కరిగెడు నీగల పెల్లు వోలె.

—కుమార సంభవము. పీఠిక.

పై పద్యములలో అలంకారములు భావమును శక్తి వంతముగా, సుస్పష్టముగా వ్యక్తీకరించుటకే తోడ్పడు చున్నవి గదా !

స్వచ్ఛమైన, ఆడంబరములేని, నిసర్గసుందరమైన కవిత్వము చెప్పిన వేమనాదులు ఛందోబద్ధముగ అలంకార యుతముగనే తమ భావములను శక్తివంతముగా, సూటిగా ప్రకటించారు. వారికి ఛందము బంధము కాలేదు. అలంకా రాలు సంకెళ్ళుగా లేదు గదా ? ప్రతిభా వ్యుత్పత్తులు సన్న గిల్లిన వారికే ఛందము బంధమౌతుంది. అలంకారాలు సంకె ళ్లవుతయి ! వేమన మొదలగువారు తమ భావములను ఛందో బద్ధముగాని రచనలలో—వచన పద్యాలలో—చెప్పియుంటే ఎంతకాలము నిలచేవి ? ఎంత ప్రచారము పొందేవి ? నవీన మైన 'పుష్పవిలాసము' వచన పద్యాలలో రచింపబడియుంటే ఎంతమంది చదివి, విని ఆనందించేవారు ?

భావములను ప్రకటించుటలో ఛందోబద్ధ అలంకారాన్విత రచనకున్న విశిష్టతను గుర్తింపక పోవడం, కవిత్వానికి ఛంద స్సుతో అలంకారంతో పని లేదనుకొనడం అవిచారితము, అస మంజసము.

సాహిత్యరంగమున ప్రయోజనాత్మకమైన, ఆనంద దాయకమైన నవ్యతను కోరవలసినదే. భావావేశము నుద్బోధిం చుట, రసానందమును గూర్చుట మొదలగు కావ్య ప్రయోజన ములను ఛందోబద్ధ, అలంకారాన్విత రచనవలె, వచన పద్య రచన గూడ సాధిస్తున్నదా ? అనిబద్ధమైన, నవ్యాభ్యాసిక వచనపద్య కవిత్వమున కట్టి ప్రయోజకత్వ ముంటే, నేడు అంతకంటే కోరదగిన దేమున్నది ?

గుండె జలుబును పోగొట్టుకోండి ఇదుగో

అమృతాంజనము

శమనం కల్గించే పది రకాల ఔషధాలు చేరిన మందు కాబట్టి అమృతాంజన్ అమోఘమైన శ్రమ నివారిణి. అతి కొంచెమే చాలు కాబట్టి ఒకే సీసా నెలల తరబడి వస్తుంది మీకు. 70 ఏళ్లు పేరు మ్రోగిన నమ్మకమైన ఇంటి మందు. అమృతాంజన్ కండల నొప్పులకు, బెణుకు, తలనొప్పి, ఇతర నొప్పులు, జలుబులు బాధలకు కూడా అమోఘమైనది. వాతావరణంలో మార్పు సంసార తాపత్రయాలు నొప్పులు, జలుబులు ఇతర బాధలు కలిగిస్తాయి. అవసరానికి అందుబాటుగా అమృతాంజన్ సీసా ఒకటి ఇంట్లో ఉంచండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా అట్ట పెట్టెలో వస్తోంది. సీసా 'అలూ' క్యాప్‌తో సీలు చేయబడి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్

మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

JWT/AM-2331



రెండో వేపు

★

హావిస్'

శకుంతలని చూడంగానే ఉలిక్కిపడ్డాను.

ఆరోజు ఆదివారం. మద్రాసు వచ్చి అప్పటికి వారం రోజు లౌతుంది. ఉద్యోగరీత్యా ఐతేనేం, సరదా కైతేనేం దేశం లోని చాలా పట్టణాలు చూశాను. ఈ పదేళ్లలోనూ. ఉద్యోగ రీత్యా ఉండక తప్పకపోతే తప్ప ఏ సిటీలోనూ నాలుగైదు రోజులకన్నా ఎక్కువ ఉండలేకపోయేవాణ్ణి. మద్రాసు ఆ రికార్డు బ్రేక్ చేసింది. మిత్రుడు రంగారావు, రమ్మంటే సావిత్రీ నేనూ పిల్లలు యిక్కడికి వొచ్చాము. వారంరోజులైనా కదల బుద్ధికావటంలేదు. సరికదా, ఉద్యోగం మానేసి యిక్కడే ఉండిపోదామా అనిపిస్తోంది.

అందుకు సగం కారణం రంగారావు యిచ్చిన ఆతిథ్యమే కావచ్చును. రంగారావు సినిమాల్లో పాటలు పాడతాడు. అతనూ, నేనూ మిత్రులమై చాలా స్వల్పకాలమే ఐనా, మా యిద్దరి మధ్యా సుదృఢమైన స్నేహమే ఏర్పడింది. నేనంటే అతనికి ప్రేమే కాక గౌరవం కూడాను. అతనంటే కూడా నాకు చాలా గౌరవమే గాని, అంతకన్నా అతనిమీద ప్రేమే ఎక్కువ. మిత్రుడిమీద ప్రేమేమిటి ఏదాయి అని అంటే చెప్పలేను. కొందర్ని చూస్తే మనసు ఆనందంతో గంతులు వేస్తుంది. దాన్నే ప్రేమగా అనుకుంటున్నాను నేను. రంగారావు నిష్కల్మషమైన వాడే కాక, అమాయకుడు కూడా. తనకు తోచిందేదో చెప్పే రకం. ఆ తోచిందాంట్లో ఎక్కువ భాగం నైర్మల్యం అవుపడుతుంది. అతనికి అభిమానించడమే తెలుసును గాని, అవతలవాడి సైకాలజీ తెలుసుకుని ప్రవర్తించటం తెలియదని నా నమ్మకం. అలాంటి మనిషితో స్నేహం ఎంత ఆనందదాయకంగా ఉంటుందో అనుభవించేవాడికే తెలియాలి.

ఆరోజున సినిమా ప్రోగ్రాం వేసుకున్నాం. ఆఖరి నిమిషాన అతనికేదో రికార్డింగుకి పిలుపు రావటమూ, అతను వెళ్లాల్సి రావటమూ చేత, సావిత్రీ, నేనూ, పిల్లదీ మెరీనా కాంటేసుకి వచ్చాము. టెర్రెస్‌మీద నుంచి, దూరాన సముద్రాన్నీ, బీచిలో కూచున్న అనేకానేక జనాన్నీ చూస్తూ, శ్రీమతి తోనూ, పిల్లదాని తోనూ కబుర్లు చెబుతూ, చిప్స్ నములూ కూర్చోవటంలో చాలా హాయీ, ఆనందం ఉన్నదని పిస్తుంది నాకు. ఈలగా వినిపించే శబ్దాలూ, కిందనించి మెత్తగా వినిపించే సంగీతం, చల్లటి గాలీ ఆ అనుభూతిని ఎంతగానో పెంచుతాయి.

సావిత్రికూడా ఆ వాతావరణం చాలా నచ్చిందనే చెప్పాలి. కొందరు మనుష్యులు తమకి నచ్చని వాటితో ఏమాత్రం సర్దుకుపోలేరు. అది ప్రయోజకత్వం కాకపోవచ్చు కాని ఆ మనుషుల మంచితనానికి నిదర్శనం కాకపో దనుకుంటాను. సర్దుకుపోవటానికి ఆత్మవంచనకీ చాలా పరిస్థితుల్లో దగ్గర సంబంధం ఉంటుంది గనుక. ఐతే కొందరా సంగతి బైట పెట్టుకుని విరోధం కొనితెచ్చుకుంటారు. కొందరు మౌనంగానే పని సాధించుకుంటారు. సావిత్రికి ఫలానిది నచ్చలేదన్న సంగతి ఆమె నోటివెంట నే నెన్నడూ వినలేదు. ఐనా ఆమె కేది నచ్చిందో ఏది నచ్చలేదో తెలుసుకోగలను నేను. అందులో నా గొప్పతనం తెలివితేటలు ఏమీ లేవు. సావిత్రి దరహాసంలోనే ఉన్నదా శక్తి. మా పెళ్ళయి దశాబ్దం గడచిపోతోంది. ఈ పదేళ్లలోనూ ఆమె కిష్టంలేని పని ఒక్కటీ నా చేత కాలేదు. ఒకొక్కసారి అనిపిస్తూ ఉంటుంది—ఇలాంటి భార్య దొరకటం నా అదృష్టమని. ఆవద్దె పుట్టింది గనుక గాని, లేకపోతే సావిత్రి రాజ్యాలేలగల శక్తి కలది.

శకుంతల సావిత్రి స్నేహితురాలు.

మా పెళ్ళిలో చూశా నామెని మొదటిసారిగా. సన్నగా, సువర్ణశలాకలా ఉండేది. ముట్టుకుంటే కందిపోతుందేమో ననిపించేది. గొంతు కూడా వీణ మీటినట్టుగా ఉండేది. వాళ్ల నాన్నగారు, సూర్యారావుగారని మంచి పేరున్న ఆర్టిస్టు. ఆయన బొమ్మలంటే నాకున్న గౌరవమూ, సావిత్రితో ఆమెకున్న స్నేహమూ, శకుంతలను నాకు కాస్త సన్నిహితురాల్ని చేశాయి. అన్నయ్యగారూ అంటూ ఎంతో ప్రేమగా చనువుగా పలకరించేది. ఎంతో నెమ్మదిగా, గంటకో మాటలాగా మాట్లాడేది. అమాయకంగా, పసిపిల్లలా ఉండేది. ఆమె అమాయకత్వాన్ని తల్చుకుంటే ఒక సన్నివేశం జ్ఞాపకం వస్తుంది.

మా పెళ్లి కాకముందు జరిగిందది. దరిమిలాన సావిత్రి చెప్పడం మూలాన తెలిసింది. అది చెబుతూ సావిత్రి చూపిం

చిన హావభావాలవల్ల నైతేనేం, శకుంతలమీద నా కేర్పడు తున్న సోదర వాత్సల్యం వల్ల నైతేనేం, అది విన్నప్పుడు చాలా కదిలిపోయాను.

అప్పుడు సావిత్రి, శకుంతలా స్కూలు ఫైనలు చదువు తున్నారు. ఆ సంవత్సరమే వాళ్ల స్కూల్లో పాపారావని ఒక ఎమ్. ఏ. టీచర్‌గా చేరాడుట. ఎమ్. ఏ. పాసైనవాడు బడి పంతు లెందుకైనాడో మరి. మంచి ఒడ్డూ పొడుగూ ఉండి ఇ ఎ మనిషిలా ఉండేవాడట. పాఠం చెప్పటమో, ప్రశ్న అడగ టమో తప్ప, విద్యార్థులతో పై మాటేదీ మాట్లాడే వాడు కాదు. చాలా కర్కశంగా ప్రవర్తించేవాడు. వయసులో చిన్నవాడే. స్కూల్లో చేరిన కొద్ది రోజుల్లోనే తనంటే విద్యార్థు లందరికీ హడలు పుట్టించాడు. సావిత్రి వాళ్ల క్లాసుకి ఇంగ్లీషుకి వచ్చేవాడు.

ఒకరోజున మామూలు ప్రకారం సావిత్రి, శకుంతల స్కూల్‌కి వెళ్లారు. ఆరోజు నేదో కాంపోజిషన్ రాసుకు రమ్మన్నా డట అతను. సావిత్రి రాసుకువెళ్లింది. ఆ క్రితం రోజు తండ్రితో కలిసి ఏదో సినిమాకి వెళ్లటం మూలాన, ఉదయంనించీ ఒంట్లో బాగుండకపోవటం మూలాన శకుంతల రాసుకు రాలేదు. మర్నొకళ్లది చూసి రాసుకెళ్లటం నేరం కనుక శకుంతల అలాగే స్కూలుకి వచ్చేసింది. ఏదోరకంగా క్షమా పణ చెప్పుకోలేకపోతామా అనుకుంటూ యిద్దరూ క్లాసుకు వెళ్లారు.

క్లాసులో పాపారావు పాలబడనే బడింది శకుంతల. నుంచోమని, కాంపోజిషన్ రాయలేదని తెలియంగానే "ఊళ్లో హిందీ సినిమాలన్నీ చూశావా ?" అన్నా డతను. నలభై మంది ఉండే క్లాసు. నలుగురు ఆడపిల్లలు తప్పిస్తే మిగతా అందరూ మొగాళ్లు. శకుంతల కళ్లనీళ్ల పర్యంతమైంది. "చదువుకో దల్చుకున్నవాళ్లు స్కూల్‌కి రావాలి. సినిమాలు చూసి ....." అతని మాట పూర్తికాకుండానే వివశురాలై బెంచిమీద కూలిపోయింది శకుంతల!

క్లాసంతా నిశ్చేష్టితమైపోయింది. సావిత్రి స్నేహితు రాల్ని లేవదీసి తన ఆసరాతో బైటికి తీసుకువచ్చి యిల్లు చేర్చింది. సూర్యారావుగారు బక్క కోపంతో చిందులు తొక్కితే సావిత్రి అడ్డుపడిందిట.

అంత బలహీనురాలు శకుంతల

ఆ తర్వాత పాపారావు మళ్లీ ఆమె జోలికి రాలేదట. భయపడి ఉంటా డనిపించింది. మనం గమనించంగాని, పరమ దుర్మార్గులని పేరు తెచ్చుకున్న వాళ్ల గుండెలు చాలా బల హీనంగా ఉంటాయి.

పెళ్లయిన రెండు నెలలకే నేను సావిత్రిని తీసుకు బొంబాయి వచ్చేశాను. పేరు గొప్ప, ఊరు దిబ్బ అనిపించే ఉద్యోగం నాది. అదీగాక వందల మైళ్ల దూరంనించి ప్రతి పండక్కి అత్తవారింటికి వెళ్లటం సాధ్యమయ్యే విషయం కాదు. ఐతే ఒక ఏడాది వరకూ శకుంతల సంగతులు కాస్తో కూస్తో తెలుస్తూనే ఉన్నాయి—సావిత్రికి ఆమె రాసిన ఉత్త రాల ద్వారా. ఆ తర్వాత ఉత్తరాలూ ఆగిపోయాయి. అందుకు కారణం జీవిత ప్రవాహమే అనిపిస్తుంది. ప్రాణప్రదంగా పెంచు కున్న సంబంధాలే మనకు తెలియకుండా కాలగర్భంలో హరిం చుకు పోతాయి. అందుకు ఎవర్నీ తప్పు పట్టలేం కూడా. శకుంతల సంగతి సరే. నా కెంతమంది ఆప్తమిత్రు లుండే వాళ్లు ? వాళ్లలో ఎంతమందితో సంబంధా లున్నా యిప్పు డని తల్చుకుంటే విరక్తి కలుగుతుంది, నామీద నాకే. జీవితం కూడా ఒక ప్రయాణంలాంటి దన్నమాట నిజమనిపిస్తుంది.

ఆనాటి శకుంతల!

శకుంతలని పదేళ్ల తర్వాత ఫర్లాంగు దూరంలో మసక వెల్తుర్లో చూసి గుర్తుపట్టటం అతిశయోక్తి నిజానికి. కని పించిన మనిషి శకుంతలేనని అనిపిస్తున్నా కాలేకపోవటానికి కూడా ఆస్కారం ఉంది. ఆమె బొద్దుగా ఉంది. జుట్టుని బర్మాముడి (లాంటి దేదో !) వేసుకుంది. (సావిత్రి ఆపని చెయ్యకుండా ఆపేసరికి నా మచ్చ హాసింది). పక్కన ఎవరో యువకు డున్నాడు. అత డామె భర్త అనుకోవటమూ ఊహా గానమే. కాని, ఏదో సిక్త్‌సెన్స్ ఆమె శకుంతలేనని హామీ యిస్తోంది.

"శకుంతల సావిత్రీ ?" అన్నాను.

"ఎక్కడ ?"

సావిత్రి ఆత్రం చూసేసరికి నవ్వొచ్చింది. ఆమెవేపు చూపించి "అదుగో" అన్నాను.

"అదా ? .... వేళాకోళంగా ఉందా ?" అన్నది మూతి ముడుచుకుని.

"పందెం కడతావా ?"

"దబాయించకండి."

"ధైర్యం ఉంటే పందెం కట్టరాదూ ? ఒక్క ఐదు రూపాయలు చాలు."

"పదండి."

బిల్లు చెల్లించి కిందికి వచ్చాం. శ్రీలక్ష్మి యింటికి పోదా మని కాబోలు మారాం ప్రారంభించింది. ఎలాగో సద్దిచెప్పి టీ కొట్టోకి వచ్చేసరికి వాళ్లిద్దరూ తిరిగి వస్తున్నారు.

రెండో వైపు

"ఇప్పటికైనా ఒప్పుకుంటావా ?" అన్నాడు.

"దగ్గరికి రానివ్వండి."

వాళ్ళిద్దరూ దగ్గరైనారు. దూరంనుంచి చూసిన రూపానికీ, దగ్గరనుంచి చూసిన రూపానికీ చాలా వ్యత్యాసం కనిపించింది. ఆమె శకుంతలే. బొద్దుగానే ఉంది కూడా... కాని, ఆమె ముఖంలో యిదివరకటి అమాయకత్వం లేదు. ఎందుకోగాని, శకుంతల్ని అలా చూడటం నా కిష్టంలేక పోయింది.

"గుడ్ యీవెనింగ్" అన్నాను.

వాళ్ళిద్దరూ చటుక్కున ఆగిపోయారు. ఒక క్షణం దాకా శకుంతల నోటివెంట మాట రాలేదు. నోరు తెరిచి చూస్తూ ఉండిపోయింది. పది సంవత్సరాల తర్వాత ఊరు కాని ఊళ్ళో తన బాల్య స్నేహితురాలిని కలుసుకుంటే కలిగే మొదటి అనుభూతి ఆమె నిలువునా కనిపించింది. ఆశ్చర్యం, ఆనందం, ఆవేశం మనిషిని స్థాణువును చేస్తాయన్న మాట నిజమనిపించింది.

"ఊఁ" అన్నది చివరికి.

"గుర్తున్నానా ?" అన్నది సావిత్రి.

"అబ్బే ! నువ్వెలా గుర్తుంటావే ? ఎవరో పల్లెటూరి పైతు పట్నం చూడటానికి వచ్చిం దనుకుంటున్నాను. నువ్వు నువ్వేనన్నమాట" అన్నది శకుంతల.

ఆ మాటల్లో మృదుత్వంలేదు.

వెర్రి మొర్రి ఊహాగానాలు చెయ్యటం కాదు. ఆమెను గురించి దుర్మార్గంగా ఊహించటమూ కాదు. ఇదివరకటికీ యిప్పటికీ శారీరకంగా చాలా మార్పు వచ్చిం దామెలో అని చెప్పటమే నా ఉద్దేశ్యం.

"అనుకుంటావు, అనుకోవు మరి. పెద్దదానివైపోయావు" అన్నది సావిత్రి.

"కాదేమిటి మరి ? ఇప్పుడు నేను మావూరి మహిళా మండలి ప్రెసిడెంటును."

"నువ్వా ?"

"ఆహా. నేనే."

మధ్యలో కలుగజేసుకుని "వా రెవరో పరిచయం చెయ్య లేదు." అన్నాను.

"సారీ !.... వీరు చక్రధరరావుగారని యింజనీరు. ఈ ఊళ్ళోనే ఉంటున్నారు. స్నేహితులు" అని అతనికి మమ్మల్ని కూడా పరిచయం చేసింది శకుంతల.

నమస్కారా లైనాక "ఇక్కడ కాసేపు కూచుందామా?" అన్నాను.

"నోనో ! అర్జంటుగా మైలాపూర్ వెళ్ళాలి. మీ అడ్రస్ యివ్వండి. రేపు మధ్యాహ్నం వస్తాను."

"కాసేపుండే పోదాంగా ?" అన్నాడు చక్రధరరావు.

"వాళ్ళు దొరక్కపోతే చాలా అవస్థ పడాలి."

"మీ యిష్టం."

పాకెట్ బుక్‌లోంచి కాయితం చింపి అడ్రస్ రాసి యిచ్చాను. మర్నాడు మధ్యాహ్నం రెండు గంటలకల్లా వస్తా నని చెప్పి అతనితో కలిసి వెళ్ళిపోయింది శకుంతల. నేను అసంకల్పితంగా ఇసకలో కూలబడ్డాను.

సావిత్రి కూడా కూచుని "పెళ్ళి చేసుకున్నట్టుంది" అన్నది కొంతసేపటికి.

"ఊఁ" అన్నాను.

"చాలా మారిపోయింది."

"ఎందువల్ల నంటావు ?"

"నాకేం తెలుస్తుంది ?" అన్నది సావిత్రి నవ్వి.

నిట్టూర్చవలసి వచ్చింది. సామెత చెప్పినట్టు తాడని ముట్టుకుంటే పాము కరచిన ట్లనిపించింది. మనస్సు చివుక్కు మన్నది. ఎందుకనో చెప్పలేను గాని సావిత్రి మొహంలోకి ధైర్యంగా చూడలేకపోయాను. సావిత్రి కూడా నావంక చూడ కుండా గీతలు గీస్తూ కూచుంది.

"ఇంటికి పోదామా ?" అన్నాను.

"ఊఁ" అన్నది సావిత్రి లేస్తూ.

ఆ రాత్రంతా శకుంతలను గురించిన ఆలాపనతోనే గడచి పోయింది. రంగారావు ఇంటికి తిరిగొచ్చేసరికి చాలా రాత్రై పోయింది. నిద్రపోతున్నా మనుకుని కాబోలు అతను మా గదిలోకి రాలేదు. నాకూ, సావిత్రికి కూడా అర్ధరాత్రయినా నిద్ర రాలేదు. ఒక స్నేహితురాల్ని గురించిన ఆలోచన అంత వేధించటం వినేవాళ్ళకి అతిశయోక్తిగా ఉంటుందేమో గాని, మాకు మాత్రం కాదు. సూర్యారావుగారిని చెప్పుకోదగ్గ ంత బాగానే ఎరిగున్నాం. శకుంతల తల్లి కూడా బాగా పరిచయస్తు రాలే. సూర్యారావుగారు కోమల హృదయుడే గాని బేల మనస్కుడు కాదు. శకుంతల తల్లి దగ్గరా చనువుతోపాటు భయమూ భక్తీ ఉండటం నా అనుభవమే కాదు సావిత్రి అనుభవం కూడా. వాళ్ళిద్దరూ కూతుర్ని యిలా తయారవ నిచ్చారంటే అందు కేదో బలమైన కారణం ఉండి ఉండాలి. లేక శకుంతలని చేసుకున్నవాడికిలాంటి పనులు సరదా ఐనా

ఐవుండాలి. సంఘసేవికల్ని విమర్శించటం కాదు. ఆ 'రొటీను' మనుష్యుల్లో తెచ్చే మార్పు సంగతి.

తెల్లవారాక కాఫీలు తాగుతుండగా రంగారావుతో చెప్పాను మరో యిద్దరు అతిథులు మధ్యాహ్నం రాబో తున్నారని. అతను నవ్వి "అలాగే! మంత్రసానితనం ఒప్పు కున్నాక తప్పేదేముంది ?" అన్నాడు.

"వాళ్ళెవరండి" అన్న దతని భార్య.

రంగారావు, నవ్వుతూ "రాత్రి స్టూడియోలో ఒక బాల్య స్నేహితుడు కలిశాడు. నాకోసమే వచ్చాట్ట. అతనూ ఈపూట ఇక్కడికి కొస్తానన్నాడు" అన్నాడు.

"సరిపోయింది" అన్నది సావిత్రి.

"అతనిదో చిత్రమైన కథ నారాయణా! మేం ఇద్దరు స్కూల్‌ఫైనల్ దాకా కలిసి చదువుకున్నాం. నాతో చాలా స్నేహంగా ఆత్మీయంగా ఉండేవాడు. వాళ్లది బాగా ఉన్న కుటుంబం కాదు. వాళ్ళ నాన్నగారు చిన్నతనంలో మంచం పట్టటంచేతా, యితర్త్రా పెద్ద అండ ఏమీ లేక పోవటంచేతా వాళ్ల సంసారం చాలా ఒడిదుడుకులుగానే సాగు తుండేది. ఐతే ఆ సంగతి అతనేనాడూ బయట పెట్టుకునే వాడు కాదు. అస లెక్కువగా మాట్లాడేవాడే కాదు. గొంతు కూడా అదో రకంగా ఉండేది. అతనంటే స్కూల్లో చాలా మందికి మంచి అభిప్రాయం ఉండేది కాదు.

"స్కూల్‌ఫైనల్ తరువాత నేనూ అతనూ విడి పోయాం. మెడిసిన్ చదవాలన్న ఉబలాటం కొద్దీ నేను మైసూర్ రావటం, అక్కడే చివరికి ఆనర్సు పూర్తి చేయటం జరిగింది. అప్పుడప్పుడు అతని దగ్గర్నుంచి ఉత్తరాలు వస్తూ ఉండేవి. వాటినిబట్టి అత నేదో స్కాలర్‌షిప్ లాంటిది సంపాయించుకుని పోస్టు గ్రాడ్యుయేట్ కూడా ఐనాడని తెలి సింది. అతని బి. ఏ. పూర్తయిన ఏడే అతని పెళ్ళి కూడా ఐంది. ఆ సంవత్సరమే మా నాన్నగారు పోవడంచేత ఆస్తి వ్యవహారాలన్నీ నా నెత్తిన పడి పెళ్ళికి వెళ్ళలేక పోయాను. పెళ్ళి తర్వాత కొన్నాళ్ళకి వాళ్ళిద్దరి ఫోటో పంపించాడు. ఆ అమ్మాయి అప్సరసలా ఉంది. కాకిముక్కుకు దొండపండు అని ఆక్షేపిస్తూ ఉత్తరం రాశాను. 'కాంప్లిమెంట్‌కి థ్యాంక్స్' అని ఉత్తరం రాశాడు. అంత చక్కని అమ్మాయిని పెళ్ళాడ చేయగల తన 'లక్కు'ని నేను మెచ్చుకున్నాను. ఆ తర్వాత అతని ఎమ్మే పూర్తయింది. కాపురం పెడుతున్నాననీ, అప్పటి కైనా ఒకసారి 'రాగలడవలసిందనీ' ఉత్తరం రాశాడు. నా పను లన్నీ చక్కబెట్టుకుని బయల్దేరదా మనుకుంటుండగా అతని దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది 'ఆమె ఆత్మహత్య చేసుకుందని.'

ఉల్కిపడ్డాం నేనూ సావిత్రీను.

"ప్రయాణం అనుకోకుండా వాడి దగ్గరకే వెళ్ళాను. వాణ్ణి చూసేసరికి గుండె చెరువైపోయింది నాకు. పిచ్చెత్తినట్లు ఒక్క మాట కూడా మాట్లాడనివాడు నన్ను కావలించుకుని బావురుమని ఏడిచేశాడు. వాణ్ణి ఓదార్చేసరికి నా తలప్రాణం తోకకి వచ్చింది. కర్మకాండంతా ముగిసిందాకా ఉండి సెలవు తీసుకు వచ్చేశాను.

ఒక భార్యని అంతగా ప్రేమగా చూసుకునేవాడ్ని ఎక్కడా చూడలేదని నా కళ్ళు చెమ్మగిల్లాయి. ఇరుగు పొరుగువాళ్ళ, అల్లా చెబితే అందులో కొంత అతిశయోక్తి ఉందనుకోవా ? వాడి అత్తమామలే అలా చెప్పటంతో అది ఆత్మహత్య నాకో మిస్టరీ అయింది. ఆ అమ్మాయి ఎందుకు ఆత్మ హత్య చేసుకుందో ఆ కారణం ఆమె తల్లిదండ్రులకీ, వాడికీ కూడా తెలియదనే విషయం కూడా తెలుసుకున్నాను. నేను ఆ సంగతి తెలుసుకోవటానికి ఆట్టే ప్రయత్నించలేదు— సభ్యత కాదు గనక.

ఆ తర్వాత వాడితో సంబంధాలు తెగిపోయాయి. ఇల్లూ ఉన్న ఊరు విడిచి ఆ తర్వాత ఎక్కడో ఉద్యోగం సంపాయించుకున్నాడని కర్ణాకర్ణిగా తెలిసింది. ఆ విషాద సంఘ టన జరిగిన మూడేళ్లకి కాబోలు ఎవరో అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడని తెలిసింది. ఎవరో తల్లి దండ్రి లేని అమ్మా యిట. ఆ సంగతి కూడా రాశాడు కాదు. నేనే అడ్రస్ సంపాయించి రాస్తే ఆ ఉత్తరం తిరిగొచ్చింది. ఆ తర్వాత వాడి జీవితం ఎన్ని మార్పులు పొందిందో నిజంగానే గాని చూడలేదు. ఆ అమ్మాయి వాడి ప్రాణానికి యమపాశంగా తయారైందిట. వాడ్ని కష్టపెట్టడమే కాక, తోలు బొమ్మను చేసి ఆడిస్తోందట."

రంగారావు చెప్పిందంతా విన్నాక మనసంతా ఏదోలా అయిపోయింది. కొందరి జీవితాలు అలా వ్యర్థప్రాయంగా, ఎండ మావుల్లా సాగిపోవాలని రాసి ఉంటుంది కాబోలు. డబ్బు లేక పోతే బతకొచ్చు. చదువూ, హోదా లేకపోయినా బాధలేదు. కాని, కావాలనుకొన్నది ప్రకృతి పైబడి కాటువేస్తే ఆ మని షిని గురించి జాలిపడటం తప్ప ఏం చెయ్యగలం ?

"తన గోడు చెప్పుకున్నా డన్నమాట ?" అన్నది రంగా రావుగారి భార్య.

"ఇంకా నయం ! నవ్వుతూ తను చాలా సుఖపడు తున్నట్టు చెప్పుకొచ్చాడు. తన భార్య అప్సరసలా ఉంటుందిట. చాలా తెలివైందిట. ఆమెను తీసుకుని వస్తానన్నా డిక్కడికి."

''అంతా ఊహాగానం చేశావన్నమాట.''

''కాను మరి ! చక్రపాణికి అదేగా పని ?''

నవ్వొచ్చింది—ఆమాట అంటున్నప్పటి రంగారావు మొహం చూసి. ఆ అమ్మాయి—అంటే రంగారావు భార్య చాలా చిలిపిది. ఇరవయ్యారో ఏడు నడుస్తున్నా చిన్న కుర్రాడిలా ఉలికిపడతాడు రంగారావు. ఇంతకీ ఆ మిత్రుడి జీవితాన్ని గురించిన వివరాలన్నీ ఆ చక్రపాణిగా రెపలో చెప్పాడన్న మాట తెలియునో.

''మధ్యాహ్నం మళ్ళీ రికార్డింగేదీ లేదుగా ?'' అన్నాను నవ్వుతూ.

''లేదులే. ఉన్నా కాన్సిల్ చేసుకుంటాను.''

''నిన్న వేశారుగా ?'' అన్న దతని భార్య.

''నిన్నటి దాని సంగతి వేరు.''

''జాన్నండి. మీ ఫేవరిట్ డైరెక్టరు, ట్యూనుగా నరి ?''

ఆ తర్వాత ఆ ట్యూన్ గురించీ, సదరు సంగీత దర్శకుడి సామర్థ్యాన్ని గురించీ అరగంటసేపు చెప్పాడు రంగారావు. కళ కళ కోసమే అన్నది కడుపు నిండినవాడి సిద్ధాంతం అని ఒక వాదన ఉన్నది. రంగారావు స్వతహాగా శ్రీమంతుడు. అతనికీ పాటలు పాడడం హాబీ లాంటిది. అతనికి నచ్చిన వాటినే అంగీకరించగల దమ్ము ఉన్న దతనికి. అతని మాటల్లోనూ, ప్రవర్తన లోనూ కళ మీద అభిమానమూ, స్థాయిమీద నమ్మకమూ కనిపించాయి. అది అందరికీ అవశ్యం కాదన్న—లేక కానక్కరలేదన్న సిద్ధాంతం ఉండదనుకుంటాను. కళాకారుడూ బతకాలి. కాని, అందుకూ ఓహద్దు ఉండదా అని ? మోజుని డబ్బు చేసుకుందామన్న లాపత్రయానికీ, బతకాలనిపించటానికీ చాలా తేడా ఉంది.

ఆపూటంతా సరదాగా గడిచిపోయింది. పిల్లదానికి, రంగారావు భార్యకీ బ్రహ్మాండంగా జోస్తీ కలిసిపోవటంచేత దాని గొడవ చాలాభాగం ఆమే చూసుకోసాగింది. భోజనాలైన తర్వాత కాసేపు నలుగురం పేకాడుకున్నాం. ఒంటిగంటన్నరకే సావిత్రి, రంగారావు భార్య వంటింటి ప్రవేశం చేశారు. నేనూ రంగారావూ, సిగరెట్లు కాల్చుకుంటూ ముందు గదిలో కూచుని ఉండగా వీథి తలుపు చప్పుడైంది.

''అతిథులు కాబోలు'' అన్నాడు నవ్వుతూ.

రంగారావు వెళ్లి తలుపు తీయటమూ ''హలో హలో'', అనటమూ నాకు లోపలికే వినిపించాయి. ''ఒక్కడివే వచ్చావేం'' అని అత నడిగిన ప్రశ్నకు 'అతిథి' యిచ్చిన జవాబు మాత్రం వినిపించలేదు. రెండు క్షణాల తర్వాత ల యిద్దరూ లోపలి కొచ్చారు.

రంగారావూ, అతిథీ లోపలకు వచ్చారు. అతనికి ముప్పయి సంవత్సరాలకన్నా ఎక్కువ వయసుండదు. రంగారావుకన్నా పొడగరి. చామనచాయగా ఉన్నాడు. మనిషి ముఖములో సంస్కారమూ, సభ్యతా ఉట్టిపడుతున్నాయి. రంగారావు చెప్పింది కొంతవరకు నిజమే. అతనిలో మంచితనమే కనిపించింది.

మా యిద్దరికీ పరిచయం చేశాడు రంగారావు. ఇద్దరం షేక్‌హాండ్స్ యిచ్చుకున్నాం.

రంగారావు ''లోపలికి వెళ్లి రాధతో చెప్పి వస్తాను'' అని లోపలికి వెళ్లిపోయాడు.

నాకు అతనితో ఏం మాట్లాడాలో తోచలేదు. ఆతనేం ఉద్యోగం చేస్తున్నాడో, ఏ ఊళ్లోనో, జీతం ఎంతో ఇలాంటి చొప్పదంటు ప్రశ్నలు వెయ్యొచ్చును. కాని అది నాకు యిష్టం లేకపోయింది. అతనూ నాలాగే ఏం మాట్లాడాలో తోచక దిక్కులు చూడసాగాడు.

నేనూ అతనితో ఏమీ మాట్లాడలేక పోవటానికి టాపిక్ దొరక్కపోవటమే కారణం అని చెబితే అది అబద్ధం అవుతుంది. ఒక చిత్రమైన అనుభూతి ఏదో నా మనసులో నిండిపోయింది. అతని పరిచయం కాంగానే అది ఇదమిత్థమని చెప్పలేను. కొన్ని పేర్లమీదా, కొన్ని వస్తువులమీదా మనం ఒక రకమైన శత్రుభావాన్ని ఏర్పరచుకుంటాం. అలా ఏర్పరచుకోవటానికి కారణాలుంటే ఉండవచ్చు. కాని, వ్యక్తి మారినా పేరునుబట్టి అదోలా అనిపించటం మంచి లక్షణం కాదు. అలా అనిపించటాన్ని ఏమంటారో తెలియదు. అతని పేరు వినంగానే అలాగే అనిపించింది. అతని పేరు పాపారావు.

రంగారావు లోపల్నుంచి తిరిగొచ్చి ''రాళ్లలా కూచున్నారేమిటోయ్ ? .... ఏదన్నా మాట్లాడండి'' అన్నాడు.

''మాకు అమ్మా నాన్నా పస ఎక్కువగా పొయ్యలేదు' అన్నాను నవ్వుతూ.

''నేను వసపిట్ట నంటావా ?''

పాపారావు కూడా నవ్వాడీసారి. ''అప్పటి ఉడుకుమోత్తనం యింకా తగ్గలేదు'' అన్నాడు.

''సంతోషించాం గాని .... మీ బెటర్‌హాఫ్‌గారేరీ ?'' అన్నాడు రంగారావు.

''రావాలి ?'' అన్నా డతను.

రంగారావు భార్య లోపల్నుంచి కాఫీ, ఫలహారాలు తీసుకు వచ్చింది. రంగారావు ఆమెను అతనికి పరిచయం చేశాడు. ఆమె నమస్కారం చేసింది.

"మిమ్మల్నెక్కడో చూశాను" అన్నాడు పాపారావు.

ఆమె నవ్వుతూ "వనమాలా మేమూ కలిసి చదువుకున్నాం" అన్నది.

"తమాషాగా ఉందే! .... ఇంతవరకూ చెప్పలేదేం?" అన్నాడు రంగారావు.

"నా కెలా తెలుస్తుందయ్యా?" అన్నా డతను.

"నాకు మాత్రం ఎలా తెలుస్తుంది? ఒకే పేరున్న వాళ్ళు ఎందరైనా ఉండవచ్చుగా?" అన్నది రంగారావు భార్య.

"బాగా చెప్పారు" అన్నాడు పాపారావు.

రాధ నవ్వుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది. ముగ్గురం కబుర్లు చెప్పుకుంటూ టిఫిన్ తినసాగాం. పాపారావు ఏదో ఆలోచనలో ఉండడం పసిగట్టి, "ఏమిటి ఆలోచిస్తున్నారు?" అన్నాను. లోపల గుమ్మంలో అటూ యిటూ తిరుగుతూన్న సావిత్రిని అతను గమనించటం నేను చూశాను.

"మరో ఆశ్చర్యకరమైన సంగతి" అన్నా డతను నవ్వుతూ.

"చెప్పండి" అన్నాను.

పాపారావు సమాధానం చెప్పేలోపలే బైట తలుపు చప్పుడైంది. రంగారావు వెళ్ళి తలుపు తీసి గుమ్మంలో నిల బడి నావేపు చూసి "ఎవరూ?" అన్నాడు. నే నామెను గుర్తుపట్టాను. లేచి వెళ్ళి "మా అతిథులే! రా శకుంతలా" అన్నాను. శకుంతల లోపలికి వచ్చి "అన్యాయం అన్యాయం నేను రాకుండానే టిఫెన్ తింటున్నారా?" అన్నది.

"నీకు మిగిలే ఉంటుందిలే" అన్నాడు పాపారావు.

"సావిత్రి ఏదీ?" అంటూ సుడిగాలిలా లోపలికి వెళ్ళి పోయింది శకుంతల. ఆమె కూడా తెలుసా పాపారావుకి అని ఆశ్చర్యపోయాను. ఎక్కడో చదివాను. ఈ ప్రపంచం చాలా చిన్నదిట. ఇలాంటప్పుడు చూస్తే అది బుజువవుతుంది.

"శకుంతల అని మా ఆవిడ క్లాస్‌మేట్" అన్నాను రంగారావుతో.

"మా ఆవిడ కూడాను" అన్నాడు పాపారావు.

దాదాపు ఐదు నిముషాలదాకా నేనేమీ మాట్లాడలేక పోయాను. ప్రొద్దున రంగారావు చెప్పిన కథ నా మనస్సులో రింగ్‌మన్నది. శకుంతలను రంగారావు అంతవరకు చూడనైనా చూడలేదు. అతని కాపురం గురించి చెప్పిన చక్రపాణి ఎవరో అబద్ధాలు చెప్పిఉండక పోవచ్చు. ఈ పాపారావు ఆమెతో కాపురంచేస్తూ అష్టకష్టాలూ పడుతున్న మాటలో కొంతైనా నిజముండకపోదనిపించింది. పదేళ్ళ క్రితం శకుంతలకు, ఇప్పటి శకుంతలకు చాలా తేడా కనిపిస్తున్నది గదా? క్రీగంట రంగారావు వంక చూశాను. అతని ముఖం దెబ్బ తిన్నట్టుగా జేవురించిపోయి ఉంది. నా భార్య స్నేహితురాల్ని గురించి అతను పరుషంగా మాట్లాడినందుకు నేనేమన్నా అనుకుని పోతున్నానేమో నన్న బాధ అతని ముఖంలో స్పష్టముగా కనిపించింది.

పాపారావు నవ్వుతూ "ఈసారి మీ యిద్దరూ బిగుసుకు పోయారే?" అన్నాడు.

నాకు సిగ్గేసింది. "శకుంతలా, మా ఆవిడా చదువు కున్నారులెండి! అందుకని ...." తోచింది నసిగాను.

"అదే నేను ఇందాక చెప్పబోయింది .... మీ ఆవిడ పేరు సావిత్రి కదూ?" అన్నా డతను.

"మీరు ...." అన్నాను అనుమానంగా.

"వాళ్ళ ఎసెల్సీ క్లాసులో టీచర్ను" అన్నా డతను.

ఆమాట అతి సాదాగా అనేశాడు పాపారావు. తగిలిన వేలుమీద తిరిగి తిరిగి దెబ్బలు తగలటం ప్రారంభిస్తే ఆ దెబ్బల వల్ల కలిగే బాధ మొదటిసారంతగా ఉండదు. మనసు కూడా అంతే. ఏదైనా అనుభూతి మనుసుని ఉక్కిరిబిక్కిరి చేస్తే నోట మాట రాదు మనిషికి. అంతేకాదు. మనసు ఒక రక మైన నిశ్చలతలో పడిపోతుంది. పాపారావు చెప్పిన సంగతి అందుకే నన్ను అంతగా కదిలించలేదు.

ఆ క్షణాన పాపారావును గురించి ఏమనిపించిందో స్పష్టంగా చెప్పలేను. అతని గురించి రెండు రకాలుగా విని ఉండటం కూడా ఆ రకమైన స్తబ్ధతకి కారణమేమో తెలి యదు. టిఫెను తింటూ అతనివంక క్రీగంట పరిశీలనగా చూస్తూ కూచున్నాను.

రంగారావు, "చాలా బావుందికదూ?" అన్నాడు నవ్వుతూ.

పాపారావు తల ఊపాడు. "బహుశా నారాయణగారు నన్ను గురించి యిదివరకే విని ఉంటారు. కదండీ?" అన్నాడు నా వంక తిరిగి.

నేను ఇబ్బందిగా తల ఊపి ఊరుకున్నాను.

"మీరు బొంబాయిలో ఉండగానే మా పెళ్ళి జరిగింది. ఆ సంగతి ఉత్తరం రాశాం గూడా. డి. ఎల్. ఓకి వెళ్ళి తిరిగొచ్చేసింది."

రెండో వేపు

''అలాగా ?'' అన్నాను.

''ఆ తర్వాత నేనూ ఆ ఊరు విడిచిపెట్టేశాను. శకుంతల అంటూ వుండేది గాని, అశ్రద్ధవల్ల మళ్లీ మీజాడ కనుక్కోలేక పోయాను.''

ఆ తర్వాత సంభాషణంతా సినిమాలవేపూ పాటలవేపూ తిరిగిపోయింది. పాపారావు మాటల్లో రంగారావు సంగీతం మీద మంచి గురీ, గౌరవమూ కనిపించాయి. కొంతసేపు అయినాక ''కొత్త రికార్డులొచ్చాయి. వింటారా ?'' అన్నాడు రంగారావు.

''వినిపించితే అంతకన్నానా ?'' అన్నాడు పాపారావు.

''మీ రిద్దరూ పోయి వినండి. నేను శకుంతలతో మాట్లాడి వస్తాను'' అన్నాను, ఆ రికార్డులన్నీ అంతకు ముందే విని ఉండటంచేత. వాళ్లిద్దరూ వెళ్లిపోయారు.

నేను లోపలి గదిలోకి వచ్చేసరికి శకుంతల ధాటీగా ప్రజలను గురించి, వారి హక్కుల్ని గురించీ ఉపన్యసిస్తోంది. రంగారావు భార్య, సావిత్రి నోళ్ళు తెరుచుకుని వింటున్నారు. నాలో నాకే నవ్వొచ్చింది. మాష్టరుగారు కోప్పడితే క్లాసులో ముడుచుకుపోయిన పిల్ల ! ఎంత మార్పు !

నన్ను చూడంగానే ''రండన్నయ్యా'' అన్నది శకుంతల. నేను పోయి సావిత్రి పక్కన కూచుని ''పిల్లదేదీ ?'' అన్నాను. రంగారావు భార్య ''పక్క యింటి పాపతో ఆడుకుంటోంది. పిలవనా ?'' అన్నది. ''అక్కర్లేదులెండి !.... ఏం శకుంతలా? అన్నాను.

''చాలా విశేషా లున్నాయి ! .... అయినాగానే మీరూ చాలా మారిపోయారు'' అన్నది శకుంతల.

''ఏమిటో ఆ మార్పు ?''

''ఏమండీ రాధగారూ ? ఆయన్లో మార్పు లేదూ ?'' అన్నది శకుంతల ఆమెవేపు తిరిగి.

రాధ నవ్వి ఊరుకున్నది.

''పోనీగాని .... మీ విశేషా లేమిటో చెప్పు ? నాన్న గారూ, అమ్మగారూ కులాసాగా ఉన్నారా ?'' అన్నాను.

''బావుంది !.... మీ 'పెళ్లయిన రెండో ఏడే పోయా రిద్దరూను.''

''రామరామ !.... ఏమిటి సుస్తీ ?''

''ఏమీలేదు. ఆయనకున్న బలహీనం మీకు తెలుసును కదా ? ఏదో వార్షిక సంచికకి బొమ్మలు గీయవలసొచ్చింది. రాత్రింబగళ్లూ శ్రమపడ్డారు. బొమ్మలు పూర్తయినాయి! ఆయనా పూర్తయిపోయారు.''

సూర్యారావుగారు పోవటం నాకు చాలా బాధ కలిగించింది. ఆత్మీయులు పోతే బాధపడటం కన్నా ఏం చెయ్యగలం ?

'ఆ దిగులుతోటే అమ్మ మంచం పట్టింది. ఆవిడ మొండితనం మీకూ తెలుసునుగా ? మందులేవీ పుచ్చుకోనని మొరాయించింది. కొన్నాళ్లు బతిమాలటం చేశాను. చివరికి విసిగేసి మానేశాను. ఒకరోజున తలకాయనెప్పిగా ఉన్నదన్నది. అపుడు మాత్రం మందు ఆస్ప్రోలిడన్ మాత్రలు తెచ్చి యిచ్చాను. ఒకటో రెండో వేసుకుంది. అంతే. ఆ మర్నాడు నిద్ర లేవలేదు'' నవ్వేసింది శకుంతల. సావిత్రి కళ్లు ఒత్తుకోవటం కంటి చివర్నించి చూశాను.

''ఆ తర్వాత ఈయన పాలబడ్డాను.''

''అదేమిటి ?''

''అదంతా పెద్ద కథ లెండి. అమ్మా నాన్నా పోయింతర్వాత ఆ యింట్లో ఒక్కదాన్నీ ఉండలేకపోయాను. ఎవరెవరో వచ్చి సానుభూతి ఒలకబోస్తూ ఉండేవారు.. కొన్నాళ్లకి చిరెత్తుకొచ్చింది. నేను వెళితే ఆదరించేందుకు మావయ్యలూ, అత్తయ్యలూ ఉన్నారు. వాళ్ల దగ్గరికి వెళ్లడం యిష్టంలేకపోయింది.

ఒకరోజున ఆయనే మా యింటికి వచ్చారు. ఎందుకు వచ్చారో ముందు అర్థం కాలేదు. నాన్నగారూ, అమ్మ పోవటాన్ని గురించి చాలా సానుభూతిగా మాట్లాడారు. ఆయనకి నాన్నగారి బొమ్మలంటే చాలా యిష్టమట. నేను ఇకమీదట ఏం చెయ్యదల్చుకున్నానని అడిగారు. ఉద్యోగం చెయ్యాలనుకుంటున్నాను. ఆయనది నమ్మి ''చెయ్యగలవా?'' అన్నారు. నాకు వళ్లు మండిపోయింది. మనసులో ఆయన మీద కోపంగానే ఉంది. రాక్షసుడిలాంటి మనిషి పైగా ఎగతాళొకటి ! ''రోజులన్నీ ఒక రకంగానే ఉండవులెండి !'' అన్నాను. కాస్త కటువుగానే అన్నానని నమ్మకం. ఆ తర్వాత ఆయన రోజూ వచ్చేవారు. కాసేపు కూచుని అవీ ఇవీ మాట్లాడి వెళుతూ ఉండేవారు. నా కెందుకో గాని ఆయన ఏదో బాధపడుతున్నారనిపించేది. అడిగితే చెప్పేవారు కాదు. చివరి కొకరోజున—ఆ రోజున శుక్రవారం అనుకుంటాను. తలంటి పోసుకుని జుట్టు ఆరబెట్టుకుంటూ డాబా మీద కూర్చుని ఉన్నాను. వెనకనించి వచ్చి కళ్లు మూసేశా రాయన. ....''

శకుంతల ఆగటం చూసి ''ఆ్యఁ యుఁ'' అన్నాను.

సావిత్రి, రాధ నవ్వారు.

''ఆ తర్వాత చెప్పే దేవుంది ? పెళ్లి చేసుకుంటావా అని అడిగారు. అందులో తప్పేమీ కనుపించలేదు. ఆయన దక్షత

లేనివారు. నేనా ఎంతో ఒకర్ని పెళ్ళిచేసుకోక తప్పదు కదా ? ఆయనలో కాఠిన్యం ఒక్కటే చెడ్డగుణం. అది లేకుండా చెయ్యటం కష్టం కాదనిపించింది. ఒప్పుకున్నాను. కనకదుర్గ గుళ్ళో పెళ్లి చేసుకున్నాం.''

''ఇందులో నా కొక్కటే అర్థంకాలేదు.'' అన్నాను.

''అడగండి.''

''నువ్వు పాలిటిక్స్‌లోకి దిగటం ఏమిటని ?''

''స్త్రీ సంక్షేమం రాజకీయాలా ?''

''పెద్ద తేడా ఏముంది లెస్తూ ?''

''అందుకే మీ మొగాళ్ళని చూస్తే నాకు ఒళ్ళు మంట. ఏ పనైనా ఆడవాళ్ళు చేస్తున్నా రంటే చాలు అసూయతో దహించుకుపోతారు.''

ఆమాటే మరో స్త్రీ ఎవరన్నా అంటే, ఆఖరికి సావిత్రి అన్నా, మౌనంగా ఊరుకుని ఉండేవాణ్ని కాదేమో ! శకుంతల పరాయిపిల్ల. పైగా మేమూ యీ యింట్లో అతిథులమే. ఐతే ఆమె మాట నాకు ములుకులా గుచ్చుకోలేదని అబద్ధం చెప్పదల్చుకోలేదు. ఆ నెప్పిని మనసులోనే దాచుకున్నాను.

నేనే ఏదో అనబోతూ ఉండగా వెనక తలుపు తీసుకుని రివ్వున సుడిగాలిలా దూసుకువచ్చింది శ్రీలక్ష్మి. వాళ్ల అమ్మ అనుకున్నదేమో రావటమే వెనకనించి శకుంతలని వాటేసుకున్నది. శకుంతల ఏదో పామో, తేలో మీద పడ్డట్టుగా ఉలిక్కిపడి చెయ్యి వెనక్కి విసరింది. శ్రీలక్ష్మి ఆ తోపుకి విసురుగా పోయి గోడకి కొట్టుకుని కింద పడి ఘొరున ఏడవ సాగింది.

''ఛ ! ఛ ! అందుకే ఈ పిల్లలంటే నాకు అసహ్యం'' అన్నది శకుంతల, ఆ భావం తన మాటల్లోనే నింపి.

సావిత్రికీ, రంగారావు భార్యకీ కత్తివాటుకి నెత్తురు లేకుండా పోయింది ముఖాన. సావిత్రి ముఖాన ప్రస్ఫుటమైన ఆగ్రహరేఖల్ని, బాధను చూసి స్నేహితురాల్ని నాలుగూ దులిపేస్తుందనే అనుకున్నాను. రాధ మాత్రం చివాల్న లేచి పిల్ల దాన్ని దగ్గరకు తీసుకుని ఓదార్చ సాగింది. శ్రీ లక్ష్మి మొహాన గీరుకుపోయింది. కొద్దిగా నెత్తురు కూడా చిమ్మింది. రాధ దగ్గర ఉండకుండా రాగం తీసుకుంటూ నా దగ్గరికి వచ్చేసింది.

''ఎవరు తల్లీ ఈ మహంకాళి ?'' అన్నది శకుంతల భుజం దులుపుకుంటూ.

''వాళ్లే ! నేర్చుకుపోయావు'' అన్నది సావిత్రి నిరసనగా.

నా కక్కడ ఉండ బుద్ధికాలేదు. శ్రీలక్ష్మిని తీసుకుని ఇవతలికి వచ్చేశాను. జేబు రుమాలతో అశ్రుసిక్తమైన దాని ముఖం తుడిచాను. నుదుటిమీద గీసుకుపోయిన చోట బొప్పి కట్టేసింది దానికి. రంగారావు గదిలో పౌడరో, అయొడినో ఉండకపోదు అనుకుంటూ అతని గదిలోకి వెళ్లాను.

''.... ఆమె తెలివికీ, గుండె నిబ్బరానికీ నేను తగనని పిస్తుంది రంగా ! నేను అడగ్గానే ఎందుకు ఒప్పుకున్నదో ఆశ్చర్యమే'' అంటున్నాడు పాపారావు.

రంగారావు నేను రావటం చూసి ''ఏం జరిగింది ? .... అరెరె ! పాపకి దెబ్బ తగిలిందే ?'' అన్నాడు.

దెబ్బ ఎలా తగిలిందో చెప్పాలనే అనిపించింది నాకా క్షణాన. శకుంతల కథ వింటున్నంతసేపూ ఆమెమీద కలిగిన సదభిప్రాయం శ్రీలక్ష్మికి తగిలిన దెబ్బతో మటు మాయమైపోయింది. కాని, ఏదో శక్తి నన్నా పనినుంచి వారించింది. రంగారావు అందించిన పౌడర్రు శ్రీలక్ష్మి గాయంమీద అద్ది, దాని ఏడుపు ఆపేందుకు దాని చేతికో బిస్కట్ యిచ్చి తల్లి దగ్గరికి పంపేశాను.

''ఎన్నో ఏడు పాపకి ?'' అన్నాడు పాపారావు.

చెప్పాను.

'అలాంటి పాప తనకీ ఉంటే ఎంత బావుండును' అన్న భావం అతని ముఖంలో క్షణకాలం ద్యోతకమైంది. ''శకుంతలకి పిల్లలంటే యిష్టంలేదు'' అన్నాడు పైకి.

''విన్నాను'' అన్నాను. కాస్త కరుగ్గానే అని వుండవచ్చు కూడా.

అతను నా వంక అనుమానంగా చూసి, ఎందుకో తల వంకించి, ''క్షమించండి'' అన్నాడు.

''నిన్న చక్రపాణి కనిపించాడు మళ్ళీ'' అన్నాడు రంగారావు.

''నన్ను గురించి ఏమన్నా చెప్పాడా'' అన్నాడు పాపారావు.

''చాలా చెప్పాడు.''

''నువ్వు నమ్మావు, కదూ ?''

''ఎవరైనా అబద్ధాలు చెబుతారా ఉత్తి పుణ్యానికి.''

''ఆ లెఖ్ఖన వనమాలని నేను బాధపెట్టి చంపానంటావా ?'' అన్నా డతను.

''ఛ ఛ !''

''చాలా విచిత్రంగా చచ్చిపోయిం దామె. ఎందుకు చచ్చిపోయిందో ముందుగా తెలిసిఉంటే ఆమెను బతికించుకునేవాడ్నేమో ?'' అన్నా డతను.

''ఏమిటూ కారణం ?'' అన్నాడు రంగారావు.

రెండో వేవు

"ఆమెకు నన్ను పెళ్ళి చేసుకోవటం యిష్టంలేదుట రంగా ! ఆమె గర్భవతిగా ఉండగా మా పెళ్ళయిందట. నేను వెంటనే కాపురం పెడతాను గదా అని ఆ సాహసం చేశారుట వాళ్ళు. వసమూల కెలా యిష్టం ఉంటుంది చెప్పు ? నేను చదువుకోసం దూరంగా ఉండటంతో ఆమె 'లోపలి విషయం' నాకే చెయ్యవలసి వచ్చింది. అది ఆత్మవంచన, పరవంచన అని ఎంత తెలుసుగదురు ? ఆఖరికి మీ ఆవిడకి కూడా ఆ సంగతి తెలిసినట్లు లేదు. ఈ సంగతంతా ఆమె దాచుకోలేక, వెళ్ళగక్కలేక ఎంత బాధపడి ఉంటుందో ? ఆమె చనిపోయిన మర్నాడు, ఆమె గర్భవతి కావటానికి కారకుడైన మనిషురుగు నాతో యీ సంగతులన్నీ చెప్పాడు. నా చేతుల్లోనే శక్తి ఉంటే ఆతన్ని ఆరోజునే హతమార్చి ఉండేవాడిని. ఆతర్వాత నన్ను నేనే హతమార్చుకోవాలని ప్రయత్నించాను. శకుంతల తారస పడకపోతే, ఆరోజున ఆట్లా ఆ అమ్మాయి క్లాసులో మూర్ఛ పోకపోతే నే నిప్పుడు ఎవరి హత్యానేరానికో, ఆత్మహత్యా నేరానికో—ఏది మాత్రం ఖచ్చితంగా చేసుకోగల ఉమ్మొక్కడిని నాకు. కారాగారంలో ఉండేవాణ్ని."

"ప్రకాశ్ చెప్పిందంతా అబద్ధమన్నమాట ! ఫూల్ !" అన్నాడు రంగారావు.

విపారావు పకపక నవ్వాడు. "ఎంత తెలిగ్గా నిర్ణయం చేశావురా ? నేను చెప్పిందే ఎందుకు అబద్ధం కాకూడదూ ?" అన్నాడు.

రంగారావు ఒక్క మండినట్లుగా "కావచ్చు కావచ్చు" అన్నాడు.

"నాకు సీరాంటివాళ్ళే మరో యిద్దరు ముగ్గురు మిత్రులున్నారు. ప్రకాశ్ అలాంటివాడే. వాడికి ఎందుకో గాని శకుంతలంటే పడదు. నా బాగు చూడకుండా లోకం పిరమ్మత్తేం చేస్తుం దంటావు ? వాళ్ళిద్దరికీ క్షణం పడ దనుకో ! మీరు చెప్పండి నారాయణగారూ ! శకుంతల మహిళా సభలో చేరటం తప్పంటారా ?

"నాకు సిద్ధమూలేం తెలీదండి" అన్నాను.

"మెను తప్పించుకోవటం బాగా తెలుసు. శకుంతల మహిళాసభలో మెంబరు కావటం మొదట్లో నాకూ యిష్టం లేదు. తర్వాత తర్వాత ఆమె అభివృద్ధి చూస్తుంటే నాకే ఆశ్చర్యం వేస్తోంది. ఇప్పుడు మా ఊళ్ళో ఒక రకంగా ఆమె మూలానే నా ఉనికి తెలుస్తోంది. అది నాకు గర్వకారణం కాదంటారా ?"

"అంతేలే" అన్నాడు రంగారావు వెటకారంగా.

"అందరికీ ఒక రకమైన అభిరుచు లుండవు. ఆమె కున్న కోరికల్ని అణగదొక్కటం సబబా ?"

"ఎంత విశాల హృదయం !" అనుకుంటూ లోపలికి వచ్చింది శకుంతల. నే నామెవంకైనా చూడలేకపోయాను. ఒక క్షణం ఆగి "ఇహ వెళదాం వస్తారా?" అన్నది. 'వాళ్ళే వద, అట్టుగా వినిపించింది నాకు. విపారావు లేచి నుంచుని "వస్తా రంగా !" అన్నాడు.

"ఇవ్వాళ ఉండరాదూ ?"

"నో నో ! మళ్ళీ [illegible] వెళ్ళిపోవాలి. మరోసారి చూద్దాంలెండి" అన్నారు [illegible].

[illegible] వచ్చాం. [illegible] నిలబడి ఉన్నారు [illegible] నిలబడి ఉంది.

"వస్తాను సావిత్రీ !" [illegible]

వాళ్ళిద్దరూ [illegible].

శకుంతలనీ, విపారావుని [illegible] యిద్దరమూ [illegible]. "[illegible] !" [illegible] రావు. నాకూ అదే [illegible].

"ఏమంటాడు మీ మిత్రుడు ?" [illegible].

"ఎంతసేపూ భార్యామణిని [illegible] భాగ్యలక్ష్మిట !" అన్నాడు [illegible].

"మంచిదేగా ?"

"నువ్వేమిటి అలా ఉన్నావు ?"

ఏం చెప్పను ? [illegible] ఒకే ఆశ్చర్యపు పట్టున మనసుకి. [illegible] యీగా ఐపోవటానికి ఏదో ఒక [illegible] మాత్రం దంటూ వప్పుకోను. [illegible] విసలేదు. ? ఎంతమంది [illegible] మొగలి పొదల్లోనూ, మళ్ళే [illegible] యుట. ఉంటాయో, ఉండవో ? నేను [illegible]. కాని ఆ సంగతి వింటే ఎందుకో [illegible]. ఇప్పుడూ అలాంటి అనుభూతే [illegible]. [illegible] ఆరాటం, రూపం పొందని ప్రశ్నలు [illegible]. వేధవ ఊరు! ఈ ఊరు [illegible] ! [illegible] నేనే నవ్వుకున్నాను.

"చెప్పవేం" రెట్టించాడు రంగారావు.

చెప్పటాని కేమీ కనిపించలేదు. [illegible] ఊరుకుని "శకుంతల అలా ఎందుకు తయారైం దంటావు ?" అన్నాను.

అత నొక్క క్షణం ఏమీ మాట్లాడలేదు. అసలు నా ప్రశ్న అడగటం నా తెలివితక్కువ ! శకుంతల పూర్వం ఎలా ఉండేదో అతనికి తెలిసి ఉండదు. తెలిసినా అతని [illegible] ఈ సమస్య ఎలా [illegible] ? [illegible] చెప్తాడా ?

కాని, రంగారావు జవాబిచ్చాడు.

"ఆమె పగ తీర్చుకుంటోంది" అని.

వజ్ఞాలగ్గము

★

శ్రీ టి. వి. యం. అయ్యవారు

జలధిఁ దఱావఁ దఱువ సంభవించెనటంచు
బిందు-వేల్పుమ్రానుఁ జందమామ
లిచ్చెఁగాని సుజనుఁ డెచ్చటఁ బుట్టెనో
తెలుగనేను-చెప్పవే మహాత్మ!

అచ్చమైన ప్రకృతియగు సజ్జనునకు
నెట్టి చెట్టఁ జేసిరేని యితరు
లుప్పఁగల్లు తెచ్చి యొఱయనద్దము చాల
మెఱయుఁ గాక తళుకుతఱిగి చనునె?

ఒరులు పైనఁ గినియ నోపఁ డుత్తముఁ డెందు-
కినిసెనేని పాపమునుఁ దలపఁడు
తలఁచెనేని నోటఁబలుకఁడు - పలికినఁ
జెప్పరాని లజ్జఁ జిక్కువడును.

ఎట్టి కనలుఁ జిచ్చు ముట్టినగాని స
జ్జనుఁడు వేడిమాట జారనీఁడు
రాహు కోరలందు రాయుడిఁ జెందినఁ
గలువతేప వెలుఁగు లొలుకు సుధల.

చూచినంత వంతఁ బాచు-మాటాడిన
సర్వసౌఖ్యములను సంఘటించు-
నిట్టి పుణ్యపురుషుఁ బుట్టించి భూమికి
నిచ్చినట్టి విధిని మెచ్చవలయు.

ఒడ్లు చేసినఁ జేయకయున్న నైన
నుపకృతి నొనర్చు వారేమొ యుర్విఁగలరు
నికృతి జేసినవానికి నెరయలగ్గు
నాచరించు ధన్యాత్ములే యరుదుగాని.

ఒరులఁ గేలిసేయకుంటయుఁ దీయని
మాటలాడునట్టి మంచితనము
నెవరియందు మెఱయునే నట్టి సుకృతుల
కేటి కోళ్ల నిడుదు నెడఁదభక్తి.

1. అనువాదము.

ప్రాచీనగ్రంథ పరిష్కరణము

★

" రా ప్ర "

ఆంధ్రభాషా పరిణామ మేవిధముగా శిష్టజన వ్యవహారమునుండి గ్రాంథికతావస్థ నందినదో ఆ రీతిగానే, ఆంధ్ర కవితయు, శిష్టజన వ్యవహారమున నున్న మణి ప్రవాళ రచన నుండి, సంస్కృత గ్రాంథిక రచనగా పరిణామము చెందినది.

ఈనాడు మనకు నన్నయభట్టారకాది గ్రాంథిక రచనలే భాషాకవిత్వరీతుల నెఱుంగుటకు ప్రధాన సాధనములుగా నున్నవి. కాని యా మహాకవుల రచనలు, ఆయా దశలో స్థాయిత్వము నందిన యొక పరిణామ దశనే సూచించును. గాని, చరిత్రాత్మకముగా, నా పరిణామ వికాసములను గ్రహించు నవకాశము కల్పింపలేదు. భాషా, కవిత్వ రచనలు రెండింటి యందును నిట్టి చారిత్రక పరిణామమును వివరించి వాని పరిస్థితి దెల్పునవి శివకవుల రచనలు—వారి వ్యావహారిక గ్రాంథిక రచనలే దేశి మార్గ రచనలు. నన్నయాది కవులు—గ్రాంథిక సంప్రదాయమును నెలకొల్పి మార్గ రచనా విధానమును స్థిరపఱచిరి. శివకవులు—మార్గ కవితా రచనకు మూలమగు దేశి సంప్రదాయముల నాధారముగ జేసికొని—దేశి మార్గముల నొక నూతన ఫక్కిని సమ్మేళనమును చేసి, శాస్త్రీయముగా చరిత్రానుకూలముగ నొక పథకము నెలకొల్పిరి. 1 దేశి మార్గములను దేశీయములుగా చేయుట యనగా నర్థ వివిదియే—ఈ సందర్భమును బట్టియే, తెలుగున భాషా సాహిత్యములలో రెండు విధములైన సంప్రదాయము లేర్పడినవి.

(1) నన్నయ లేక కవిత్రయ సంప్రదాయము (మార్గ)

(2) శివకవి సంప్రదాయము—(దేశి—మార్గ)

మన వ్యాకరణములు, ఛందోలక్షణ గ్రంథములు కవిత్రయ సంప్రదాయానుసారముగనే రచింపబడినవి. అవియే వ్యాప్తిలోనికి వచ్చినవి. నేటి కాలమున సాహిత్య విమర్శన పథకమున కవియే యాధారములైనవి. అవి యొక నిర్దిష్ట పథకము ననుసరించుటచే భాషా సాహిత్యముల సక్రమ పరిణామము వాని మూలమున నెఱుంగుటకు సాధ్యము కాకపోయినది.

శివకవుల గ్రంథములు—మల్లికార్జున పండితు, నన్నెచోడ, పాల్కురికి సోమనాథుల రచనలు ప్రకటితములైన వెనుక, కవిత్రయ సంప్రదాయానుబద్ధులకు, మన పండితులకు విమర్శకులకు (ఏ ముగ్గురు నలువురికో తప్ప) నా గ్రంథములందలి భాష, రచనా పద్ధతి విలక్షణ మనిపించినది. నన్నెచోడుని కవిత లోకోత్తర మైనను, భాష నన్నయవలె ప్రసన్నముగా లేదట—ఎందుచేత—నన్నయ, పట్టుబట్టి, దేశి సంప్రదాయము విడిచి మార్గ సంప్రదాయము ననుసరించుటచేత. నన్నెచోడ డట్లుగాక—భాషలో దేశి సంప్రదాయము నాధారము చేసుకొని—రచించుటచేత— ఈ ముఖ్య విషయమును విమర్శకులు విస్మరించిరి!

శబ్ద స్వరూపములో, సమాస పరిపాటిలో నన్నయాదులకు శివకవులకు భేద మీదేశి మార్గ విధాన రచనా వైవిధ్యమే కాని వేఱుకాదు. కొన్ని యుదాహరణములను చూపుదును.

1. సంస్కృత శబ్దముల వర్ణ వ్యత్యయము :

నన్నయ సంస్కృతాంధ్ర శబ్దస్వరూపమును మార్పడు.
నన్నెచోడుడు శబ్దస్వరూపమును భాషా పరిణామ
పద్ధతిని రూపొందిన వానిని ప్రయోగించును.
హర్షము—అని నన్నయ ప్రయోగము.
హరుషము—అని శిథిల రూపము—నన్నెచోడుడు.

దేశి తెలుగున—పద మధ్యమున సంయుక్తాక్షరము లుండవు. తెలుగువారి యుచ్చారణలో సంయుక్తములు శిథిలము లగును. కాబట్టియే—హర్షము—అను సంస్కృత పదము—హరుషము—అను శిథిలోచ్చారణ రూపము ధరించి, యా వెనుక "అరుసము" అను తద్భవ రూపము దాల్చినది.

2. ఇట్లే యౌవనము అను శబ్దము చూడుడు—

నన్నయాదులు—యౌవనము అను రూపమునే వాడుదురు. నన్నెచోడుడు—యవ్వనము అని వాడును. ఇది దేశి యుచ్చారణ వలన నేర్పడిన రూపము. పదాదియందు సంధ్యక్షరముగాని, సంయుక్తాక్షరముగాని దేశీయం దుండదు. ('ఐ—ఔ' అయి—అవు లగుట నీ యుచ్చారణ స్వభావముననుసరించియే) దీనివలన తొలుత యౌవనము—యవ్వనము అయిన తెలుగుభాషలో పదాదిని 'య' కారము లేదు. కావున, యవ్వనము, జవ్వనముగా మారినది. (యముడు, జముడు ఇత్యాది.) జవ్వనమును మనము తద్భవముగా నంగీకరించుచున్నాము

1. ఈ రెండింటిని గూర్చిన వివరణము—'ఆంధ్ర వీరశైవ వాఙ్మయము' అన్న నా వ్యాసమును జూడదగును. భారతి రజతోత్సవ సంచి —1—32 పుటలు. (జాన్యువరి 1949).

2. హరుషమునకు హరిషము అను రూపము సంస్కృతముననే గలదని, 'సాహితీ పత్రికలో'' గలదు. కాని, తత్సమ శబ్దములలోని శిథిల రూపములను, రూపాంతరములను తెలుగు భాషలోని ఛందో వ్యాకరణ మర్యాదల ననుసరించి యింకను కూలంకషముగా బరిశీలింపవలసి యున్నది.

గదా. కాని, నన్నయాదులు—యౌవన—జవ్వనములనే వాడు దురుగాని యువ్వన రూపమును వాడరు.

3. సంస్కృత సమాసములయందైన—'ఇత ప్రత్యయము' బహువ్రీహి ఇత్యాదులను నన్నయ విరివిగా వాడును.

నన్నెచోడాది శివకవులు వాడ్కగాదు—ఒక యుదాహరణము వ్రాయుదుము :

నన్నయ ఉపరిక్షేప చెక్కదు—అనియే యుపయోగించును. కాని, నన్నెచోడుడు—దిగ్బధిరీకృతంబు అని సంస్కృత సమాసమునే జేసిగా చేయును.

4. నన్నయ తప్పుడు పదములతో సంస్కృత సమాసము చేయదు—

నన్నెచోడుడు—అరదాశ్వభటావళి—అమరలేవ మున్నగు సమాసములు చేయును.

5. నన్నయ అనుకరణముగాని సంస్కృతవాక్యము తెలుగున ప్రవేశపెట్టడు.

నన్నిచోడుడు—'ప్రధాన చైత్రేణ' అని యిత్యాదిగా అనుకరణ విరహితముగా వాడును.

6. నన్నయ సంస్కృతమున లేవు గాన ఉపమానపూర్వపద కర్మధారయ సమాసములు వాడడు.

నన్నెచోడుడు—'బింబోష్ఠి' మొదలగు సమాస రచనలు చేయును.

7. కవిత్రయమువారు దీర్ఘపూర్వక పూర్ణబిందు ప్రాస నుపయోగింపరు. శివకవులు దీని నుపయోగించుట భాషా తత్త్వశాస్త్ర సిద్ధాంత నిరూపణ కుపయుక్తము—క్వాచిత్కముగ తరువాతి కవులును నిట్టి ప్రాస నుపయోగించిరి.

8. కవిత్రయమువారు రివరు భాషాపదములను వాడరు. శివకవులు తమిళ కన్నడాది పదములను స్వేచ్ఛగా వాడుదురు. కాని, జీవద్భాష కట్టి సాంకర్యమనివార్యము గదా!

స్థాలీపులాక న్యాయమున నిట్టివి కొన్ని చూపితిని. నేను బహిష్కరణ విధానమున, మన భాషా సంప్రదాయములు పై విధముగా చూపినట్లు, ద్వివిధములుగా నున్నవనియు, నట్లున్నను నవి శరీర ప్రాణములవలె, నవినాభావ సంబంధము గలిగియున్నవనియు గ్రహింపనగును.

నన్నయాదుల రచనలు గ్రాంథిక లేక మార్గ సంప్రదాయమునే తెలుపుటకు సాధనములు కాగా శివకవుల రచనలు—భాషా పరిణామమును తెలుపుటకు సాధనములు. కాని గతానుగతికముగ నిన్న నేడును—నన్నయ కవితా సంప్రదాయము ననుసరించి రచించిన వ్యాకరణ చ్ఛందోగ్రంథ సూత్రములచే, శివకవుల గ్రంథములు, విస్మృతము లగుటచేత, నిదానింతను శిష్టు శివకవుల గ్రంథములు లాక్షణికములు కావనియు, వ్యాకరణ విరుద్ధములనియు నభిప్రాయమే నెలకొనినది. కాని వారొక్క విషయమును విస్మరించుచున్నారు. శివకవుల గ్రంథములను నా వెనుక వెలువడిన వ్యాకరణ గ్రంథములతో, అందును నొకే సంప్రదాయము ననుసరించి రచించిన గ్రంథ సూత్రములతో విమర్శించుట ఎంత చారిత్రక విరుద్ధమో వారు గ్రహింపలేదు. వీరి విమర్శ ధోరణిని జూచిన—వెనుక వేదమువారు శ్రీనాథుడు చిన్నయ బాలవ్యాకరణము చదువుకోలేదని నిరూపించిన చట్టులు జ్ఞప్తి రాకమానవు.

నన్నిచోడుడు ప్రయోగించిన 'ఒరిహి' మొదలైన శిథిల రూపము లలాక్షణికములని యభిప్రాయపడి, తరువాతి కవులు కవిత్రయ మతానుసారముగ, నట్టి పదములు పూర్వ కవుల గ్రంథములలో ప్రాతప్రతులలో నున్నను వానిని ముద్రణములలో మార్చివేసి యున్నారు. చూడుడీ క్రింది పద్యము.

చ. తన మృదు తల్పమందు వనితామణియైన రమాలలామ పొందును నెడగా దలంపక—

భాగవతము – దశమస్కంధము – ఉత్తరభాగము - 987 ప.

కుచేలోపాఖ్యానముగల నీ పద్య మందఱకు కంఠస్థమైనదే. కాని, కీర్తిశేషుడు—పరమ ప్రామాణికుడు పరవస్తు చిన్నయ్యసూరి తన నిఘంటువున నీ పద్యమున కెట్టి పాఠము నిచ్చెనో చూడుడు.

"తన పరియంకమందు వనితామణియైన రమాలలామ." అని పర్యంక శబ్ద శిథిలరూపమగు—పరియంకము పాఠముగా నిచ్చియున్నాడు. ఇది యపశబ్దమని ముద్రణలో తరువాతివారీ పాఠమును మఱుగుపఱచిరి. (చూ. సూ. ని. 5 సం)

దీనినిబట్టి మనము గ్రహింపవలసిన దేమనగా మన ప్రాచీన గ్రంథ పరిష్కరణము, నవీన వ్యాకరణాది సూత్రముల చేతను కేవల కవిత్రయ సంప్రదాయ పద్ధతినే యనుసరింపక—ఆయా కాలములనాడు వెలువడిన, శివకవుల దేశి సంప్రదాయ పద్ధతుల ననుసరించి పరిష్కరించిన—అప్పుడు మన కావ్యభాషా సాహితీ రీతులు, ప్రవ్యక్తములై, తెనుగుభాషా విశిష్టతయు, చిరస్థాయిత్వమును తేటపడగలవు. మన భాషా వ్యుత్పత్తులు, విజ్ఞానమునకు తోడ్పడగలవు—మన ప్రాచీనాంధ్ర కావ్య విశిష్టత, ప్రత్యభివ్యక్తముగా గలదు—

కవిత్రయ, శివకవి కవితా సంప్రదాయములు రెండును, గంగా యమునా స్రవంతులవలె, సమ్మేళనమునొంది త్రిలింగ సంజ్ఞికమగు నాంధ్ర సారస్వత క్షేత్రమును 'త్రివేణి' స్థానముగా సార్థకత జెందించినవి.

---

3. ఇట్లే పర్యాయము వాడుకలో "పరియాయము" అనియే—పరియాయము నేను వాడినప్పుడు కొందఱు పండితులు తప్పు పట్టిరి. కాని, వారికి పై ప్రయోగము సంగతి తెలియదు.

ఆంధ్రనాటక పితామహుడు

★

శ్రీ వై. సీతారామశర్మ

ఆంధ్రభాషయందు స్వతంత్ర నాటకములు లేని కొఱతను, విషాదాంత నాటకములు లేని వెలితిని దీర్చి, తెలుగు నాట నాటకముల ఖేలనము గావించి, ముప్పదిరెండు నాటకములను రచియించి, నాటకకళా సేవ యొనర్చిన, యాంధ్ర నాటక పితామహుడు కీ. శే. ధర్మావరం రామకృష్ణమాచార్యులను ఆంధ్రదేశ మొక యర్ధశతాబ్ది కాలమునకే విస్మరించుచున్నదనగా, ఇది నాటక కళకు బట్టిన దురదృష్ట మనక తప్పదు.

కీ. శే. రామకృష్ణమాచార్యులు క్రీ. శ. 1853 సంవత్సరమునకు సరియగు పరీధావి సంవత్సరము కార్తీక శుద్ధ ఏకాదశినాడు జన్మించిరి.

ఆచార్యులవారి తండ్రి బళ్ళారి నగరమునందలి వార్డ్‌లా కాలేజిలో నాంధ్రోపాధ్యాయ వృత్తిలో నుండిరి. ఆచార్యులవారిది విద్వద్వంశము. బాల్యమునందే వీరి మేధాశక్తి, బహు గ్రంథ పఠన దక్షత, పలువురి కచ్చెరువు కలిగించినది. ఆనాడు విద్వత్ప్రకాండులగు శ్రీ కొక్కొండ వేంకటరత్నం పంతులుగారు మెచ్చుకొనునట్లు లక్షావధాన, శతావధానములు చేయుచుండిరట. కనుకనే యాంధ్ర గీర్వాణ కర్నాట కాంగిలేయ గీర్విశారదుఁడని చాటి చెప్పుకొని యున్నారు.

కాలానుగుణముగ వా రాంగ్లము నభ్యసించి ఎఫ్. ఎ. పరీక్ష యందుత్తీర్ణులైరి. ఈ విద్యలకుఁ దోడుగా, వంశ పారంపర్యముగ వచ్చు వైద్యము, జ్యోతిషము వారి కబ్బుటయేగాక యందలి పాండిత్యమువారి కృతులందు ప్రతిఫలించినది.

వీరిది బీద కుటుంబము. కనుక నభ్యసించిన యాంగ్ల భాషను కుక్షింభరత్వమునకు సాధనముగా నుపయోగింపబూనిరి. బళ్ళారి పురపాలకోన్నత పాఠశాలయం దధ్యాపకులుగాఁ గొంతకాలము, ఆదవాని తాలూకా కచ్చేరియందు గుమాస్తాగా కొన్ని నెలలు ఆచార్యులవారు పనిచేసిరి. కాని, చాలీచాలని నెల జీతపు టుద్యోగములలో కుటుంబ రక్షణ చేయుట భారమై తోప, యాదవానిని వీడి, బళ్ళారి కాంటోన్‌మెంటు నందలి మేజిస్ట్రేటు కోర్టునందు ప్రైవేటు ప్లీడరుగా బనిచేయ నారంభించిరి. న్యాయవాది వృత్తియందు వీరికి యుత్తేజనము లభించి కొందరు మిత్రుల ప్రోత్సాహమువలన ఫస్టు గ్రేడు ప్లీడరు పరీక్షయం దవలీలగ నుత్తీర్ణులైరి. న్యాయవాద వృత్తి నవలంభించినప్పటినుండి వీరి కదృష్టము పట్టినది.

ఆచార్యులవారు సుప్రసిద్ధ న్యాయవాదులైనను వారికి పేరు తెచ్చినది వారి నాటకములే! వారికి నాటకాభినయ కళపై యభిలాష మిక్కుటముగా గలదు. ఈ యభిలాష పొడముటకు ముఖ్య కారణము వీరు పలుమార్లు సంస్కృత నాటకములు, ఆంగ్లభాషలోని ప్రసిద్ధములైన షేక్‌స్పియర్ నాటకములను విమర్శనాదృష్టితో జదువుకొనుటయే. తమ యభిలాషకు రూప మిచ్చుటకుగాను, యాచార్యులవారు పుర ప్రముఖులను సభ్యులుగా చేర్చుకొని యొక చర్చా సంఘమును నెలకొల్పి, సభ్యులు, తదితరులు మెచ్చుకొనునట్లు 'ఒథెల్లో', 'షైలాక్' మొదలగు పాత్రలను కడు సమర్థతతో నభినయించుచుండెడివారట.

''దేశభాషలందు తెలుగు లెస్స' యని సముచితముగ నుడువబడిన యీ భాషపై వారికిఁ జిన్ననాటి నుండి యున్న యభిలాష వశంబున, నిరువది యేండ్ల యీడు కలిగిన క్రీస్తుశకము 1874 సంవత్సరమున నేదేని కావ్యము రచియింప కుతూహలము కలిగి, గోత్రకర్తయగు గాధి సుతుని చరిత్రము పద్యకావ్యము నగను వ్రాసి యప్పుడు నాటకములకు గల నాటక రచనా కుతూహలమున నంతకు నిలిపి, ముఖ్యముగ సంస్కృతాంగ్లములందు, కన్నడము భాష యందు నున్న నాటకముల నాశ్రయించి పిమ్మట 1879 సంవత్సరమున 'ఉన్మాదరాఘవ ప్రేక్షణికము', 'మదన విలాసము' అను పేరులు గల చిన్న నాటకముల రచియించి, యీ విశ్వామిత్రీయ నాటకము వచన భాగము కొంత రచియించెను. కాని, కార్యాంతర ప్రసక్తుండ నౌటచే నంతతో దాని ముగ్గించెను. మానవశక్తి మీరిన కొన్ని సందర్భముల

వంశ మఱి 1886 సంవత్సరము వఱకు నీ విషయము విచారింప సాధ్యము కాకయుండెను'' అని యాచార్యులవారు 'చిత్రనళీయము, రెండవ కూర్పు పీఠికలో జెప్పుకొని యున్నారు.

తెనుఁగుభాష నాటకములకు తగినట్టి భాష గాదని బళ్ళారి, తత్పరిసర ప్రాంతములందు గల పండితు లనుకొనుటయే గాక యెలుఁగెత్తి చెప్పుచుండిరి. బళ్ళారి ప్రాంతము కన్నడ భాషానుయాయుల కాలవాలమై యుండెడిది. కన్నడ భాషా పక్షపాతము గలవా రెక్కువ. కనుక తెనుఁగున నాటకములు రచించి యాడింతునని యాచార్యులవారు తమ మిత్రులతో జెప్పగా వారు దాని కొప్పుకొనరైరి. మిత్రులమాట జవదాటలేక, నాటక రచనాభిలాషను చంపుకొననేరక, 'స్వప్నానిరుద్ధ' మను నాటకమును కన్నడ భాషయందు వ్రాసిరి.

1886 సంవత్సరమున మిత్రకోటి సాయముతో 'సరస వినోదిని' సభను నెలకొల్పి దాని కధ్యక్షులుగ బని చేయుచుండిరి. వారే పని చేయుచున్నను, తెనుఁగున నాటకములు రచించి ఖేలనము గావింపవలెనను పట్టుదల మాత్ర మీషన్మాత్రమైన సడలలేదు. 'సరస వినోదిని' సభను నెలకొల్పి, యా సభ కార్యక్రమములలో నతి ముఖ్యములైన నాటక ఖేలనము, నాటక రచనను గొనసాగించునప్పుడు వారిని విమర్శించిన విధము, వారి ప్రతి విమర్శ, వ్రాయ బూనుకొనను. విమర్శనా ప్రతివిమర్శనల ఫలిత మెట్టిదని, నా మాటలు గాక, యాచార్యులవారి వాక్కులనే నిట వ్రాయుచున్నాను.

''ఈ సరస వినోదిని సభయొక్క చరిత్ర మంతయు వ్రాయవలెనన్న నెన్నియో గ్రంథము లగును. తొలుత గొన్నినాళ్లు వివేకమును విమర్శనా శక్తియుఁ జాలని జనుల వలన దూషింపబడిన తెలుంగును, తనివిదీఱ దూషించిన భంగి యంతయుఁ దరువాత నుపేక్షయందుఁ బరిణమించిన చందంబును, ఆ యుపేక్ష పోయి, పిదప నపేక్షకుఁ దిగిన కరణియు, ఆ సభఁ జేరినవా రెట్టివా రగుటయు, వారే మొనర్చియుండుటయు, ఇవి యన్నియు'' నాచార్యులవారు సహించి తుదకు విజయము సాధించిన భంగి తెలియుచున్నది.

గ్రంథవిస్తరభీతి యున్నను, వారి 'చిత్రనళీయము' నందలి ప్రస్తావనలో గల సంభాషణమును గమనించినచో నాచార్యుల వారానాడు తెలుఁగు భషకు గావించిన సేవ, వారెదుర్కొనిన సమస్యలు చక్కఁగఁ దెలియఁగలవను తలంపుతో నిట బొందుపరచుచున్నాను.

విజయుఁడు :— ఈ బళ్ళారిపురమున నేడు చిత్రనళీయమను నాటకము జరుగఁగలదఁట. విలోకింప సత్వరముగ రమ్ము.

జయంతుడు :—ఏ భాషయందు ?

విజ :—ఆంధ్రమునందు.

జయ :—ఐన నింక వినుటకు విసుగౌను.

విజ :—అదేల ?

జయ :—ఆంధ్రభాషయందైన దాని సారస్యము తెలిసియే యున్నది గదా ?

విజ :—అయ్యో ! ఇటు తగునా ? మాచిన పిదప గదా, గుణదోషము లెంచవలయును.

జయ :—అటుకాదు. ఆంధ్రభాష నాటకమున కెత్తిన భాష కాదనియే నా తాత్పర్యము. కాకున్న నెంద రెందరో పూర్వ కవిపుంగవు లుండినను, ఒక్కరైన నాటకము లేల వాంధ్రమున రచియింపరైరి ?

విజ :—జయంతా ! ఇది యెట్టి భ్రాంతి. నాటకములకుఁ దగిన భాష యొకటియుఁ దగని భాష యొకటియు నుండునా ? అందును, దేశభాషల నెల్ల మణిప్రాయమై యున్న తెనుఁగున కిట్టి కళంకమా ? పూర్వ కవులు నాటకములు రచింపకున్న నందుకుఁ గారణము లెన్నియో యుండవచ్చును. ఆ కారణముల నెల్ల నీవు దూహించి వాదింపఁ బనిలేదు.

ఆచార్యులవారి నెదుర్కొన్న సమస్యలు, అందుకు వారి సమాధానములు పై నుదహరించిన ప్రస్తావనము నందలి సంభాషణము వలన స్పష్టమగుచున్నవి.

అంతేకాదు. చూడుడు. ''అందును, ఈ నాటకములను గ్రీడించువారు సార్థక విద్యావంతులును, మనీషి విశేషులును నగు సద్గ్రాహులు. సరస వినోదిని సభకుఁ జేరినవారు. అదిగాక నాటక కర్తయే తానొక పాత్రగా ఖేలన మొనర్చువాఁడు. చూడనైన చూచి మఱి గుణాగుణములు ప్రశంసింతము'' అని విజయుఁడు జెప్పఁగా, జయంతుఁడు, ''విజయా. ఎట్టివాడైన నాటకము లాడవచ్చునా ? ఆట్లాడుట జనసమ్మతముగా నుండునా ?'' అని ప్రశ్నించును.

పండిత పామరులంద రానాఁడు విద్యావంతులు, సంఘమునం దున్నత స్థాయి నందినవారు నాటకముల నాదరాదని యభిప్రాయపడి, తద్వ్యతిరేకముగఁ బ్రవర్తించువారలను విమర్శించుచుండిరి. ఇట్టి విమర్శనముల నెదురొడ్డి నిలిచి, చివరకు విజయము సాధించిన దిట్టలు మన యాచార్యులవారు. ఆచార్యులవారి సమాధానమును చూడుడు. ''అయిన సంస్కృతభాషలో ఘన పద్ధతి గల నాటకములు జూడగాఁ జక్కని జ్ఞానము

గాం మన పూర్వీకులు వాని నాడియే యుండవలయునవి తోఁప జేయుచున్నది. కాకున్ననంత పూర్ణదశ నాటకములు రాఁజాలవు. తెనుఁగున నన్న నట్టి నాటకములు గానరావు. నీచ నాటకులకు యోగ్యములై కేవల భరతాభినయాది విశేషముల కాస్పదము లైన యక్షగానములు నాటలు గొన్ని మాత్రమే గానబడు చున్నవి. అవి తక్కువవారి కొఱకే చేయబడినవి. అవి వారి వలన రసహీనముగా నాడబడి యా మూలముగ వారకృత్య ములు జరుపుచు వచ్చినందున నాటకమన్న నసహ్యముగా నెంచునట్టి దుర్వ్యాప్తి లభించెనని తోఁచుచున్నది. సదు ద్దేశము కలదియై హానిలేక ఏవిధమున గాని, జనోపయోగ కరమైన యే కార్యమునందును దోషము కలుగదు. అయినను నూతనముగా జరుపఁబూనిన యే కార్యమును గాని దూషించు వారు పెక్కండ్రు. అట్టి దూషణమునకు భయపడిన నొక్క కార్యమును గాఁజాలదు.''

ఉ. కొంచపు పెంట లేరితిను కుక్కుట ముల్చినఁ గందిగింజగాఁ
దంచుఁ దృజించి సంతసె యహో యుపకీర్తియె నీకురత్నమా!
కాంచనపీఠ నిన్ను నిడి కాంత కిరీటములందు నిల్పి య
భ్యంచితరీతి మస్తకములందు ధరింపరె రాజశేఖరుల్.

యని యాచార్యులవారు నుడివినారు.

ఆనాటి విమర్శనంకు వెదుంగొడ్డి, సాహసించి, ముప్పది రెండు నాటకములు వ్రాసి, యాడి, యాడించి యాంధ్ర దేశమం దెల్లడఁ దిరిగి, మదరాసు, హైదరాబాదు, నెల్లూరు, బెజవాడ మొదలగు నగరములందు నెలలకొలది నాటకము లాడి, జనులను రంజింపఁజేసి, బంగారు పతకములు, కంకణ ములు, బిరుదములు సంపాదించుటయే గక, యాంధ్రభాష యందు స్వతంత్ర నాటకము లారంభించిన కీర్తికిఁ బాత్రులై యుండిరి.

బ్ర. శ్రీ. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు తమ 'నాటకోపన్యాసము' లందు సెలవిచ్చినట్లు, రామకృష్ణమాచా ర్యుల నాటకములకు స్వరూపము నిచ్చిన ముఖ్య తత్త్వ ములు మూఁడు. (1) ప్రాచ్య పాశ్చాత్య నాటక పద్ధతులు. (2) తన నాటకములను తామే యాడింపవలసిన భారము. (3) జనులకు నీతిని బోధింపవలయు ననె నుద్దేశము. ఈ తత్త్వములను తన యుపన్యాసమున రాళ్ళపల్లివారు చక్కగ విపులీకరించి యున్నారు.

ఆచార్యులవారు సమర్థతతో సన్నిహించి, ప్రత్యేక ప్రశంసల నందుకొన్న పాత్రలలో ముఖ్యములైనవి, బాహు కుడు, రాజరాజనరేంద్రుడు, దుష్టబుద్ధి, దశరథుడు మొద లగునవి. దశరథుని పాత్రను వహించి,కరుణరస ముట్టిపడునట్లభిన యింప నద్దాని జూచి కంట తడిపెట్టనివారు లేరని, యాచార్యు లవా రభినయింపగా జూచినవారు చెప్పగా విన్నాను.

తమ 'పాదుకా పట్టాభిషేక' నాటకములోని దశ రథుని వలె, తమకు పలువురు పుత్రు లుండియు, నొక్క రును దగ్గర లేక, రామనామ స్మరణము చేయుచు, ఆఁవారు తాలూకా కచ్చేరియం దొక యభియోగమునందు వాదించుచు, యాకస్మికముగ కాలుజారి క్రిందపడి 1912 నవంబరు 30 వ తేదినాడు యాచార్యులవారు భౌతికదేహమును వీడిరి.

రసవన్నాటక కర్తగా, ఖేలన కర్తగా, నటకుడుగా పేరెన్నికగన్న యాంధ్రనాటక పితామహుని నేఁ డేమి కారణమో, యాంధ్రదేశము మరచిపోవుచున్నది. ఆంధ్రభాషలో లేని నాటక రచనకై, యానాడు బహిష్కారమునకు పాత్రమైన యభినయవిద్య నుద్ధరించుటకై కారణ జన్మ మెత్తిన గొప్పవా రాచార్యులవారు.

ASP/LIC-Z-10

మీ పాపను కాపాడుటకు యీ నాలుగు చర్యలు తీసుకున్నారా?



మశూచి టీకాలు:
బిడ్డకు ఆరునెలల లోపల టీకాలు వేయించండి.

ట్రిపుల్ టీకాలు:
అంగుడు వాపు, కోరింత (కక్కు-వాయి) దగ్గు, ధనుర్వాయువు రాకుండా బిడ్డకు ఆర్నెల్లు-ఏడాది మధ్యలో టీకాలు వేయించండి. మళ్ళీ బిడ్డకు మూడేళ్ళప్పుడు ఒకసారి, ఐదేళ్ళప్పుడు మరొకసారి వేయించండి.

పోలియో టీకాలు:
పోలియో రాకుండా మూడు మోతాదుల్లో టీకాలు వేయించాలి. మొదట బిడ్డకు ఆర్నెల్లప్పుడు, రెండోది నాలుగు వారాల తర్వాత, ఎనిమిది నెలల తర్వాత మూడవది.

జీవిత భీమా:
మీ బిడ్డ ఉన్నత విద్యకోసం ఇప్పుడే జీవిత భీమా పట్టాద్వారా ఏర్పాటు చేయండి: ప్రీమియములు వీలుగా సులభ వాయిదాలలో చెల్లించవచ్చు. బిడ్డకు ఏడాది ఐదేళ్ల మధ్యలో పట్టా తీసుకుంటే మంచిది - ప్రీమియములు చాల తక్కువ. ప్రీమియములన్నీ చెల్లించేవరకు తండ్రి జీవించి లేకపోయినా పట్టా పూర్తి మొత్తం చెల్లించబడుతుంది. మరే యితరమైన పొదుపు మార్గము మీ పిల్లలకు యీ విధమైన ప్రయోజనాన్ని కలిగించదు.

జీవిత భీమా విషయంలో ... ఫీల్డ్ ఆఫీసరు, జీవిత భీమా కార్పొరేషను, ... బొంబాయి-1 వారికి వ్రాయండి.

జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు

చిత్రకవి సింగరార్యుఁడు

★

శ్రీ రావూరి దొరస్వామిశర్మ

కందుకూరి వీరేశలింగం పంతులుగారు కవుల చరిత్ర తృతీయ భాగమున 'ఈ కవి యారువేల నియోగి బ్రాహ్మణుఁడు' అని వ్రాసియున్నారని, 'అసలీ చిత్రకవి సింగరాచార్యుడు నెల్లూరుజిల్లా, కందుకూరు తాలూకా, చిత్రకవివారిపాలెం నివాసం. శ్రీవైష్ణవ బ్రాహ్మణుడు. చక్కని విశిష్టాద్వైత సాంప్రదాయము కల వంశము. నేటికిని వీరి బంధువర్గమే గాక పుత్ర పౌత్రులును ఉన్నారు ..... యదార్థ మిట్లుండగా కవి చరిత్రకారు లెల్లరు (ఆధునిక రచయితలు కూడ) మూక యుమ్మడిగ నొకటే త్రోవన నీతనిని నియోగి యని వ్రాయ సాహసించిరి.' అని శ్రీ కొమండూరి రామానుజాచార్యులు భారతి 1963 నవంబరు సంచికలో లేఖలో 'చిత్రకవి సింగరాచార్యుడు నియోగియా ?' అను శీర్షిక క్రింద వ్రాసిరి. (పుట 100)

పంతులుగారి వ్రాత ప్రామాదిక మనుటలోను ఆచార్యులవారి నిర్ణయము సమీచీన మనుటలోను సందియము లేదు. ఈ నిర్ణయమున నా యెఱిగిన కొన్ని క్రొత్త విషయములు పండితలోకమునకుఁ దెలుప నుద్దేశించి యిది వ్రాయుచున్నాను.

చిత్ర కవిసింగరార్యుడు రచించిన గ్రంథము బిల్హణీయము (తెలుగు పద్య కావ్యము). నే డుపలబ్ధ ముద్రిత బిల్హణీయమునఁ దత్కర్త 'పండిపెద్ది కృష్ణస్వామి' యని యున్నది. చిత్ర కవిసింగరార్యుని పేరు గానరాదు. అందలి యవతారికలో నిట్లున్నది—

(కృతికర్త పండిపెద్ది కృష్ణస్వామి వాక్యములు) అని యిప్పిధంబున నిష్ట దేవతా నమస్కరణంబును సత్కవి పురస్కరణంబును సుకవి తిరస్కరణంబునుం గావించి యే నొక్కనాఁడు .... హృద్య విద్యానవద్యులగు విద్వద్వైద్యులు గొలువం గొలువుకూటంబున నధివసించి ..... దీపించు నవసరంబున.

గీ. చిత్ర కవివంశ దుగ్ధాబ్ధి శీతభానుఁ
డనుప మానోక్తి శ్రీ సింగరార్య సూనుఁ
డమిత కవితా విశేషజ్ఞుఁ డనఁగ వెలయు
నారసింహార్యకవి వచ్చి నన్ను మెచ్చి.

సీ. గీ. పండిపెద్ది కులీన సంపన్నిధాన
పాలిత కవీంద్ర శ్రీ కృష్ణ పండితేంద్ర.

వచనము. అని వినుతించి .... లోకంబులఁ గృతి ముఖంబుగాఁ గీర్తి నిత్యంబగు నట్టి కృతులయందు నాంధ్రం బతి రమణీయంబు గావున నొక్క పురాతన కథ నాంధ్ర ప్రబంధంబుగా రచియించి రామాంకితంబు చేసి యా చంద్రతారకంబగు సత్కీర్తిం గాంచు మనిన నేనును సంతోషితాంతరంగుండ నగుచు.

క. మున్నింద్ర తనూభవునకు
వెన్నుండు సహాయుఁడైన విధమున నే నా
సన్నుత సద్గుణ సం
పన్నుండగు కవివరాధిప సహాయమునన్.

వ. అంకితంబుగా నా యొనర్పం బూనిన బిల్హణోపాఖ్యానంబను మహాప్రబంధంబునకు.... (పీఠిక 5, 6, 8, 9, 10 పద్యములు.)

చిత్రకవి సింగరార్యుని కుమారుఁడు నారసింహార్యకవి పండిపెద్ది కృష్ణస్వామి వద్దకు వచ్చి కృతి రచింపఁ బ్రోత్సహించినట్లు పీఠిక చెప్పుచున్నది. మఱి యా గ్రంథ రచనలోఁ నారసింహార్యకవి సహాయపడినట్లు దెలుపబడినది.

కృత్యవతరణిక యిట్లున్నను నిజమైన గ్రంథకర్త చిత్రకవి సింగరార్యుఁడే యనియు, నాతని యనంతర మాతని పుత్రుఁడు నారసింహార్యుఁడు కృష్ణస్వామి యను సంపన్నున కీ కృతి నిచ్చుటే కాక ద్రవ్యలోభమునఁ గృతి కర్తృత్వము సంపాత ప్రాతఃపేర వెలయించెనని తెలియవచ్చెడి. కృష్ణస్వామి రచించి నట్లు కృత్యాది పద్యముల మార్చి యిచ్చుటలో నారసింహార్యకవి సహాయపడెనని తలంపనగును.

గ్రంథపీఠికయందును ఆశ్వాసాంత గద్యలందును కృష్ణస్వామియే రచించినట్లు చెప్పబడి యున్నను, ప్రథమాశ్వాసాంత మందలి యీ క్రింది చక్రబంధ పద్యము వలన 'సింగరార్యకవి—కర్త' యని తెలియవచ్చుచున్నది.

శా. 'ధన్యాసింహాభ చంద్రకీర్తివర విద్యా పండితార్యక్రమా
గణ్యా గర్వి ధనంజయా శివదముక్తా కృత్రుగంకప్రభా
జన్యారాజిత భూరి శాత్రవ కుభృజ్జాతి ప్రభావిక్రమా
మాన్యారాధన త్యాగ భోగ జయధామా నవ్య భాగ్యోత్తమా.''

ఈ చక్రబంధములోని మూడవ వలయమున (అనఁగా ప్రతి పాదమున కేవల నావల మూఁడవ యక్షరములు వరుసగా గలిపి చదివినచో మొదటి మూడు పాదములకే యీ నియ్యమము) 'సింగరార్యకవి' యను పేరు వచ్చును. ఈ చక్రబంధ రహస్యము తెలిసియో తెలియకయో నారసింహార్యకవి ఈ పద్య మట్లే యుంచి తండ్రిపేరు నిలిపినవాఁ డయ్యెను.

చక్రబంధాక్షరాంకిత సింగరార్యకవి కృత్యవతారికలోని చిత్రకవి నారసింహార్యకవి తండ్రి యనుట విస్పష్టము. ఇది కృష్ణస్వామి కవి కీర్తి కాంక్షను దెలుపుచున్నది. కృష్ణస్వామి కవిపోషకుఁడని కృత్యాది సాక్ష్య మిచ్చుచున్నది. కొందఱు సంపన్నులు కవి యశః ప్రార్థులై ధనమిచ్చి కొని యితరుల కావ్యములను దమపేర వెలయించుకొందురు. భీమకవి ప్రణీత కవి జనాశ్రయమును రేచనయు, రంగనాథ రామాయణమును గోన బుద్ధారెడ్డియు, శ్రీనాథుని క్రీడాభిరామమును వల్లభరాయలును ఇంకను మఱికొందఱిట్లే యితరుల కృతులను దమపేర (కృతికర్తలుగా) వెలయించుకొని ధన్యులయిన మాన్యులు గలరు. *వీని కర్తృత్వ వాదోపవాదములు మనకిందప్రస్తుతము.

కందుకూరివారు సాధారణముగా కవి పేరి చివర అమాత్యశబ్ద మున్నచో అట్టి కవుల నందఱిని నియోగి బ్రాహ్మణులని నిర్ణయించిరి. సింగరార్య కవి పేరులో అట్టి అమాత్య శబ్దము లేదు. అట్లున్నప్పుడు పంతులుగారు ఇతఁడార్వేల నియోగి యని చెప్పుట కాధార మేమై యుండునను యదయుఁదగును. నా కిట్లు తోఁచెను—చిత్రకవియని యింటి పేరుగల కవులు మఱి ముగ్గురు కవులు చరిత్ర కెక్కియున్నారు.

చిత్రకవి పెద్దన—ప్రసిద్ధ లాక్షణికుఁడు—లక్షణసార సంగ్రహకర్త, అతని పుత్రుఁడు చిత్రకవి అనంతకవి—ఇందుమతీ పరిణయ ప్రబంధకర్త—హరిశ్చంద్ర నలోపాఖ్యాన వ్యాఖ్యాత, మనుమఁడు చిత్రకవి వెంకటరమణకవి—సాంబవిలాస కావ్యకర్త.

(చూ. కందుకూరి కవుల చరిత్ర—ద్వితీయభాగము)

చిత్రకవి పెద్దన శుక్లయజుశ్శాఖీయుఁడు అని లక్షణసారసంగ్రహమువలనఁ దెలియుచున్నది. దీనింబట్టి చిత్రకవి పెద్దన ప్రథమశాఖా నియోగి బ్రాహ్మణుఁ డగును. కందుకూరివా రన్నట్లు ఆర్వేల నియోగి యనుట కాధారములేదు. చిత్రకవి పెద్దనను ఆఱువేల నియోగి యని నిర్ణయించెనుగాన పంతులుగారు తద్వంశీయుఁ డనుకొని మన చిత్రకవి సింగరార్యుని సంయుతము ఆర్వేల నియోగి శాఖలోఁ జేర్చివైచెను. పంతులుగా రార్వేల నియోగి, వారి శాఖాభిమాన మట్టిది కాబోలు !

ఈ చిత్రకవి పెద్దనాదిత్రయమునకు సింగరార్యున కెట్టి సంబంధమును లేదని పరిశీలనవలన నెఱుఁగ నగుచున్నది. చిత్రకవి పెద్దన లక్షణసార సంగ్రహము ప్రతి వ్రాసికొన్న చిత్రకవి రామాచార్యుఁ డొకఁడు గలఁడు. అతఁడు రఘునందన విలాస కృతికర్త. అతఁడు వైష్ణవుఁడని ఆంధ్ర సాహిత్య పరిషత్తువారు ప్రకటించిన లక్షణ సారసంగ్రహాపోద్ఘాతములోఁ దెల్పినారు శ్రీ నిడదవోలు వెంకటరావుగారు. చిత్రకవి వారలలో వైష్ణవులును గల రనుట కిదియు నొక యాధారము.

చిత్రకవి సింగరార్యుఁడు వైష్ణవ బ్రాహ్మణుఁ డనుటకు గ్రంథస్థాధారమును గలదు అది యీ క్రిందిది—

'రాఘవ వాసుదేవీయము' అను ద్వ్యర్థి కావ్యము చిత్రకవి సింగరార్య కృతము. ఇది యముద్రితము. దీని వ్రాత ప్రతి మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమునఁ గలదు. (D. No. 688)

ఈ ద్వ్యర్థి కావ్యము కామినేని కులసంజాతుఁడగు బంగారు అంకభూపాలున కంకితము. కృతిపతి కవిని బిల్చి పల్కినట్లున్న పద్యము—

'నను నారాయణమౌని పాదవిల సన్నాళీక సేవామరంద నితాంతాంచిత పానసీత కవితాధారా సుపర్వాంధ వా
గ్జనితానేక విచిత్ర కావ్య ఘటనా శ్లాఘ్యున్ మహాశ్లిష్టకల్పను శ్రీవైష్ణవ వంశవార్ధి శశిఁ బిల్పించి పల్కెం
గృపన్.'

కవి స్వ విషయము—

వ. రంగాచార్యులకును కోనమాంబకు సింగరాచార్య సమాఖ్యుఁడనగు నే నాదిగా నలుగుర ముద్భవించితిమి.

గీ. అనెడు నన్ను బుధుల్ గొనియాడి బిల్చి
'ణంబు మొదలైన కృతులు విన్నాము తెలుఁగు'

---

* 'అయ్యగారి వీరభద్రకవి రాఘవ యాదవ పాండవీయము—వజ్ఝల నారాయణ విద్వత్కవీంద్రుని రచన' అని శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు వంగూరి సుబ్బారావుగారి ఆంధ్ర వాఙ్మయ చరిత్రానుబంధములో (పు—459) వ్రాసియున్నారు.

నిపుడు భగవత్కథాప్తి నూహించునట్టి
కావ్యము రచించు శ్లేషోక్తి కవులు మెచ్చ.

గద్య—ఇది శ్రీ మదళహ సింగరి స్వరూప శ్రీమన్నారాయణముని గురుచరణ సేవా సంప్రాప్త కవితా సామ్రాజ్య ధౌరేయాత్రేయ గోత్ర పవిత్ర క్రొత్తపల్లి రంగాచార్య పుత్ర చిత్రకవి సింగరార్య ప్రణీతంబైన రాఘవ వాసుదేవీయము.

రాఘవ వాసుదేవీయమునఁ గూడ బిల్హణీయ మందువలె ప్రథమాశ్వాసాంతమందే అదే ఎత్తుగడతో చక్రబంధ శార్దూలము గలదు. చూడుడు—

'ధన్యా సింహ సువీర్య వైభవ పరార్ధ్య భూరి శౌర్యక్రమా
జన్యాగమ్యవరాంగ శాత్రవహరా జ్యావర్ణభా కృత్ప్రభా
ధన్యారాధిత క్రమ ధాతువర విద్యారమ్య కాంతి క్షమా
మాన్యారాధన రాజతాద్రి ధరధామా అంక భాగ్యోత్తమా.'

ఇందు మూఁడవ వలయమున 'సింగరార్య కృతి' అని, ఆఱవ వలయమున 'వీరాంక భూవర' అని కృతికర్త కృతి భర్త నామములు వచ్చును.

ఈ రాఘవ వాసుదేవీయ రచనను బట్టి చిత్ర కవిసింగరార్యుఁడు శ్రీవైష్ణవుఁడు, ఆత్రేయ గోత్రజుఁడు అనుట స్పష్టము, నిర్వివాదము. వీరి యుప లింటిపేరు క్రొత్తపల్లి వారని, చిత్రకవి యన్నది బిరుదనామమని, రాఘవ వాసుదేవీయమునకుఁ బూర్వము బిల్హణీయము రచించెనని విదితమగుచున్నది. పూర్వ వ్యాసకర్త తద్వంశీయుల వలన విన్న మాటకు (శ్రీవైష్ణవుఁ డనుటకు) గ్రంథ ప్రామాణ్యమే లభించినది గాన వీక సందేహింపఁ బనిలేదు. కందుకూరివారిది యూహా మాత్రమే.

రాఘవ వాసుదేవీయమును పంతులుగారి తరువాత వెలసిన కవి చరిత్రకారులు, వాఙ్మయ చరిత్రకారులు పరిశీలింపలేదని తోఁచెడు. వావిళ్లవారు ముద్రించిన బిల్హణీయ పీఠికలో రాఘవ వాసుదేవీయ ప్రస్తావము గలదు. ఇదిగూడ నేఁటి కవి చరిత్రకారుల దృష్టికి రాకపోయినది.

ఈ కవి విషయమందే కాదు, ఇంకను బెక్కు విషయములలోఁ దరువాతి కవి చరిత్రకారులు అపరిశీలితముగ పంతులు గారి వ్రాతలను యథాతథముగా గ్రంథస్థము చేసియున్నారు. అప్రస్తుతమే యయ్యును దీనిని నిరూపింప నొక యుదాహృతి చూపెదను—కవి సంజీవని యను లక్షణ గ్రంథమును, రచించిన ముద్దరాజు రామనను గూర్చి తెలుపుచోట 'ఇతఁడు మఱియు రాఘవ పాండవీయమునకు' వ్యాఖ్యానము గూడఁ జేసెను' అని వ్రాసిరి పంతులుగారు (కవుల చరిత్ర ద్వితీయ భాగము—పుట 305) ఈ వ్రాఁత నాధారముగాఁ గొని ఆంధ్ర కవి తరంగిణీకర్తలు 'ఈ కవి పింగళ సూరనార్యకృత రాఘవ పాండవీయమునకు వ్యాఖ్య వ్రాసియున్నట్లు తెలియుచున్నది. కాని నాకా వ్యాఖ్య లభింపలేదు.' అని వ్రాసిరి. (XI సంపుటము—పుట 213—1954 సం. ముద్రితము) తరువాతివారిట్లే యనువదించిరి.

రాఘవ పాండవీయ వ్యాఖ్యానము రచించినది ముద్దరాజు రామన గాదు. ఇతని యన్న పెదరామన దాని వ్యాఖ్యాత. ఈ పెదరామన వ్యాఖ్యతోఁ జిరకాలముగా రాఘవ పాండవీయము ముద్రితమై ప్రచారములో నున్నది. వావిళ్లవారు గూడ నీ వ్యాఖ్యతోనే రాఘవ పాండవీయమును ప్రకటించి యున్నారు. ఈ వ్యాఖ్యాంత గద్యను బరిశీలింపకయే పంతులు గారి వ్రాఁత ననుసరించి తక్కిన కవి చరిత్రకారులు ప్రమాదమునకు లోనయిరి. రామన సోదరులలోఁ గలిగిన యీ పొరపాటును గూర్చి ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో (ఛందోదర్పణ సమీక్ష, అనంతుని ప్రశస్తి—అను వ్యాసము—1949—50 సం. 38 సంపుటము—పుటలు 25—26) వ్రాసియున్నాను.

ఇఁకఁ బ్రసక్తాను ప్రసక్తముగా మఱియొక విషయము దెలుపఁ దలఁచితి.

రాఘవ వాసుదేవీయ కృతిపతి అంక భూపాలుని కాలము వాఙ్మయ చరిత్రకారులు నిర్ణయింపవలసి యున్నది. బిల్హణీయస్థ చక్రబంధములోని ఆఱవ వలయములో 'చెన్నభూప కృతి' అని కలదు. ఆ చెన్నభూపాలు డెవఁడో? అంకభూపాలుని కాలనిర్ణయము చేసినచో చెన్నభూపతి యెవఁడో ఏర్పడవచ్చును. సింగరార్యకవి అంకభూపాల చెన్నభూపాలుర కాలములో నున్నవాఁడు. పండిపెద్ది కృష్ణస్వామి కాలములోనో యాతని కించుక పూర్వమో వెలసినవాఁడు (సింగరార్యసూనుఁడు కృష్ణస్వామి సమకాలికుఁడు గదా) కందుకూరివారు 'ఈ కావ్యము 150 సం. కుఁ బూర్వము రచియింపఁబడినట్లు తెలియవచ్చుచున్నది.' అని వ్రాసిరి. 'ఈ కవి కాలము నిర్ణయించుటకు నితని సంతతిలోని నాలుగైదు తరమువారిప్పుడు కందుకూరు సీమలోని చిత్రకవివారి యగ్రహారమను గ్రామమందును మఱియు నా ప్రాంతములందును నివసించుచున్నారు, గావున నీ కవి సుమారు 120. సం. కు లోపువాఁడని యూహ గలుగుచున్నది' అని వావిళ్లవారి బిల్హణీయము పీఠికలోఁ దెలుపఁబడినది (1914 సం.)

మదరాసు ప్రాచ్యలిఖిత గ్రంథాలయములో నున్న బిల్హణీయము వ్రాఁత ప్రతిలో (R. No. 148) 'తారణ సం.

శ్రావణ. శు. శుక్రవారం రోజున బిల్హణోపాఖ్యానము వ్రాయుట ముయినది' అని కలదు. ఇది కవి వ్రాతయో ? ప్రతి లేఖకుని వ్రాతయో ? ఈ గ్రంథాలయ త్రైవార్షిక సూచికలో (Triennial Catalogue — 1917) 'Pandipeddi Krishnaswami who lived only a few decades ago' అని యున్నది.

'బిల్హణీయ కర్తగా నున్న పండిపెద్ది కృష్ణస్వామి అర్కాటు నవాబునకు దుబాసి. ఇతడు ఆంధ్ర సాహిత్య పరిషత్ స్థాపకులలో నొకరగు దివాన్‌బహదూర్ ఆదినారాయణకు మేనమామ. ఆదినారాయణ రెవెన్యూ సెటిల్మెంటు కమీషనరుగా నుండెను.' అని కీ. శే. వావిళ్ల వేంకటేశ్వర శాస్త్రులు నాతో నొకసారి చెప్పిరి.

బిల్హణీయ చక్రబంధమునుబట్టి యీ గ్రంథము చెన్నభూపాలుని కంకితమని తెలియవచ్చెడు. ఉషాపరిణయ ప్రబంధకర్తయగు దామెర అంకభూపాలుని తండ్రి చెన్నభూపతి యొకఁడు గలుడు. ఇతఁడొక సామంతరాజని యెఱుగనయ్యెడు (చూ. కవితరంగిణి సం—57 పుట) ఇతని పేరనే నేటి చెన్నపట్టణము (మదరాసు) నిర్మితము (1639 సం. లో) దామెర్లవారు కర్ణాటక రాజులకు సామంతులు. చెన్నభూపుని రాజధాని ఉత్తరార్కాడు మండలములోని రాయవేలూరు. ఈ చెన్నభూపతి వెలుగోటి కస్తూరి రంగనాయకుని యల్లుడు బంగారు యాచమనాయని సోదరీ భర్త. (చూ. కవితరంగిణి సం. 57 పుట)

ఈ యంశములబట్టి దామెర్లవారికిని (చెన్నభూపతి వంశమునకును) వెంకటగిరి సంస్థానాధిపతులగు వెలుగోటివారనుబడు బంగారు వారికిని (బంగారంక భూపతి యెందెవడో విర్ణయింపవలసి యున్నది) సంబంధ బాంధవ్యములున్నవనుట తెల్లమగుచున్నది. సింగరార్యకవి యీ రెండు వంశములవారి నాశ్రయించి కృతుల నిచ్చెను. ఈ యంశములన్నియు మన కవి కాలనిర్ణయములో భావి పరిశోధకులకు నుపకరించునని నివేదించితిని.

ఈ రాఘవ వాసుదేవీయ మజ్ఞాతముగా నుండుట చేతనే సింగరార్యకవి విషయము విజ్ఞాతముగాక యున్నది. ఇట్టి యమూల్య గ్రంథములు ఇంకను వందలకొలఁది వ్రాతప్రతుల యవస్థను దాఁటక నానాఁటికి జీర్ణించుచు నటనట లైబ్రరీలలో మూలఁబడి యున్నవి. శిథిలప్రాయములుగా నున్న లక్షణ గ్రంథముల ముద్రణావశ్యకతను గూర్చి నా రచించిన తెనుఁగు ఛందోరీతులను గ్రంథములో సవిస్తరముగాఁ దెల్పి యున్నాను లిఖితావస్థలో నున్న యీ గ్రంథముల నుద్ధరింప నొక చక్కని ప్రణాళిక నేర్పఱచి వీటి నెఱిఁగిన విద్వాంసుల సహాయమునఁ బరిష్కరింపించి ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడెమీ ముద్రించి ప్రకటించి సాహిత్యలోకము మన్ననలుగాంచి చరితార్థ మగుఁగాక.

ఈ వ్యాసములో నా తెల్పిన విషయసారము :

చిత్రకవి సింగరార్యుఁడు నియోగికాఁడు, శ్రీవైష్ణవ బ్రాహ్మణుఁడు. బిల్హణీయమునే కాక రాఘవ వాసుదేవీయము గూడ రచించెను. ఇతఁడు చెన్నభూపాల అంకభూపాలుర కాశ్రితుఁడు.

ఇఁక పరిశోధకు లితని కాలమును నిర్ణయింతురుగాక.

క్షేమేంద్రుని కళావిలాసము

★

శ్రీ అప్పల్ల సోమేశ్వరశర్మ

మానవుడు క్రమ పరిణామం చెందిన ఉత్తమ జీవమనీ, దివ్య శక్తులకు ప్రతీకమనీ, ఎప్పుడో ఒకప్పుడు సంపూర్ణ దివ్య జీవంగా సిద్ధి పొందగలడనీ సంభావిస్తూ ఉంటాము. తాత్త్వికంగా ఆ విషయం వాస్తవమే కావచ్చును. కాని వ్యావహారిక ప్రపంచంలో మాత్రం ఈ సత్యం ఎన్నో దట్టమయిన పొరలతో కప్పబడి మట్టిలో మాణిక్యంవలె ఎవరికీ తెలియని — సులభంగా తెలియ వీలుకాని — స్థితిలో ఉండిపోతూ ఉంటుంది. ఇదే సృష్టి రహస్యమేమో! ఈ స్థితికే "అజ్ఞానం" అన్న తాత్త్విక పరిభాషను ఉపయోగించుకోవచ్చు. ఆధునికులు దీనిని "దౌర్బల్యం" అని మర్యాదగా పిలుస్తూ ఉంటారు. ఈ మానవ దౌర్బల్యం మనకు తెలిసినంతవరకు మానవ చరిత్రలో సంపూర్ణంగా అపునరావృత్తంగా నశించి పోలేదు. అలా జరిగిననాడు అందరూ కలలు కంటున్న భూతలస్వర్గం క్షణంలో అమరి కూచుంటుంది. అట్లు జరగడం అసంభవం, ప్రకృతివిరుద్ధం అనే మహానుభావులంతా వేరే స్వర్గమనే సర్వానందమయమైన పదార్థం ఒకటి ఉందని, సంకల్పించి ఉండరు. "అసలు — తీపియొక్క విలువ తెలియడానికి కారంలాగ, వెలుతురుయొక్క సుఖం తెలియడానికి చీకటిలాగ, బలంయొక్క బలం తెలియడానికి దౌర్బల్యం అవసరం కూడా" అనడం యుక్తియుక్తం. రావణుడు లేనప్పుడు రాముని కంత విలువ ఎట్లు వచ్చును? కౌరవులే లేకుంటే పాండవుల ఊసెత్తే అవసరం ఏమిటి? అంతవర కెందుకు — నిన్న మొన్నటి సంగతులను గమనింపవచ్చు. "గాడ్సే — గాంధీలు", "అస్వాల్డు — కెన్నడీలు", "చీనా — ఇండియాలు" ఈ ద్వంద్వాలలో ఉత్తర పదార్థం శాశ్వత ప్రశంసాపాత్రం కావడానికి పూర్వ పదార్థం యొక్క దౌర్బల్యమే ముఖ్య కారణం గదా! ఇంతకూ చెప్పదలచింది — "మానవ సమాజంలో మంచి — చెడు రెంటికీ ఎల్లప్పుడూ సంఘర్షణ జరుగుతూనే ఉంటుంది. తాత్కాలికంగాను, నైమిత్తికంగాను జయాపజయాలు ఎటువైపు మొగ్గినా చివరకు 'మంచి' మంచిగా అభినందింపబడి, "చెడ్డ" చెడ్డగా అభిశంసింపబడుతూ ఉంటుంది' అని. ఈ మంచి అన్న వస్తువును పెంచుటకే అనాదినుంచీ మహాత్ముల జీవితాలన్నీ అంకితమవుతున్నాయి.

సమాజంలో తరచు కనబడే వివిధ దౌర్బల్యాలు కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలనబడే అంతశ్శత్రువులకు నమ్మినబంట్లు. వీటన్నింటికీ చక్రవర్తి "నీచస్వార్థం". దీనివలన ప్రేరేపింపబడి దౌర్బల్యాలన్నీ వెర్రితలలువేసి, భరింపలేని కుళ్ళను పోగుచేస్తూ ఉంటాయి. అట్టి కుళ్ళను కడిగి వేయడానికే సమాజ దౌర్బల్యాలను సాధ్యమయినంతవరకు అణచడానికీ చిరంతనంగా కొన్ని ప్రముఖ సాధనాలు అవలంబింపబడుతున్నవి. అందులో కూడ ముఖ్యమయినవి మూడు:— ఉపదేశం — శాసనం — ఉపహాసం అన్నవి. పెద్దలూ, అనుభవజ్ఞులూ అయినవారు చెప్పే సూత్రప్రాయమైన మంచి మాటలు ఉపదేశాలు. అప్పుడప్పుడు ప్రభుత్వంచేసే సాంఘిక నిబంధనలు శాసనాలు. ఇక మహా కవులు నిశిత ఖడ్గ ధారల వంటి వాక్కులతో ఆ పాతమార్దవ మాధుర్య సమ్మిశ్రితముగా చేయు పరిహాసములు ఉపహాసములనిపించుకొంటవి. ఈ మూడు సాధనములలోను ఉత్తరోత్తరము ప్రబల మనవచ్చు. పెద్దల మాటలను వినక పోయినను శాసనాలను తృణీకరించినను మానవుడు ఉపహాసమును మాత్రం అతిక్రమించలేడు. అది అతని మనస్సుపై అధికంగా ప్రభావాన్ని చూపి అతనిని లొంగదీస్తుంది. సంకోచ పరచి తప్పు పని చేయకుండా దూరంగా ఉంచుతుంది. సిగ్గిలజేసి వెనుకంజ వేయిస్తుంది. కాబట్టే "హాసేన లజ్జితోత్యంతం నదోషేషు ప్రవర్తతే జనస్తదుపకారాయ మమాయం స్వయ ముద్యమః" (జనము పరిహాసముచే సిగ్గును చెంది, చెడ్డ పనులు చేయకుండా ఉంటారని ఈ పరిహాసోద్యమాన్ని ప్రారంభించినాను) అని క్షేమేంద్రుడు ప్రతిజ్ఞ చేసినాడు. వాస్తవంగా సంఘంలో కొన్ని అంశాలలో అయినను అవినీతి విచ్చల విడిగా తాండవం చేయకుండా ఉంటున్నదంటే ఉపహాస భయమే హెచ్చు కారణమవుతున్నదని చెప్పడం అతిశయోక్తి కానేరదు.

అందువలననే మహా కవుల సారస్వత ప్రక్రియల్లో ఉపహాస కావ్యానికి గూడ ఒక మంచి స్థానం లభించింది. పాశ్చాత్య సాహిత్యంలో ఇట్టి కావ్యాన్ని "శటైర్" అంటారు. ఈ ఉపహాస ప్రక్రియ ఆ సాహిత్యంలో మూడు పువ్వులూ ఆరు కాయలుగా విలసిల్లింది. సంస్కృత సాహిత్యంలో ఉపహాస ప్రక్రియకు బాహాటంగా దారి చూపినవాడు మహాకవి క్షేమేంద్రుడు. క్రీస్తుశకం పదకొండవ శతాబ్దంలో సుందర కాశ్మీరంలో జన్మించి వికసించిన ఇతడు బహు విధ సారస్వత మార్గముంను తొక్కి, అభ్యాసన్ని చేసి, తాత్త్వికుడుగా, ఆలంకారికుడుగా, మహా కవిగా వాసికెక్కినవాడు. ఇతడు రచించిన ఉపహాస కావ్యాలు మూడు:—కళావిలాసం, దేశోపదేశం, నర్మమాల అనునవి. కేవలోపదేశ కావ్యాలుగా గోచరించు ఇతని 'దర్ప దలనం' 'సేవ్య సేవకోపదేశం' అనే మరి రెండు కృతులు గూడ ఉపహాసాలే అనదగి యున్నవి. సంస్కృత సాహిత్యంలో ఇట్టి ప్రత్యేకశాఖకు భిక్ష పెట్టినవాడు క్షేమేంద్రుడే. ఇతని ననుసరించి మరికొందరు కవి విడంబనం, మహిష శతకం మొదలయిన ఉపహాస కావ్యాలను రచించినారు. అవన్నీ సమర్థములే. అయినా అన్నింటికన్ని తలమానికంగా ఉన్నది కళావిలాసం మాత్రమే. దీనిని గురించి కొంచెం ముచ్చటించుటే ప్రకృత తాత్పర్యం.

ఇది పది సర్గల కావ్యం. ఇంచుమించు 550 శ్లోకాలుగా మూర్తీభవించింది. ఉపోద్ఘాతంగా చిన్న కథను ప్రస్తరించి, తరువాత చివరి వరకు ఉపహాస వచనాలు మాలలుగా కూర్చబడ్డవి. "సర్వ సమృద్ధమయిన ఒక మహా నగరం. అందు సకల కళా ధురంధరుడు శ్రీ మూల దేవుడని ఒక మహానుభావు డున్నాడు. అతడు లోకజ్ఞ చక్రవర్తి. అదే నగరంలో కోటీశ్వరుడు హిరణ్యగుప్తుడని ఒక ధనికుడు. అతని కుమారుడు చంద్రగుప్తుడు. యువకుడు, లోకానుభవంలేనివాడు. అతణ్ణి దుర్మార్గుల వలలో పడకుండా రక్షించడానికై తండ్రి మూలదేవుని వద్దకు తీసికొని వెళ్లి లోక వృత్తోపదేశం చేయుమని కోరినాడు. మూల దేవు డంగీకరించి చంద్రగుప్తునికి లోకంలోని మాయావాగురా స్వరూప స్వభావాలను పూర్తిగా వివరించినాడు"—ఇదే కథ. దంభం, (ఆడంబరం) లోభం, (దురాశ) కామం, మదం, (గర్వం) మొదలయిన దుర్గుణాలను, వేశ్య, కాయస్థుడు (గుమాస్తా), గాయకుడు, వైద్యుడు, సాముద్రికుడు, మొదలయినవారి వివిధ చాపల్యములను, సంఘ కీటకాలుగా ఎల్లప్పుడూ ప్రకాశించే బహు విధ ధూర్తులను, ప్రాసంగికంగా సకల కళాంతర విలాసాలను, కవి ఇందు అతి సుందరంగా, సహజంగా, సమర్థంగాను చిత్రించినాడు. ఒక్కొక్క ఘట్టాన్ని తీసుకొని ఒకటి రెం డుదాహరణలతో ఆస్వాదించడం సముచితం

దంభము:—ప్రపంచంలో అందరను సులువుగా వంచించడానికి ప్రధాన సాధనం దంభమని వ్యాఖ్యానింపబడింది.

జనహృదయ విప్రలంభో మాయాస్తంభో జగజ్జయారంభః
జయతిసదానుపలంభో మాయారంభో దయోదంభః॥ (1-45)

ఇది దంభస్తుతి. జనులను మోసగించేదీ, జగజ్జయానికి నిదానమయినదీ, మాయాధారమయినదీ దంభమే. దానికి జయము అగుగాక అని భావం.

ప్రతనియ మైర్బక దంభః
సంవృత నియమైశ్చ కూర్మజో దంభః
నిభృత గతి నయన నియమైః
ఘోరో మార్జారజో దంభః॥
(1—48)

బక దంభో దంభపతిః
దంభనరేంద్రశ్చ కూర్మజో దంభః।
మార్జార దంభ ఏష
ప్రాప్తో దంభేషు చక్రవర్తిత్వమ్॥
(1—49)

బాహ్యమయిన వ్రత నియమాదులలో కనబడే ఆడంబరం బక దంభం. రహస్య నియమాల నటన కూర్మదంభం. నిశ్చలమైన నడక, చూపు, ఒడుపు, మొదలయిన లక్షణాలతో గొంతుకలను కత్తిరించేది మహా ఘోరమైన మార్జాల దంభం. బక దంభం మోఖాసాదారు. కూర్మ దంభం జమీందారు. మార్జాల దంభం పాదుషా.

లోభః పితాఽతి వృద్ధో
జననీ మాయా సహోదరః కూటః
కుటిలా కృతిశ్చ గృహిణీ
పుత్రో దంభస్య హుంకారః॥ (1—64)

లోభం తండ్రి. మాయ తల్లి. కూటనీతి సోదరుడు. కుటిలమైన కృతకమైన శరీర వేష భాషాదులు భార్యాస్థానీయాలు. హుంకారం పుత్రుడు. ఇది దంభంయొక్క పరివారం.

ఇట్లు కవి దంభాన్ని వర్ణించి, దంభ స్థానములను చక్కని ఇతివృత్తముఖంగా నిరూపించినాడు. బ్రహ్మగారు సృష్టినంతను నిర్వహించి మానవు లింత అమాయికులుగా ఉంటే ఎలా బ్రతుకుతారని విచారించి కనికరించి దంభాన్ని సృష్టించి మానవ లోకంలోకి వదిలినాడట. ఆదంభుడు గూడ

దేశంలో తన జయ పతాకను స్థాపించి—గురువులు, బాలులు, కొన్ని రకాల మౌనులు, నియోగులు, దీక్షితులు, వేశ్యలు, వైద్యులు, సేవకులు, వర్తకులు, స్వర్ణకారులు, నటులు, గాయకులు—వీరి హృదయాలలోను, కొంగ, పిల్లి మొదలగు కొన్ని పక్షి మృగాదులలోను తన అంశలను ప్రవేశపెట్టి తన రాజ్యాన్ని అప్రతిహతంగా ఏలుచున్నాడట. ఈ విధంగా లోకంలో ఎక్కడెక్కడ సామాన్యంగా దంభం కనిపిస్తుందో ఆ యా సన్నివేశాలను మర్మ భేదన చణంగా చిత్రీకరించడం జరిగింది.

లోభం:—దీని స్వరూప స్వభావాలు, దీనివలన సంభవించిన కుబేర శుక్రాచార్యుల మైత్రీ వినాశం మొదలయిన అంశములు చిక్కటి మాటలతో చిత్రించబడినవి. లోభానికి మూలకందాలు వర్తకులని చెప్పి, వారి భవిష్యత్తును భవ్యంగా తీసివేసినాడు క్షేమేంద్రుడు.

క్రయ విక్రయ కూట తులా—
లాఘవ నిక్షేప రక్షణ వ్యాజైః
ఏతేహి దివస చౌరాః
ముష్ణంతి ముదాజనం వణిజః॥ (2—4)

కొనడం, అమ్మడం, తప్పుడు తూనికలు, తాకట్టు పెట్టడం ఇత్యాది వ్యవహారాలలో చాకచక్యాన్ని ప్రయోగించి వర్తకులు, జనాన్ని పట్టపగలే దోచుకుంటారు. వీరు "పగటి దొంగలు":

హృత్వాజనం ధనానాం
దిన మఖిలం వివిధ కూట మాయాభిః
వితరతి గృహే కిరాటః
కష్టేన వరాటక త్రితయమ్॥ (2—5)

పగలల్లా పెక్కు మోసాలు చేసి డబ్బు గుంజుకుని, వర్తకుడు సాయంకాల మింటికివెళ్లి మూడు పైసలు దానం చేయును.

అభ్యాయి కానురాగో
ప్రజతి సదా పుణ్య పుస్తకం శ్రోతుమ్।
దృష్ట్వా ఇవకృష్ణ సర్పాత్
పలాయతే దాన ధర్మేభ్యః (—2—6)

పురాణం వింటే పుణ్యం వస్తుందని నమ్మి, పురాణ శ్రవణానికి వెళుతూ ఉంటాడు. కాని అందులో చెప్పబడ్డ దాన ధర్మాలను మాత్రం ఎన్నడూ ఆచరించడు. పాముకాటు తిన్నవానిలాగ, వాని ప్రసక్తి వచ్చేసరికి పరిగెత్తుతూ ఉంటాడు.

ఉత్తిష్ఠతి నమతి వణిక్
పృచ్ఛతి కుశలం దదాతిచ స్థానమ్।
నిక్షేప పాణి పురుషం
దృష్ట్వా ధర్మ్యం కథాం కురుతే॥ (2—10)

తాకట్టు పెట్టడానికి వస్తువులను పట్టుకు వచ్చిన వ్యక్తిని చూడగానే, వ్యాపారస్థుడు లేచి నమస్కరించి ఆసన మిచ్చి క్షేమ మడిగి—పూరంత గడబిడ చేస్తాడు.

తాకట్టు పట్టిన తరువాత ఆ వస్తువును తాకట్టు చేయడానికి, ఎగవేయడానికి అతడు పన్నే పన్నుగడలన్నీ తరువాత చూపబడ్డాయి. ఇట్లు లుబ్ధుల విషయంలో క్షేమేంద్రుని పలుకులన్నీ నిత్య సత్యాలయి వెలుగొందుతున్నవి.

మూడవ సర్గలో కామ కళా విలాస వర్ణన ప్రసంగమున స్త్రీల కుండు సహజ కామోపభోగ చాంచల్యాన్ని, నాల్గవ సర్గలో వేశ్యా వృత్తాన్ని పొందుపరచడం జరిగింది. అందు చిరకాలంనుండి పరంపరాగతంగా వినవచ్చు భావనా పద్ధతులే కనిపించునుగాని ప్రత్యేకంగా ఎత్తి చూపవలసిన విన్నాణము లేవీ లేవు.

కాయస్థుడు—రాజా స్థానాలలోను రాజకీయ కార్యాలయాలలోను లేఖకులుగా గణకులుగాను ఉండే ఉద్యోగుల్ని ఆ కాలంలో 'కాయస్థులు" అనబడేవారు. నేటి పరిపాలనా యంత్రాంగంలో ఉన్న చిన్న—పెద్ద గుమాస్తాల జాతివారే కాయస్థులని అనవచ్చును. అందును "హెడ్ గుమాస్తా" అని నేడు పిలునబడే ఆసామీకి నాడు "దివిరుడు" అన్నది నావ్యధేయం. వీరి చేతుల్లోనే నాటి ప్రభుత్వ రథచక్ర ముండేది. నేడు కూడ అంతేకదా! వీరి మాయ అనంతాలు. వీరు 'నంది' అంటే నంది, 'పంది' అంటే పంది అవుతూ ఉంటుంది సామాన్యంగా. సామాన్య ప్రజానీకానికి వీరివలన కలిగే బాధలను, వీరి వంచనా వైభవాన్ని అవినీతిని లంచగొండితనాన్ని కాగితాలు తారుమారు చేయడాన్ని లెక్కలను కృతకంగా సృష్టించడాన్ని, మరికొన్ని చిత్ర విచిత్రాలను ఈ సందర్భంలో క్షేమేంద్రుడు చేటలతో చెరిగి వేసినాడు. ఈతని ఉపహాస బాణములకు కాయస్థులు—గురి అయినట్లు నాటి సమాజంలో మరి ఎవరును గురి కాలేదు.

చంద్రకలా ఇవ పూర్ణా
నిష్పన్నా సస్య సంపత్తిః।
గ్రస్తా క్షణేన దృష్ట్వా
నిశ్శేషా దివిర రాహు కలయైవ॥ (5—2)

చంద్రకళవలె పరిపూర్ణమైన సస్య సంపదను దివిర రాహువు చూచిన వెంటనే మింగివేయును. అనగా పంటలను అన్యాయంగా కడవేసి కొంటాడని భావం.

ఏతేహి చిత్రగుప్తాః
చిత్ర ధియో గుప్తకారిణో దివిరాః।
రేఖా మాత్ర వినాశాత్
సహితం కుర్వంతియే రహితమ్ (5—11)

దివిరులు సాక్షాత్తు చిత్రగుప్తులు. వారి బుద్ధులు విచిత్రములు. వారి పనులన్నీ గుప్తములే. ఒక్క గీతతోనే వార న్నింటినీ తారుమారు చేయగలరు.

ఈ విధంగా పుంఖాను పుంఖంగా ఉన్న ఆ పరిహాసాలను సహృదయులు ఆస్వాదించి ఆనందించవలసినదేగాని ఈ చిన్న వ్యాసంలో ఎంతకని చూపగలం.

మదము :—

విజితాత్మనాం జనానా
మభవద్యః కృతయుగే దమో నామ।
సోఽయం విపరీతతయా
మదః స్థితః కలియుగే పుంసామ్॥ 6—1)

కృత యుగంలో జనులు జితేంద్రియులు. కాన వారికి దమమనే గుణం ఉండేది. కలియుగంలో అంతా తిరగ బడింది. జనులు ఆ జితేంద్రియులు. దమం మదంగా వారి నలంక రించింది! ఇవి మద పరిచయ వాక్యాలు

ఈ మదం శౌర్య మదం, రూప మదం, కుల మదం, అధికార మదం, పాండిత్య మదం అను రీతిని ఎన్నో విధాలు.

మౌనం వదన వికూణన
మూర్ధ్వేక్షణ మన్య లక్ష్యతా వాక్యే
గాత్ర విలేపన వేష్టన—
మగ్ర్యం రూపం మదస్యైతత్॥ (6—3)

మాట్లాడక పోవడం, ముఖం చిట్లించడం, మీది చూపు, పరధ్యానం, ఒడలు నలుపుకొనుచుండడం—ఇవన్నీ మద సామాన్య లక్షణాలు. విశేష లక్షణాలు వేర్వేరుగా చూపబడ్డాయి:

అందు అధికార మదం:—
సతత భ్రుకుటి కరాళః
పరుషాక్రోశీ హతాభిభాషితపరః
అధికార మదః పుంసాం
సర్వాశీ రాక్షసః క్రూరః॥ (6—11)

ఎల్లప్పుడును కను బొమలుముడి, పెడ బొబ్బలు, చేయి చేసుకునే తహతహ అనేవి అధికార మదంయొక్క ముఖ్య లక్షణాలు. అది సర్వ భక్షకం. క్రూర రాక్షసి.

పానమందం:—

విద్యావతి విప్రజనే
గవి హస్తిని కుక్కురే శ్వపాకేచ।
మద్యమదః సమదర్శీ
స్వపర విభాగం నజానాతి॥ (6—16)

విగళిత సదసద్భేదః
సమ కాంచన లోష్ట పాషాణః
ప్రాప్తో యోగి దశామపి
నరకే క్షీబః స్వయం పతతి॥ (6—17)

కల్లు త్రాగిన వానికి "సమదర్శిత్వం" అనే యోగుల మహాదశ క్షణంలో వస్తుంది. కాని ఒక్కటే చిక్కు. పాన సిద్ధ సమదర్శిత నరకానికి దారి తీస్తుంది. ఇట్లు బహుముఖం గా మదం పరిహసితం.

గాయకుడు —

తరువాత క్షేమేంద్రుని దృష్టి గాయకునిపై పడినది:
తమసి వరాక శ్చౌరో
హాహా కారేణ యాతి సంత్రస్తః
గాయన చోరః ప్రకటం
హాహా కృత్వైవ హరతి సర్వస్వమ్॥ (7—4)

చీకట్లో దొంగ మనం హాహాకారం చేస్తే పారిపోతాడు. గాయకుడు బాహాటంగా తాను హాహాకారం చేస్తూనే మనల్ని దోచుకుంటాడు. అతడు విచిత్రమయిన దొంగ.

కుటిలావర్త భ్రాంతైః
వేష వికారైశ్చ ముఖ వికారైశ్చ॥
ఆ మంత్రణ జయ శబ్దైః
ప్రతి పద హుంకార ఘర్ఘరా రావైః॥
స్వయ ముక్త సాధువాదైః
అంతరయతి గాయనో గీతమ్॥
(7—6—7)

ఇటూ అటూ శరీరాన్ని తిప్పుకుంటూ ఉండడం, మధ్య మధ్యను హుంకారాలు చేస్తూ ఉండడం, అనేక విధములయిన జుగుప్సావహమయిన ముఖ భంగిమలను చూపడం, స్వయంగా అప్పుడప్పుడు "భేష్, భేష్" అనుకుంటూ ఉండడం—ఇటు వంటి పనులతోనే గాయకులు కాలక్షేపం చేసేస్తారు. పాట పాడేది స్వల్పకాలమే. ఇటువంటి పద్ధతిలో గాయకుల దౌర్బ ల్యాలను బయట పెట్టినాడు.

తరువాతి దాడి కంసాలిపై జరిగింది.

స్వర్ణకారుడు:—చిత్ర చిత్రమైన పోకడలతో పశ్యతో హరుని మాయ మర్మాలన్నీ ప్రస్తరింపబడ్డవి. మోసం చేయ డం, చూస్తూ ఉండగానే ఒడుపుతో సువర్ణాన్ని మింగివేయడం, తెలివిగా తప్పించుకోవడం మొదలయిన ప్రక్రియల్లో కంసాలు లుపయోగించే కళలు అరవై నాలుగు అని లెక్క కట్టి వానిని వివరించడం ఒక గొప్ప విశేషం.

ప్రశ్నః కథా విచిత్రా
కండూయన మంశు కాంతరా కృష్టిః
దిన వేలార్క నిరీక్షణ
మతి హాసో వీక్షికాక్షేపః॥ (8—11)
కౌతుక దర్శన మసకృత్
స్వజన కలిః సలిల పాత్ర భంగశ్చ
బహిరపి గమనం బహుశో
స్వాదశ చేష్టా ఫలాస్తే షామ్॥ (8—12)

క్షేమేంద్రుని కళావిలాసము

బంగారు వస్తువులను తయారు చేస్తున్నప్పుడు వారవలంబించే విచిత్ర చేష్టలు—ఏవో మధ్య మధ్యను ప్రశ్నలు వేస్తూ ఉండడం, చమత్కారమైన మాటలు, ఒళ్ళు గోక్కోవడం, బట్ట మార్చుకోవాలని ఇంట్లోకి వెళ్ళి వస్తూ ఉండడం, వేళ గమనిస్తున్నట్లు నటన, పెద్ద నవ్వులు, లోపల తన వారితో కృతక కలహం మొదలయినవి.

ఏతే తఏవ మూషికాః
సువర్ణ కారాః క్షితౌ పునర్జాతాః
జన్మాభ్యాసాదనిశం
కాంచన చూర్ణం నికర్షంతి॥ (8—28)

పూర్వ జన్మలో మేరు పర్వతాన్ని దొలిచి తినివేసిన ఎలుకలే ఈ జన్మలో కంసాలులుగా పుట్టినవి. పూర్వ జన్మ సంస్కారంవల్ల నేటికీ బంగారు తినడం అంటే అంత అభిమతం—అని కవి చివరను ఒక ఉత్ప్రేక్షను పొదిగినాడు.

సంఘంలో తరచు కనబడే మరికొందరు ధూర్తులను నానా ధూర్త వర్ణనం అనే ప్రకరణం లో దుయ్యబట్టి, దులిపి వేయడం జరిగింది:

వైద్యుడు:—

వివిధౌషధ పరివర్తైః
యోగైర్విజ్ఞాయ స్వవిద్యాయాః
హత్వా నృణాం సహస్రం
పశ్చాత్ వైద్యో భవేత్సిద్ధః॥ (9—4)

ఔషధాల విషయంలో తన ప్రయోగాలన్నిటినీ నిండు ప్రాణాలమీద జరిపి, కొన్ని వందల మందిని చంపిన తరువాత వైద్యుడు సిద్ధహస్తుడౌతాడు.

రసాయనికుడు:—

తామ్ర ఘటోపమ శీర్షః
ధూర్తోహి రసాయనీ జరాజీర్ణః
కేశోత్పాదన కథయా
ఖల్వాటానేవ ముష్ణాతి॥ (9—9)

బోడి రాగిచెంబువంటి బుర్రతో ఒకడు కేశవర్ధనీ తైలాన్ని అమ్ముతూఉంటే బట్ట బుర్రల వారందరూ దానికై ఎగబడి డబ్బును కాల్చుకుంటారు. ఎంత చిత్రం!

సాముద్రికుడు:—

హస్తస్థా ధనరేఖా
విపుల తరాऽస్యాః పతిశ్చ చలచిత్తః
మృద్నాతి కులవధూనా
మిత్యుక్త్వా కమల కోమలం పాణిమ్॥
(9—16)

వంచక సాముద్రికుడు సుందరకులాంగన యొక్క చేతిని పట్టుకొని "ఏమి ధనరేఖ! చాలా స్పష్టంగా ఉంది! కాని పాపం భర్తమాత్రం కొంచెం చపలుడు" ఇత్యాదిగా ఫలితాలను చెబుతున్నట్లు నటిస్తూ ఆ హస్త స్పర్శ సుఖాన్ని చవి చూస్తూ ఉంటాడు.

ఈ విధంగా న్యాయవాదులు, న్యాయాధిపతులు, కుహనా బంధువులు, ప్రతారక సుహృన్మణులు, గోముఖ వ్యాఘ్రాలు, వీధుల్లో కనబడే రౌడీలు—అందరి అవలక్షణాలూ క్షేమేంద్రుని సూటి మాటల పోటులకు గురి అయినవి. అతడు సమకాలిక సమాజాన్ని అంత క్షుణ్ణంగా పరిశీలించినాడు. సమాజాభ్యుదయాన్ని మనసార కాంక్షించి, ఉపహాసాన్నొక సాధనంగా చేపట్టి సంస్కృత కవుల్లో అనితర సాధారణ్యాన్ని సంపాదించుకొన్నాడు.

చివరి సర్గలో మానవుని మంచి నడవడికీ, సంఘ న్యాయానికీ, స్వత్వానికీ, సుఖ జీవనానికీ సర్వ మానవ సౌభ్రాతృత్వానికీ ఉపయోగపడే జీవన కళలు ఒక వంద నిర్దేశింపబడినాయి. అవన్నీ సనాతనంగా వస్తూ ఉండే సత్యా హింసాది ధర్మ రహస్యాలకు భంగ్యంతరములు. కాన వేరుగ పేర్కొన నవసరం లేదు.

ఇక ఈ కావ్యంలో కవిత్వాంశం కూడ పుష్కలంగా ఉంది. నగర వర్ణనం, సాయం సమయ వర్ణనం, రాత్రి వర్ణనమున్ను కవియొక్క భావనా పటిమను చాటుతున్నవి. విషయ నిరూపణంలో, వాక్చిత్ర విన్యాసంలో, చమత్కార సంధానంలోను క్రొమ్మెరుంగులు బారులు తీర్చి ఉన్నవి. ఒక నవీన కవితా కళా ఖండం అనిపించుకొనే సామగ్రి సంపూర్ణంగా కనిపిస్తుంది.

ఉపసంహారంలో:—

కేళీ మయః స్మిత విలాస కలాభిరామః
సర్వాశ్రయాం తర కలా ప్రకట ప్రదీపః
లోకోపదేశ విషయః సుకథా విచిత్రో
భూయాత్ సతాందయిత ఏష కలా విలాసః॥

అన్న పద్యంతో "మానవులను వంచనా జాలముల నుండి తప్పించి, సుఖ వైభవోపేతులనుగా చేయుటకే కళా విలాసముద్దిష్టమయినది కాన అందరూ దీన్ని ఆదరింపవచ్చు" అనే విజ్ఞప్తి చేసి కవి కళా విలాసాన్ని ముగించినాడు.

ఇది క్షేమేంద్రుని వ్యక్తిత్వాన్ని యథాతథంగా ఎత్తి చూపే కావ్యం. సమాజ దృష్టి, సాంఘిక న్యాయానుసంధానం, విశ్వప్రేమ ప్రవణత, సంస్కరణాభిలాష, అధివాస్తవికత మొదలగు పాత కొత్త మాటలతోను, కొత్త పాత భావాలతోను నేడు అందరూ భావించే లక్షణాలన్నీ ఆయనలో నిక్షేపంలా ఉన్నాయని నిర్వివాదంగా విశదీకరించే రచన ఇది.

నిజంగా భారతీయోపహాస కావ్య ప్రక్రియకు క్షేమేంద్రుడాది కవి. అతని కళా విలాసం ఉపహాస కావ్య శిరోమణి.

చిత్రం ఆనందించాలంటే

★

'సంజీవదేవ్'

వేదనలేని జీవితం, సంవేదనలేని జీవితం సచేతనంగా జీవించలేదు. ఈ రెండూ లేనప్పుడు రసానుభూతి సున్న. దానితో జీవితంలో ఓ ఎండుదనం, ఏదో తీరని లోటూ, ఆరని దాహం తలెత్తి ఆనందం అనేది దృగ్గ్యం అవుతుంది.

ఈ లోటును తీర్చడానికే కళాకారుడు కళాకృతులను సృష్టించడం వాటిని సహృదయుడు ఆనందించడం. కవి కవిత్వం అల్లడంలో పొందే ఆనందాన్నే చిత్రకారుడు చిత్రాన్ని చిత్రించడంలో పొందుతాడు. పాఠకుడు కవితను చదివి ఆనందించడంలో పొందే ఆహ్లాదాన్నే దర్శకుడు చిత్రాన్ని చూచి ఆనందించడంలో పొందుతాడు

కవితను ఆనందించాలంటే పాఠకుడు కవి కానవసరం లేదు. చిత్రాన్ని ఆనందించాలంటే దర్శకుడు చిత్రకారుడు కానవసరంలేదు. పాఠకుడు కూడ సహృదయులు కావాలి. అయితే, కవితను సంపూర్ణంగా ఆనందించాలంటే కవితలోని పదాలు, పదార్థాలూ, అలంకారాలూ, ఛందోరీతులూ మొదలైనవాటిలో కొంతవరకైనా పరిచయం లేకపోతే కుదరదు. చిత్రాన్ని పూర్ణంగా ఆనందించాలన్నా కూడా చిత్రంలోని రేఖా విన్యాసం, వర్ణికాభంగిమ, భారసామ్యం, లయశీలత మొదలైనవాటి జ్ఞానాన్ని కలిగిఉండాలి.

నిజానికి చిత్రకారుడు తన ఆనందం నిమిత్తమే ప్రధానంగా చిత్రం చిత్రిస్తాడు. దీని అర్థం తనచిత్రాన్ని ఇతర్లు చూచి ఆనందించడం తన కిష్టం ఉండదని కాదు. తన ఆనందం నిమిత్తం చిత్రించినా, చిత్రం పూర్తి అయిన తరువాత దాన్ని ఇతర్లు కూడ చూచి ఆనందించాలని ఆరాటపడతాడు. అందుకే కాళిదాసు అంటాడు "ఆపరితోషాత్ విదుషాం నసాధుమన్యే ప్రయోగ విజ్ఞానం" అని. తమ ప్రక్రియను విజ్ఞులు మెచ్చుకోనంతవరకూ కళాకారులు తృప్తిపడజాలరట.

చిత్రాన్ని ఆనందించటం రెండు విధాలు, తెలియక ఆనందించటం, తెలిసి ఆనందించడం. పాడుతూన్నది ఫలాని రాగమని తెలియకుండానే రాగాన్ని ఆనందించవచ్చు. చిత్రంలోది ఫలాని రంగు అని తెలియకపోయినా, దాన్ని ఆనందించవచ్చు. ఇది తెలియక ఆనందించడం. ఇక రాగ మర్మాల్ని తెలిసి సంగీతాన్ని ఆనందించడం, రంగుల మర్మాన్ని తెలిసి చిత్రాన్ని ఆనందించడం తెలిసి ఆనందించడం అవుతుంది. తెలియక ఆనందించడంలో సహజ ప్రవృత్తి (instinct) పనిచేస్తుంది. తెలిసి ఆనందించడంలో మేధ (intellect) పనిచేస్తుంది. మొదటి దానిలో సంశ్లేషణ ప్రధానం, రెండవ దానిలో విశ్లేషణ.

తెలిసి ఆనందించడంలో కంటే తెలియక ఆనందించడంలో తన్మయత ఎక్కువ ఉన్నా కూడ, తెలిసి ఆనందించడం అన్నివిధాలా ఉత్కృష్టమైంది. చిత్రాన్ని తెలిసి ఆనందించాలంటే చిత్రాన్ని గురించి తెలుసుకోవలసినవి ఎన్నో ఉన్నవి. అవన్నీ తెలుసుకొంటే ఎక్కువ విశదంగా ఎక్కువ వివరంగా, ఎక్కువ లోతుగా చిత్రాన్ని ఆనందించవచ్చు. చిత్రాన్ని ఆనందించలేకపోవడం జీవితంలోని ప్రధానమైన లోటులలో ఒకటి. అందుకే పరిణామవాద పితామహుడు చార్లెస్ డార్విన్ అంటాడు: "Formerly Pictures gave me a considerable delight. But now I have almost lost my taste for pictures. The loss is a loss of happiness and may probably be injurious to the intellect and more probably to the moral character" అంటే, తనకు ఇదివరలో చిత్రాలు ఎంతో ఆనందాన్ని ఇచ్చేవట. కాని, ఇప్పుడు తనకు చిత్రాలమీది అభిరుచే పోయిందట. ఈ నష్టం సౌఖ్యాన్ని పోగొట్టుకొన్న నష్టం అనీ, మేధకూ, శీలానికీ కూడ ఇదెంతో హానికరమనీ అంటాడు డార్విన్.

అన్ని చిత్రాలనూ అందరూ ఆనందించలేరు., కొన్ని చిత్రాలను కొందరు మాత్రమే ఆనందిస్తారు. చిత్రాన్ని ఆనందించడం వ్యక్తుల మానసిక అర్హతమీద ఆధారపడి ఉంటుంది. ఈ సందర్భంలో విష్ణు ధర్మోత్తరకారుడు అంటాడు: "సిద్ధహస్తులు రేఖలను మెచ్చుకొంటారు. రసజ్ఞులు వెలుగు నీడల క్రీడను మెచ్చుకొంటారు. స్త్రీలు చిత్రంలోని ఆభరణాలను, మిగతా జనసామాన్యం రంగుల రమణీయతను మెచ్చుకొంటారు."

ఇక విషయవస్తు తారతమ్యాన్ని బట్టి కొన్ని చిత్రాలు కొందరి కిష్టం. శైలినిబట్టి కొందరికి, ప్రక్రియనుబట్టి కొందరకు, మాధ్యమికాన్ని (medium) బట్టి కొందరుకు. మానవాకార చిత్రణ కొందరు ఆనందిస్తే, పశుపక్ష్యాల చిత్రణ, ప్రకృతిదృశ్య చిత్రణ మరికొందరు ఆనందిస్తారు. ప్రాచ్యశైలి కొందరి కిష్టమైతే పాశ్చాత్యశైలి మరికొందరకు. కొందరు తైలవర్ణాలను ఆనందిస్తే, ఇంకొందరు జలవర్ణాలను

చిత్రం ఆనందించాలంటే

[illegible] వ్యక్తుల అభిప్రాయాలమీదా, అభిరుచులమీదా, ఆదర్శాలమీదా ఆధారపడి ఉంటుంది. కళా రంగంలో ఒక వస్తుగత సత్యంగా, సత్యం అంటూ ఉండదు. ఒకరి యిష్టం మరొకరికి కష్టం కావచ్చు, ఒకరి కష్టం మరొకరికిష్టం కావచ్చు.

చిత్రకారుడు తన జీవితాన్ని అంకితం చేసి, నిరంతర సాధన ద్వారా, అనంత కళాదృష్టిని ఉపయోగించి ఒక కళాఖండాన్ని సృష్టిస్తే ప్రేక్షకుడు దాన్ని మామూలు ధోరణిలోనే చూసి బాగాలేదనడంలో గాని, మహాద్భుతంగా ఉన్నదనడంలో గాని అర్థంలేదు. చిత్రకారుడు తన చిత్ర సృష్టిలో చేసిన కృషిలో కొంతయినా ప్రేక్షకుడు చిత్రాన్ని అర్థం చేసుకో డంలో చేస్తేనే గాని ఆ చిత్రాన్ని సమగ్రంగా ఆనందించ లేడు.

చిత్రరసాన్ని ఆస్వాదించడానికి ప్రథమంగా దాని నిర్మాణ రూపాన్ని తెలుసుకోవాలి. చిత్రాన్ని చూడగానే అది జల వర్ణాలలో రచించబడిందా, తైల వర్ణాలలోనా, పేస్టల్స్‌లోనా లేక టెంపెరాలోనా అనేది తెలుసుకోడం చాలా ముఖ్యం. [illegible] చిత్రనిర్మాణ [illegible] సామర్థ్యం [illegible] చిత్రంలోని [illegible] స్వభావాలను నిర్ణయిస్తుంది. జలవర్ణ చిత్రంలో ఒక మార్దవం, లాలిత్యం, పారదర్శకతా గోచరిస్తాయి. తైల వర్ణ చిత్రంలో ఒక గాంభీర్యతా, [illegible], స్పర్శనీయతా (texture) కనుపిస్తాయి. పేస్టల్ [illegible] చిత్రం అనవచ్చు. తడిలేని పొడిచిత్రం కావడంవల్ల పేస్టల్ చిత్రంలో ఒక [illegible] స్పర్శనీయత కనుపిస్తుంది. టెంపెరా విధానంలో తయారైన చిత్రం తైలవర్ణ చిత్రం లాంటి గాంభీర్యాన్నీ, జలవర్ణ చిత్రం లాంటి మార్దవాన్నీ కలిగివుంటుంది. [illegible]

చిత్రం [illegible] తెలుసుకోవలసి [illegible] అది రేఖా ప్రధానమా లేక వర్ణ ప్రధానమా తెలుసుకోవాలి. రేఖా ప్రధాన చిత్రమైనప్పుడు అందులోని రేఖల మాధుర్యాన్ని అర్థం చేసుకోవాలి. రేఖలు సరళరేఖలనీ, వక్ర రేఖలనీ ప్రధానంగా రెండు రకాలు. సరళరేఖలు [illegible] వక్రరేఖలు [illegible] ఒక విధమైన [illegible] కలిగిస్తుంది. అందుచే సరళరేఖలు కదలని రేఖలనీ, వక్రరేఖలు కదిలే రేఖలనీ అంటారు.

కొన్ని చిత్రాలలో ముఖ్యంగా రేఖలు [illegible] ప్రధానంగా ప్రాచ్యదేశాల చిత్రాలు. పాశ్చాత్యదేశాల [illegible] లో రేఖలు లేకుండ రంగులు మాత్రమే ఉంటాయి. ఇవి ప్రధానంగా పాశ్చాత్య విధానపు చిత్రాలు.

రంగులను తెలుసుకోడం, రాగాలను తెలుసుకోడం లాంటిది. సప్తస్వరాలతో అసంఖ్యాకరాగాలు ఉత్పన్నమైనట్లే సప్త వర్ణాలతో అసంఖ్యాక వర్ణాలు ఉత్పన్నమైనవి. అందుకే రంగులను దృశ్య సంగీతం అంటారు. వాక్కుకు అందని కొన్ని విషయాలు రేఖకు అందుతవి. రేఖకు అందనివి కొన్ని రంగు కందుతవి. రంగు అనేది ఒక విధమైన సంవేదన (sensation).

అసలు ప్రాథమిక వర్ణాలు మూడు. ఈ శతాబ్దంలో కొంతకాలం క్రిందటి వరకు ఆ మూడు రంగులూ ఎరుపూ, పసుపూ, నీలం అని భావించబడుతూ వచ్చినవి. కాని, వర్ణ విజ్ఞానంలో పరిణతి నందిన పరిశోధనల ఫలితంగా వాటికి బదులు ఎరుపూ, ఆకుపచ్చా, నీలం ప్రాథమిక వర్ణత్రయం అని నిర్ణీతమైంది.

చిత్ర రచనలో వర్ణ విజ్ఞానాన్ని ఎంతో నేర్పుతో ఉపయోగిస్తేనే గాని రక్తికట్టదు, లేనిచో వెగటుగా ఉంటుంది. రంగులు శీతల వర్ణాలనీ, ఉష్ణ వర్ణాలనీ రెండు వర్గాలు. నీలం, ఆకుపచ్చా, బూడిద వర్ణం, వీటిలో కూడిన ఇతర మిశ్రమ వర్ణాలూ శీతల వర్ణాలు. ఎరుపూ, నారింజా, పసుపూ మొదలైనవి ఉష్ణ వర్ణాలు. ఈ ఉభయ వర్ణాలనూ పూరక వర్ణాలు (Complementary Colours) అంటారు. చిత్రంలో వ్యతిరేకతలను ప్రదర్శించాలసొచ్చినప్పుడు యీ పూరక వర్ణాలను వాడతారు. ఎరుపుకు ఎదురుగా ఆకుపచ్చనూ, పసుపుకు ఎదురుగా నీలాన్నీ, ఊదా కెదురుగా ఆకుపచ్చని పసుపునూ వాడతారు.

చిత్రంలోని వర్ణ మర్మాల్ని కొంతవరకు తెలుసుకొంటే చిత్రంలో ఉన్న ప్రధాన అనుభూతి ఏమిటో తెలుస్తుంది.

చిత్రం ఆనందించాలంటే రేఖావిన్యాసాన్నీ, వర్ణ్కా ధర్మాన్నీ మాత్రమే తెలుసుకొంటే చాలదు. చిత్రంలోని రచనా విశిష్టతను అవగాహన చేసుకోవాలి. చిత్రంలోని ప్రధాన ఆకర్షణ కేంద్రం (Centre of interest) ఏమిటో తెలుసుకోవాలి. ప్రతి చిత్రానికీ ఒక ఆకర్షణ కేంద్రం వుంటుంది. ఆ ఆకర్షణ కేంద్రం చిత్రంలోని మధ్య భాగంలో ఉండకూడదు. ఆవిధంగా మధ్యభాగంలో ఉంటే చిత్రం రెండు సమ భాగాలల్లోకి విభజించబడి రెండుముక్కలుగా గోచరిస్తుంది. అందుకని ఆకర్షణ కేంద్రం చిత్రంలోని క్రింది భాగం లోనో, పై భాగంలోనో, కుడివైపో, ఎడమవైపో ఉండాలి. చిత్రం లోని ఆకర్షణకేంద్రం అంటే కథలోని నాయక పాత్రలోనో, నాయికా పాత్రతోనో సమానం. చిత్రంలో ప్రధానంగా చూపబడాల్సిన వస్తువు కాని, మూర్తి కాని, ప్రదేశం కాని ఆకర్షణ కేంద్రం అవుతుంది.

ఏ వస్తువైనా ఒకవైపు ఎక్కువ బరువుగా ఉంటే చూడడానికి బాధగా ఉంటుంది. అందువల్ల చిత్రంలో భార సామ్యం (Balance) అవసరం. ఈ భారసామ్యం కూడ పరోక్షంగా గోచరించాలే కాని ప్రత్యక్షంగా గోచరిస్తే దాని అందాన్ని కోల్పోతుంది. చిత్రంలో ఒకవైపున చాలా చెట్లు ఉంటే రెండో వైపున కూడ అన్ని చెట్లను ఉంచి భార సామ్యాన్ని కాపాడితే అది రమ్యంగా ఉండదు. రెండోవైపు ఒక రాతినో, జంతువునో, మానవమూర్తినో కనుక చిత్రిస్తే చాలు, అది మంచి భారసామ్యం అవుతుంది.

చిత్రంలో, ప్రత్యేకించి ప్రకృతి చిత్రంలో ప్రాముఖ్య మైంది దృష్టిక్రమం (Perspective). వస్తువులు దూరం పోయినకొద్దీ ఏవిధంగా కనుపిస్తవో, వాటి వర్ణం ఏవిధంగా మారుతుందో మొదలైన ఆభాసను చూపేది దృష్టి క్రమం. రేఖాదృష్టిక్రమం (linear Perspective) అనీ, వాయుదృష్టి క్రమం (aerial Perspective)అనీ రెండు విధాలు. మొదటి దానిలో ముందున్న వస్తువుల కంటే వెనకున్న వస్తువులు చిన్నవిగా గోచరిస్తవి. రెండవ దానిలో ముందున్న వస్తువుల కాంతి దీప్తివంతంగానూ, వెనక్కు పోయినకొద్దీ మసకగానూ గోచరిస్తవి. రేఖాదృష్టిక్రమం పాశ్చాత్య విధానంలోనూ, వాయుదృష్టిక్రమం ప్రాచ్య విధానంలోనూ ప్రధానాలు.

చిత్రంలోని విషయ వస్తువును మాత్రమే కాక దాని రూప మాధురిని కూడ సంపూర్ణంగా ఆనందించాలంటే పైన చెప్పిన చిత్ర వ్యాకరణాన్ని కొంతవరకైనా అర్థం చేసుకోడం అవసరం.

ఇక నేడు అన్ని దేశాలలోనూ ఆధునిక చిత్రకళ అనే పేరుతో వ్యాప్తిలో నున్న నైరూప్య చిత్రకళ (abstract painting) పైన పేర్కొన్న చిత్ర వ్యాకరణాన్నంతా అతిక్రమించింది. దాన్ని ఆనందించాలంటే తెలుసుకోవలసిన విషయాలు వేరే ఉన్నవి. అది మరో విషయం.

ప్రజాబాహుళ్యం చేత చిత్రాలను ఆనందింపజేయా లంటే మన విశ్వ విద్యాలయాలకు సంబంధించిన విద్యాసంస్థ లన్నింటిలో చిత్ర రసాస్వాదన (Art appreciation) పాఠ్యక్రమాలను ప్రవేశపెట్టాలి. ఇందులో నేర్పాలసింది చిత్రాన్ని రచించడం కాదు. చిత్రాన్ని ఆనందించడం మాత్రమే. చిత్రాల్ని రచించడం నేర్పే విద్యాసంస్థలు చాలా ఉన్నవి. కాని చిత్రాల్ని ఆనందించడం నేర్పేవి లేవు. ఈ విధా నము కలకత్తా విశ్వవిద్యాలయంలో ప్రత్యేకించి అమలులో ఉన్నది.

సంగీతం, సాహిత్యం, నాట్యం, వీటితోపాటు చిత్రాల్ని కూడ ఆనందించకలిగితే జీవితంలో వేదనా, సంవేదనా, విక సిస్తవి, జీవితం రసానందంతో తరంగిత మవుతుంది.

చిత్రాన్ని రచించడం ఒక మధుర సాధన.

చిత్రాన్ని ఆనందించడం మధురతర సాధన.

(విజయవాడ ఆకాశవాణి సౌజన్యంతో)

వ్యర్థగీతం

శ్రీ అద్దేపల్లి రామమోహనరావు

నిశీథిని నిరంతరమైన ఈ కీచురాయి యొక్క అఱపులో
అనంతమైన ఈ మానవ సృష్ట్యాదినుండీ
మానవుని మనస్సులోని
తీరరాని కోరికల సముద్రాలతరంగాల
ఘోష వినిపిస్తోంది !
చాచిన చేతికి అందని అందపు వికటాట్టహాసం
రేపిన ఏషణ బావురుమంటున్నది !

ఎన్ని కన్నుల పంటలలోని
ప్రతిస్పందన లేని అనురాగాలమేఘాలు
కురియలేక ఆవిరులైపోయాయో
ఎన్ని కడుపులలోని——
దరిద్రదేవతాంగుళీ కరాళ స్పర్శచేత
మీటబడిన అర్థాకలినరాలపాటలు
అనంతవాయు లీనమైపోయాయో !

ఎన్ని గుండెలలోని వలపుల మల్లికలు
సంఘమత్తగజపాద ఘర్షణకు
రూపురేకలు లేక
దుమ్ములో కలిసి పోయాయో !

ఎన్ని జీవ సంస్కారాలలోని
నిత్య చైతన్య మహాసాగర తరంగాలు
ప్రపంచపు బండకు కొట్టుకొని
తునాతునకలై పగిలిపోయాయో!

శారద

ఎన్ని-ఎన్ని-ఎన్ని ఆశలు!
శిరస్సులు నరకబడిన మొండాలు!
పురాతనమైన ఈ వాయువీచికలలో
వికటనటన చేస్తున్నయ్యో!
ఆ గాలిపీల్చిన నా గుండెలు
నిరంతర నిరాశాధూమ
సంచ్ఛన్న మౌతున్నవి!

ఎడతెగని యీ జీవకోటి సృష్టిలో
భగవంతుడు మిగుల్చుకో గలిగింది
నిరాశాక్రిమి దష్టమైన
అసంపూర్ణ హృదయగ్రంథాల కోటానుకోట్లు!
ఎవరికి వినిపించను!
ఎవరానందించను!

ఈ ప్రపంచకం యింతే!
కంటికి అంది నోటికి అందని భోజనం
నర్తించిన చిత్రం
కొన్ని అంగాలే మిగిలిన శిల్పం
మొండిగోడల అసంపూర్ణ గృహం!

ఈ పాటనే నాటినుండి నేటిదాకా
నీరవనిశాంతనిబిడ ప్రశాంతిలో
ఆలపిస్తోంది కీచురాయి
భగవంతుడు వినాలని!

ఆయన ఈ పాటవినిపించుకోడు—
కవిహృదయం లాగా నొక్కబడిన కీచురాయిగొంతు
ఆయనవినేదాకా తనపాట ఆపబోదు!

మొల్లరామాయణము కాలవిమర్శ పరిశీలన

శ్రీ దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి

నా వ్యాసమును వెనుకటి భారతిలో శ్రీ తురగా కృష్ణమూర్తిగారు విమర్శించుటలో మొల్లకవయిత్రి నేనన్నట్లు అళియరామరాయల కాలమునాటిది కాదని, తా మన్నట్లు 'రసికుడై సట్టెశ్రీనాథుని' సమకాలికురాలని మరల సిద్ధాంతము చేసిరి. కాని, నా కిప్పటికిని ఆ రాద్ధాంతము నచ్చలేదు.

కావ్యాంత భరతవాక్య మందలి 'వర్ణమిళిత' పదప్రయోగము మొల్ల శ్లేషార్థ స్ఫురణకునై చేసినదే కాని ప్రత్యేక దృష్టిలో తన కాల నిర్ణయ విధానమునకు వ్యంజకముగ వాడినదిగాదని చెప్ప సాహసించు(ట) సరికాదు.

శబ్దశక్తి మూలక ధ్వని చరిత్ర వాచ్య చరిత్ర కంటె శ్రేష్ఠమైన దైనను, సందేహగ్రస్తుల కది నిత్య శంకగా మిగులుట నైజము.

'వర్ణ మిళితంబు .... యవనులందుననే కా(దు), 'గురు లింగ జంగమార్చన' యందును కలదు. కాబట్టి, మొల్ల తన తండ్రి వీరశైవ మత వర్ణ సాంకర్యమును మరచిపోయి, అన్య మ్లేచ్ఛ మత 'వర్ణ మిళిత' సాంకర్యమును మాత్రమే శ్లేషగా వర్ణించిన దనుట కంటే దేశ చరిత్రనే శబ్దశక్తి మూలక ధ్వనితో వ్యంజకము చేసిన దనుట యుక్తి యుక్తము.

కల్క్యవతార 'మ్లేచ్ఛ' దండయాత్రా సాదృశ్యమును 'రామావతార' 'యవన' దండయాత్రా చరిత్రగా మార్చుట రూపక సమ్మతమైనను, ప్రయోజన రహిత మనుట హేతువాదము కాదు.

'తౌరంగిక ఖడ్గ ఖండిత సమస్త మ్లేచ్ఛ తుచ్ఛాంగ' పురాణ కల్కియుద్ధ చరిత్రనే మొల్ల కాలమునాటి చారిత్రక రామరాజ్యములో జరిగినట్లు మార్చి చెప్పుట నిష్ప్రయోజన మెంతమాత్రము కాదు.

అళియ రామరాయ కాలమునాటి కవుల యభిప్రాయము లెట్టివో పరిశీలించుట ముఖ్యము.

చింత కవులందుఁ దపసుల చిత్తమందు
వర్ణ మిళితంబు చిత్తరువందు యవను
లందుననె కాని యొండెడఁ జెందకుండ
ఖితి ధరయేలె రామ భూపాలవరుఁడు.
'ఈ రామచరిత్ర మెప్పుడుఁ (మేలుసెందు).

బీజప్రాయముగా మొల్ల వ్యంజకము చేసిన రామ చరిత్రను, భట్టుమూర్తి వాచ్య రామచరిత్రగా మార్చి వర్ణించి, వ్యాఖ్యానించినట్లు కనబడుచున్నది.

శరణన్న మల్కి నిజాముని కథయం బొ
సంగి తదీయ రాజ్యంబు నిలిపె
నపని యంతయు రామరాజ్యంబు సేసె
దన గుణంబులు కవి కల్పితములుగాఁగ
నలవియె రచింప సత్కావ్యములను వెలయు
భూమి నొకరాజ మాత్రుఁడే రామవిభుఁడు.

అతఁడు కలియుగ నవ్య రామావతార
చారుతా సార్థ నామ ప్రచారుఁడగుచు
వెలయు బ్రహ్మాండ పేటికా వితత కీర్తి
ధనుఁడు శ్రీరంగ విభు రామ ధరణిభవుఁడు.

క్రీ. శ. 16 శతాబ్దమునాటి రామరాజ్యము, నవ్య రామావతారము—చారిత్రచారుభూతి—సార్థ నామము. ఇది ప్రచార వ్యంగ్య చరిత్ర యనుటలో నా తప్పు కాని, మొల్ల తప్పు కాని లేదనిపించుచున్నది.

'సీతా కల్యాణ కాలముననే 'యవనులు' హిందూ దేశమున నుండిరని చెప్పుటకు మొల్ల సాహసించుట !' తప్పు కాదు. అది వ్యాస భారత స్వయంవర సాంప్రదాయమునకు చెందినదే.

ద్రౌపదీ స్వయంవర ప్రేక్షకులుగా 'యవనాధిపాంశ్చ—యవనాధిపులను' పాల్గొన్నట్లు వ్యాస భారతమందు

వర్ణించుట తప్పు కానప్పుడు, ఆ సాంప్రదాయమును మొల్ల వర్ణించుట తప్పెట్లగునో తెలియదు. తెనుగు భారతములో నన్నయ స్వయంవర ఘట్టములో దీనిని చేర్చక మడి కట్టు కొన్నను, రాజసూయ దిగ్విజయములో 'ద్రవిడ యవన కర హాట భూపాలకుల నోడిచి' నట్లును, 'అట సహదేవుడు దక్షిణ దిక్కున కరిగి సుమిత్ర శూరసేన దంతవక్త్ర యవనులను గోశృంగ గిరి నివాసులను జయించి కుంతిభోజు చేతం బ్రియపూర్వకంబున సత్కృతుండయి' నట్లును వ్రాయుటయే కాక, 'మఱియు .... కీచక వనవాసులయిన గుళిందపారద బర్బర తురుష్క కెంకణ కొంకణాధిపతులును వశగతులై' నట్లు కూడ వ్రాసెను. వ్యాస భారతములో దీనికి భిన్నముగా తూర్పుదిక్కున భీముడు 'మ్లేచ్ఛ నృపతీన్—మ్లేచ్ఛ నృపతులను' జయించినట్లు మార్పు కనబడుచున్నది. ఒక్క శ్లోకములోనే 'మ్లేచ్ఛాన్, యవనాన్, శకాన్' అను జాతులు పేర్కొనబడినవి. అందుచేత 'నీ 'యవన' దేశ ప్రశంస కొంత ఆధునాతన' మన వీలులేదు.

కలియుగాదిలో కల్క్యవతార కాలము నుండియు 'మ్లేచ్ఛ—యవన' జాతులు చారిత్రకముగా కలవనుట పురాణ సమ్మతము.

మఱియును, ఆది రఘురామ చరితము నాదరమున విన్నం గ్రొత్తయ్యె లక్షణసం పాదమ్మై పుణ్యస్థితి పేదమ్మై తోఁచుకున్న వెట్టినె చెప్పన్. అని మొల్ల హెచ్చరించుటలో 'క్రొత్త—రామచరిత — (కన్నడ) లక్షణ సంపాదమ్మై —తోఁచుకున్న' దేమో,వ్యంగ్య దృష్టితో చూచి, ఆలోచించి నిర్ణయింపవలసియుండును.

క్రీ. శ. 997—1008 మధ్యకాల మందలి కన్నడ కావ్యములో 'రన్న కవి' వాచ్యముగా 'కృతి—గదాయుద్ధం, కృతిపతి)—చక్రవర్తి "సాహస భీమం" అని నిరూపించినట్లే— క్రీ. శ. 1542—64 మధ్య కాలములో వ్యంగ్య వస్తు రూపముగా కథానాయక—కృతినాయకా భేద దృష్టితో రామాయణమును మొల్ల కూడ చెప్పినట్లున్నదన వీలున్నది.

వారాంగన శ్రీరాముని
పేరిడి రాచిలుకఁ బిలిచి పెంపు వహించెన్
నేరుపుగల చందంబున
నా రాముని వినుతి సేయ హర్షము రాదే !

ఈ రామనామ మాహాత్మ్యములో 'ఆ రాముని వినుతి—నా రాముని వినుతి'శ్లేష చమత్కార చరిత్ర వ్యంజక మగుచున్నది.

మొల్ల వారాంగనయో, బసిరియో పోలికను బట్టి జాతి నిర్ణయము చేయకూడదు కాని, పురాణ కాలమునాటి ఆ రాముని తన కాలమునాటి నా రాముని చరిత్రను నామైకదేశ నామగ్రహణ మిషతో వ్యంజకము చేసినట్లు కావ్యాంత భరత వాక్య 'యవన వర్గ మిళిత' వ్యంగ్య చరిత్ర సమన్వయమూ రూపించుచున్నది.

మొల్ల రామాయణ రచనా కాలము చారిత్రకముగా నిర్ణయము చేయవలయు నన్నచో కావ్యాది యందలి 'రసిక వినుత నాగ్విభవ కళామల్లుల' నామైకదేశ నామ చరిత్రను క్రీ. శ. 1520 ప్రాంతమందలి 'రాచమల్లు కవుల—రాచ మల్లు మల్లుల' రసికవినుతితో రూపించ వీలున్నదో, లేదో విజ్ఞులు తేల్చవలసి యుండును.

నెల్లూరుజిల్లా, రాపూరు తాలూకాలో చిన్న గోప వరము—పెద్ద గోపవరమూ అను జంట పేటలు సుమారు ఒక మైలు దూరములో కలవు. పెద్ద గోపవరము పేరే విఖ్యాత గోపవరమని మార్చి చెప్పినట్లున్నది. దీనికి నాలుగు—అయిదు మైళ్ళ దూరములో ఆత్మకూరు తాలూకా సరిహద్దున చింతలాతుకూరున్నది. చింతలు—చింతచెట్లు—గుర్తు లోపించగా ఆతుకూరు మిగులుచున్నది. ఆతుకూరుకే నయకా ఇంటిపేరే కలిగినట్లున్నది. ఈ యింటి ఆడపడుచే ఆతుకూరు మొల్ల కవయిత్రి. ఆమెకు పెండ్లి అయినట్లు చెప్పలేదు. ఆతుకూరును విడిచిపెట్టి పెదగోపవరము చేరుటకు కారణము కూడ తెలియదు. ఆ పెద గోపవరములో 'శ్రీకంఠ మల్లేశ—శ్రీ గౌరీశ్వర' దేవాలయ మిప్పుడున్నదో, శిథిలమైనదో స్పష్టముగా తెలియలేదు.

క్రీ. శ. 1542—43 తేది ఉదయగిరి కొండమీది శాసనములో 'అలియ రామరాయ దేవ మహారాజులుంగారు—రామరాజు తిమ్మయ్య దేవ మహారాజులుంగారు—పాలించిన ఉదయగిరి దుర్గకాం' పేరున్నది.

సదాశివరాయల రాజ్యారంభ కాలమందు అలియ రామ రాజాదులు పరిపాలించిన ఉదయగిరి రాజ్యములోనివే మొల్ల నివాసగ్రామములైన ఆతుకూరు, చిన్న, పెద్ద గోపవరము లనుట నిర్వివాదము. అందుచేత సమకాలికురాలైన మొల్ల తన రామాయణములో తన దేశ ప్రభువగు అలియ రామ రాయల రామరాజ్య ప్రశంస కావించినట్లు కనబడుచున్నది.

అతని తమ్ముని కాలములో యవనుల తేగడి(క)' సాధ్యము నరస భూపాలీయము చెప్పుచున్నది.

'—నే నధివసియించుట యెట్లు బహువిధ—వంశ సంభవులందు .... గోఘాత పాతకులయందు .... దేవతాద్రోహకరు

మొల్ల రామాయణము - కాలవిమర్శ పరిశీలన

లందు ననుపు యువనునిఁ దెగడి తన్నాశ్రయించువారి' ఉక్తిం చుట చారిత్రకముగా క్రీ. శ. 16 శతాబ్దములోను, పౌరాణికముగా కల్కి కలియుగారంభములోను జరిగినట్లు మొల్ల భావించి, రూపకాభేద మిషతో భరతవాక్యములో రామరాజ్య స్థాపన కావించినది. 'ఆ రాజును, దైవమైన రఘురాము నుతించిన దప్పు గల్గునే ?' అని ప్రశ్నించినట్లే—'చిల్లర రాజలోకమును జేకొని మెచ్చఁగ నిచ్చ పుట్టునే ?'

అని మరల ప్రశ్నించుట పునర్విరుక్తి మాటగా భావించ వీలున్నను, ఏదో యొక యుక్తినాద సమర్థన సత్యములేక పోదని నా విశ్వాసము.

భట్టుమూర్తి వాచ్యముగా చెప్పినట్లు—

'అవని యంతయు రామరాజ్యంబు సేసె.'

'అతడు కలియుగ నవ్య రామావతార
చారుతా సార్థ నామ ప్రచారుఁ డగుచు.'

వెలయు అళియరామయ దేవ మహారాజును చిల్లర రాజలోకమున చేర్చుటకు వీలు లేదనియే మొల్ల యుక్తివాదము. కనుకనే 'ఆ రామ ని, నా రాముని వినుతిసేయ హర్షము రాదే!' అని తన వాదము నెగ్గించుకొన్నది. అయినప్పటికిని పురాణ పురుషుడైన యా రాముని, నా అంతరాత్మలోని నా యాత్మారాముని నుతించిన తప్పులేదు గద ! అని మరియొక యుక్తివాదము.

'శ్రీ గౌరీశ్వర వరప్రసాద లబ్ధ గురులింగ జంగమార్చన వినోద .... మొల్ల .... శ్రీ రామాయణ మహా కావ్యంబు' రచించుట వీరశైవ మత ధవి ప్రతమునకు విరుద్ధము కదా ? అన్న అట్టి విరోధము లేదనుచున్నది.

అయోధ్యాకాండలో అరణ్యావాసమేగునప్పుడు '..... ప్రధాన జనంబులును సైన్యంబులును బరివారంబులు విన్ననై యున్న నాసన్న యెఱింగి రామచంద్రుండు రాజచిహ్నంబులు త్యజించి జటావిభూతి వల్కలంబులు దాల్చి ధనుర్ధరుండై యున్నంత' అనుటలో శ్రీరామచంద్రుండు శివభక్తు డగుట చేత 'విభూతి—తాల్చి' నట్లు చెప్పి, శివభక్తుల చరిత్ర వ్రాయుట వీరశైవమత విరుద్ధము కాదనుట 'సూరిజన వినుత కవితా చమత్కార' యుక్తివాదము.

శ్రీరామచంద్రునికిని, అళియరామునికిని పట్టాభిషేక విపర్యయ మగుట పురాణ—చారిత్రక సాదృశ్యము.

కలికి రౌతుకును, అళియరామునికిని యవన దుష్ట శిక్షణ—హిందూ శిష్ట రక్షణ—ధర్మస్థాప —సాదృశ్యము పురాణ—చారిత్రక ప్రసిద్ధము.

పురుషార్థ నికరంబుఁ బ్రోవఁ జాలు
సిద్ధి విద్యానురాగ ప్రసిద్ధుఁడైన
రాజచంద్రుం డితండని రాజులెల్ల
సన్నుతింపంగ విలసిల్లె జగతియందు
భాగ్య విస్ఫూర్తి రామభూపాలశౌరి.

ఈ రామచరిత మెప్పుడు .... శ్రీరాముని కరుణ మేలు పొందు ......

తెనుగు వాఙ్మయ చరిత్రలో వ్యంగ్య లక్షణ సంపాదమ్మగునటూ ది రఘురాము చరితమును మార్చి క్రొత్తయై తోచునట్లు నవ్య అళియరామ చరితము చెప్పు కీర్తి మొట్ట మొదట మొల్లకే దక్కవలసియున్నట్లు నాకు తోచుచున్నది. కన్నడములో వాచ్యముగా చెల్లు కవి సమయము (గదాయుద్ధాదులు) తెనుగులో వ్యంగ్య వస్తువుగా చెల్లు కవి సమయము (మొల్ల రామాయణాదులు) క్రొత్త లక్షణ సంపాదన కాదనుట సాహసమే యగును. తెనుగు కు గారసంభవ కావ్యములో కృతినాయక—కథానాయకా భేదము వాచ్యముగా చెప్పినట్లే, మొల్ల రామాయణములో కృతినాయక—కథానాయక భేదము వ్యంగ్యముగా చెప్పిన దనుట క్రొత్త లక్షణ సంపాదమ్మని తోచుచున్నది.

కొన్ని చాటు పద్యములనుబట్టి మొల్ల—తెనాలి రామకృష్ణు లిద్దరు సమకాలికులని స్పష్టమగుచున్నది. అందలి సత్యాసత్యము లెట్లున్నను కావ్యమందలి అళియరామ వ్యంగ్య ప్రశంసనుబట్టి క్రీ. శ. 16 శతాబ్దికి చెందినదే కాని, విమర్శకు లన్నట్లు క్రీ. శ. 15 శతాబ్దికి చెందినది కాదనిపించుచున్నది.

(ఈ చర్చకు ఇంతటితో స్వస్తి.—సం. భా.)

దత్తత

★

"రంగధామ్"

"ధ్యానమే వరమైన గంగాస్నానమే" అన్న పాటరేడియో లోంచి వినవస్తోంది. శర్మగారు పూజా గృహంలో కూచుని ఎదురుగా సింహాసనంలోని విగ్రహాలమీద నిర్మాల్యాన్ని తీసేసి, పూజకు ఆయత్తమౌతున్న సమయం అది. అంటే ప్రొద్దున ఎనిమిది గంట లైందన్నమాట.

ఆ పూజాగృహం మధ్యగా, యంత్ర స్థాపితం చేసి, నవరత్నాల్నీ పొదిగిన మండపం, ఆ మండపంమీద పంచాయతన విగ్రహాలున్న సింహాసనం. ఆ మందిరంనిండా దేవుళ్ళ పటాలూ, భగవదారాధనా ద్రవ్యాలే. మండపాని కెదురుగా పీటలమీద శర్మ గారూ, ఆయన భార్యా కూచొని పూజ చేస్తారు. ఆ గృహంలో ఒకమూల రేడియో, ఆ రేడియోలోంచి అనవరతంగా వినవచ్చే శాస్త్రీయ, దైవ సంబంధ సంగీతం చెవుల్లో పడుతూంటే ఆయన తన నిత్య కార్యక్రమం జరుపుకుంటూంటారు. శర్మ గారు నిజమైన భగవద్భక్తులు.

ఆయన వయస్సు అరవై యేళ్ళు. రోజూ విధిగా సూర్య నమస్కారాలు చెయ్యడంవలన, ఆరోగ్యం బాగుండి, కాయ శరీరంగా మారిన, పచ్చని విగ్రహం. నున్నటి గుండు మీద చిన్న పిలక. కళ్ళజోడూ, విభూతి బాగా పూసిన నుదురూ, మొహాన్ని చిరునవ్వూ, మెళ్ళో రుద్రాక్షలూ, పీటి అలంకరణతో ఆయన దర్శనం చూపరుల నందరినీ ఆకర్షిస్తుంది.

ఆయన చిన్నతనం నుండీ ఈ దైవారాధన అవిచ్ఛిన్నంగా జరుపుకు వస్తున్నారు. గవర్నమెంటు సర్వీసులో ముప్పై ఏళ్ళు గడిపి, అనేక ఊళ్ళు తిరిగి, చివరకు రిటైరై పదివేల రూపాయలతో ఏలూరులో ఒక ఇల్లు కట్టుకుని, అందులో తనకు నచ్చిన విధంగా పూజా గృహాన్ని ఏర్పరచుకొని, శేషించిన జీవితాన్ని కూడా దైవసన్నిధిలోనే గడిపెయ్యదల్చారు. రోజూ ఎలా లేదన్నా, ధ్యానం, జపం, పూజా, సూర్య నమస్కారాలూ మొదలైన కార్యక్రమం ప్రొద్దున్నపూట ఆరేడు గంటల కాలం తీసుకుంటుంది. రాత్రి మళ్ళీ జపం, స్తోత్ర పఠన, హారతీ వగైరా మూడు నాలుగు గంటలు పడుతుంది. ఇదికాక రాత్రి భోజనం అయ్యాక భజనలు గాని, సంగీత కచ్చేరీలు గాని ఉంటే వాటికి కాల నిర్ణయమే లేదు.

ఇంతకాలమూ తన కార్యక్రమానికి భంగం లేకుండా జరుపుకుంటూ వచ్చారంటే ఆయనలో ముఖ్యంగా ఉన్న పట్టుదలే కారణం. ఒక వ్యక్తి మంచికార్యం చేస్తున్నాడంటే హర్షించేవాళ్ళకన్నా, అనుమానించేవాళ్ళూ, పరీక్షించేవాళ్ళూ, అవహేళన చేసేవాళ్ళూ ఎక్కువ మంది ఉంటారు. మొదట్లో శర్మగారి పూజల్ని చూసి, 'ఇదం దంభం!' అన్నారు కొందరు. అస లిందులో ఏదో కిటుకు ఉందేమో ? నని మరికొందరు అనుమానించారు. కొందరు 'ఇలాటివి చాలా చూశామని' ఆయన కేవలం కాంతా కనకాలమీద వ్యామోహంతో చేస్తున్నాడని, దుష్ప్రచారం చేశారు. కాని, క్రమంగా వీరంతా కూడా ఆయన శిష్యులుగా మారారు. ఆయనవద్ద పూజా విధానం, సూర్య నమస్కారాలూ నేర్చుకున్నారు. చివరకు ఆయన ఒక మహాత్ముడిగా భావించబడే స్థితికి వచ్చారు. ఆయన మాత్రం వీరి నందరినీ అప్పుడూ ఇప్పుడూ ఒకలాగే ఆదరించారు. స్వచ్ఛమైన మనస్సులో అందరి ప్రేమా పొందారు.

ఒక పవిత్రమైన నదీ ప్రవాహంతో ఆయన జీవితాన్ని పోల్చవచ్చు. ఆ నదిలో అందరూ స్నానంచేసి తమ మాలిన్యాన్ని వదలగొట్టుకుంటూంటారు. ఆ నదిలో నీరు త్రాగి తమ దాహం తీర్చుకుంటారు. ఇంతమందిని కాపాడిన ఆ నది, తన స్వచ్ఛతను తనలోనే నిలుపుకొని మళ్ళీ తన దారిన అది సాగిపోతూంటుంది. అదేవిధంగా ఆయన తన వద్దకు వచ్చినవా రందరికి దైవభక్తి కలిగిస్తూంటారు. వారిని ఆదరంతో, ప్రేమతో, సానుభూతితో పల్కరించి వారి కష్టాలకూ, దుఃఖాలకూ తనకు తోచిన నివృత్తి మార్గం ఉపదేశిస్తుంటారు. ఎందుకంటే, ఆయనకు జ్యోతిషం కూడా వచ్చు. అందువలన ఆయా వ్యక్తుల జాతకాల్ని పరిశీలించి మందీ మొదలైనవి తెల్పగలరు.

అంతేకాక ఆయన ఇల్లొక సత్రంలా ఉండేది. ఆయనకు పిల్లలు లేరు. భార్యా భర్తలిద్దరే అవటంవల్ల,

ఆయన సంపాదన ఆయనకు చాలగా, పైన మిగులుతూండేది. కాబట్టి అతిథుల్నీ, ఆశ్రితుల్నీ తప్పక ఆదరించేవారు. ఎవరైనా కష్టాలలో ఉంటే వారికి శర్మగారు తన శాయశక్తులా సహాయం చేసేవారు.

ముఖ్యంగా సంగీతం అంటే ఆయనకు చాలా ఇష్టం. అందువలన సంగీత విద్వాంసుల్ని విధిగా ఆదరించేవారు. ఎంతో మంది సంగీత విద్వాంసులు, అతిథులొచ్చి, ఆయన ఇంట్లో నెలలకొద్దీ, సంవత్సరాలకొద్దీ కూడా ఉండి, తను కొక స్థావరం ఏర్పడ్డాక ఆయన ఇంట్లోంచి వదలడం జరుగుతూండేది. వారందరినీ ఆదరించడం తన ధర్మంలా ఆయన భావించారు.

భగవద్ధ్యానం యొక్క శక్తి ఇంతా అంతా అని చెప్పలేము. మనిషి యొక్క ఆత్మను, నిరంతరం భగవత్స్పర్శలో ఉంచగలిగించే ధ్యానం. అది గంగాస్నానంలా మనిషిని పునీతుణ్ణి చేసి, విశుద్ధ మనస్కుడిగా చేస్తుంది. అతన్ని సుఖదుఃఖాలూ, రాగద్వేషాలూ, కామక్రోధాదులు అంటవు. జీవితంలో ఒక్కసారైనా ధ్యానం ద్వారా భగవంతుని అసమాన సౌందర్యం యొక్క అందున్ని తిలకించగలిగితే, ఆ ఆనందంలో మైమరిస్తే మానవుడింక ఈ ప్రపంచంలో దేనినీ కోరడు. ఆ భగవత్స్వరూపాన్నే కోరుతూంటాడు.

శర్మగారి ఆరాధనకు మూలం ఆ ధ్యానమే. అది ఆయనలోని చైతన్యాన్ని మేల్కొలిపి, దైవశక్తి నుద్దీపింప చేసింది.

తమకు జీవితంలో కావలసినవి అన్నీ ఉన్నాయని, తనకు లభించినవాటితో తృప్తిపడ్డారు ఆయన. కాని ఆయన సహధర్మచారిణి అలా తృప్తిపడలేదు. అన్ని విషయాలలోనూ, మనసా, వాచా, కర్మణా ఆమె ఆయన ననుసరించింది. ఆయన భక్తిని ఆమె సులభంగా అలవర్చుకుంది. ఆయన పరోపకార చింతను సంతోషంగా అంగీకరించింది. ఆయన అలవాట్లన్నిటినీ కూడా తన అలవాట్లుగా మార్చుకుంది. ఆయనలో లేని సంతానవాంఛను మాత్రం, తను చంపుకోలేక పోయింది.

అది స్త్రీ యొక్క సహజవాంఛ! తమ యిద్దరి జాతకాలలోనూ కూడా ఆ యోగం లేదని ఎన్నిసార్లు ఆయన చెప్పినా ఆమె సమాధాన పడలేదు.

గత ముప్ఫై ఏళ్ళుగా ఆ దంపతు లిద్దరూ ఎంతో మంది పరాయి పిల్లల్ని చేరదీసి, వారికి సాయంజేస్తూ, మురిసిపోతూండేవారు. ఆ పిల్లలు చిన్నతనంలోనే శర్మగారిలా దైవభక్తి నలవరచుకొని, ఆయన పూజలకు విధిగా హాజరవుతూ ఆయనకు ఆనందం కల్గిస్తూండేవారు. క్రమంగా వాళ్ళు పెద్ద చదువుల కోసమో, ఉద్యోగాల కోసమో పరాయి ఊళ్లకు వెళ్లిపోయేవారు. తరువాత ఎప్పుడైనా వచ్చి, 'బాబుగారు' అనో 'గురువుగారు' అనో ''మామగారు'' అనో ఆయన్ని గురించి చెప్పుకుని, తాము ఆయన వలననే వృద్ధిలోకి వచ్చేమంటే, శర్మ దంపతుల కెంతో ఆనందంగా ఉండేది. 'పిల్లంతా మనవాళ్లే' అని ఆయన సంతోషిస్తే, 'పిల్లంతా పైవాళ్లే కదా, నా అన్న నలుసు ఒక్కడైనా లేడు కదా' అన్న భావం ఆమె మనసులో ఒకమూల మెరిసేది. లక్ష్మీదేవి చాలా శాంతంగల మనిషి. కాబట్టి ఏనాడూ తన మనసులోని భావం బయట పెట్టలేదు, శర్మగారు రిటైరయ్యేదాకా.

సర్వీసునుండి రిటైరయాక సహజంగానే, తమ చరమావస్థ నుంచి ఆ దంపతులలో ఆలోచనలు రేకెత్తసాగాయి. ఇతరులనే మాటలు లక్ష్మీదేవికి తన మనసులోని కోర్కెను బలీయం చెయ్యగా, క్రమంగా ఆమె, శర్మగారి చేత, తాము ఎవరినైనా పెంచుకోవడం అవసరమనే విషయం ఒప్పించింది. తాము రోగగ్రస్థు లయితే తమకు చాకిరీ ఎవరు చేస్తారు ? తమ మరణానంతరం తద్దినాలు ఎవరు పెడతారు? అన్న కఠిన ప్రశ్నలకు సమాధానం దొరకక, ఎవరేనైనా పెంచుకుంటే తప్ప గత్యంతరం లేదనే స్థితికి వచ్చారు.

ఎవరిని పెంచుకోవాలి ? అన్నది తరువాతి సమస్య. ఆయన భక్తినీ, అలవాట్లనూ, ఆమోదించగలవారు తప్ప, సామాన్యులు ఆ యింట్లో ఉండలేరు. పసిపాపను చేరదీసి, పెంచే వయసు కాదా దంపతులది. వీలైనంత త్వరగా చేతికి అందివచ్చే వయసుగల కుర్రవాడు కావాలి. ఆయనకు శిష్యులు అసంఖ్యాకంగా ఉన్నారు. అనేకమంది సంగీత విద్వాంసులూ, పండితులూ ఆయన ఇంట్లో ఏళ్లకొద్దీ ఉండి, ఆయన ఋణం ఎలా తీర్చుకోగలమా ? అని బాధపడుతున్నవాళ్లున్నారు. కానీ వారందరూ వివాహితులై, సంసారులైనవాళ్ళు. వాళ్లేవర్నీ పెంచుకోవడానికి శాస్త్రం ఒప్పుకోదు. బంధువర్గంలోని కుర్రాళ్ల నిద్దరు ముగ్గుర్ని, తమ ఇంట్లో నాలుగైదు నెల లొక్కొక్కరి నుంచుకుని, వాళ్లు తమకు పనికి వస్తారేమోనని చూశారు. కాని, పదిహేను పదహారు సంవత్సరాల వయసుగల ఆ కుర్రవాళ్లు, శర్మగారి ఇంటి పద్ధతు లెంతమాత్రం హర్షించలేకపోయారు. వాళ్లకు బొత్తిగా దైవభక్తి లేదని, శర్మగారు కూడా వాళ్ల నంగీకరించలేదు. ఇలా మూడు నాలుగేళ్ళు, కుర్రాళ్లను ఎంచుకోడంలోనే గడిచిపోయింది.

ఆయన ఆస్తి, పెద్ద మొత్తం కాకపోయినా, ఇల్లూ, ప్రావిడెంట్‌ఫండూ డబ్బుతో కొన్న పొలం ఆరెకరాలూ, సుమారు పాతిక ముప్ఫై వేలు చేస్తుంది. ఇదికాక లక్ష్మీదేవి

వంటిమీద నూరు తులాల దాకా బంగారం ఉంది. ఇంట్లో బోలెడు వెండిసామానుంది. ఇవన్నీ ఆ చుట్టుప్రక్కల నున్న వారి బంధువుల సాక్షిస్తూనే ఉన్నాయి. కాని ఆయన పద్ధతులకు ఓర్చుకోవడం ఎలాగా ? ? అన్న ఆలోచనతో, దగ్గరికి రాలేకపోయారు.

చివరికి సూర్యనారాయణ అనే పదిహేడేళ్ల కుర్రవాడు ప్రాప్తించాడు. ఆ కుర్రవాడు ఉన్నట్టుండి తనంత తనే వచ్చి ఆయన పూజ చేసుకుంటూ వుంటే గంటలకొద్దీ కూర్చుని చూస్తుండేవాడు. ''నాకూ అలా పూజ చెయ్యాలని ఉంది'' అనీ, ''నాకీ యింట్లో ఉండిపోవాలని ఉంది'' అనీ అనడం ప్రారంభించాడు. నెల రోజుల లోపలే, శర్మగారికీ, లక్ష్మీదేవికీ కూడా అతనియందొక విధమైన మమకారం ఏర్పడింది. అతనినే పెంచుకోవాలని ఆసక్తి కలిగి, అతని తలిదండ్రులతో సంప్రదించారు.

సూర్యనారాయణ తండ్రి సీతారామయ్యగారిది ఆ ఊరే. శర్మగారి ఇంటికి ఒక ఫర్లాంగు దూరంలో ఆయన ఇల్లు ఉంది. ఆయన ప్లీడరు గుమాస్తాగా పనిచేస్తున్నారు. ఆయనకు నలుగురు కొడుకులూ, ఇద్దరు కూతుళ్ళూ ఉన్నారు. సూర్యనారాయణ మూడోవాడు. సాటి శాఖవారే అయినా, సీతారామయ్యగారికీ శర్మగారికీ అంతకుముందెంతమాత్రం పరిచయంలేదు. దత్తత విషయం శర్మగారు ఆయనవద్ద కదిపేసరికి ఆయన ఎంతో ఆశ్చర్యం ప్రకటించి తన కటువంటి అభిప్రాయం ఎంతమాత్రం లేదన్నారు, సీతారామయ్యగారు. శర్మగారు మరీ మరీ బలవంతం చెయ్యగా, చివరకు సీతారామయ్యగారు తన కొడుకుని దత్తత ఇవ్వడానికి అంగీకరించారు. అప్పటినుండి సీతారామయ్యగారు, ఆయన భార్యా, శర్మగారినీ, లక్ష్మీదేవినీ తోడునీడలా కనిపెట్టుకు తిరగసాగారు. ఎంతో భక్తిశ్రద్ధలతో పరిచర్య చెయ్యడానికి సీతారామయ్యగారి కుటుంబం, తరుచూ శర్మగారింటోనే ఉండసాగారు. రిజిష్టరు చెయ్యందే దత్తత చెల్లదు కాబట్టి, ఆ వ్యవహారమంతా తనపైన వేసుకున్నారు సీతారామయ్యగారు.

పొలం పిల్లవాడి పేర రాసేస్తూ, ఇల్లూ, మిగిలిన చరాస్థి తమ దంపతులిద్దరూ తదనంతరం దత్తుడికి చెందేటట్లు రాసి రిజిస్ట్రీ చేయించారు శర్మగారు. తమ యెడల సీతారామయ్యగారు చూపిస్తున్న విధేయత చూస్తూంటే శర్మగారికి ఎంతో సంతోషం వేసింది. భగవంతుడు ప్రతీ విషయంలోనూ తనను కాపాడుతున్నాడని నమ్మే శర్మగారు, ఇదంతా భగవదిచ్ఛ యనే భావించారు.

దత్తతా, ఉపనయనం చాలా ఆర్భాటంగా జరిగాయి. శర్మగారి శిష్యులూ, స్నేహితులూ, ఎక్కడెక్కడవాళ్ళూ వచ్చి కానుకలు చదివించారు. మూడు రోజులు పెద్ద సంతర్పణలే జరిగాయి. చాలామంది, ఇన్నాళ్ళకు శర్మగారు ఈపని చేస్తున్నందుకు సంతోషించారు. కానీ, ప్రతివారి హృదయంలోనూ మెసలిన విషయం శర్మగారు చాలా శాంత స్వభావులూ అమాయకులూ కాబట్టి, లోకంలో అన్ని దత్తతల లాగా, ఈ దత్తత కూడా, కేవలం ధనాపేక్ష ప్రధానంగా ఉండకుండా, శర్మ దంపతుల వంటి సత్పురుష, స్త్రీ వ్యక్తులకు సేవ చెయ్యడమే పరమార్థంగా ఉంటే బాగుండునని.

సీతారామయ్యగారూ, ఆయన భార్య కూడా వచ్చినవారందరితోనూ ఒకటే చెప్పారు. సూర్యనారాయణ పుట్టటం తమ ఇంటనైనా అతను శర్మగారి కోసమే పుట్టాడన్నారు. ఐహికాముష్మికాలలో, ఉత్తమమైన ఆముష్మికం కోసమే తాము ఈ దత్తత నిస్తున్నా మన్నారు. శర్మ దంపతులకు ఏ లోటూ రానీకుండా చూస్తామన్నారు. వీరి మాటలు చాలమందిని తృప్తి పరచాయి. కానీ, అంత పకడ్బందీగా, దత్తతకు ముందే రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, ఐహికానికి వారి మనస్సులలో, గల ప్రాధాన్యతను తెలియబరుస్తోందని కూడా అనుకున్నవారు లేకపోలేదు. మొత్తంమీద అందరి మనస్సులనూ రంజింపజేసిన విషయం, సూర్యనారాయణకు శర్మగారియందు లక్ష్మీదేవియందూ గల ప్రేమాభిమానాలు. అతని ప్రవర్తన అందరికీ నచ్చింది. అందరూ మనఃపూర్వకంగా అతని నాశీర్వదించారు.

దత్తత జరిగిన రెండు, మూడు నెలలకల్లా, అందరి మనస్తత్వాలు బయటపడ్డాయి. సీతారామయ్య గారికీ, ఆయన భార్యకీ శర్మగారి ఇంట్లో ఖర్చులేమీ నచ్చలేదు. ఆయన పెన్షన్‌తో సహా తమ చేతిలో డబ్బంతా పోసేస్తే, ఆ యింటి యజమాన్యం తామే వహిద్దా మనుకున్నారు. గాని, లక్ష్మీదేవి అటువంటిదేదీ సాగనివ్వదని తెలుసుకోగానే, వారు రాకపోకలు తగ్గించుకున్నారు. రెండు కుటుంబాల మధ్య ఉన్న స్నేహం కూడా పల్చబడింది. ఒకరి పనులు ఒకరికి నచ్చకుండా పోయాయి. ఒకరి మాటలు మరొకరికి గిట్టలేదు. 'లక్ష్మీదేవి వంటినున్న బంగారం కూడా తమకిస్తే బాగుండునని' వారికి ఉంది. 'ఇంత ధనాపేక్ష గలిగిన మనుషుల పిల్లణ్ణి పెంచుకున్నామే, మన ఆశలు నెరవేరుతాయా ?' అన్న సందేహం వీరికి కలిగింది. సూర్యనారాయణ ప్రవర్తన కూడా తదనుగుణ్యంగానే మారింది.

ఆ పిల్లవాడు ఈ రెండు కుటుంబాల మధ్యా నలిగిపోసాగాడు. చిన్నప్పటినుండీ పెరిగిన సీతారామయ్యగారి యింటినీ,

కన్న తల్లిదండ్రులనూ వదులుకోలేడు. ఇటు తన నాదరిస్తున్న శర్మగారిని కాదనలేడు. మొదట్లో శర్మగారింట్లో ఉంటూ వచ్చినా, రానురాను సీతారామయ్యగారింట్లోనే ఉండ నారంభించాడు. ఏడెనిమిది నెలలు గడిచేసరికి, కేవలం రోజు కొక సారి వచ్చి, గంటో, రెండు గంటలో శర్మగారి యింటిలో గడిపి వెళ్ళిపో నారంభించాడు. సంవత్సరం దాటేసరికి అది కూడా తగ్గింది.

అతను మొదటి రోజుల్లో చూపించిన ఆసక్తీ, శ్రద్ధా, అంతా నటనేమో ననీ, అదంతా ముందునుంచీ సీతారామయ్యగారు శర్మగారి ఆస్తిని కాజెయ్యడానికి వేసిన పథకం అనీ అందరికీ అనుమానం కలిగింది.

లక్ష్మీదేవి మనసు ఈ దత్తతలో పూర్తిగా వికలమై పోయింది. కొడుకును చూసి లోకంలో అందరి తల్లులలాగే మురిసిపోవా లనుకున్న ఆమెకు ఈ విపరీత ధోరణులూ, మోసాలూ, చాలా విచారం కల్గించాయి. తన కడుపున పుట్టక పోయినా, తనవా డవుతాడు కదా అని.', ''మా అబ్బాయి !'' అని చెప్పుకుంటున్న సూర్యనారాయణ, ఏదో వెటికి చేస్తున్నట్టు, తమ యింటికి వచ్చి వెళ్ళిపోవడం, అంటీ అంటనట్లు మెసలడం, తన కన్నవారిమీదే మక్కువతో ఉండడం, వారి మాటలకే ప్రాధాన్యత నివ్వడం, రానురాను తనను ఆప్యాయంగా పలకరించక పోవడం, మొదలైన విషయాలన్నీ మనసుకి ముళ్ళలా బాధించసాగాయి. తాము వాడికోసం ఏం చేసినా, ఏం కొన్నా, ఏం పెట్టినా కూడా తమయందు వాడికి పూర్తి అనురాగం కల్గుతుందనే ఆశ పోయింది.

తన సహజ వేదాంతం, భగవద్భక్తి, జ్యోతిషం, అన్నిటి జ్ఞానంతోనూ శర్మగారు, ఈ పరిస్థితికి అంతగా క్రుంగి పోలేదు. కాని, తన నిర్మలమైన మనసుతో ఎదుటివారిని నమ్మినప్పుడు, వాళ్ళలో ఇటువంటి ద్రోహచింతన ఎందు కుండాలా ? అని అప్పుడప్పుడు విచారించేవారు. ఇది కూడ భగవంతుడు తనకు పెట్టిన పరీక్షేనని సరిపుచ్చుకుంటూ వచ్చారు.

నాలుగు రోజుల్నుంచీ సూర్యనారాయణ తమ యెడల అత్యధిక భక్తిశ్రద్ధలు చూపిస్తూండడం గమనించిన శర్మ దంపతులు, అతని మనసు మారిందేమోనని ఆపోహ పడ్డారు. గాని, అంతకుముందు రోజు రాత్రే లలితా, అతని పినతల్లి వచ్చి అసలు విషయం బైటపెట్టారు. సూర్యనారాయణకు పెళ్ళి సంబంధాలు చూస్తున్నారు సీతారామయ్యగారు. ఒక మంచి సంబంధం కుదిరింది. కాని, పిల్ల తరఫువారు, పెళ్ళికి పిల్లకు బంగారం ఎంత పెడ్తారో చెప్పమంటున్నారు. లక్ష్మీదేవి గనక అధమం ఏభై తులాలైనా బంగారం పిల్లకు పెళ్ళి సమయంలో పెట్టదల్చుకుంటే ఈ సంబంధం నిశ్చయం చేసుకుని త్వరలో వివాహం జరిపించదల్చుకున్నారు. ఆమె అంగీకారం కోసం వారు ఎదురు చూస్తున్నారు. ఈ నాలుగు రోజుల్నుంచి అధికమైన భక్తిశ్రద్ధలు చూపించడం వెనుక దాగిఉన్న ఉద్దేశం ఇదీ అని తేలిపోయింది.

ఆరోజు ప్రొద్దున్న ఎనిమిది గంటలకు పూజాగృహంలో కూచొని రేడియోలో నుండి వస్తున్న పాటలు వింటున్న శర్మగారి మనసులో, కొద్ది సేపటి నుండీ సూర్యనారాయణ ప్రవర్తన గురించి రేకెత్తిన బాధాకరమైన భావాలన్నీ, ఆ పాట వినడంతో పటాపంచ లయ్యాయి. భగవధ్యానం ఎంత గొప్పదో రోజూ తెలుసుకుంటున్నా, ఇంకా తెలుసుకోవలసింది ఉంటూనే ఉంటుంది. జీవితంలోని అన్ని బాధల్నీ పోగొట్టజాలింది భగవధ్యానమేనని అనుకుంటూ పూజకు కూర్చున్నారు. లక్ష్మీదేవి కూడా వచ్చి ఆయన ప్రక్కన కూచుంది. ఇద్దరూ పూజ చెయ్యసాగారు.

ఆయన పూజ ప్రారంభించే సమయానికి పై ఊరు నుంచి గాని, ఆ ఊరిలోవారు గాని పూజ చూడడానికి ఎవరైనా వ్యక్తులు వస్తూండడం అలవాటు. ఆ వచ్చినవారు పువ్వులో పళ్ళో ఏవో ఒకటి తప్పక తెస్తారు. అందుకని పూజా గృహం గుమ్మం వద్ద పళ్ళెం ఉంచడం, పూజ చేస్తున్నప్పుడు ఆ పళ్ళెం తీసుకుని అందులోని పూలనూ పళ్ళనూ అర్పించడం రోజూ జరిగే విధి.

ఆరోజు పూజ జరుగుతుంటే ఒక వ్యక్తి వచ్చాడు. అతను ఉత్తర హిందూ దేశీయునిలా ఉన్నాడు. పంచెకట్టూ, లాల్చీమీద ఓవర్‌కోటూ, తలమీద టోపీ, అతను బెంగాలియో, మార్వాడీయో అయిఉండవచ్చునని తోపిస్తోంది. నల్లగా, పొట్టిగా ఉన్నాడు. దళసరి అద్దాల కళ్ళజోడు పెట్టుకున్నాడు. మొహంలో ఒక విధమైన మొద్దుతనం కనుపిస్తోంది. అతను చిన్న సంచీలోంచి రకరకాల పువ్వులూ, పళ్ళూ తీసి, పళ్ళెంలో పెట్టి, అక్కడే పరచిన తివాసీపై కూర్చున్నాడు. పూజ జరుగుతూంటే, పళ్ళెం తీసుకుంటూ లక్ష్మీదేవి అతనివైపొకసారి చూసింది. కొద్ది క్షణాల వరకూ ఆమె ఆలోచించి పోల్చుకోలేక పోయింది. అతను పట్టుకు ''నమస్తే మాతాజీ !'' అని రెండు చేతులూ జోడించాడు.

పూజవుతున్నంతసేపూ ఎంతో భక్తిశ్రద్ధలతో కూర్చున్నాడు. పూజవగానే శర్మగారు తీర్థం ఇచ్చే సమయంలో కొత్త వ్యక్తిని చూశారు. ఆ వెంటనే ఆ వ్యక్తి ఆయన

బొమ్మ ఎంతో గౌరవ మర్యాదలతో పెట్టుకొని ఉన్నట్టు ప్రణామం చేసి. "నమస్తే బాబూజీ" అని వినయంగా నుంచున్నాడు. అతనిని శర్మగారు వెంటనే పోల్చేశారు. చిరునవ్వుతో హిందీలో "ఏం, హరిబాబూ ! ఎప్పుడు వచ్చావు ?" అని ప్రశ్నించారు. అతను కూడా హిందీలోనే జవాబిచ్చాడు.

"ప్రొద్దున్నే వచ్చాను బాబుజీ. ఉన్నూర్ స్టేషనులో ఒక పరిచయ స్నేహితుడుంటే అక్కడెక్కి వచ్చాను. మద్రాసు వెళ్తూ దారిలో మిమ్మల్ని చూసి పోదామని వచ్చాను. నా అదృష్టం బాగుండి మీ దర్శనమైంది." అన్నాడు.

"బాబా నీలో రాలేదా ?"

"బాబా పోయి నాలుగేళ్లయింది. బాబుజీ" అన్నాడు విచారంగా. శర్మగారు "రామ ! రామ !" అన్నారు. లక్ష్మమ్మగారు, "ఎవరూ ?" అని ప్రశ్నించింది. దానితో శర్మగారు "నువ్వు మర్చిపోయావా ?" అని అడిగారు. ఆమె కాసేపు ఆలోచిస్తూ "ఆ సితార్ బాబాగారి అబ్బాయా ?" అంది. ఆయన అవునన్నారు. ఆమె, "అయ్యో పాపం ! ఆయన పోయి నాలుగేళ్లయిందా ! రోజులు ఎలా గడిచిపోతాయి ! [illegible] ఇద్దర్నీ చూసి. హరిబాబును చూడగానే గుర్తు పట్టలేక పోయాను. అప్పటికీ, ఇప్పటికీ చాలా తేడా ఉంది." అని ఆ వ్యక్తివైపు చూసి "నీ భార్యాబిడ్డలు బాగున్నారా ?" అని అడిగింది.

"మీ దయవల్ల అంతా బాగున్నారమ్మా" అన్నాడు హరిబాబు, హిందీలో.

ఆరోజుకు అక్కడ తమ యింట్లో ఉండి, మర్నాడు వెళ్లవచ్చునని బలవంతం చేస్తే, అతను అందుకు అంగీకరించాడు. స్టేషను నుండి తన బిస్తర్ తెప్పించుకున్నాడు. తరువాత సూర్యనమస్కారాదులు ముగించుకొని శర్మగారు భోజనానికి కూర్చునేసరికి మధ్యాహ్నం ఒంటిగంట దాటింది. భోంచేస్తూ, అంతా ఒకసారి పాతరోజులు తల్చుకున్నారు.

సుమారు పదిహేనేళ్ల క్రిందట, రాత్రి ఏడింటి గంటల ప్రాంతంలో శర్మగారి దగ్గరకు ఇద్దరు వ్యక్తులు వచ్చారు. అందులో ఒకాయనకు ఏభై అయిదేళ్లకు పైగా వయస్సుంటుంది. తెల్లటి, పొడుగాటి గడ్డంతో పచ్చని ఛాయ గల, సన్నని, వడలిపోయిన విగ్రహం ఆయనది. మెల్లగా మాట్లాడుతూ, తనది ఉత్తర హిందూస్థానంలో, రాజస్థాన్ ప్రాంతానికి చెందిన ఊరనీ, తను సితార్ వాయిస్తాననీ, ఇక్కడ ఎవరైనా సంగీతం నేర్చుకునే ఉత్సాహం గలవారుంటే, ట్యూషను చెప్పుకుందామని వచ్చాననీ చెప్పారు. శర్మ [illegible] హిందీలోనే మాట్లాడారు. తనతో ఉన్న వ్యక్తి తన కొడుకనీ, తబలా వాయిస్తాడనీ చెప్పారు. ఉన్న ఊరిలో సరియైన ఆదరణ లేకపోవడంవల్ల జీవనోపాధికోసం దేశమంతా తిరుగుతున్నామన్నారు. ఆయన పేరు బన్సీలాల్. ఆయన కొడుకు హరిబాబు.

బన్సీలాల్ ఒక గంటసేపు సితార్ వాయించి శర్మగారికి వినిపించారు. ఆ వాయిద్యంలో ఉన్న మృదుత్వమూ, పింకమూ ఆయన నాకర్షించింది. అసలు బన్సీలాల్ మాటా, ప్రవర్తనా కూడా మృదువుగా, శాంతంగా, హుందాగా ఉంటాయి. హరిబాబుని చూసిన వారికి మరిన్ని అందుకు వ్యతిరేక భావాలు కల్గుతాయి. తండ్రి పోలిక అతనిలో ఎంత మాత్రమూ లేదు. పల్లగా, మోటుగా కన్పించేవాడు. అతను తన తండ్రితో తప్ప ఎవరితోనూ మాట్లాడేవాడు కాడు. [illegible] తండ్రీ కొడుకులేనా అన్న అనుమానం కల్గుతుంది.

వారిద్దరినీ తమ యింట్లోనే ఉండమని శర్మగారు కోరారు. అది శర్మగారు బెజవాడలో ఉద్యోగం చేస్తున్నప్పటి సంగతి. రోజూ రాత్రిపూట బన్సీలాల్, శర్మగారింట్లో గంటలకొద్దీ సితార్ వాయిస్తూ ఉండేవాడు. అనేకమంది సంగీతప్రియులు, శర్మగారి స్నేహితులూ, శిష్యులూ వచ్చి విని ఆనందిస్తుండేవారు. రెండు మూడు నెలలయ్యాక క్రమంగా ఒకరూ, ఇద్దరూ బన్సీలాల్ వద్ద సితార్ నేర్చుకోవాలని చేరసాగారు. కర్నాటక సంగీతం వచ్చిన కొందరు హిందూస్థానీ సంగీతం కూడా నేర్చుకుంటే తమ విద్య రాణిస్తుందని, బన్సీలాల్ శిష్యులయ్యారు.

ఒక ఏణ్ణర్ధంపాటు శర్మగారింట్లో ఆతిథ్యం పొందాక, తనకు కావలసిన ట్యూషన్లు కుదిరాయనీ, ఇంకా శర్మగారికి శ్రమ ఇవ్వడం తగదనీ, బన్సీలాల్ వేరే గది తీసుకుని, తండ్రీ, కొడుకు లిద్దరూ అందులోకి వెళ్లిపోయారు. తరువాత కూడా వారానికి మూడు నాలుగుసార్లు వచ్చి శర్మగారింట్లో సితార్ వాయిస్తుండేవారు.

తరువాత అయిదేళ్ల వరకూ ఆ ప్రాంతంలోనే తిరుగుతుండేవారు. కాని గుంటూరు, ఏలూరు, రాజమండ్రి, విశాఖపట్నం మొదలైన ఊళ్లు తిరుగుతూ వాద్య ప్రదర్శన లిస్తుండడం, ఆ ఊళ్లలో ట్యూషన్లు అంగీకరించడంతో క్రమంగా శర్మగారికి వారు కన్పించడం తక్కువైంది. అయిదేళ్ల తరువాత అసలు కన్పించలేదు. కాని శర్మగారూ, ఆయన శిష్యులూ కూడా బన్సీలాల్‌నీ, అతని శాంతమైన పచ్చని

వదనాన్ని, సున్నితమైన అతని సితార్ వాయిద్యాన్ని, సుకుమారంగా మాట్లాడే అతని హిందీ సంభాషణనీ, మర్చిపోలేక పోయారు. మీరా భజన్‌లనూ, సూరదాసు పాటలనూ ఆయన సితార్‌లో లీనమై వాయించేవారు. అతని ప్రక్కనే, శిలా విగ్రహంలా కూర్చుని హరిబాబు తబలా వాయిస్తుండేవాడు. అతనికీ, హరిబాబుకీ ఉన్న తేడా అందరి మనస్సుల లోనూ మెదిలేది.

పదేళ్ల తరువాత మళ్లీ హరిబాబుని చూస్తుంటే అప్పటి సంగతులన్నీ జ్ఞాపకం వచ్చాయి శర్మగారికి. బన్సీలాల్‌ని చాలామంది సితార్ బాబాగా రనేవారు. అతని మంచితనం, వాయిద్యంలో నైపుణ్యం, ఎంతో గొప్పవని శర్మగారు మెచ్చుకున్నారు. ఆ విద్య మళ్లీ ఆ యింట్లో యింకెవరికైనా పట్టుబడిందా ? అని హరిబాబుని ప్రశ్నించారు. అతను లేదన్నాడు.

పూర్వం ఎంతో సుఖంగా ఉన్న హరిబాబు ఆరోజు చాలా విషయాలు మాట్లాడసాగాడు. "బాబుజీ ! మీతో అసలు విషయాలన్నీ చెప్పాలని బాబా చాలాసార్లు ఆలోచించారు. మీలో ఉన్న భగవద్భక్తి మాకు ఎంతో మేలు చేసింది. ముఖ్యంగా నాలో చాలా మార్పు తెచ్చింది. బాబాకి యిరవైనాలుగు గంటలూ నా గురించే బెంగ. మీ యింట్లో ఉన్న రోజులలో మా యిద్దరికీ భగవధ్యానం అలవడింది. ఆ రోజులలో మా పరిస్థితి కేవలం భగవత్సహాయం కోసమే ఎదురుచూస్తోంది. మీ దయవల్ల చివరకు మా కది లభించింది. ఆఖరి సమయంలో మిమ్మల్ని కలిసి వివరాలన్నీ చెప్పాలనుకున్నాం గాని, మా దేశం వెళ్లిపోవాలనే ఆతృతలో మిమ్మల్ని కలియలేదు. చనిపోయే ముందు కూడా బాబాగారు మిమ్మల్ని తల్చుకున్నారు."

అతను మాట్లాడుతున్నా శాంతంగా విన్నారు శర్మగారు. అతను చెప్పదల్చుకుంటే చెప్పవచ్చు నన్నారు. భోజనాలయి యిద్దరూ గదిలో కూర్చొని తాంబూలాలు వేసుకుంటు న్నప్పుడు హరిబాబు తన కథ ప్రారంభించాడు. అది వింటూంటే శర్మగారికి ఆశ్చర్యం వేసింది.

"అసలు మేము సంగీత విద్వాంసులం కాము. బాబా సితార్ సరదాకోసం నేర్చుకున్నారు, గాని అది మా వృత్తి కాదు" అని ప్రారంభించాడు.

"అరె ! సరదాకోసం నేర్చుకుని అంత ప్రావీణ్యం సంపాదించారన్నమాట ! తమాషాగా ఉందే. మరి నీ తబ్లా ?" అని అడిగారు శర్మగారు.

"నేను కూడా సరదా కోసమే నేర్చుకున్నాను. ఆరోజుల్లో నేను చాలా దురలవాట్లకు లోనై తిరుగుతూండేవాణ్ణి. త్రాగుడు, జూదం, రౌడీ మూకలతో తిరగడం నా పద్ధెనిమిదో ఏటినుంచీ ప్రారంభమైంది. వ్యభిచారుల గృహాలకూ, నాట్యకత్తెల గృహాలకూ తరుచూ వెళ్తూండేవాడిని. నాట్యకత్తెల నాట్యానికి తరుచూ తబ్లా కూడా వాయిస్తూండేవాడిని. అలా కొంత పట్టుబడింది. తరువాత బాబా నేర్పారు." అని ఒక్క నిముషం ఆగి, చెప్పసాగాడు.

"మేము చాలా గౌరవంగా బ్రతికిన జమీందార్లము. బాబా చాలా దర్జాగా బ్రతకడమే గాక దానధర్మాలు విపరీతంగా చెయ్యడంవల్ల నేను పెద్దవాడి నయ్యేసరికే మా ఆస్తి చాలా హరించిపోయింది. అయినా ఆ మిగిలిన దానితో కొంతవరకూ గౌరవంగా బ్రతుకుతూండేవాళ్లం. బాబాకి నే నొక్కడినే కుమారుడను. నా ప్రవర్తన ఆయనకు చాలా బాధ కలిగిస్తూండేది. నా యిరవయ్యో సంవత్సరంలో నాకు వివాహం చేశారు. నాకు చదువు అబ్బకపోవడంవల్ల, ఏ వృత్తిలోనూ ప్రవేశించలేకపోయాను. నన్నొక పెద్ద రాయుర్ని చెయ్యాలన్న ఆయన ఆశయం ఫలించలేదు.

"అలా తిరుగుతూ కాలం వృథా చేస్తూండగానే జూదం అప్పుల్లో బాగా దిగిపోయాను. నాకు ఇద్దరు పిల్లలు పుట్టినా, సంసార బాధ్యత తెలిసిరాలేదు. అప్పటికీ బాబాయే తంటాలుపడుతూండేవాడు. ఇలా ఉంటూండగా మా ఊళ్లో ఒక నాడు పెద్ద దెబ్బలాట జరిగింది. మాకూ, సుఖదేవ్ అనే మరొక డబ్బుగల వ్యక్తి పార్టీకి మాటా మాటా వచ్చి కొట్టుకునేటంత వరకూ వచ్చింది. ఆ దెబ్బలాటలో మా పార్టీ ఓడిపోయింది. సుఖదేవ్ పార్టీవాళ్లంతా సంతోషంగా విందు చేసుకున్నారు. ఆ రాత్రి నేనూ మరొక ఇద్దరు రౌడీలూ కలిసి సుఖదేవ్‌కి బుద్ధి చెప్పాలని నిశ్చయించాము. అర్ధరాత్రి అతని ఇంటి పెరట్లోకి ప్రవేశించాము. అదను చూసి అతనని అంత మొందించాలని మా ఆశ. రాత్రి ఒంటిగంటకు అతను పెరట్లోకి వచ్చాడు. వెంటనే అతనిమీద కురికి కత్తులతో పొడిచాం. కాని, అతను చాలా బలవంతుడు. మమ్మల్ని చూడ గానే పెద్ద కేకవేసి, మాతో పెనుగులాడ నారంభించాడు. అతనికి బలమైన గాయాలు తగిలాయి. ఇంతలో అతని మనుష్యులు వచ్చారు. మేము మా యిళ్లకు పారిపోయాం. సుఖదేవ్‌ని వెంటనే అతని మనుష్యులు డాక్టర్ వద్దకు తీసుకువెళ్ళారు. అతను, మే మూహించినట్లు చనిపోలేదు. స్పృహ కోల్పోయాడు. డాక్టర్ కట్లు కట్టి, కొద్ది గంటలలో అతనికి స్పృహ వస్తుందని చెప్పాడు. పోలీసులు అతని స్టేటుమెంటు కోసం కాపలా కాయసాగారు.

"ఆ రాత్రి నేనింట్లో ప్రవేశించేసరికి బాబా మెలకువతో ఉన్నారు. రక్తసిక్తమైన నా బట్టలు చూసి, జరిగిన సంగతి చెప్పమన్నారు. నేను చెప్పేశాను. సుఖదేవ్ స్టేట్‌మెంటు ఇచ్చే సమయానికి, పోలీసులు మావెంట పడ్తారని గ్రహించాం. ఎందుకంటే అతను స్పష్టంగా మమ్మల్ని చూశాడు. ఇక నాకు ఉరిశిక్ష ఖాయం అని బాగా గ్రహించారు. ఇక చేయుగలిగిందల్లా తెల్లవారేలోపల మేము అక్కడి నుంచి పారిపోవడమేను. కానీ, నేను పోలీసుల్ని తప్పించుకోగలనని బాబాకి నమ్మకంలేదు. అందుకని వెంటనే నా తల్లినీ భార్యనీ లేపి ఇల్లూ, వాకిలి, ఆస్తీ జాగ్రత్తగా చూసుకోమని అప్పజెప్పి బాబా నన్ను తీసుకుని బయల్దేరి ఈ దేశం వచ్చేశారు. వస్తూ ఆయన సితార్ తెచ్చుకున్నారు. మేము, ఒక నూతన జీవితం ప్రారంభించాం. మీవద్దకు రాకముందు మేము మూడు, నాలుగు నెలలు ఎన్నో బాధలు పడ్డాం. కొన్ని రోజులు తిండికి కూడా ఇబ్బందిపడ్డాం. ఇంటికి ఉత్తరం రాయాలంటే భయం. దాని ఆధారంతో పోలీసులు మమ్మల్ని పట్టుకుంటారేమో అని భయం." మిమ్మల్ని కలుసుకున్న తరువాత మా ఇబ్బందులు తీరాయి.

"అయితే మళ్లీ దేశం ఎలా వెళ్ళగలిగారూ?" అని శర్మగారడిగారు.

"ఈ ప్రాంతాలలో అయిదేళ్లు గడిపాక ఒకసారి మద్రాసు వెళ్లాం. మద్రాసులో స్టేషనులో, అకస్మాత్తుగా మా మామగారిని కలుసుకున్నాం. ఆయన ఏడాదినుండి మా కోసం దేశం అంతా తిరుగుతున్నారట. ఆయన చెప్పారు సుఖదేవ్ చనిపోతూ, తనని చంపడానికి వచ్చినవారి పేర్లు చెబుతూ, నాతో వెళ్లిన ఇద్దరి పేర్లూ మాత్రం చెప్పి ప్రాణం వదిలేశాడట. అందువల్ల వారిద్దరికీ శిక్ష పడింది. నామీద అనుమానం ఉన్నా, మరే ఋజువూ దొరకలేదుట. కాబట్టి వెంటనే నన్ను దేశం వచ్చెయ్యమన్నారు. అప్పుడు మా సంతోషం చెప్పతరంకాదు. వెంటనే దేశం వెళ్లిపోయాం. ఇక్కడ గడిపిన అయిదేళ్లూ, నాకు చాలా విషయాలు నేర్చుకునే అవకాశం ఇచ్చాయి. బాబా నాకోసం పడ్డ అవస్థలు చూసి, తండ్రి చేసే త్యాగం ఎంత గొప్పదో తెలుసుకున్నాను. మీవద్ద సత్ప్రవర్తనా, మంచి జీవితాలలో ఉండే శాంతి గ్రహించాను. దేశం చేరుకున్న దగ్గర్నుంచీ, వ్యాపారం ప్రారంభించి, డబ్బు సంపాదనలో కాలం గడపసాగాను. నాలో వచ్చిన మార్పుకు బాబా ఎంతో సంతోషించారు. ఇదంతా మీ ఆశీర్వాద ఫలమే" నని తన కథ ముగించాడు హరిబాబు.

శర్మగారూ, లక్ష్మీదేవీ కూడా అతని కథ విన్నారు. ఆ రాత్రంతా హరిబాబు తన తండ్రి పడిన కష్టాలూ, అతనికి తనయందు గల ప్రేమా వర్ణించి చెప్తూంటే, వింటున్న లక్ష్మీదేవి మనసులో "ఆహా! కొడుకంటే ఇలా ఉండాలి. తలిదండ్రులయందు దీనికున్నట్టు భక్తి గౌరవాలుండాలి." అని ఆలోచించసాగింది.

కాని అతని మాటలు విన్నప్పుడే కాక తరువాత రాత్రంతా కూడా శర్మగారి మనసులో మరొక విధమైన ఆలోచనలు పరుగెత్తాయి. "తండ్రంటే, బన్సీలాలే తండ్రి! కొడుకు కోసం ఎంత త్యాగమైనా చెయ్యడానికి సిద్ధపడ్డాడు. చేశాడు. కాబట్టే అటువంటి మూర్ఖుడైన కొడుకు మనసు తండ్రి త్యాగంతో వికసించింది. నేను డబ్బిచ్చి ఒక కొడుకుని కొనుక్కున్నాను. వాడికి నాయందు ప్రేమ ఎలా కలుగుతుంది? వాడికోసం నేనే త్యాగం చేశాను? వాడికి నామీద ఏ కారణంవల్ల గౌరవం కలిగే అవకాశం ఉంది? డబ్బుని ఎరగా చూపించి కొడుకుని చేసుకున్నప్పుడు, ఆ కొడుకుకి డబ్బుమీద ఆశ తప్ప, మరొక భావమేమి ఉంటుంది? నవమాసాలూ మోసి కనిన బిడ్డా కాదు. చిన్నతనం నుంచీ, తనను అన్నివిధాలా కాపాడిన తలితండ్రులూ కారు. అలాంటి వారికి పరస్పర బాంధవ్యం ఏముంటుంది? వాడు నన్ను ప్రేమించలేదని ఎందుకు బాధపడాలి. అసలు నేను దత్తుని చేసుకోవడమే పొరపాటు. నాలో, మనసూ, ప్రేమా, జాలీ, త్యాగం అన్నీ భగవదర్పితమైపోయాయి. మరొక మానవుణ్ణి ఈశ్వరస్వరూపుడిగా తప్ప స్వార్థంతో—నావాడు—అని చూడలేను. అటువంటప్పుడు నేను ఇతరులను కూడా ఆదరించక తప్పదు. కాని, అది దత్తుడి దృష్టిలో—అనవసర ఖర్చులా కన్పించవచ్చు. అసలు జీవితంలో అన్నిటిమీదా వ్యామోహం వదులుకున్న నాకు, ఈ బంధం మాత్రం ఎందుకు?" అని ఆలోచించసాగారు.

మర్నాడు ప్రొద్దున్న హరిబాబు వెళ్లిపోయాడు.

శర్మగారి మనసు ఆ రోజల్లా ఈ ఆలోచనలలోనే గడిపింది. చివరికి ఒక నిర్ణయానికి వచ్చేశారు. వెంటనే సూర్యనారాయణకీ, సీతారామయ్యగారికీ కబురు పెట్టారు.

ఇల్లూ, మిగిలిన చరాస్థీ, పూచికపుల్లతో సహా సూర్యనారాయణ కప్పజెప్పేసి, తాము తీర్థయాత్రలకు వెళ్లిపోతున్నామని, మరి తిరిగి రామనీ చెప్పేసారు. మర్నాడు అందుకు తగిన ఏర్పాట్లన్నీ సీతారామయ్యగారి ఆధ్వర్యంలో జరిగిపోయాయి. ఇప్పటికి తన శాపిక పూర్తిగా పోయినందుకు ఆయన సంతోషించారు.

దత్తత

సూర్యుడు సాయంకాలం [illegible] [illegible] పోతున్నారు. స్నేహితులూ, [illegible] చాలా [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] స్నేహితులుగా ఉన్నారని [illegible] [illegible] [illegible]. ఇంటినిండా ఇట్లా [illegible] ఉండేది.

లక్ష్మమ్మ ఏమీ అర్థం కాకుండా [illegible] 'పుట్టి [illegible] అనుసరించేనేమో ఈ విధి' అని [illegible].

సూర్యనారాయణ మొహంలోని భావం ఏమిటో ఎవరికీ అర్థం కాదు, గంభీరంగా ఉన్నాడు.

సీతారామయ్యగారు [illegible] [illegible] [illegible] ప్రయత్నిస్తున్నా [illegible] [illegible] ఉన్నా రని తెలుస్తూనే ఉంది.

[illegible], [illegible] జరుగుతూ ఉన్నాయి. [illegible] తాళం వేస్తూ, [illegible] [illegible] [illegible] [illegible] గారు "ఇదిగో" అని సీతారామయ్యగారికి ఇవ్వబోతూంటే "ఇలా ఇవ్వండి!" అని సూర్యనారాయణ అందుకున్నాడు. [illegible] బయట [illegible] ఉన్నారు.

"అయ్యా! సీతారామయ్యగారూ!" అని పిల్చాడు సూర్యనారాయణ. [illegible] [illegible] "[illegible]" [illegible].

[illegible], సీతారామయ్యగారూ [illegible] [illegible]. సూర్యనారాయణ "[illegible] [illegible] [illegible], మీరు [illegible] దత్తత [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. ఇంకా ఈ [illegible] [illegible]! [illegible]! [illegible] [illegible]. అనాడే నాకు మీరు చూపించారు, [illegible] నాకు [illegible] తండ్రులు [illegible] నా భార్య. వారితో, [illegible] [illegible]. [illegible]" అని సీతారామయ్యగారితో చెప్పి, "నాన్నగారూ! [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]." అని [illegible] చెప్పి [illegible] [illegible] బండి [illegible] [illegible] [illegible].

బండి కదిలిపోయింది. సీతారామయ్య [illegible] పడిపోయాడు.

ఎవఁడు ప్రాపంచిక సుఖంబు నీసడించు
ముక్తివాఁడెవ్వరో యాత్మఁడే భూమిభోంచు
పృథ్వీనాథులాతనియందు బిచ్చగాండ్రు
విడుపు పట్టులలోనంత భేదముండు
భూరమణదానజనమధ్య తారతమ్య
మిట్టె నశియించు సన్యాసి దృష్టియందు.

—పొనుగంటి. చూడామణి.

సాంబోపాఖ్యానము

★

శ్రీ శివలంక శ్రీరామచంద్రమూర్తి

రసికహృదయ చకోరికకు రాయల యుగ మొక శారద పూర్ణిమ. ఈ శరత్కాల కౌముది రుచి మరిగిన చకోరిక యొక దానిని వదలదు. అట్టి శరజ్జ్యోత్స్నా యందలి చవులూరెడు ఒక తేట తునుక సాంబోపాఖ్యానము. అనుశీలనము యొక్క నవ రసానుభవమునకు మనసు గొంతువడి.

కావ్యకర్త రామరాజు రంగపరాజు— అర్వీటి బుక్క రాయ వంశమువాడు. 16 వ శతాబ్ది కడపటి భాగమున జనించి దాదాపు ఎనుబది వత్సరములు జీవించినాడు. కవిత్వ మీతని దృష్టిలో పవిత్ర వస్తు నిచయము. శివుని కంటె మహోదాత్తతను కవిత్వమందు గాంచిన ద్రష్ట.

‘‘నిజ శిరస్సింధు నీర జ రాజగంధ సంఘటంబుగ దలిపించు పరిమళంబు నిజశేఖర సుధాంశు నిస్సరద్ధారాళ సుధగ బిసాళించు మెచ్చుల రసంబు నిజ శరీరార్ధమానిత మానినీ ముఖారబంధ బంధురు పదబంధరచన నిజపాణి కటకాహిసేవ్యమానోష్ఠల శాసించు శబ్దానుశాసనంబు ....’’ (I-7) గలిగినది ఘనుల కవిత యట. కవిత్వమునెడ ఈతనికి గల ఉదాత్తాభిప్రాయమునకు తగిన గమనము, దానిని జుట్టిన రసావరణము మనకీ కృతి యందడుగడుగున దర్శన మిచ్చును. అష్టాదశ వర్ణనా సమన్వితము, వివిధ శైలీ సంయుతము, నవరసభరితమునైన ఈ సాంబోపాఖ్యానము సహృదయ భాజన మగు సత్కావ్యము.

సాంబోపాఖ్యాన కథావధానమును గమనించిన కవి దృష్టి కథపై గాక రసపోషణ యందే లగ్నమైనట్లు విశద మగును. ఇందలి కథాంశము ఒక్క పురాణమునుండి గ్రహించినది కాదు. శ్రీకృష్ణుని బాల్యవర్ణన, రుక్మిణీ కృష్ణ విహారములు, సత్రాజిత్తు కథకు భాగవతమును, జాంబవతీ పుత్ర ప్రార్థన మాదిగ సాంబ పరాజయము వరకు గల కథకు ఉత్తర హరివంశమును ఆధారములైనవి. ఈ కథావిస్తృతిలో వడి పేరుకు తగినట్లు సాంబుని కథ ఉపాఖ్యానమే అయినది. కథైక్యము లేకపోవుట దోషమనియు, అనుస్యూత కథావధాన విహిత కావ్యములు ఈ దోషమునకు లక్ష్యములను దృష్టి యొకటి గలదు. అయితే కవి దృష్టి రసపోషణయందు నెక్కొని యున్నపుడు కథాగతిని గూర్చి యాలోచించి ప్రశ్నించుట అసంగతము. ఇట రంగపరాజు దృష్టి కూడ రస పోషణాదులందే మొగ్గు చూపినది.

కథ యింత విస్తృతమైన దైనను పాత్రలు ముఖ్యము లైనవి నాలుగే. జాంబవతీ కృష్ణులు, లక్షణాసాంబులు. ఇందు ఏ ఒక్క పాత్రను కవి ప్రత్యేక దృష్టితో తీర్చి దిద్ద లేదు. కవి దృష్టి అన్యథా యగుటతో ఈ పాత్రలన్నియు శైలీ శిల్ప విన్యాసము మరుగునబడి తెరచాటు ఉన్నవైనవి. కవి విశిష్టదృష్ట్యైత సుసంవిధానము దగుటలో కృష్ణ పాత్ర అత్యుదాత్తముగా చిత్రితమైనది. కృష్ణుడు తప మొనర్చినది పుత్రేచ్ఛతో కాదట, శివుని కృపాదృష్టిని చేయుటకట! ఇక జాంబవతి— శివుడే సాంబుడై, కథానాయకుడై, ఆమెకు జనించినాడు. ఈ పుత్రేచ్ఛ జాంబవతియందు ప్రదర్శించుటతో కవి స్త్రీల సంతానాభిలాషను చక్కగ గుర్తించినాడు. సంతానేచ్ఛ స్త్రీకి ఉన్నంతగ పురుషునకు ఉండదు. ఉత్తర హరివంశమున కృష్ణుడే పుత్రవాంఛ ప్రకటించినట్లు కలదు. కాని, ఇట్టి వాంఛ జాంబవతిచే ప్రకటింప జేయుటయే సమంజసము. ఇక్కడ జాంబవతిలోని మాతృ మనస్తత్త్వ మెంత చక్కగ చిత్రితమైనదో చూడుడు—

‘తను సంభవుండు యౌవన సమృద్ధ కు
తూహలుండై సౌరభంబ
యాత్మజాటుండు గాత్రాభివిర్భూత
మంథరంబైన నానందకరుండు
మత్తుండు పక్షోరుహ కీలిధర కాఠిన్య
లంకాగ్రమైన ప్రేమాంకురంబ
బాలుండు పరిరంభ కేళీ నిరసనైక
హేతు భూతుండైన కౌతుకంబ
తల్లికిని నేడు గడయును దొరకుండ,
జననికని బట్టి తనతాప చందనంబు
గాన నాకిమ్ము సంతానదాన లాభ,
మాశ్రితావన కృతదీక్ష యంబ జాక్ష.’’

(III-183)

తరువాయి వారు లక్షణాసాంబులు. వీ రిద్దరు నిందు సామాన్య ప్రబంధ ప్రేమికులుగనే దర్శన మిత్తురు. సాంబునిలో విరహవ్యథతో విలవిలలాడి వీర ప్రదర్శన చేసిన సామాన్య కథా నాయకుడు సాక్షాత్కరించును. రస పరిస్ఫూర్తికి లక్షణా సాంబులు ఆలంబనము లైనారు.

ఇట్లు కావ్యమంతట రసదృష్టి, వర్ణనా సామర్థ్య ప్రదర్శనేచ్ఛనే ఎక్కువగ గోచరించును. రసస్ఫూర్తి వెల్లి

సాంబోపాఖ్యానము

విరియు సన్నివేశ ప్రకల్పనములు ఎక్కువ. శృంగారమున రుక్మిణీ కృష్ణ విహార ఘట్టములోను, జాంబవతీ కల్యాణావసరమునను, లక్షణాసాంబుల విరహావసరమునను గుప్పించినాడు కవి. ముఖ్యముగా ఇది రుక్మిణీ కృష్ణ విహార సందర్భమున పరాకాష్ఠ నందినది. లక్షణాసాంబుల యెడ సాంగోపాంగముగ పరిస్ఫూర్తి నొందినది. శృంగారము తర్వాత అంత చక్కగా పోషింపబడినది వీరము. కవి రాజగుటచే అతని యభిని వేశ మంతయు యుద్ధ వర్ణనల పట్టున కరడుగట్టి కన్పించును. శ్రీ కృష్ణ జాంబవంతుల యుద్ధము, కౌరవ సాంబుల యుద్ధము, ముఖ్యముగా సింహ ప్రసేనజిత్తుల యుద్ధము ఇందుకు తార్కాణములు. ఇతర రసభావములను రేఖామాత్రములుగ గలవు. పరమ జుగుప్సావహమని కవులు వర్ణించక త్యజించు సూతికా గృహము రంగసరాజు కావ్యమున అతడుపయోగించిన సామ్యవస్తు ప్రాబల్యముచే పవిత్రమైన "నలువంగన్న నాటి నలినాక్షు పాక్కిలి" యైనది (IV—82)

ఈ కావ్యములో శైలి ఒక నట్టువరాలై ముచ్చట గొలుపు భంగిమల నెన్నిటినో ప్రదర్శించినది. ఈ విన్యాసములలో తెలుగు పదముల జీవము, సంస్కృత పదముల ఒడుపు మనకు సాక్షాత్కరించును. సందర్భానుగుణముగ శైలిని మార్చుచు తన సామర్థ్యమును ఉచితముగ ప్రకటించుచుండును. చక్కని సమాసముల వాడకము, చక్కని రచన మాత్రమే గలిగి భావౌన్నత్యము లేని యీతని ఎన్నో పద్యములు ఈతని శైలిపై గల చూపుకు తార్కాణములు. పద్యము ఎత్తుగడలో ఎంత ఒడుపు, తూగు, బింకము మనకు గోచరించునో అది పద్యమందంతట అట్లే జంకిపోకుండ కన్పట్టును. అదే సమత. ఇట్టి రచన సిద్ధహస్తుడైన వానిది. కవియొక్క ఇట్టి సమతకు, సందర్భ సుభగతకు భావ పేశలతకు ఈ క్రింది పద్యము ఉదాహరణీయము. కైలాస వర్ణన ప్రస్తుతాంశము—

"అలయాలస విహార మలయానిలాంకూర
సలయాహతరసాల వ[illegible]
కాలాసరులతాళి లీలాగత కపాలి
బాలాగణ విహార లాలితంబు
గంగావనా భంగ భంగావళీతుంగ
శృంగాళి నిర్ఝరాలింగితంబు
భృంగీ తతోత్సేక సంగీత పరిపాక
భంగీ తరంగిత ప్రాంగణంబు...."
(III—191)

పాదమంతయు ఒకే సమాసముగ రచించుచు అందే వివిధ భంగిమలను ప్రదర్శించినాడు కవి. ఈ పద్య గమనములు శ్రీనాథుని, రామరాజభూషణుని, తెనాలి రామకృష్ణుని తలపించును. "ప్లవమాన పవమాన ...." వంటి సీసములు రామరాజభూషణుని, "శూలిచే జంద్రార్థమౌళిచే...." వంటి కారక వైచిత్రిగల సీసములు శ్రీనాథుని, "కుటిలాలకలు జీకటులు .... " వంటి పద్యములు రామకృష్ణుని తలపించును. ఇక అనుప్రాస ప్రియత్వములో పోతన ఈతనికి గురుతుల్యుడు.

వివిధ వర్ణనా సామర్థ్య ప్రకటన మతని ముఖ్యోద్దేశములందొకటి. వర్ణనలు మనసున హత్తుకొని పోవునట్లు చేయవలెనన్న ప్రకృతి పరిశీలనా ప్రజ్ఞ అత్యావశ్యకము. ప్రాకృతిక సత్యములను స్వభావ సుభగములుగను, కళా ప్రపూర్ణములుగను, భావ బంధురములుగను, రమ్య కల్పనా శిల్ప సంవలితములుగను వర్ణించుటచే నవి పాఠకుల మనసు నాకట్టుకొనును.

గ్రీష్మర్తు వర్ణన మిందు అత్యంత సమర్థముగ జేయబడినది. మొట్టమొదట ఆ ఋతువునకు ప్రకృతి ఎట్లు ప్రభావిత మైనదో వర్ణించును. ఆ తరువాత జంతుజాల మెట్లు ప్రభావిత మైనదీ వర్ణించును. ఆ తర్వాత మానవు లెట్లు ప్రభావితు లయిరో వర్ణించును. ఈ మూడు దశలను విపులముగ వర్ణించుచు మధ్యలో ఒకే సీసములో అదే క్రమమున ఆ మూడు దశలనే కోమల భావనలతో వర్ణించినాడు—

"పెనముపై నట్టు వోసిన లీలంజుయ్యంచుం
బొలసె వెన్నెల తప్త భూధ్రశిఖల
నుస్సుస్సున ముఖానిలోద్ధతిం జల్లార్చి
తేంటి చెందొవ పూవుం దేనె లానె
నఖిలావదాతాంగియై చుఱుక్కున నిను
మడుగంటం బ్రియునింటి కరిగె జార...."
(II—100)

క్రాగియున్న శిలావేదికలపై వెన్నెల పరచుకొనుట కవికి పెనముపై నట్టు వోయుటను గుర్తునకు దెచ్చినది. మానవుని వలె తేటి ఉస్సుస్సని ఊదుకొనుచు మకరందమానె ననుట మఱియుక మృదుల రమ్యార్థ కల్పన.

రంగసరాజు భావనాపటిమ కలవాడు. ఎక్కడికక్కడ తన భావనా పటిమ ప్రదర్శించుచు వర్ణనల గొనసాగించవలెనని తహతహ లాడును. ఈ తహతహ వర్ణనల పట్టున ఆతనిని వెర్రివానిని చేసినది. అయితే తన భావనా బలమువలన చక్కని ఉపమానములతో పాఠకుని ఔత్సుక్యము, ఆకర్షణ తెగకుండ చూచును. తాను చేయుచున్నది రసహీనమైన ఒక సిద్ధాంత ప్రతిపాదనమే. అయినను ఒక చక్కని ఉపమానము వాడి దానిని చమత్కారముగ చెప్పును. ఇందుకు రాజనీత్యుపదేశ సందర్భములోని యీ క్రింది పద్యము నిదర్శనము—

"వనితాధర సుధపలుసాం,
కునజరు కుట్టించి ప్రియుండు గ్రోలు కరణి భూ
జనము మదిం దాస మించుక,
గనిపెంపుచు నొయ్యందివియంగాం దగుం బతికిన్."
(V—70)

ఈతని వర్ణన లెక్కువగ సమయబద్ధములుగ సాగిపోవును. పాద్యాంతవరకు వర్ణ్య విషయములో తాద్గుణ్యమును సాధించును. ఈ తాదుగ్ణ్యమే ఒక ప్రాచీన గాథకు ముడిపెట్టబడిన సుందరముగ నుండును. సంధ్యా సమయ ప్రస్థానములో తారక లాకాశమున వెలుగుచున్నవను ప్రస్తుత వర్ణ్యాంశమును ద్రౌపదీ పరిణయ ఘట్టములో ముడిపెట్టి వర్ణించిన యీ క్రింది పద్యమును చూడుడు—

"రాం ధనంజయుం డదను గాంచి దివాకర మత్స్య
యంత్రముం
గి లెడలించి సంధ్య యను కృష్ణ నుదంచిత రాగ విభ్రమ
శ్రీ లలితాంగిఁ గైకొనుడుఁ జేరి తరుః పటలి విరోధి భూ
పాంక సేనలేయు సిత భల్లములం బలెఁ బర్వెఁ దారకల్."

(V—17)

ఈతని వర్ణనలలో భావ వ్యక్తిలోని ఒడుపు, పలుకుబడి, స్ఫూర్తి, సుందరతలు ఎక్కువగా గోచరించును. ఇటువంటి రచనకు శబ్దముయొక్క జీవమును కవి చక్కగ అవగతము చేసుకొని ఉండవలెను. ఆ జీవసారము భావ సంధానములో అణువణువునను జిమ్ముచుండవలెను. అది రచనలో ఎంతగనో అల్లవాటుపడిన చేతికే సాధ్యము. అటువంటి రచన ఉత్తమ కవులలో తరచు కన్పించును. ఈతని "కుటిలాంకములు జీకటులు రాల్పఁగ వచ్చు" నన్న సీసము (I—147) ఇందుకు ఉదాహరణము.

ఈతని వర్ణనలలో మరియొక ఫక్కీ వర్ణ్య విషయ సామ్యాకృతి. వేట వర్ణన, యుద్ధ వర్ణన మున్నగునవి ఇందుకు నిదర్శనములు. పారిభాషిక పదములను ప్రస్తుతార్థముతో అగింపజేసి వర్ణించుట మరియొక చమత్కృతి. "ఆమ్రేడితములయ్యె నంభోరుహము" లను సీసమున (V—13) ఆమ్రేడితము, ద్విరుక్తము, పౌనఃపున్యము, పునరుక్తి యను పారిభాషిక పదములను గొని రెట్టింపయ్యె నను నర్థమున చమత్కారముగ వాడినాడు.

ఈతని వర్ణనలకు చాంచోట్ల ప్రాణము పోసినది ఉపమా జీవసారము. ఉపమా ప్రదర్శనకు పరిశీలన, భావనలు ప్రాణములు. రంగపరాజు ఉపమా శైలూషి విన్యాసములకు పరిశీలన భావములే జీవము పోసినవి. కృష్ణుని రాసలీలా వర్ణనలోని ప్రతి పద్యము ఉపమా సౌరభ సంభావితమే. ప్రతి పద్యము నొక చక్కని చిత్రముగ చిత్రించవచ్చును.

"అలసిన శయనుం డొక సతి
యలకావళిఁ బెడ మరల్చి యధరము గ్రోలెన్
పలరాచయుఁ గక మాపుడ,
పెంగొమ్మను బండు గ్రోలు చిలుకయు పోలెన్"

(I—94)

ఈ పద్య మాధారముగ గోప యువతీ మధురాధర పానాసక్తుడైన మాధవుని ప్రధాన చిత్రముగను, తదుప బలకముగ చూత ఫలరస పానాసక్త శుకమును రమ్యముగ చిత్రించవచ్చును. ఇట్టి రమ్య భావచిత్రము లెందు కొల్లలు.

ఇతడు ఎంత విశిష్టాద్వైత సిద్ధాంతవాదియైనను పరమతాదరణ గలవాడు. అన్యమత సంప్రదాయ పరిజ్ఞానమొక ఎత్తు. ఆ సంప్రదాయమును కావ్యములో చమత్కారముగ వాడుకొనుట ఒక ఎత్తు. మహమ్మదీయ మత సంప్రదాయమును తన కావ్యములో ఎంత చమత్కారముగ వాడుకొనినాడో చూడుడు—

"చనుపకముల దావి గొనక రోజాలుండి,
తేటి మలక మల్లె తెల్ల విరుల
వందు చూచి విరహ జయకాంక్ష మైదు గొ
నా యొనర్చె నుత్తరాయణమున."

(II—103)

ఒక మహమ్మదీయ భ్రమరము సంపెగల వాసన చూడక ఉపవాసముండి తెల్లని మల్లెపూ లనెడు చంద్రుని చూచి విరహ జయకాంక్షతో 'దుగానా' యొనర్చినదట ఉత్తరాయణమున. రంజాన్‌లో పగలు ఉపవాస ముండి రాత్రి చంద్రుని జూచి భుజించుట మహమ్మదీ యాచారము. దానినే కవి యిట్లట చమత్కరించినాడు.

రంగపరాజు తన పూర్వ కవుల ననుసరించిన సందర్భము లెన్నో కలవు. ఉత్తర హరివంశమున "అభ్రంకషంబైన నాల పోతు నితండు త్రుంచినా డీతండు పెంచినాఁ" డని యున్న సీసమును (3.180), ఇతడు సంస్కృతీకరించి యనుసరించినాడు. (IV—12). పెండ్లి మేళముల వర్ణనలు, జాంబవంతుడు కృష్ణున కిచ్చిన కానుకలు, వైతాళిక ప్రబోధము మున్నగు దావులు శృంగార నైషధమును జ్ఞప్తికి దెచ్చును. రఘువంశమునందలి "తదాసనం మృత్యురథి ...." (3.3) అన్న శ్లోకమును "ఏకాంతంబగు వేళ వచ్చి ...." (IV—80) అన్న పద్యముగ ననుసరించినాడు. అట్లే శ్రీ కృష్ణలీలాతరంగిణిలోని "పూర్వాంకోపి మహీధరో ...." అన్న ప్రసిద్ధ శ్లోకమును "అంగోవర్ధన మెత్తినాడనని ....." అన్న పద్యముగ అనువదించినాడు (V—43).

ఇట్లు చక్కని రసపోషణ, వర్ణనాచణత, ఉపమా ప్రయోగ దక్షత, శైలీ శైలూషి విన్యాసములను దృష్టియందుంచుకొని చూచిన రాముల యుగము సందలి సానదీరిన జాతి రత్నములం దిది యొకటి యని చెప్పవచ్చును. రస పిపాసికి సాంబోపాఖ్యాన మొక ప్రపాశాల. పరిమళముల వెదజల్లు రమణీయ పుష్పోద్యానము.

ఈ శాస్త్రయుగంలో కళాకారుడు

శ్రీ ఎస్. వి. రామారావు

"…మనం దేనినైతే స్థూలంగా ఆధునిక కళ అని పిలుస్తామో దానిని గురించి ఎస్. వి. రామారావు ఒక వ్యాసం పంపారు. ఆధునికకళ అనే పదజాలంలో గత 50 సంవత్సరాలలో జరిగిన కృషి ఇముడుతుంది; ఆయన సమ్మోహించి పారవేసే సంభాషణలో పాల్గొన్న మా సంపాదకవర్గం వారెవరూ, ఈ వస్తువుమీద ఆయన భావాలను కాచి (ఒక వ్యాసం) తయారుచేసే ఏర్పాటు, ఇప్పటికే ఆలస్యం అయిందని ఒప్పుకోలేకుండా ఉండలేరు." (ది కామన్వెల్త్ స్కాలర్.)

"ఆకారం అనేది ఒక పెద్ద దృష్టిసంబంధమైన మాయ; కంటికి తోచే మిథ్య. అందుకనే, అది ఒక భౌతిక భారం, సాకార వస్తుబంధనం, సత్యాన్ని కప్పిపుచ్చే తెర. కళ ఆకారంతో మొదలై నిరాకార స్థితిలో ఉచ్చ స్థానాన్ని అందుకుంటుంది అందుచేతనే, కళాకారుడు తన సృష్టి పరిణామంలో ఆత్మప్రవచనం అనే కాంతివంతమైన యాత్రతో, మరికొంత స్వేచ్ఛ కోసం ఆకారానికి అతీతుడు కావాలి." (సంజీవదేవ్)



భువనేశ్వరి దేవి

చిత్రకారుడు: శ్రీ ఎస్. వి. రామారావు.

ఈ శతాబ్దం—ఇరవైయ్యవ శతాబ్దం—చంచలమైనది. దీనిలో దేశ కాలాలకి ప్రత్యేక ప్రాముఖ్యత చేకూరాయి. అంతరిక్ష యానం సాధనతో ప్రపంచం ఇంకా ఇంకా చిన్నదైపోయి, మానవుడి సారూప్యం మరింత క్షీణించిపోతోంది. ఒకప్పుడు మానవుడు ఈ భౌతిక ప్రపంచాన్ని తన ఆధ్యాత్మిక ఆధిక్యంతో జయించాలని ప్రయత్నించాడు. నేడు, కొంతకాలంగా కూడుకున్న తన వైజ్ఞానిక శక్తుల ద్వారా ఆధిపత్యం వహించాలని ఆశిస్తున్నాడు. ఈ రకం ఆధిపత్యం తక్కిన వాటికన్నా అధికం అయినప్పుడు అతని జీవితంలోని అంశాలన్నీ విజ్ఞానానికి లొంగిపోతాయి. ప్రకృతినే సవాలుచేసే పరిస్థితి ఏర్పడుతుంది, అతనికి. ప్రకృతితో యుద్ధంవల్ల అతనికి ఎన్నో జయాలు, అపజయాలు కలుగుతాయి. ఈ యుద్ధంలో అతను తన ఆత్మశాంతిని తరచు కోల్పోతూ ఉంటాడు. ఒకవైపు, శాంతి కోసం చేసే అనంత కృషి, మరొకవైపు, ప్రకృతిమీద ఆధిపత్యం వహించాలనే అనంతమైన ఆశ—ఇవి రెండూ మన యుగం అనే నాణెం రెండు వైపులనూ సూచించే చిహ్నాలు.

అయితే, ఒక వ్యక్తి తనంతట తానే ఎలా జీవిస్తాడు? అతని జీవిత విధానం ఎటువంటిదైనప్పటికీ విజ్ఞానంతో జరిగే యుద్ధంలో పాల్గొనలేకుండా ఉండలేడు. అలాగే, మానవునిలోని సాంస్కృతిక, సౌందర్యాంశాలు విజ్ఞానంతో కలిసి పనిచెయ్యాలి; కొన్ని సమయాలలో దానిని స్వీకరిస్తూ, కొన్ని సమయాలలో గర్హిస్తూ. ఈ వైరుధ్యం, యుద్ధం అనేవి సంస్కృతి, సృష్టి వీటికి సంబంధించిన రంగాలలోని ప్రతి కార్యక్రమంలోనూ కనిపిస్తాయి. అక్కడ సంగీత, నృత్య,

కావ్య, చిత్రకళల వైఖరులతో ఎందరో—వారికి ఇది ఆశ్చర్యం కలిగిస్తుంది—ఎంతో నమ్మకం లేనటువంటి మార్పు చూస్తారు. ఈ వైఖరులనే ప్రవాహాలలో ఈ యుగం ప్రతిబింబిస్తుంది—ఇది ప్రతి యుగంలోనూ జరిగేదే.

వైరుధ్యాలతో నిండిన యీ యుగంలో జీవిస్తూ, కొంచెం శాంతికోసమని, కళాకారుడు గతంలోకి చూశాడు. గతం యొక్క చరిత్ర, సిద్ధాంతం దాని వివిధ దశలలో పరిస్థితులలో వ్యక్తమయ్యే వైఖరుల పరిణామాలు, వీటిని హృదయపూర్వకంగా అర్థం చేసుకొనే ప్రయత్నంలో నిమగ్నుడై ఉండడం చూస్తాము కళాకారుడిని. కాలగర్భంలో తప్పిపోయిన నీగ్రో, మాయా, కళాస్వరూపాలని ప్రత్యేకంగా పరిశీలించాడు; వారి అలంకరణలు, నిత్య జీవితానికి అవసరమైన వస్తువులు, చిన్న పిల్లలు గీసే గీతలు, జీవన విధానాలు, కృత్రిమ ముఖాలు, వీటి ద్వారా శాంతి, యదృచ్ఛ పొందాలని ప్రయత్నించాడు. వైజ్ఞానిక మానవుడికి సంకీర్ణత గురించి తెలిసిన జ్ఞానాన్నీ, సామాన్య మానవుడి మీద దానికి ఉండే ప్రభావాన్నీ కౌతుకంతో వీక్షించాడు. వాటి రెండిటినీ తన స్వానుభవంతో కలిపాడు. వర్తమాన యుగం యొక్క నిజ స్వభావాన్ని భావి తరాలకి దక్కేటట్లు చెయ్యటం తన ధర్మం అని న్యాయంగా, హృదయపూర్వకంగా నమ్మాడు. ఈ ధర్మం కొందరికి సచేతనంగా తెలుస్తుంది. మరికొందరికి అచేతనంగా తెలుస్తుంది. కొందరేమో, సమాజం పట్ల తమ ధర్మబుద్ధులై ఉంటారన్న భావాన్నే నిరసిస్తారు; సమాజం అంటే వర్తమాన తరాలే కాక భావి తరాలు కూడా. అయినప్పటికీ, పరోక్షంగా నైనా వారు తమ క్రియలతో ఈ ఆశయానికీ సేవ చేస్తారు. అంటే కళాకారుని ఈ వివిధ ప్రయత్నాలలో వివిధ ఆత్మ ప్రవచనాలు ఇమిడిఉంటాయి. భౌతిక రసాయన శాస్త్రాలు రాజ్యం చేస్తున్న ఈ ప్రపంచంలో సాంస్కృతిక సృష్టి చేసే గాయకుడు తన సారూప్యం పోకుండా, ఈ యుగానికి ప్రత్యేకమైన ప్రవాహాలలో కొట్టుకుపోకుండా ఉండటానికి కోరుకుంటాడన్నది మనం మర్చిపోరాదు. మానవుడు తన సారూప్యం, వాస్తవిక వ్యక్తిత్వం పోగొట్టుకోకూడదనే విషయం అతనే చెప్పాలని, బోధించాలని (ఈ పదం వాడటం నాకు ఇష్టంలేదు) కోరుతాడు. ఈ యుగ ప్రవాహశక్తిలో తన సారూప్యమే కోల్పోయిన ప్రజాసామాన్యంలో కళాకారుడు నవ్వులపాలు కావటానికి ఇదీ ఒక కారణమే అనుకుంటాను. అందుచేత, దృఢమైన నమ్మకాలతో ప్రబలంగా తను తానుగా ఉండాలని ప్రయత్నిస్తున్న కళాకారుడు అవహేళనకి గురి అవుతాడు. (సర్ హెర్బర్ట్ రీడ్ చెప్పిన) 'అన్ ఏస్తటిక్ ఎడ్యుకేషన్' అబ్బటానికి గుడ్డిగా తెరిచి ఉన్న కళ్ళు చాలు; ఇదీ ఒక కారణమే. 'లాండ్ స్కేప్' లు వాస్తవికంగా, సహజంగా చిత్రించిన కొరో తన సమకాలికులు సరైన ఆదరణ చూపనందుకు ఎంత కష్టపడ్డాడో మనకు బాగా తెలుసు. తమ సృష్టి విషయమై తగినంత ఆదరణ లభించకముందే చనిపోయిన వాన్‌గో, గోగన్ వంటి 'ఇంప్రెషనిస్ట్'ల బాధ కూడా మనకు తెలిసినదే. ఈ మహా కళాకారులు వాస్తవిక ఆకారాలను వదులుకోలేదు కాని అప్పటికీ వారి కాలం ప్రజలు వారి విశిష్టతను గుర్తించలేదు.


ప్రాచ్య ప్రాంతాలనుంచి వచ్చిన యువ కళాకారుడిని కాబట్టి నామీద పాశ్చాత్య ప్రభావాలని కొలిచి చూడాలని ఉంది. తూర్పు మనిషి కళాదృష్టి, భావాలు పశ్చిమదిక్కు వారికి సంబంధించిన వాటితో పోల్చి చూస్తే చాలా భేదం కనిపిస్తుంది. రోమన్, గ్రీక్ (చివరి దశం) శిల్పాలు వీక్షిస్తే పాశ్చాత్యులు మూలానికి అన్నివిధాలా సరిపోయే ప్రతిరూపం సృష్టించాలని ప్రయత్నించేవారని గ్రహిస్తాము. తనకు బాగా పరిచయం ఉన్న వస్తువు ప్రతిరూపం నిర్మించి ప్రేక్షకుల కంటికి ఆనందం కలిగించాలని కళాకారుని లక్ష్యం. సజీవ స్వరూపాల బాహ్య సౌందర్యాన్ని కొట్టవచ్చేటట్లు సంగ్రహించిన వారు ఈ కళాకారులు. ఈ స్వరూపాల ప్రతిబింబాలు నిర్మించటం తేలిక కాదు; సందేహంలేదు. ఇటువంటి పనులకి, సంవత్సరాల సాధన, శిక్షతో ఏర్పడిన నైపుణ్యం, పనితనం అవసరం. కాని కళ పనితనం కాదు, కసీసం పనితనం మాత్రమే కాదు. మానవుల కొలతలు తీసుకుని ఒక శిల్పం చెక్కెయ్యలేరు. ఒక వస్తువుయొక్క వెలుపలి ఆకారానికే కాక లోపలి స్వభావం, గుణం వీటికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలన్న నమ్మకం ఉన్నప్పుడే కళ సజీవంగా ఉంటుంది. వస్తువుకీ ఒక సారూప్యం ఉంది. ఈ విషయంలో మొత్తానికి పడమరమీద తూర్పుదే పైచెయ్యి. తూర్పు కళాకారులు దృష్టి ప్రధానమైన ఆకారం భేదించి లోపలి ఆధ్యాత్మిక, శాశ్వత ఆంతర్యాన్ని బయటికి తీసుకురాగలిగారు. నాలుగువేల ఏళ్ల క్రితం ఈజిప్టువారు, భారతీయులు చిత్రాలు తయారుచేశారు, శిల్పాలు చెక్కారు. నమ్మ శక్యంకానంత అందం కల, శాశ్వతంగా ఉండిపోగల నిర్మాణాలు చేశారు. గ్రీక్‌లు, రోమన్‌లవలె వస్తువుయొక్క బాహ్య స్వరూపం చిత్రీకరించే బదులు లోపల సౌందర్యాన్ని, శాశ్వత గుణాన్ని బయటికి తీసుకువచ్చారు.

పాత జపాన్ చిత్రపటాలు చూశారనుకోండి, ఆత్మను కదిలించివేసే ఆ లావణ్యవతులైన వనితల ఇంద్రియానుభోగ్యమైన సౌందర్యం మిమ్మల్ని స్తబ్ధుల్నిగా చేస్తుంది. నగలతో అలంకరించుకున్న భారతీయ దేవతలు, రాజులు, కాల్పనికంగా శైలి సాక్షాత్కరించినట్లున్న వారి నిత్య జీవితంలోని దృశ్యాలు, రసపూరితమైన ప్రకృతి దృశ్యాలు, అద్భుతంగా అలంకరించిన భవంతులు—ఇవీ అంతే. స్ఫటిక వంటి వాటి సౌందర్యం, అనంతమైన ఆనందం ముందు మీరు అతి స్వల్పులనే భావం కలుగుతుంది. చైనా 'సిరామిక్' పాత్రలు, పర్వతదృశ్యాలు మిమ్మల్ని అయోమయంలో పడేస్తాయి. ఈ తూర్పువారు తమ సృష్టులను ఏవిధంగా భావించుకోగలిగారో మీరు వూహించలేరు కాని గ్రీక్‌లు వస్తాదులనీ, గణికలనీ వాడి, కండలు ఉబికే పురుషుల నగ్నశరీరాలనీ, వీనస్‌లనీ ఎలా చెక్కారో అర్థంచేసుకోగలరు. అదే, తూర్పు నుంచి వచ్చే ఆ మసక ప్రకృతి—దానిని అర్థం చేసుకొనటం కష్టం. భారతీయులు ఈ దృష్టి సంబంధమైన ఆకారాలని స్వీకరించరు.

ఇవి ఎప్పటికయినా నశించేవని వారికి తెలుసు. ఇదే మేము 'మిథ్య', 'శూన్యం' అంటాము. భ్రమ అన్నమాట. ఈ సాధారణ భ్రమల భావాలని, నిజాలని అతిక్రమించి ప్రకృతిలోని సజీవా జీవాలలోని అమర్త్యతని చెక్కి, చిత్రించటానికి ప్రయత్నించారు కొందరు. మనిషే మిథ్య కాబట్టి ఈ సత్యాన్ని అతిక్రమించాలని కోరారు. పాశ్చాత్యులు మానవ శరీరాకారాన్ని ఆరాధించి, దానిని కళతో బంధించివేద్దామని ప్రయత్నించారు. ఒకటి కంటికి ఇంపుగా ఉంటే రెండవది అంతర్చక్షువుకి హాయిని కలిగిస్తుంది.

అవును, ఇదంతా నిజం. ప్రపంచం సంక్షోభించిన కొద్ది కాలంలోనే పతనం ఏర్పడుతుంది. మానవుడు స్థిర ప్రకృతి కలవాడు కాదు. మొదట మొదట అతను అన్నిటినీ స్వయంకృతమైన విజ్ఞానం—శాస్త్రం—తో జయించాలని ప్రయత్నిస్తాడు. దానిని సాధనంగా, ఆయుధంగా వాడుదామనుకుంటాడు. నిజంగా మానవుని స్వభావం ఎంత విచిత్రమైనది! శాంతి సమయాలలో గడించిన విజ్ఞానంతో జీవన వినాశకములైన ఆయుధాలని కనిపెట్టాడు. ఈ శాంతి యుగమే సమృద్ధితో నిండిన యుగం. యుద్ధకాలం వంటి ఆయుధాలు వినియోగించే సమయం వచ్చేసరికి—అదే మానవుడు!—శాంతికోసం ప్రయాసపడ్డాడు. ఎంత విచిత్రం! నేను, "ప్రాణం తీసే వాటి గిర్వంగి" అని పిలిచే ఈ ప్రపంచంలో అన్నీ క్షీణించిపోయాయి. మానవుని జీవితం, సమాజం బాహ్యాకారంగా విరుద్ధంగా ఉండిపోయాయి. కళాకారుడు ఈ అంశాన్నే చిత్రీకరించటానికి ఇష్టపడ్డాడు—ఇదే విజ్ఞాన, విషాద యుగం.

ఇప్పుడిక, యుద్ధానంతర పేరిట ఎక్కువగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య కళాకారుడు ఈ విషయం గ్రహించాడు. తన గ్రీక్, రోమన్ పూర్వుల లక్ష్య సిద్ధాంతాలు, క్రైస్తవ మార్తులు, గద్దెలున్న పురుషుల కళారూపాలు, వీటిల్లో అసంతృప్తి కలిగింది. ఆర్థికాభివృద్ధి, వైజ్ఞానికాభివృద్ధి, సమాజాభివృద్ధి పారిశ్రామిక యుగం యొక్క యాంత్రిక సంకీర్ణ ప్రభావం కళ్ళారా చూశాడు. ఇదంతా తన సాధనంలో వ్యక్తపరచాలనుకున్నాడు. అందుకోసం, ఒక క్రొత్త చిత్రలేఖనం, శిల్పం, సమ్మేళనం సృష్టించవలసి వచ్చింది. వీటి ద్వారానే కళాకారుడు జీవితంలోని తన అనుభవాలు నిండుగా, వైవిధ్యంతో చెప్పగలిగాడు. కొన్ని చిత్రలేఖన వర్గాలు ఏర్పరచారు. ఇంప్రెషనిజమ్, ఎక్స్‌ప్రెషనిజమ్, క్యూబిజమ్, పోలిజమ్, ఫ్యూచరిజమ్, అబ్‌స్ట్రాక్ట్ ఎక్స్‌ప్రెషనిజమ్, దడాయిజమ్, సర్రియలిజమ్, ఇంకా విస్తృతలిజమ్ మొదలైనవి. ఒక్కొక్క వర్గం ద్వారా ఒక కొత్త ఊహని వ్యక్తపరచగలిగాడు. పాశ్చాత్య కళాకారుడు ఒక 'విశ్వభాష' సృష్టించగలిగాడు. ఒక కొత్త సాధనంతో ఈ శతాబ్దం భాష మాట్లాడగలిగాడు. ఈ విషయంపై ప్రపంచంలోని కళాకారులంతా ఇతనికి రుణపడి ఉన్నట్టే. తూర్పు నుంచి వచ్చే కళాకారుడు పశ్చిమ చిత్రలేఖన వర్గాలని నిశితంగా అనుశీలించిన తర్వాత మరింత శక్తివంతంగా, విలాసంగా, కవితాదృష్టితో తన భావాలని వ్యక్తపరుచుకొనగలుగుతాడని గట్టిగా నమ్ముతాను. ఎందుకంటే, ఇతనిలో ఎలాగా ఒక ప్రత్యేకమైన వైదిక గుణం, జాతీయ కళాశైలి—ఇవి యదృచ్ఛంగానే కాక స్వాభావికంగా స్వచ్ఛమైనదీ, జాతీయమైనదీ కూడా—ఇమిడి ఉన్నాయి. ప్రాగ్దిశ నుండి వచ్చిన కళాకారుని పరమ కర్తవ్యం, పశ్చిమ కళా విభేదాలని నేర్చుకుని, లక్ష్యం చేసుకుని తన కళకి వినియోగించి ఒక కొత్త స్వంత భాష మాట్లాడటమే అవుతుంది. అప్పుడే ప్రాక్పశ్చిమ కళలోని ఉత్తమ అంశాలు కలుస్తాయి. (ప్రాక్పశ్చిమ విభేదాలు కేవలం చిత్రలేఖన వర్గాల కోసం చెప్తున్నాను.) ఈ లక్ష్యం కోసం తూర్పు పడమర ప్రదేశాలలో కష్టపడి, భావయుక్తంగా కృషి చేస్తున్నారు. ఇదొక పెద్ద పరిశోధన—సమైక్యత కోసం అంతర్జాతీయాన్వేషణ. ఈ లక్ష్యం నాముందు పెట్టుకుని నా పని నేను చేసుకుంటూ వచ్చాను. నాకు కావలసిన పదార్థాలు తీసుకుని లక్ష్యంలేనివి తప్పించివేశాను. అదృష్టవశాత్తు, ఇక్కడ వేసిన నా 'అబ్‌స్ట్రాక్ట్' చిత్రంలో భారతదేశానికి ప్రత్యేకమైనవయు, సామాన్యంతోపాటు పాశ్చాత్య వర్గాలలో సామాన్యంగా కనిపించే గుణాలు—ఆకారం యొక్క తుల్య దృఢత్వం మొదలయినవి—కనిపించినట్లయితే, ఈ యుగంలో, ఈ తర్క విజ్ఞానపూరితమయిన ప్రపంచంలో విజయం సాధించినట్లే భావిస్తాను. —[ది కామన్‌వెల్త్ స్కెచ్‌నుంచి]



శృంగార నైషధము సుపరిష్కృత ముద్రణము

శ్రీ నిడుదవోలు వేంకటరావు

క్రిందటి సంవత్సరము (1963) భారతిలో శృంగార నైషధము ద్వితీయ ముద్రణమున పూర్వ గ్రంథము యథాతథముగా ముద్రించినందున, భాషా సాహిత్య ప్రపంచమునకు కొన్ని లోపములు కలిగినవని వివరించితిని. భాషా విషయములో కేవలము సంజ్ఞామాత్రముగా, నైషధమునుండి తెలియదగిన వ్యాకరణ ఛందో విషయములు కొన్నిటిని యున్నవి. వానిని పూర్వ లాక్షణికులు సంగ్రహించి యుండలేదు. ప్రస్తుత ముద్రణమున యవి లేవు. అట్టి నాలుగు గొప్పలయిన పాఠభేదములను చూపుచు, శృంగార నైషధము సుపరిష్కృత ముద్రణ ఆవశ్యకతను నిరూపించుటకు ఈ వ్యాసమును వ్రాసితిని.

1. తృతీయ నకార లోపము :

సూత్రిచే—సూత్రుచే.

నైషధము—3 వ పద్యము.

ఉ. హాటక గర్భు చేత కమలాసనుచే పటురాజ్య సంపదం
గాటక వీథి కా స్మృతి నిగామ చతుశ్శ్రుతి చేర దేవతా
కోటికిరీట సంఘటిత కోమల పాద సరోజు చే జగ
న్నాటక సూత్రిచేత కృతినాథుడు గాంచు చిరాయు
రున్నతుల్ (1—3)

ఇందు వ్రాత ప్రతులు—'జగన్నాటక సూత్రిచేత'' అని యుండు. ఇచట తిమ్మకవి 'సూత్రుచేత'— అను పాఠము చూచి ఈ క్రింది లక్షణము చెప్పినాడు.

గీ. అరసి తృతీయాసమాస విభక్తులకు నెల్ల
గుణము మధ్య నకారంబు దొలగు చుండు
రాముచే రాము కొఱకు శ్రీరామునకంటె
రాముగూర్చి రామునందు (రాజభూష).

'సూత్రుచేత' అను తిమ్మకవి పాఠము బాల వ్యాకరణముచేత సాధ్యమే. సంధి. 22 వ సూత్రమును చూచిన ఋకారాంత స్వరలోప మందినది కనుక.

తృతీయకు నకార లోపము జూపుచు, నైషధ పద్యము ననుసరించి తెనాలి రామకృష్ణకవి పాండురంగ మాహాత్మ్యమున ఈ క్రింది పద్యమును రచించి యున్నాడు.

మ. సూత్రిచే మిఱు గంద వెలుగొత్తువైన మొఱువైన
బోడుచే
ఘ్రాణము యాత్మునిచే ఘనపావన శౌరిచే సరస్వతీ
ముద్రిత వక్త్రుచేత గల వేలుపుల చేష్టలే విహారిచే
దారిద నిమావిధునుండు గనునా యువు శ్రీయు విరంత
రాయమున్.

ఇందు విశేష మేమనగా, నైషధముననుసరించిన నవ లాలికయందు మాత్ర పద్యము—రెండును గ్రాహ్యమ్ములగునే.

2. పొల్లు నకారము నిల్చుట :

శా. భారద్వాజ ముని గోత్రుని యథాపస్తంభ సూత్రులు వి
ద్యారాధన ఘనుండు నారయకుం బద్మావతీ ధీమంతకున్
గారాబైన తనూజు నన్నయము శ్రీనాథాఖ్యునిం బిల్చి గం
భీరం బొప్పగ గౌరవించి పలికెన్ గంభీర వాక్రౌఢిమన్.
(1—12)

ఈ పద్యమును తిమ్మకవి నకారపు పొల్లునకు నుదాహరించినాడు.

వారి పాఠములు:

శ్రీనాథాఖ్యునిం బిల్చి—అనుటకు శ్రీనాథాఖ్యు బిల్పించి అనునవి వీనిలో పూర్వ పాఠములో సరియైనవి. మొదటి దానియందు స్వర్ణము గా 'న' యొకటి గలదు. ద్వితీయ పాఠము 'పిల్చి' అనునది గౌరవ సూచకముగాదు. 'పిల్పించి' అనుటలో ఉపాసించు అను అర్థము వచ్చును.

ఈ పద్య వ్యాఖ్యలో తిమ్మకవి చూపిన 'పొల్లు నకారము' నిల్చుటకుదాహరణము'' అను వ్యాకరణ ఛందో విశేషము చూపబడలేదు. ఇది రెండవ పాదమున కున్ అనునది,

నకారముగా నిల్చి, శ్రీ నాథాఖ్యు అని 'నా' కు యతియైనది.
వ్యాఖ్యాతయిట్లనెను:

'ప్రౌఢిమ—ముగ్ధిమ ప్రౌఢిమ ఇత్యాదుల యందు ఇమనిచ్ ప్రత్యయము మృగ్యమని వామనోక్తి'' అనుట సరి కాదు.

ప్రౌఢిమ శబ్దమును, రాఘవ పాండవీయ కారు డిట్లు ప్రయోగించి యున్నాడు:

సీ. పా. అందు మద ప్రౌఢి మందాటక మహేభ
హరి శతాంగ సమృద్ధిఁ గరము మించు
(2—15)

ఇందు రామాయణార్థమున
ప్రౌఢిమం దాటక—అనియు (తాటక)
భారతార్థమున మద ప్రౌఢి—మద ప్రౌఢిచేత—మంద
మందముగానట్లు—అటక—చరించు చున్న
మహేభ—గొప్ప యేనుగుల అని పదచ్ఛేదము.

3. సత్యసంధి (క్త్వార్థకము)

సీ. కోరి లీలాగేహ కుడ్య తలంబుల
వ్రాయుదుర స్సరేశ్వరుని మూర్తి
వ్రాసి కన్యాత్య గౌరవము పేసర వోవ
దర్శింతు రన్యోన్య తరళ దృష్టి
దర్శించి యతనికే దగుదునో తగనో యం
చించుకించుక సంశయింతు రాత్మ
సంశయించి కరాంబుజములఁ గ్రొమ్మించుట
ద్దము లెత్తి చూతురు తమ్ముఁ దారు''
(1—70)

ఇది ముద్రిత పాఠము. సూరన కవి సంశయ విచ్ఛేద మున మూడవ పాదమున పాఠ మిట్లు గలదు.

''దర్శించి యతనికేఁతగుదునోతగ నొయ
వించు కించుక సంశయింతు రాత్మ''

ఇందు— తగఁదునో తగనో అని, ఇంచు కించ క సంశ
యింతురాత్మ'' అని పదచ్ఛేదము.

అని + ఇంచుక— అనించుక ఇట్టి యిత్వ సంధినీ సమ ర్థించుచు సూరకవి లక్షణ మిట్లు వ్రాసియున్నాడు.

గీ. ఇడగ వచ్చును వ్యస్తుపై నిత్వసంధి
మాత్ర మొక్కొక్క చోటను మట్టుమీఱి
ఆ. వె. [1]గొలుతు సఘ మడంప గోరిందు శేఖరు
నన్నయట్టు కవిజ నానుమతిని (1—14)

సూరకవి కాలమున 'వినించుక' అను పాఠమే యున్న ది. తరువాతి కాలమున ప్రాత ముద్రణములలో నున్నది. బాల వ్యాకరణాను సారముగ పరిష్కర్త లీ మార్పు గావించిరి.

సూరకవి నైషధ ప్రయోగమే గాక—
(1) నా కందిమ్ము-విరాట. (2) ఎరిగించిపుడే—తిక్కన ఉద్యోగ. (3) చూపిన కులుడు—రాఘవ పాం. 475. 4) చించిన్ను—ఆము 6—85. (5) అడిగిచ్చు- విజయ 1—44. (6) నిగిడిరు వైపుల శుద్ధాంధ్ర రామాయణము—అను ప్రయో గములను చూపియున్నాడు. భారతమున 'ఎరిగించిపుడే' అను పాఠము ముద్రణమున 'ఎరిగించితగన్' అని మారినది.

4. మిశ్ర సమాసము.

తే. గీ. లలన లజ్జా సరిద్దుర్గ లంఘనమున
రాజు హృదయంబు జొచ్చిన క్రమముఁ జూడఁ
దరుణి మారంభ పరికల్పితంబులైన
వలుద కుచ కుంభముల ప్రభావమున జూవె.
(1—85)

ముద్రితమున—వలుద కుచ కుంభములు—వేరు వేరుగా ముద్రితము లైనవి. కాని ఇది ఏక సమాసమని సంస్కృత శబ్దములు తెనుగు శబ్దములతో సమసింపవచ్చునని సూర కవి ఈ క్రింది లక్షణము నిచ్చి, పై నైషధ పద్యమునే యుదాహరించియున్నాడు.

ఆ. వె. కర్మ ధారయంబు గావించుతరి నకా
రాంతమైన యట్టి యాంధ్ర పదము
సంస్కృతంబు తోడ సంధి సేయుగవచ్చు
జిరుత శిధరించె శివుడనంగ. (1—31)

తన లక్షణమునకు లక్ష్యములుగా నైషధ పద్యమునే. గాక (1) మూడగ్నులు—భార. ఆది 2 ఆ. (2) అన్నున బ్రహ్మ చారి-భార-ఆర 3 ఆ. (3) ఎం. తగుమతులు—(ఉద్యోగ—1 ఆ (4) పెరపురాశి—ఆముక్త 1—53 (5) పతిడెందము కవి కర్ణ 3—211. 6) చిన్ని రామచంద్రుడు— రాఘవ 2—8. (7) విరిసరములు—పారిజా 212—. (8) చిరుత మాతము—సారంగ. ముద్రితమైన నీ సమాస విషయ ప్రస్తావనయేలేదు.
వలుద కుచ కుంభములు వేరు పదములైన 'వలుద' కన్వయ మెట్లు? ఇది వైరి సమాసమను తలంపున నిట్లు ముద్రిత

---

1. సూరకవి లక్షణము తేట గీతి రెండు పాదముల లోను, లక్ష్యము, ఆటవెలది రెండు పాదములలోను వ్రాయును.

వ్రా యుండును. ఇట్లే పారిజాతాపహరణమున 'విరిసరములు' "విరుల సరులు"గా ముద్రణమున మారినది.

5. హలంతలములు తేల్చి పలుకుట

గీ. ఒగి హలంతము లొకకొన్ని యూఁదుచోట
తేల్చి పలుకంగ వచ్చును తెల్లముగను
చేసెను సపర్య త్యాగి నింద్ర చితుని తండ్రి
యబ్ధి తేజాపరంపర కప్ప యుట్లు. (1—60)

హలంతములైన—సపృత్, లప్సరాంభస్—అను శబ్దము లకు సపృత్తు—అప్సరాంబువు—అనునవి యాదేశము లగును. పైపద్యమున నీ రెండును—తేల్చి పలుకు ట్లు పలుకుట్లైనవి యా క్రింది రెండు ప్రయోగము లిచ్చి యున్నారు.

నను కర్తృ క్వాని నైక నిషృతుడనై— (2—21)
లప్సరాంభసులు యోగ్యులనునట్లంగి (2—49)

ఈ విషయము ముద్రణమున లేదు.

6. అగునేని - అగు యేని

గీ. అను సంబంధ వాంఛ నాక గును యేని
యను సంబంధ వాంఛ నాకగును చూపె
చలు సందేహ వక్ర భాషణము లింక
దరళ చక్రాంగ పథః పతంగ చక్ర— (2—71)

ఈ పద్యమును తిమ్మకవి సూరకవు లిద్దరును నిచ్చి యున్నారు.

తిమ్మకవి: గీ. ఇమ్ము మీర భవిష్య దర్థమును దెలుపు
పదములగా మీఁదనేని యున్నదము నిలుపు
నపుడు సంధులనగునేని యగు యేని
యనగ నొప్పు (నగేంద్ర కన్యాధినాథ).
(2—50)

సూరకవి: ఏక వారార్థ సంప్రాప్తి హేత్వకార
మొనసి యుండుంటఁ గొల్వరే ననెడుచోట
నెరగ వచ్చును గొల్వర యేని యనుచు
(భాను శతకోటి సంకాశ పార్వతీశ). (1—8)

ఇరువురును పై పద్యము నీ క్రింది పాఠముతో నిచ్చి యున్నారు.

గీ. అను సంబంధ వాంఛ నాకగునయేని
యను సంబంధ వాంఛ నాకగును చూపె
చాలు సందేహ వక్ర భాషణము లింక.
తరుణ చక్రాంగ పథః పతంగ చక్ర.

ముద్రితమున 'తరుణ' కు బదులుగా 'తరళ' కలదు. అంతేకాదు—దాని వ్యాఖ్యలో నిట్లున్నది.

తరళ, వక్రాంగ, పథఃపతంగ చక్ర—
తరళ—మీయు నంశయమునగా చక్రాంగ హంసా—పథఃపత
చక్ర—నీటి పక్షులలో ఇంద్రుడా (లేక వక్రాంగ. చక్ర—
హంస శ్రేష్ఠుడా) (పుట 116). పై పద్యమున 'తరళ' సంబోధనమున కందర్భ మెట్టిదో ప్రాజ్ఞులు విచారింతురుగా

7. ప్రతిఘటించు - ప్రతిఘటియించు

క. ప్రతిఘటించె ననెను పట్టునఁ బ్రబలిన
యుండె ననఁ దెల్ల నెల్లెడమునఁ
భానుకోటితోడఁ బ్రతిఘటియించెను
హారుని దివ్యతేజ మున్న యట్లు— (1—1

అని సూరకవి లక్షణము వ్రాసి నైషధమునుండి ఈ పద్య ముదాహరించి యున్నారు.

క. అరయు నీ తేజమునకు
గాలిమగు నేకులంబా గాంభీర్యమునన్
దారాపతి గన్న పయః
పారా వారంబుతోడ ప్రతిఘటియించెన్. (4-

ముద్రితమున "అరయునీయుదయమునకు "పి: బు"అని యున్నది. 'ప్రతిఘటియించు' అను శబ్ద విశేషమున వ్యాఖ్యలో లేదు.

ఆంధ్ర భాషా భూషణ కారుడు అనుప్రాస లఘు క్షరములమీదగాని వికల్పము పుట్ట దన్నాడు. చతురక్షర మీద కూడ నుండవచ్చును అని వ్రాసియున్నాడు.

8. ఏని - ఏ

'ఏని' లోని 'ని' లోపమునకు సూరకవి—శ్రీ నైషధ పద్యము లిచ్చి యున్నారు.

ఉ. హాలహలం ద్వయంబు గుణౌంబుధి పుట్టె వినీలపాం
బ్యాలతోడ నందొక విషంబును వేలుపు ద్రింగెనెం
వేలుపులోరి వ్రై యనుభవించిన రెండవ ది విషం

తిమ్మకవియు, నీ లక్ష్య లక్షణముల నిచ్చియున్న ప్రస్తుత ముద్రణమున—

"ఎండటో వేలుపు లరిప్రై" అను పాఠము వ్యాఖ్యానమున "ఎండటో వేలుపులు—పిప్పిఁదది దేవత మందిరమో" అని టో పాఠమే కలదు. వ్యాకరణ నిరే

9. జాత్యేక వచనము

సూరకవి.

తే. గీ. ఎన్న జాత్యైక వచనముల్ కొన్ని గలవు
నాని వివ్వరతు తెలుగు వలయు గృహుం

ఆ. వె. హాంస దివిజకేళి యస్త్రైత్తి చూచిరి
యుషం దివి జవర్య లన్న యట్లు—

అని లక్షణము చెప్పి దానికి లక్ష్యముగా నైషధము నుండి ఈ క్రింది పద్యముదాహరించినాడు.

సీ. భక్తిఁ బ్రదక్షిణ ప్రకంబులఁ జేసి
రాశుశు క్షణికీసు పాసనంబు
సంతుక గ్రంధి కల్యాణ క్రియాచార
మాచరించిరి మందహాస మెసగ
నక్షైత్తి చూచిరి యాకాశ మండలా
స్వాన సంవాసి సౌల్యాన పాది" —

ఇందు 'చూచిరి' అను క్రియ బహు వచనము. 'ఆస్త్రైత్తి' అనునది ఏక వచనము. ఈ వ్యాకరణ విశేషము ముద్రణమున లేదు. ఇంతేకాక తొలి పాదమున ముద్రణములో—

"చేసి రాశు శుక్షణికి సుపాసనంబు" అని కలదు. టీకలో కూడ ఆశుశుక్షణికిన్=అగ్నికి అని యున్నది. కాని సూరకవి పాఠము ఆశుశుక్షణికీ నుపాసనంబు"

ఆశుశుక్షణికి ఉపాసనంబు—కన్ ఇచ్చుటకు అని సమంజస మైన యర్థమందు గలదు.

ఇచ్చుటకు 'సి' యాదేశంబగుట గదా—విశేష మేమనగా శ్రీనాథుడు ఈప్ అను క్రియా రూప ముపయోగించెనని ముద్రిత పాఠము వలన తెలియదు.

పై నిక్షేపములు పరిశీలించిన, మన లక్షణ గ్రంథ కర్తలు చేసిన భాషా పరిశోధన ఎంతయు శ్లాఘనీయ మనక తప్పదు. పై వానిలో కొన్ని ప్రౌఢ వ్యాకరణములు యుండున్నవి. కాని, ప్రాచీన కావ్య వ్యాఖ్యానములయందు—వానిని సమాహ రించుట వలన మన భాషా చారిత్రక పరిణామ మెరుగుటకు నసువు పడును—లాక్షణికులు—నాటనరకు పద్యపాదములనుదాహ రించుటచేత, పాఠభేద నిర్ణయము నకు నవి తోడ్పడును— అట్టివి పైని వ్రాసి యున్నాను. వ్యాస విస్తర భీతి తక్కి నవి చూపలేదు.

1. నూఁబిడి—నూఁటిడి :

మ. ఎను విధీ హారి లెల రత్నమయ పాత్రోద్బంగ
భాగంబునన్
గడుగారా మెనరన్ ఘుషింకనకు ఎంచన్నాభియ లుప్
కమ్మగా
బిడితోఁగూడ సుధాంశు బింబము సర్పిః పాయః
సాహారముల్
గుడువం బెట్టెను బంతి పూర్ణముఖ వాకోలంబు
లేవారంగ్.
(8—198)

ఇది ముద్రిత పాఠము. ఈ పద్యమునకు పూర్వ పూర్వతర ముద్రణములలో

మ. ఉడు వీథీ..........
...................కమ్మగా.
టిలో గూడ శశాంక బింబమను వేంచం బా లనివా మున్.

అని పాఠమున్నట్లు వ్యాఖ్య (746 పుట) లో గలదు. వ్రాతప్రతులలో నీ పాఠము పూర్వముద్రణములలో నున్నట్లే యున్నది. వ్యాఖ్యాత లీ పాఠము సత్యజించుటకు గారణ మిట్లు వ్రాసియున్నారు.

"బింబమను—అను—అనెడు—ఇది తద్ధర్మార్థక విశే షణము. నేతితో నన్వయించును. దీనికి పాయ సాహారములతో నన్వయములేదు. మరియు 'నేయిన్' ద్వితీయయని 'నేతిన్'' అనవలయును. ప్రథమ యేని యుచిత లోపము అసమర్థము కావున ఈ పాఠము శ్రీనాథ కవిదని విశ్వసనీయము కాదు.'' ఇట్లు వ్రాయుటయేగాక యతి నిర్ధారకమైన పాఠము మార్పు చేసి, నూఁబిడి' అను క్రొత్త శబ్దమును సృష్టించిరి. ఇది యెంత సాహసమో పాఠకలోకము నిర్ణయించుగాక.

'నూఁటిడి' అను పదము శ్రీనాథునిదే. ఆతడు హర విలాసమున నీ పదము నుపయోగించియే యున్నాడు. చూడుడు

సీ. ఉంద్రవాళ్ళ 'నూఁటిడి' పుంభేక్కు లవ చెవె
యనటి పండ్లుం బూరియులు పృథుకము
(6—55)

నైషధమునందు వలె యతి నిర్ధారకముగా నీ పదము భీమా భ్యుదయమునను గూడ గలదు.

ఎ. ఇది లమ్మాని కుపాయనంబుల మనో భీష్టంబుగా నారి యులో
వదలు...........
...........కమ్మ పాటల్లు నూఁ
టిడులన్ దోసెలు నప్పముల్ సుకిలులన్ హేర
ళమ్మై కన్పడన్— 2. ఆశ్వాసము పుట 32

చాలాచోట్ల, సూర్యరాయ నిఘంటువున—వేదమువారి ముద్రిత పాఠములే గ్రహింపబడినను, వాఙ్మయ సంపుటము (తెలుగు) 819 వ పుటలో 'సూటిడి' అను పాఠముతో నా ఘన్నాము నొద్ద నుదాహరింపబడుట ప్రశంస్యమే.

ఇక 'నేయున్' అను పదమునకు 'నేలిన్' అని ద్వితీయ యుండ వలె ననుట సరియా యనునది విచారింతము.

ఈ క్రింది పద్యమున 'నేలిన్' అని యుండవలసిన చోట ప్రథమా స్థానమున 'నేయి' పదమే ప్రయుక్తమై యున్నది.

క. ఈ యుద్ధము విచ్చయమునగ
బోయక వేరొక్క నుడువు సేయుట యెల్లన్
పయోల బూది వేల్చిన
నేయిని గోలియును మీద నిప్పుల వెల్లన్''

మడికి సింగన వాసిష్ఠ రామాయణము (4—66)

2. చెప్పగాన్—చూడఁగన్ :

ము. పా. పెద్దన మంత్రితనయుడు మామిడన్న సుతుఁడే
తన్మాత్రుఁడే చెప్పగాన్— (1—27)

ఉ. పా. పెద్దన మంత్రితనయుడు మామిడన్న సుతుఁ డే
తన్మాత్రుఁడే చూడఁగన్.

ఇదియు తిమ్మ కవి పాఠము సరియైనది.

మాద్రి పిన్న కొడుకే తన్మాత్రుఁడే చూడఁగన్ అను తిక్కనగారి ప్రయోగము ననుసరించినది.

3. తోడనగూర్చి—గెడగూర్చి :

ము. పా. తొయ్యలి రాజనందనుని తోడన గూర్చి
దలంచుచున్న— (83)

రి. పా. తొయ్యలి రాజనందనునితో గెడ గూర్చి
దలంచియున్న—

క్రియాపదము 'గెడ కూర్చు' అను క్రియ నువయోగించినట్లు మన కీ ముద్రణమును బట్టి తెలియదు.

గెడ కూర్చు—గెడసేయు— సమానార్థక క్రియలు. ''జత సేయు'' అని యర్థము.

4. అంట్రాయి :

క. భూపాల! మెఱుఁగుఁ బోఁడుల
చూపులకుం దాయు నీదు సొబ గట్లగుటన్
మా పిన్నది యును వింతల
చూపుల నఱగంటవెలను చున్నినుఁ జూచున్

(8—61)

ఇది వేదము వారి పాఠము.

క. భూపాల! మెఱుఁగు బోఁడుల
జూపుల కుందాయు నీదు సొబ గట్లగుటన్
మా పిన్నది యుసి తింతల
చూపుల నరగంట వెలుచు చున్నినుఁ జూచున్.

ఇది శబ్ద రత్నాకర పాఠము.

సాహిత్య సమీక్ష (118—120) లో శ్రీయుతులు దీపాల పిచ్చయ్య శాస్త్రి గారి 'యుసి వింతల' పదముయొక్క విపరీతా సంబద్ధములను వివరించుచు నిట్లు వ్రాసియున్నారు.

''కాంతా జనుల చూపులు అందమైన ఆ నలుని అవయవ ములకు అంటుకొని పోవునట. అట్లంటుకొని పోకుండుటకై దమయంతి యుసితింతల (చంచలములైన, నిలుకడలేని) చూపు లతో చూచినదట. అదీ అక్కడి అర్థము.

''చూపుల కుందాయు'' అను పాఠమున నర్థమే లేదు. అయినను, లోతుగా పద్యార్థమును పరిశీలించి శాస్త్రులవారు పై రీతిని వ్రాయుట యెంతయు పాండితీ స్ఫోరకము—ఇక తాళ పత్రములలో పాఠము శాస్త్రుల వారి యర్థము సమర్థించుచున్నది. ఆ పాఠ మిది.

భూపాల! మెఱుఁగు బోఁడుల
చూపుల కంట్రాయి—నీ దుసొబ గట్లగుటన్
మా పిన్నది యుసితింతల
చూపుల నరగంట వెలుచు చున్నినుఁ జూచున్.

(ఇది కీర్తిశేషులు గిడుగు రామమూర్తి పంతులుగారు నాకు పంపిన నైషధ పాఠములలో నుదాహరింపబడిన వ్రాత ప్రతి పాఠము.) 'అంట్రాయి' అనునది. సరియైనది. అర్థ వంతమైనది. 'అంట్రాయి' అనగా అయస్కాంత శిల— అంట్రాయి—అంటురాయి యొక్క రూపాంతరము.

'అంటురాలను నాయ యస్కాంత గిరుల' అని పండితా రాధ్య చరిత్ర పర్వతి ప్రకరణమున దీనికి ప్రయోగము గలదు. అయస్కాంతము తా నాకర్షించిన వస్తువును తన్నంటుకొని విడకుండునట్లు చేయును. ఈ పద్యమున నర్థ మదే.

నలుని లోకోత్తర సౌందర్య మెట్టిదనగా, నది యువ తుల చూపులను నయస్కాంత శిలవలె నాకర్షించి యంటుకొని పోవునట్లు చేయును. అవి తిరిగి మరియొక పదార్థమును చూడ లేవు. కాబట్టి దమయంతి, నలుని, సూటిగా చూపులు లగ్నము చేయకుండ చలనముగల చూపులతో, సనుమకంటనే చూచు చున్నది అని భావము.

శ్రీనాథుడు మూలమునకు మెరుగు బెట్టిన ఘట్టములలో నిది యొకటి—మూలములో అంట్టారు ప్రస్తావనయేలేదు.

శ్లో. త్వయ్యన్య స్తస్య చిత్తస్య దూరాకర్షం త్వదర్శనాత్
శంకయా పంకజాక్షత్వాం దృగంశే నస్పృశత్యసౌ.
20—44

విలోకనాత్ప్రభృతి త్వయ్యేలగ్నయేవాపి చాక్షుషే
స్వేనాలోక నశంకా చేత్ ప్రత్యయః పరవాచికః.
20—45

పై రెండు శ్లోకముల భావమును నొకే పద్యమున నిమడ్చినాడు శ్రీనాథ మహాకవి.

సంస్కృత నైషధమున, సప్రమాణికమైన [1]ఆంగ్ల భాషాంతరీకరణమును గలదు. అందుండి పై శ్లోకముల భాషాంతర మిం దిచ్చుచున్నాను. ఈ గ్రంథమున మూల నైషధమును గూర్చిన యద్భుత విషయము లెన్నియో తెలుపబడి యున్నవి. ప్రాచ్య విద్వ ల్లోకమున బహు ప్రసిద్ధి వడసినది.

1. Seeing that it is hard to draw back one's heart once set on thee, the lotus eyed maid being afraid casts only a glance at thee.
2. From the moment of seeing thee thou hast been inseperable from her eyes. If there be doubt look for thyself what faith is there in the words of others. 21-45

పై వ్రాతప్రతి పద్య పాఠము ననుసరించిన మనము శృంగార నైషధ పద్య పాఠములో నింకను నెంతయో జాగరూకతతో, సూక్ష్మముగా పరిశీలింపవలయునని స్పష్టమగుచున్నది.

నల దూత్యమున గల ఈ క్రింది పద్యమునకు మూలము లేదు.

ఉ. వాని ప్రశంస సేయఁదగు వాఁడు కృతార్థతముండువానిచే
నీ నిఖిలంబు పావన మహీన కృపావిభవం బెలర్పనె
వ్వాని గృహాంగణంబునకు వచ్చెడి ద్రోవ రజంబులందు నీ
మానిత పాదయుగ్మక మనుర్బు ప్రఫుల్ల సరోజదామమున్.
(—4—11)

ఈ పద్య వ్యాఖ్యలో విశేష మేమియు సూచింప బడలేదు. కాని యిందు విభక్తి మూలకమగు నుదాహరణ చ్ఛాయ యున్నది. ఉదాహరణములు స్తుతి రకములు. ఇచ్చట నలుడు లోకోత్తరపురుషుడు—అయినను దమయంతి యంతఃపురమున వర పురుషు నెట్లు ప్రశంసింపగలడు? అందుచే దమయంతిచే శ్రీనాథుడైదు విభక్తుల నిమిడించి ఈ పద్యము బలికించినాడు.

వాని ప్రశంస సేయదగు—ద్వితీయా విభక్తి
వాడు కృతార్థతముండు—ప్రథమావిభక్తి
వానిచే నీ నిఖిలంబు పావనము—తృతీయావిభక్తి
గృహాంగణంబునకు—షష్ఠీ విభక్తి
ద్రోవరజంబులందు—సప్తమీ విభక్తి.

ఇంకను 'నీ మానిత పాద యుగ్మక మనుర్బు ప్రఫుల్ల సరోజ దామమున్' అను చోట వ్యాఖ్యలో ''అడుగులు పద్మముల వంటివిగావున దుమారములో వాని జాడయు పద్మశ్రేణివలెనే ఉండునని భావము'' అని కలదు. కాని ఇచట నడుగులు దుమారములోనివి కావు. అవి ఇసుక ప్రదేశమున అతి స్పష్టముగా ముద్రితములైనవి. చూడుడు—నలుడు దూరగా వేగిన సందర్భము—3 వ ఆశ్వాసము.

సీ. వెలువారు క్రొమ్మించు నిసుపు టడ్డములలో
ప్రతిబింబములు కానబడుట కతన
నిజ తామరయంబులై సీమాంతరంబున
పాద పద్మంబు లేర్పడిన కతన— 3—96

'నెవ్వడో యొక్క మాయావి యేగు దెంచె
నంతిపురమున కనిలోఁగి రబ్జముఖులు''

మను చరిత్రలో దీని ననుసరించిన ''వానిది భాగ్య వైభవము'' అను పద్యమున నిట్టి చమత్కారము గానరాదు.

పై విషయములను సావధానముగ బరిశీలించిన యెడల శృంగార నైషధమున కొక సుపరిష్కృత ముద్రణ మావశ్యమని చెల్లము కాకపోదు. నేను ముందు దాహరించిన రీతిని, సంస్కృత నైషధమునకే, ప్రామాణికమైన ముద్రణము వెలువడినది. అందుముద్రితములైన వ్యాఖ్యానములనుండి కొన్ని విశేషములు వివరింపబడినవి. మచ్చున కొక ఉదాహరణము చూపుచున్నాను. నలుని పూజా సమయమున దైవస్తుతులలో ''దత్తాత్రేయ స్తుతి' మూలమున గలదు. తెలుగున నాస్తులేదు. శ్రీనాథుని కాలమున నంతగా వ్యాప్తిలోలేదు గాని తరువాత తెలుగు భాషలో నీ దత్తాత్రేయ సంప్రదాయమును గూర్చి చాల గ్రంథములు వెలువడినవి. [2]

ఇట్లెన్నియో విశేషములు శృంగార నైషధమునుండి తెలియదగినని కలవు. తెలుగు సాహిత్యమున పెద్దనాది మహాకవు లందరకు నుపజీవ్యమైన లోకోత్తర కృతి సంపూర్ణ సంస్కృత మూలముతో, సాధు పాఠములతో, సమగ్ర వ్యాఖ్యతో, సకల భాషా సాహిత్య చారిత్రక సంప్రదాయ విశేషములతో సుపరిష్కృతమై వెలయుజేయుట కాంధ్ర విద్వల్లోకమును నభ్యర్థించు చున్నాను.

1. Dr. K. K. Haudique — Naishadhiya Charita.
1 st Edition 1934. 2 nd Edition 1961
చూడుడు నా వ్యాసము
2. "Works relating to Dattatreya Cult in Telugu Literature." A Volume of Essays in Philosophy in honour of Prof. T. M. P. Mahadevan.

కలగూరగంప :

'కాల్చిన' - 'గెల్చిన'

★

శ్రీ మంగిపూడి కృష్ణమూర్తి

శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు శృంగారనైషధము నందలి కొన్ని పాఠభేదాలను గూర్చి వ్రాసియున్నారు. (భారతి, నవంబరు 1963) అందులో చర్చింపబడిన పాఠ భేదములలో 'కార్చిన'—'గెల్చిన' అనునది మొదటిది.

''కనక క్ష్మాధరంబు కార్ముకముగా, గ్రహరాజుండు వింటినిగా, మాధవుం డమ్ముగా బురము లన్నిశైకదోశ్శక్తిఁ గార్చిన జోటీశ్వరుఁ డిచ్చుఁ గాత ....''

(శృంగారనైషధం—1—2)

పై పద్యంలో 'కార్చిన' అనునది శ్రీ వేదం వేంకటరాయ శాస్త్రిగారి పాఠం. 'గెల్చిన' అను పాఠం కూచిమంచి తిమ్మ కవిది. ఈ రెండింటిలో 'గెల్చిన' అను పాఠమే సరియైనదని శ్రీ నిడుదవోలు వారి తీర్పు. దీనికి శ్రీ వేంకటరావుగారు చూపిన కారణాలు సంగ్రహంగా ఇవి :--

1. 'దోశ్శక్తితోఁ గాల్చుట యేమి ?' అన్నారు శ్రీ వేంకటరావుగారు. గెల్చుటకే దోశ్శక్తి కావలెనని వారి యభిప్రాయం. శివునకు గెల్చుటకు మాత్రం దోశ్శక్తి కావలెనా ? అని నా సందేహం. ఎందుచేతనంటే ఆ మహాదేవుడు ఏపని చెయ్యదల్చుకున్నా, సంకల్పమాత్రంచేతనే చెయ్యఁగలడు. 'ఉపాంగమాత్ర రచిత బ్్రహ్మాండ సంహారుడు' 1 అయిన సర్వేశ్వరుడికి గెల్చుటకైనను, కాల్చుటకైనను, దోశ్శక్తిని ప్రయోగించవలసిన అవసరం లేదుగదా. గెల్చుటకు దోశ్శక్తి అవసరమైనప్పుడు, కాల్చుటకు కూడా అది అవసరమే. ఎందుచేతనంటే మేరువు వంటి వింటిని, వాసుకి వంటి వింటినారిని, నారాయణుని వంటి బాణాన్ని వదిలి త్రిపురాలనీ కాల్చేడు కాబట్టి, ఆ కాల్చుటకు దోశ్శక్తి అక్కరలేదని చెప్పలేం.

2. ''ప్రకరణము ననుసరించి 'గెల్చిన' పాఠమే యుచితము .... త్రిపుర విజయమున, యుద్ధప్రకరణము లను గూర్చి చెప్పునప్పుడు 'గెల్చు' అను క్రియనే కవు లుపయోగించిరి. కాని 'కాల్చు' అని యుపయోగింపలేదు.' అని శ్రీ వేంకటరావుగారు 5 ఉదాహరణములను ఇచ్చేరు.

నిజమే కొంతవరకు. వారు ఉదాహరించిన పైన కవులు చిమ్మపూడి అమరేశ్వరుడు, కానుకొలను అప్పయ్య, బొడ్డపాటి కొండయ్య, పెదపాటి సోమయ్య మొదలైనవారు -- ఆయా గ్రంథాల్లో త్రిపుర విజయ సందర్భమున 'గెల్చిన' అను క్రియనే ఉపయోగించియుందురుగాక. అంతమాత్రం చేత ఆ పాఠమే సరియైనదని యెట్లు నిర్ణయించవచ్చును ? త్రిపుర విజయమును గురించి వ్రాసిన కవులందరూ 'గెల్చిన' అను క్రియనే ఉపయోగించలేదే. కొందరు 'కాల్చిన' అను క్రియను ఉపయోగించేరు. కొందరు 'కాల్చు' అను అర్థాన్నిచ్చే క్రియను ఉపయోగించేరు. మరి కొంతమంది 'కూల్చిన' అను క్రియ నుపయోగించేరు. వరుసగా ఉదాహరణముల నిస్తున్నాను :--

1. వ్యాసభగవానుని సంస్కృత భారతంలో :

''తతో దేవగణాః సర్వే సిద్ధాశ్చ పరమర్షయః
జయేతి వాచో ముముచుః సంస్తువంతో మహేశ్వరం
తతో౽గ్రతః ప్రాదురభూత్ త్రిపురం నిష్కలో౽
సురా

అనిర్దేశ్యో గ్రవపుషా దేవస్యా సహ్యతేజసః
స తద్విస్ఫార్య భగవాన్ దివ్యం లోకేశ్వరో ధనుః
త్రైలోక్యసారం తమిషుం మమోచా త్రిపురం ప్రతి.

ఉత్క్రోష్టే మహాభాగ దన్మిన్నిషువరే తదా
మహా నార్తస్వరో హ్యాసీత్ పురాణాం పతతాం భువి
తాన్సో౽సురగణాన్ దగ్ధ్వా ప్రాక్షిపత్ పశ్చిమార్ణవే
ఏవంతు త్రిపురం దగ్ధం దానవాశ్చాప్య శేషతః

మహేశ్వరేణ క్రుద్ధేన, త్రైలోక్యస్య హితైషిణా.
(కర్ణపర్వ—34 అధ్యా—శ్లో. 110 నుండి 115)

2. పై సందర్భాన్ని ఎఱ్ఱన రెండుచోట్ల ఇలా వర్ణించేడు :

---

1. (యథావాక్కుల అన్నమయ్య, సర్వేశ్వర శతకం, 1)

సీ. కోదండదీప్యద్భుజా చాపంబు సజ్యంబు
  గావించి వార్ధి మార్గణముగ గూర్చి
హైమవతాస్త్ర సంబద్ధంబుగా జేసి
  పురములు మూటిని బుద్ధి సిలుప
నొక్క చోటికి నప్పుడు గూర్చి
  మనసులను సురలను మొదము చెంది
గెలుపు మంటు నర్గింపవలయు గ్రమంబు
  జగదారి యేసిన దివిజయుతము
తే. గీ. గాంబుధ్ర తయుంబు గలిసి కైకొని నచ్చి
  మాన్పదరగ . . . .
(కర్ణపర్వం—1—293)

వేసతులు, మనుజులను, 'గెలు,గెలు' మన్నారు. కాని
ని శ్చయము మాత్రం కార్చివేసినాడు.

3. 'శ్రీ స్తు గంధసార పరిష్కృత సమంచితసాయక
ప్రయోగస్త మహా ప్రభ్రతయుండు ....'
(భీమేశ్వరపురాణం—1—1)

'శ్రీస్తు .... ప్రభ్రతయుండు'—'విష్ణువునే బాణముగా
ప్రయోగించి త్రిపురంబులను నాశనము చేసినవాడు' అని
శ్రీ బండారు తమ్మయ్యగారి లఘు టీక.

4. మళ్లీ శ్రీనాథుడు త్రిపుర దహన ఘట్టంలో
ఈ విధంగా వర్ణించేడు.

సీ. భస్మరేణు పుంజమ్మె ప్రాకార గోపుర
  ప్రాసాద కుట్టిమ ప్రాంగణములు
మసి బారిదయ్యె నిర్మలకేలి దీర్ఘికా
  విపులిపి కహ్లార కైరవములు
దగ్ధమయ్యెను సమస్త ప్రశస్త మహాస
  భాభ్యంతరాంతః పురాంగణములు
ధూళియయ్యె మారుతో ద్ధూత పుష్పపరాగ
  వాసితా దిశలగు వనచయములు
తే. గీ. కాలకంఠ భుజాదండ గర్వ భార
  కుండలీకృత మేరు కోదండ పరిధి
వలయ నిష్ఠ్యూత కైటభ ధ్వంసిబాణ
  దహన సంధానమునఁ బురత్రయమునందు.
(భీమేశ్వర—4—143)

5. క. ఫాలేక్షణాస్త్ర వహ్ని
  జ్వాలాజాలముల నసురవర నగరంబుల్
  కాలిన నప్పుడు కాటక
  గాలాంత కటను మొకటి కడునొప్పారెన్.
(భీమేశ్వర—4—144)

పోనీ, 'గెల్చిన' అను పాఠాన్ని చూపిన కావ్యమంచి
చిమ్మన అను కృతులలో, ఈ సందర్భంలో ఏ క్రియను
ప్రయోగించేడో చూడండి :

6. క. మలుకుసుడు యొక్క కోలను
  సుతీగా దిగ్రపోళ్ళ నేలఁ గూరిచి కడిమిన్
  మెఱయుచు జేజేగములకుఁ
  గలుగిన పేరిడిన గిబ్బ తత్తడి దొలకున్.
(సీతాసుందరీ పరిణయము—1—19)

ఇక్కడ 'కూరిచి' అని ప్రయోగించేడు.

7. తే. గీ. కదలి దొన పాప నారియుఁ బదపిలేలు
  గట్టు విల్లును దొలివల్కు గమిగుతాలుఁ
  బులుగు దాల్పెల్పు మురిఁకియుఁ బూని కడిమి
  నెయు దిగ్రపోళ్ళ గూర్చిన మేటవేల్ప.
(సీతా—2—120)

8. క. మంపిల్లుఁ జియువ నారియుఁ
  బులుగు సిదము జోడు మురిక్క, పుదమి
              యురదమున్
  దొలుపలుకు వారునంబులుఁ
  జెలఁగఁగఁ దిగ్రపోళ్ళఁ గూరిచిన బలియునకున్.
(ఉచ్చతేసుగు రామాయణం—1—22)

9. పంపె పరిబంటుం ప్రాల్లోక యు
  మ్మెంలూలపును గూర్చిన మేల్చిరుదా.
(అచ్చ. రామా అరణ్య—128)

పై పద్యాలన్నింటిలోను చిమ్మకవి 'కూర్చిన' అను
క్రియనే ప్రయోగించేడు. కాని, 'గెల్చిన' అను క్రియను
ప్రయోగించలేదు. అన్నింటికంటె ముఖ్యమైన ప్రయోగం
ఇంకొకటి ఉంది. చూడండి.

10. క. సిరుల విడు మనసికిపట్టా
  గరువంపు రక్కసుల ప్రోళ్ళు గల్చిన దిట్టా,
  హరువు గొనమ్ముల దిట్టా,
  పురు డెన్నగరాని వేలుపుల తంకట్టా.
(అచ్చ. రామా—కిష్కింధా—1)

పై పద్యంలో స్పష్టంగా, నిస్సంశయంగా, 'గల్చిన'
అను క్రియను చిమ్మకవి ప్రయోగించేడు. ఇది దాని స్థానమున
ఒదుసుకొన్నది.

పై పద్యాలను బట్టి, చిమ్మకవి 'కూర్చిన' ప్రతే

పాఠం గానీ, 'కాల్చిన' అనే పాఠం గానీ, ఇష్టమైనదని తెలుస్తున్నది.

వివేకానంద యతిగీతము

★

శ్రీ దేవరరెడ్డి వెంకటరెడ్డి

జనవరి 64 భారతిలో ప్రచురించిన శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి "శ్రీ వివేకానంద యతి గీతము" లలో ఛందోభంగము కానవచ్చినది. "కవిసమ్రాట్టు" లు ఇంత సాధారణ దోషాల పాల్పడుదురా అని ఆశ్చర్యచకితుడనై సందేహ నివృత్తి కొరకు సవినయపూర్వకముగా వ్రాస్తున్నాను.

ప్రచురింపబడిన పద్యాలు పదమూడు. చివరిది మాత్రము శార్దూలము. మిగతవి సీసములు. ఈ పద్యాల్లో అనేకచోట్ల "యతి" భంగమైంది. ఇన్ని పొరపాట్లకు బాధ్యులు ముద్రాపకులా ? లేక కవిగారేనా ? తోచకుండా ఉన్నది. అయినా అన్నింటినీ అచ్చు తప్పుల క్రింద త్రోసి వేయడానికి వీలులేకుండా ఉన్నది.

యతి భంగమైన పాదాలు ఒకటొక్కటే వ్రాస్తున్నాను. సహృదయంతో పండితులు గమనిస్తారని ఆశిస్తున్నాను.

1. మొదటి పద్యం—రెండవ పాదం—

"ఆ పర్వతోగ్రగరీ ప్రాంతముల యందు ....."

సీస పద్యాల్లో యతి కలువకున్నా ప్రాసయతి వేసుకో వచ్చు. ఈ పాదంలో ఆ—రీలకు యతి చెల్లదు. పోనీ ప్రాస యతి చూద్దామా ప—ప్రా లు ప్రాస స్థానంలో ఉన్నాయి. ఒక ప్రాస కేవలం 'ప' గా ఇంకొక ప్రాస రేఫ సహితమై ప్రాగా ఉన్నట్లయితే ప్రాస యతిగా చెల్లనేరదు. ప—ప్ర లు గణాద్యక్షర యతిగా మాత్రమే చెల్లుతాయి.

2. మొదటి పద్యం—ఐదవ పాదం—

"అచటఁ బుట్టిన దీ కాంతి విపులగీతి."

ఈ పాదంలో యతి గాని ప్రాసయతి గాని లేవు.

3. మూడవ పద్యం—నాల్గవపాదం—

"నాత్మ నిగ్రహమె తద్వననశీలి."

ఇందులో ఏవిధంగానూ యతి చెల్లదు. అయితే ఈ పాదంలోని 'తద్వనన'ను అచ్చు తప్పుగా జేసి "తన్మనన" అని సరిచేసుకోవచ్చును. అప్పు డీవిధంగా తయారవుతుంది.

"....మారిన జననముల్ మరణముల్ గానుండు
నాత్మ నిగ్రహమె తన్మనన శీలి."

అట్లయినా, ఉండున్+ఆత్మ=ఉండునాత్మ అవుతుంది కాబట్టి అధమపక్షంగానే యతి చెల్లుతుంది.

4. నాలుగవ పద్యం—మూడవపాదం—

".... పడక తాతాచార్య వంట వారి ముద్ర"

ఈ పాదంలో ఉండవలసిన నాలుగు గణాలూ "వారి—" వరకే సరిపోతున్నాయి. "ముద్ర" అనే రెండు అక్షరాలు ఎక్కువయ్యాయి. అందువల్ల ఈ "ముద్ర" ముద్రణా దోషమా ?!

5. నాలుగవ పద్యం—నాలుగవ పాదం—

"ఈ కర్మ సూత్రముమ్మ నింతింత తుంచగా
(గ జా నాసిచే ఖండనంబు"

ఈ పాదంలోని ఎనిమిది గణాలలో మొదటి నాలుగు మాత్రమే సలక్షణంగా ఉన్నాయి. మిగతా అర్థపాదంలో మాత్రలు, గణాలు, యతి అన్నీ భంగమైనాయి.

6. ఎనిమిదవ పద్యం—ఆరవ పద్యం—

"....నిరాశ—కును సుదూరస్థుడను నే నగుచు నీవు"

ఇందులోనూ యతి గానీ, ప్రాసగానీ చెల్లలేదు.

7. పదునొకండవ పద్యం—నాలుగవ పాదం—

"...ముడుచుక—పడుకొనుటయు నెల్లయును నవా
సంబు గాగ."

ఈ పాదంలో యతి చెల్లకపోవడమే కాక ఒక మాత్ర కూడ ఎక్కువైంది.

ఇత్యాది దోషాలు కవి సమ్రాటుల లేఖిని నుండి వెలువడ వలసినవి కావు. "యతి గీతము" లో ఇన్ని యతిభంగములు దొరలుట శోచనీయము.

అయితే మకుటంలో అన్నట్లు ఇవి "గీతము" లు అని కవిగారు సమర్థించుకోవచ్చును. కాని, కవిత్వ రచనా జ్ఞానమున్నవా రెవరూ వాటిని సీసపద్యాలు కావనరు. గీతాలకైనా, భావానుగుణమైన లయ ఉండాలని మనవి.

ప్రజాస్వామిక సోషలిజం నిజస్థితి

★

శ్రీ ఎ. డి. ష్రాఫ్

కమ్యూనిస్టు చైనా దురాక్రమణవల్ల మన ఆర్థిక సమస్యలకుతోడు అత్యవసర స్థితి కూడా జత పడింది. ఈనాడు దేశంలోవున్న ప్రధాన ఆర్థిక సమస్యలు ఏనాడో డాక్టర్ దాదాభాయ్ నౌరోజీ, గోపాలకృష్ణ గోఖలేవంటి ప్రాచీన ఆర్థిక వేత్తలు చూపించినవిగానే ఉన్నాయి. అభివృద్ధికాని వనరుల శక్తుల మీద, పెరిగిపోతున్న జనాభా వత్తిడి అనేది కీలక సమస్యగా వారు స్పష్టపరచారు. దీనినే మరొక రకంగా చెప్పుకోవాలంటే, దేశంలో పేదరికాన్ని నిర్మూలించడానికిగాను త్వరితంగా, భారీ ఎత్తున అభివృద్ధిని సాధించడమనేది ఆర్థిక రంగంలో ప్రధాన కర్తవ్యం అని చెప్పుకోవచ్చు. అయితే ఈ పరిణామం ప్రజాస్వామిక పరిధిలోనే జరగాలి. అంటే ప్రజల యొక్క, ప్రజాస్వామిక సంస్థల (ప్రాతినిధ్య సంస్థలు, స్వచ్ఛంద రాజకీయ పక్షాలు, స్వేచ్ఛ కలిగిన పత్రికలు, విశ్వ విద్యాలయాలు, సంపూర్ణ స్వాతంత్ర్యం కలిగిన న్యాయస్థానాలు వగైరాల) యొక్క స్వాతంత్ర్యాలు యథాతథంగా కొనసాగనివ్వడమేకాక, పటిష్ఠం చేయాలి. అందరికీ సమానమైన అవకాశాలు లభింపజేయాలి. త్వరితగతిని ఆర్థికాభివృద్ధిని సాధించాలనే అపేక్షతో, ప్రజాస్వామిక జీవిత విధానాలను కోల్పోరాదన్న వాంఛ భారత ప్రజలలో ప్రగాఢంగా ఉంది. అది నిజంగా మన అదృష్టంగా భావించాలి.

ఈ పరిస్థితులలో, ఇప్పుడు ప్రజాస్వామిక సోషలిజం అనేది దేశ ఆర్థికాభివృద్ధికి ఒక మార్గంగా సూచిస్తున్నారు. కనుకనే ప్రజాస్వామిక సోషలిజం అంటే ఏమిటో శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించవలసిన అవసరం ఏర్పడింది. అయితే ఈ ప్రయోగాన్ని అనుసరించి, అమలు జరిపిన దేశాల అనుభవం ఉదాహరణల పూర్వకంగా మనకు లభించడమనేది కూడా ఈ పరిశీలనకు తోడ్పచుతున్నది. అది కూడా మన అదృష్టంగానే భావించాలి.

సోషలిజం అనే దానికి సర్వత్రా ఆమోదించిన నిర్వచనం అనేదిలేదు. అనేక రకాల నిర్వచనాలు న్నాయి. అందువల్లనే సోషలిజం అనేది పెక్కుమంది ధరించడంచేత అసలు ఆకారాన్ని కోల్పోయిన టోపీ వంటిదని శ్రీ సి. ఇ. ఎం. జోడ్ చెప్పాడు. కాని శాస్త్రీయమైన ఆర్థిక దృక్పథంతో పరిశీలనకుగాను సోషలిజాన్ని రెండు విభాగాలుగా పరిగణించవచ్చు. ఒకటి: దాని లక్ష్యం. రెండు: ఆ లక్ష్య సాధనకు అనుసరించే పద్ధతులు. లక్ష్యం "స్వాతంత్ర్యం, సమానత్వం కల సమాజ నిర్మాణం" పద్ధతులు: "జాతీయకరణ ద్వారా ఉత్పత్తి—పంపిణీ—మారకం—సాధనాలను స్వాధీనం చేసుకొని ప్రభుత్వపరంగా వీని నిర్వహణ. ప్రభుత్వం ఆధ్వర్యాన ఆర్థిక రంగం యావత్తు, కేంద్రీకరణ పద్ధతుల ద్వారా సమగ్రమైన ప్రణాళికాబద్ధం చేయడం." అంటే సర్వం ప్రభుత్వ మయం చేయడం అన్నమాట. ప్రజాస్వామిక సోషలిజం కూడా ఈ పద్ధతులనే అనుసరిస్తుంది. కాని అందుకు పార్లమెంటరీ పద్ధతులను, పరిణామ మార్గాలను ఆసరాగా తీసుకుంటుంది. కమ్యూనిజం కూడా ఈ పద్ధతులను అనుసరిస్తుంది. అయితే తనది "శాస్త్రీయమైన సోషలిజం" అని చెప్పుకొంటూ ఏక పార్టీ నియంతృత్వం, విప్లవాత్మకమైన మార్పులకు కృషి చేస్తుంది. ఐరోపాలో బ్రిటన్, స్వీడన్‌వంటి దేశాలు ప్రజాస్వామిక సోషలిజాన్ని అనుసరించాయి. సోవియట్ రష్యా, పోలెండు, యుగోస్లావియా, కమ్యూనిస్టు చైనా వగైరాలు "శాస్త్రీయ సోషలిజం" నెంచుకొన్నాయి. వీటి అనుభవాలు మనమిప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలి. సోషలిజం సాధన పద్ధతులవల్ల, సర్వ జనామోదకరమైన మానవ సంక్షేమం అనే లక్ష్యం పూర్తిగా దెబ్బతినిపోవడంవలన ఈ పరిశీలన తప్పనిసరి అవుతున్నది.

సోషలిస్టు, కమ్యూనిస్టు దేశాలలో నేటి ధోరణి ప్రభుత్వ యాజమాన్యానికి, సమగ్రమైన కేంద్రీకృత ప్రణాళికా పద్ధతులకు విరుద్ధంగా ఉంది. ప్రసిద్ధ బ్రిటిష్ ఆర్థిక శాస్త్రజ్ఞుడు గ్రాహం హట్టన్ "ప్రయివేటు ఆస్తి, ప్రయివేటు పరిశ్రమలు అనేవి ప్రజాస్వామ్యానికి చురుకుదనాన్ని కలిగిస్తాయి. వీనిని తొలగిస్తే, ప్రజాస్వామ్యాన్ని, దాని చురుకుదనాన్ని కూడా త్రుంచి వేసినట్లు కాగలదు. చాలాకాలంగా

కమ్యూనిస్టు దేశాలలో కానవస్తున్నది కూడా ఇదే. ఐరోపాలోని సోషల్ డెమొక్రాట్లు కూడా (వీరిని సోషలిస్టు సంస్కర్తలని, కేపిటలిస్టుల బంట్లు అని కమ్యూనిస్టులు పిలిచేవారు) సోషలిజాన్ని ఆధారంగా చేసుకొని ఈ విధమైన సందిగ్ధ స్థితిలో పడిపోయారు'' అని వివరించాడు. ఐరోపా సోషలిస్టుల భావాలు ఎలా మార్పు చెందుచున్నదీ శ్రీ డగ్లస్ జే **Socialism in New Society** అనే తన గ్రంథంలో వివరించాడు. ఈయన బ్రిటిష్ లేబర్‌పార్టీ ప్రముఖుడు. ఆ పార్టీ నాయకుడు కీర్తిశేషుడు హ్యూగైట్‌స్కెల్‌కు సన్నిహిత మిత్రుడు. సోషలిస్టు పద్ధతుల ఫలితాలను గమనించిన పిమ్మట ''ప్రయివేటు ఆస్తి అనేది లేకపోవడం కూడా స్వాతంత్ర్యాన్ని నిరాకరించడంలో సమానం'' అనే నిర్ణయానికి శ్రీ జే వచ్చాడు. ''స్వచ్ఛమైన సమానత్వం'' అనే సోషలిస్టు సూత్రం ఆచరణ సాధ్యం కాదని త్రోసివేస్తూ, ''సమానమైన వాటాలుకాక—న్యాయమైన వాటాలు, సమానత్వం కాక—సాంఘిక న్యాయం'' కావాలని వాదించాడు.

జాతీయకరణ, ప్రభుత్వ రంగం అనే సోషలిస్టు పద్ధతులను కూడా శ్రీ జే నిరాకరించాడు. తన వాదనను సమర్థించుకొడానికి బ్రిటిష్ లేబర్ పార్టీలో మరొక ప్రముఖుడు, కీర్తిశేషుడు శ్రీ ఆన్యెరిన్ బెవాన్ చెప్పిన అంశాలను కూడా ఉదాహరించాడు. ''పశ్చిమ ఐరోపాలో చెక్కుమంది మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కోరుతున్నారు. సోషలిజం ఫలవంతం కావడానికి సర్వత్రా విజయం సాధించి తీరాలన్న అవసరంలేదు. సిద్ధాంతరీత్యా ప్రయివేటు ఆస్తులన్నింటిని సమాజపరం చేయగలమని బెదిరిస్తూ, ఆచరణలో అలాంటి దేమీ చేయని సోషలిస్టు నామధేయులను నేను సహించలేను. వారు పవిత్రవాదులు. కనుకనే నిష్ప్రయోజకులు. అన్ని రకాల ప్రయివేటు ఆస్తులు ఈ విధంగా నిరంతర భయాందోళనలతో మనుగడ సాగించడం లాభదాయకంకాదు. మనం కోరుతున్న భవిష్యత్స్వరూపానికి అనువైనదికాదు. అన్ని రకాల మానవ సమాజాలలోను విభిన్నమైన రకాలలో ఆస్తులు అనేవి సహజీవనం చేస్తూ వచ్చాయి. అయితే ప్రభుత్వం—ప్రయివేటు రంగాల మధ్య సరిహద్దు ఎక్కడ ఉలుస్తుందనే ప్రశ్నకు విభిన్న దేశాలలో విభిన్నమైన సమాధానాలు రాగలవు'' అని శ్రీ బెవాన్ చెప్పి ఉన్నాడు. సోషలిస్టు పద్ధతులను చిత్తశుద్ధితో అమలు జరిపిన ఇతర ఐరోపా దేశాల సోషలిస్టుల భావ ధోరణిలో వచ్చిన మార్పులను కూడా శ్రీ జే క్రింది విధంగా వివరించాడు :

''స్వీడిష్ సోషలిస్టులు ఆచరణలోనేకాక, సిద్ధాంత రీత్యా కూడా స్వానుభవ వాదాన్ని సమర్థించారు. పార్టీ సిద్ధాంతాలను గురించి 1944 లో చేసిన ప్రకటనను 1960 లో సవరించింది. ప్రకృతి సంపదలు, పరిశ్రమలు ప్రభుత్వ పరంగా, ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉండాలన్న వాదనను ప్రధానమైన ప్రయోజనాలకు అనువైన మేరకు మాత్రమే సాంఘిక ప్రజాస్వామ్యం సమర్థించగలదని, ఏ రంగాలలో స్వాతంత్ర్యం, అభ్యుదయ భావాలు, వినియోగదార్లు, శ్రామికులు, సమాజంపట్ల బాధ్యతాయుత ప్రవర్తన సంభవం కాగలవో ఆ యా రంగాలలో ప్రయివేటు రంగాన్ని సాంఘిక ప్రజాస్వామ్యం ప్రోత్సహించగలదని, ఆర్థిక వ్యవస్థ ప్రయివేటు రంగంతో ఉన్నా, లేక లేక ప్రభుత్వ యాజమాన్యాలలో ఉన్నా, ప్రణాళికాబద్ధంగా దాని సమన్వయం జరగాలని అది సమాజం తనంత తానుగా రూపొందించుకోవాలని వీరు స్పష్టం చేశారు.

''డచ్ లేబర్ పార్టీవారు 1959 లో ఆమోదించిన కార్యక్రమంలో ప్రభుత్వ పరంగాను, ప్రయివేటుగాను విభిన్నమైన ఉత్పత్తులు కొనసాగడం వాంఛనీయం. సమాజ శ్రేయస్సు దృష్ట్యా, అవసరమైనప్పుడు ప్రయివేటు కంపెనీల మీద ప్రభుత్వ అజమాయిషీ కూడా ఉండడం అవసరం.

''ఆస్ట్రియా సోషలిస్టులు 1958 లో ప్రకటించిన కార్యక్రమంలో వర్గాలను నిర్మూలించి, సాంఘిక ఉత్పత్తులు న్యాయంగా పంపిణీ జరిగేటట్లు చూడడం సోషలిస్టుల లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకుగా ఉత్పత్తికి సంబంధించిన ప్రధాన భాగాలమీద సమాజానికి పూర్తి ఆధిపత్యం సంక్రమింపచేయాలి. ఇలా అని వ్యక్తిగతమైన చొరవకు, పోటీకి, ధరవరులకు హెచ్చు అవకాశాలు లేకుండా చేయరాదు.

''జర్మనీ సోషల్ డెమొక్రాట్లు కూడా 1959 లో కొత్త కార్యక్రమాన్ని ఆమోదించారు. సాంఘిక న్యాయ స్థాపన కృషికి అవరోధం కలిగించనంతవరకు ప్రయివేటు యాజమాన్యంలో ఉండే ఉత్పత్తి సాధనాలు సమాజ రక్షణను కోరవచ్చు. ప్రయివేటు రంగం మార్కెట్‌ను అదుపు చేయకుండా నివారించడంలో ప్రభుత్వ రంగం పోటీ అనేది ప్రధాన మార్గం కాగలదు. ఆర్థిక శక్తుల దుర్వినియోగ నివారణ చర్యలలో ప్రముఖమైనవి పెట్టుబడుల కంట్రోలు, మార్కెట్‌ను ఆకట్టే శక్తుల కంట్రోలు. ఉత్పత్తి సాధనాలు ప్రయివేటు యాజమాన్యంకింద ఉన్నంత మాత్రాన అధికారం కూడా వాని హస్తగతమైనట్లు పరిగణించవలసిన అవసరం లేదు. ఇతర మార్గాల ద్వారా ప్రాప్తమైన ఆర్థిక శక్తుల

సమన్వయం సాధ్యపడనప్పుడు మాత్రమే ప్రభుత్వ యాజమాన్యం అనేది అవసరం. సబబు కాగలదు."

ఈ విధంగా ఒక వైపున జాతీయకరణ, ప్రభుత్వ యాజమాన్య పద్ధతులను పెక్కుమంది సోషలిస్టులు నిరాకరిస్తూ ఉండగా, మరొక వైపున కమ్యూనిస్టు దేశాలు, అందులోను సోవియట్ రష్యా సమగ్రమైన కేంద్రీకృత ప్రణాళికా పద్ధతులవల్ల త్వరితగతిని ఆర్థికాభివృద్ధి సాధించడం వీలుకాకున్నదని అనుభవంమీద గ్రహిస్తున్నవి. ఈ ఆలోచనా ధోరణిలో వచ్చిన మార్పును గ్రహించాలంటే, సమగ్రమైన కేంద్రీకృత ప్రణాళిక అంటే ఏమిటో ముందుగా అర్థం చేసుకోవాలి. దాని అర్థం ఏమంటే (1) అన్ని రకాలుగాను ప్రభుత్వం సొమ్ము సేకరించడం, దాని అభిప్రాయాల ప్రకారం ప్రణాళికా సంఘం అనేది ఒక ప్రణాళికను సిద్ధపరచి, ఈ సొమ్మును దాని ననుసరించి వ్యయపరచడం (2) వ్యవసాయాన్ని నిత్య జీవితావసర వస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమలను కాదని భారీ పరిశ్రమల అభివృద్ధికి పట్టుదలగా కృషి చేయడం (3) ప్రభుత్వ సంస్థల ద్వారా పరిశ్రమల నిర్వహణ, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు, సమష్టి వ్యవసాయ క్షేత్రాలు, సహకార వ్యవసాయ క్షేత్రాల పేరుతో పంటలు పండింపజేయడం (4) అన్ని రకాల ఆర్థిక కార్యకలాపాలను ఉత్పత్తి పంపిణీ—మారకాలకు సంబంధించిన వివిధ దశలలో విస్తృతమైన, క్లిష్టమైన కంట్రోల్సు ద్వారా ప్రభుత్వం నిర్వహించడం. ఈ రకమైన ఆర్థిక కార్యకలాపాలలో అర్థశాస్త్ర సంబంధమైన మూల సూత్రాలు (1) అధికోత్పత్తికి తగు విధమైన ప్రోత్సాహాలు (2) వాడకందారుల అభిరుచిని బట్టి పెట్టుబడులు పెట్టే యోచనలు (3) దేశం శక్తి స్తోమతను సహేతుకంగా కేటాయింపు చేయడం (4) ఉత్పత్తిలో వ్యయ భారాన్ని పరిగణించడంవంటి వానిని విస్మరించడం జరుగుతుంది. అయితే ఈ మూల సూత్రాలే ఇప్పుడిప్పుడు సోవియట్ ఆర్థిక వ్యవస్థలో కూడా కీలకమైనవిగా పరిగణన లోకి వస్తున్నవి.

సోవియట్ ఆర్థిక వ్యవహారాల నిపుణురాలు డాక్టర్ మార్గరెట్ మిల్లర్ ఈ మధ్యనే అక్కడి పరిస్థితులను పర్యాలోకన చేస్తూ, "రష్యాలో మామూలు మార్కెట్ పలుకుబడులు అనేవి సిద్ధాంతరీత్యా గతించిన కేపిటలిస్టు తరానికి చెందినవిగా ఒపుకట్టినప్పటికీ, నేటికి అవి చురుకుగా పని చేస్తూ ఉండడం గమనార్హం" అని వ్యాఖ్యానించింది. "తాపీగా చూచినప్పటికీ రష్యాలోని అన్ని రకాల ఆర్థిక కార్యకలాపాలలోను కనీసం నాల్గవ వంతు ప్రయివేటు రంగంలోను, లేదా అనధికార వర్గాల ద్వారా కొనసాగుతూవున్నట్లు చెప్పుకోవచ్చు" అని నిర్ధారణ చేసింది. "Communist economy under Change" అనే పుస్తకంలో ఆమె ఇచ్చిన అనేక ఉదాహరణలలో ఈ కిందివి గమనార్హం—"పశ్చిమ రష్యాలోని గోమెల్ అనే బస్తీలో డోల్ బెస్కిన్ అనే ఆయన భవనాల నిర్మాణపు కంట్రాక్టరుగా ఆ ప్రాంతంలో తన అవసరం తప్పనిసరి చేసుకున్నాడు. ప్రభుత్వ సహకార సంఘాలకు, స్థానిక పారిశ్రామిక సంఘాలకు ఈయన గత రెండేళ్లలోను ఏడు కొత్త ఫ్యాక్టరీలను కట్టిపెట్టాడు. అయిదు పాత ఫ్యాక్టరీలకు ప్రధానమైన మరమ్మతులు చేయించాడు. అతని సర్వీసుకు సంబంధించిన అదనపు ఖర్చులను స్థానిక పారిశ్రామిక సంఘాలు మంజూరు చేసేవి. అతను స్వయంగా కార్మికులను, వారి అర్హతలను, వేతనాలను నిర్ణయించి పని చేయిస్తాడు. ఇక్కడికి 50 మైళ్ల దూరంలోనే మొగిలేవ్ అనేచోట అర్మైయేవ్ అనే మరొకరు ఎలక్ట్రిసిటీ సబ్—స్టేషనులు నిర్మించి, హై వోల్టేజి విద్యుత్ మార్గాలువేసి, వ్యసాయ క్షేత్రాలకు స్థానిక ఆసుపత్రులకు విద్యుత్తును అందుబాటుచేసి పెద్ద లాభాలు తీస్తున్నాడు."

సోవియట్ ఆర్థిక వ్యవస్థలో "లాభదృష్టి" అనే దానిని తిరిగి ప్రవేశపెట్టాలని డాక్టర్ లీబర్‌మాన్ చేసిన సహేతుకమైన విజ్ఞాపన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇతర సోవియట్ ఆర్థిక శాస్త్రజ్ఞులు కూడా నేటి అక్కడి ఆర్థిక వ్యవస్థను విమర్శిస్తూన్నారు. ప్లానింగ్‌లోని అవరోధాలు, కఠిన పద్ధతులవల్ల ఉత్పాదక శక్తిలో నాల్గవ వంతు లేదా మూడవ వంతు వృథా పోతున్నదని హెచ్చరిస్తున్నారు. చివరకు ప్రధాని శ్రీ కృశ్చేవ్ కూడా ఇందుకు సంబంధించిన నిశిత విమర్శలు చేస్తున్నాడు. 1962 నవంబరులో జరిగిన కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, "కేపిటలిస్టులు అనుసరిస్తున్న సహేతుకమైన, లాభప్రదమైన పద్ధతులను మనం మాత్రం ఎందువల్ల వినియోగించకూడదు" అని ప్రశ్నించాడు. ప్లానింగ్‌లో భారీ పరిశ్రమలకు ప్రథమ స్థాన మివ్వాలనే భావనను ఆయన కాదన్నాడు. ఆధునిక ఆర్థిక వ్యవస్థకు ఉక్కు కీలక మన్న భావన గతానికి చెందిన దన్నాడు. వ్యవసాయ కూలీల సభలో ప్రసంగిస్తూ, "వ్యవసాయోత్పత్తులను పెంచడానికి రైతులు శ్రద్ధ చూపేటట్లు చేయడానికిగాను, వారికి తగిన ప్రోత్సాహాలు కలిగించాలి" అన్నాడు. 1962 పార్టీ సభ అనంతరం వెలువడిన నివేదికలో "ప్రధాని శ్రీ కృశ్చేవ్ తాజా పథకాలను అయిదున్నర గంటల సేపు చేసిన ప్రసంగంలో వివరిస్తూ, ఆచరణ యోగ్యం కాని కొన్ని కమ్యూనిస్టు సిద్ధాంతాలను విస్మరించడం అవసరం

కావచ్చునని, ప్రయివేటు రంగంవున్న సమాజంలో జయప్రదమైనట్టుగా ధృవపడిన కేపిటలిస్టు పద్ధతులను అనుకరించడం తప్పనిసరి కావచ్చు''నని చెప్పినట్టు ఉదాహరించారు. పార్టీ ఆధ్వర్యాన బృహత్తర ప్రణాళికా పద్ధతులు కంట్రోలు, క్రమ శిక్షణల కింద వృధా వ్యయం అసామర్థ్యం అనేవి ఎంతగా హెచ్చినది ఆ నివేదికలోనే ఇలా వివరించారు — ''అధికారులు ఒక వైపున నిర్మాణ కార్యకలాపాలు కొనసాగించడానికి చేయవలసిన ఏర్పాట్లను గురించి చర్చిస్తూ ఉండగా, మరొక వైపున కొన్ని యంత్రాలను నిర్మాణం కాని ఫ్యాక్టరీలకు స్వాధీన పరచి, అవి తుప్పు పట్టిపోయేటట్టు చేశారు. విడి భాగాల కొరతవల్ల ఖరీదైన భారీ రకం యంత్రాలు నిరుపయోగంగా ఉండిపోయాయి. ఎరివాన్ గాజు ఫ్యాక్టరీకి భారీ రకం క్రేనును నాలుగేళ్ళ కిందట పంపించారు. అది అక్కడికి చేరిన రోజునే నిరుపయోగమని తెలియ వచ్చినా, అది అక్కడే పడి ఉంది. ఖరీదైన ఒక స్టీమ్ టర్బయిన్‌ను పొరపాటున ఒక కృత్రిమ రబ్బరు ఫ్యాక్టరీకి ఏడేళ్ల కిందట సప్లయి చేశారు. నేటికీ దానిని అక్కడనుంచి కదల్చలేదు. తాష్కెంట్‌కు సమీపంలోవున్న ఒక విద్యుత్ కర్మాగారానికి అవసరమైన బొగ్గు నాలుగు మైళ్ల దూరంలోనే వున్న అన్‌గ్రిన్ గనులలో ఉత్పత్తి అవుతున్నా, 3400 కిలో మీటర్ల దూరంలోవున్న కార్సనోయారస్క్ ప్రాంతంనుంచి సప్లయి చేస్తున్నారు. అన్‌గ్రిన్ గనులలోని బొగ్గును నౌకలలో దూర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. అత్యవసరంగావున్న ముడి పదార్థాలను నియోగించి ఒక సిమెంటు ఫ్యాక్టరీని నిర్మించారు. కాని అది పని చేయడంలేదు. అలాగే పండ్లు పండని ఒక ప్రాంతంలో పండ్లను డబ్బాలలో భద్రపరచే ఒక ఫ్యాక్టరీని నిర్మించారు.''

ఈ విధంగా కేంద్రీకృతమైన ప్రణాళికలవల్ల జరిగే వృధా వ్యయాన్ని గుర్తించడమేకాక, వ్యవసాయ రంగంలోను, నిత్య జీవితావసర వస్తువుల ఉత్పత్తిలోను కోటాల ప్రకారం పనులు జరగక పోవడమనేది సోవియట్ రష్యాకు సిద్ధాంత రీత్యా గల యోజనలలో మార్పు తెచ్చింది. భారీ పరిశ్రమల పైనే వ్యవసాయానికి అధిక ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. అమెరికా, కెనడాలనుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనవలసిన పరిస్థితి ఏర్పడడంతో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘంవారు ఆహార ధాన్యాల పంటలు పుష్కలంగా పండింప జేయడానికి శ్రద్ధ చూపడం ఆరంభించారు. సహకార క్షేత్రాలు, సమష్టి వ్యవసాయ క్షేత్రాలు వగైరాలతో సంవత్సరాల తరబడి చేసిన ప్రయోగాల ఫలితంగా వ్యవసాయోత్పత్తికి భంగం కలిగింది. ఆర్థిక రంగంలో వ్యక్తిగతమైన చొరవ, స్వేచ్ఛ అనేవి ఎంతగా అవసరమో వ్యవసాయ రంగం మరింతగా ధృవ పరచింది. సోవియట్ వ్యవసాయోత్పత్తిలో మూడవ వంతు వ్యక్తిగతమైన చిన్న కమతాలనుంచి వస్తున్నదని అంతర్జాతీయ ఆహార, వ్యవసాయ సంఘంవారు 1962 అక్టోబరులో ప్రకటించిన నివేదిక బయట పెట్టింది. ప్రతి ప్రభుత్వ క్షేత్రం, సమష్టి క్షేత్రంలో పని చేసే రైతు కుటుంబానికి ప్రయివేటుగా వదలి చిన్న కొద్దిపాటి భూవసతి అనేది ''రైతులలో నిరంతరంగా ఉండే వ్యక్తిత్వానికి—కమ్యూనిస్టు సిద్ధాంతానికి మధ్య రాజీ ప్రతిపాదనగా'' ఉండడం మాత్రమేకాక, రష్యా ఆర్థికావసరాలను కూడా తీరుస్తున్నదని ఆ నివేదిక వ్యాఖ్యానించింది. రష్యా వ్యవసాయ రంగంలో ప్రయివేటు ఉత్పత్తి ఎంతగా ఉన్నదీ కింది వివరాలనుబట్టి తెలుసుకొనవచ్చు:—

''సోవియట్ రష్యాలో 1961 లో 2046 లక్షల హెక్టారుల భూమి సాగులో ఉంది. అందులో ప్రయివేటు కమతాలుగా సమష్టి క్షేత్రాలలో పని చేసే రైతులకింద ఉన్నది 42.7 లక్షల హెక్టారులు. ఇతరత్రా వ్యవసాయ కూలీల కింద ఉన్నది 24.7 లక్షల హెక్టారులు. అంటే మొత్తం 67.4 లక్షల హెక్టారులు (మొత్తం సాగులో నూటికి 3.3 వంతులు) వ్యక్తిగతమైన సేద్యంలో వుంది. అయితే నామ మాత్రంగావున్న ఈ వ్యక్తిగత సేద్యంవల్ల ఎంత ఆహారోత్పత్తి జరుగుతున్న దనేది గమనార్హం. ఉదాహరణకు బంగాళా దుంపల పంట సంగతి చూద్దాం. 1961 లో రష్యాలో 89 లక్షల హెక్టారులలో 843 లక్షల టన్నుల బంగాళా దుంపలు పండించారు అంటే సగటున ప్రతి హెక్టారుకు 9.47 టన్నుల పంట వచ్చిందన్నమాట. ఇక ప్రయివేటు, ప్రభుత్వ కమతాలలో ఉత్పత్తి ఎలా ఉన్నదీ కింద పట్టికను బట్టి తెలుసుకొనవచ్చు.

	ప్రభుత్వ కమతాలు	ప్రయివేటు కమతాలు
విత్తం చల్లినది	43 లక్షల హెక్టారులు (48%)	46 లక్షల హెక్టారులు (52%)
పంట	308 లక్షల టన్నులు (36.6%)	535 లక్షల టన్నులు (63 4%)
ఎకరాకు పంట	7.1 టన్నులు.	11.6 టన్నులు.

ఇక నిత్య జీవితావసర వస్తువుల ఉత్పత్తిని నిర్లక్ష్యం చేయడం కూడా తప్పు అనే గుర్తింపు సోవియట్ రష్యాలో కలిగింది. కొన్ని ఫ్యాక్టరీల ఉత్పత్తులకంటె పూర్వకాలంలో చేతితో తయారై వచ్చిన వస్తువులు నాణ్యమైనవిగా ఉండే

వని 1963 జనవరిలో ఒక సోవియట్ పత్రిక విమర్శిం చింది. ఒక ఫ్యాక్టరీ తయారు చేసిన మంచం, దానిమీద ఒక వ్యక్తి నిదిరిస్తూ ఉండగానే విరిగి పోయిందని, ఒక జత బూట్లు పది రోజులకే పగిలి పోయినవని, ఒక ఇంటికి పూసిన రంగు వేసవి కాలంలోగాని పూర్తిగా ఎండ లేదని కూడా ఈ పత్రిక ఫిర్యాదు చేసింది. పిల్లలు వాడుకొనే ఎక్సర్సైజు పుస్తకాలు సరిగా ఉండడం లేదని కొరతగా ఉన్న వన్న ఫిర్యాదు "ప్రావ్దా" పత్రికలో వచ్చింది. నాలుగేళ్లుగా పిల్లల కాపీ పుస్తకాల సప్లయి అనుకున్న ప్రకారం జరగడం లేదని రెండేళ్లనుంచి సప్లయికాని కోటా 2320 లక్షల పుస్త కాలని, ఇదంతా కాగితం పరిశ్రమ లోటు అని విద్యాశాఖ అంగీక రించిందని కూడా "ప్రావ్దా" వెల్లడించింది. కొన్ని ప్రాంతాల పిల్లలు చిత్తు కాగితాలను, వార్తా పత్రికల కాగితాన్ని వాడు కుంటున్నారని, ఈ స్థితి ఏమిటని ప్రశ్నిస్తూ, వికాకు చెందిన తల్లి దండ్రులు పత్రికలకు లేఖలు కూడా వ్రాశారు.

ఈవిధంగా కేంద్రీకృత ప్రణాళికలో కానవచ్చిన లోపా లను గుర్తించిన మీదట, రష్యనులు ఇప్పుడిప్పుడు ప్రయి వేటు పారిశ్రామిక రంగం లక్షణాలను తమ ఆర్థిక వ్యవస్థలో ప్రవేశ పెడుతున్నారు. ఉదాహరణకు ట్రేడ్‌మార్కులు, అడ్వర్ టైజ్‌మెంటులు పద్ధతిని అనుసరిస్తున్నారు. వీనిని గురించి ఒక సోవియట్ రచయిత "ట్రేడ్ మార్కులవల్ల వాడకం దారులు తనకు ఇష్టమైన సరుకులను ఎన్నుకొనడానికి వీలు కలుగుతుంది. దీనివల్ల వాడకం దారుల అభిరుచులకు అనువుగా తమ సరుకులకు గిరాకీని పెంచడానికి వివిధ ఫ్యాక్టరీలు తమ సరుకుల నాణ్యాన్ని పోటీమీద పెంచుకొనవలసి ఉంటుంది. ఆ విధంగా నాణ్యమైన సరుకుల ఉత్పత్తిని ట్రేడ్ మార్కులు ప్రోత్సహించగలవు" అని వ్రాశాడు. 1963 లో సోవియట్ వ్యాపార సంస్థలు అడ్వర్‌టైజమెంటులమీద సుమారు 20 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్టు హార్వర్డ్‌లో రష్యా పరి శోధనా కేంద్రానికి చెందిన డాక్టర్ మార్షల్ గోల్డ్‌మన్ లెక్క తీశాడు. రష్యాలో ఉత్పత్తిదారుకు—వాడకందారుకు మధ్య సమన్వయానికి ఇప్పుడు సుమారు 30 అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీలు పని చేస్తున్నాయి. ఈ విధంగా ప్రయివేటు రంగం ధోరణులు రష్యాలో సోషలిస్టు ఆర్థిక సంస్థలను మార్పు చేయడమేకాక, వానిని గట్టిగా సమర్థించేవారి సంఖ్యకూ కూడా పెంచుతున్నవి. అంతేకాదు. కమ్యూనిస్టు చైనా అనుసరిస్తున్న కేంద్రీకృత ప్రణాళికా పద్ధతులమీద విమర్శలు రష్యాలో విన వస్తున్నవి. "ఆర్థికాభివృద్ధి మూల సూత్రాల"ను అను భవం దృష్ట్యా గ్రహించి అనుసరించాలన్న సలహాలు కమ్యూ నిస్టు చైనాకు చెప్పడం జరుగుతూ వుంది.

2

సోషలిస్టు పద్ధతులుగా పరిగణించబడే జాతీయకరణ, ప్రభుత్వ యాజమాన్యం, కేంద్రీకృత ప్రణాళికలు అనే వాని పట్ల విదేశాలలో అనుభవ పూర్వకంగా వస్తున్న మార్పులను ఇంతవరకు సమీక్షించాము. ఇప్పుడు భారతదేశం అనుభవాలను కూడా తెలుసుకొనడం అవసరం.

భారత ప్రభుత్వం ఆడిటర్—జనరల్, ప్రభుత్వ పరిశ్రమల స్థితి గతులను వివరిస్తూ, 1963 లో ఒక నివేది కను ప్రచురించాడు. దీనివల్లనే ప్రభుత్వ పరిశ్రమల స్థితి ఏ తీరున ఉన్నదీ ప్రథమంగా ప్రజలకు తెలియ వచ్చింది. రెండు అనుబంధ సంస్థలతో సహా మొత్తం 46 గవర్న మెంటు కంపెనీలు 1962 మార్చి 31 నాటికి వున్న పరి స్థితి ఏమంటే—ఈ కంపెనీ లన్నింటికీ మొత్తం 1090 కోట్ల 75 లక్షల రూపాయల పెట్టుబడి పెట్టగా, 1960 61 లో వచ్చిన లాభం 634 లక్షలుకాగా, 1961—62 లో వచ్చిన నష్టం 10 కోట్ల 60 లక్షలు. అయితే ఫ్యాక్టరీ లను నిర్మించి, పూర్తి ఉత్పత్తిని కొనసాగించడానికి కొంత వ్యవధి పడుతుందనే ప్రాతిపదికమీద, అయిదేళ్లుగా పని చేస్తున్న 25 కంపెనీల స్థితిని కూడా ఈ నివేదిక సమీక్షించింది. ఈ 25 కంపెనీలలోను 23 మాత్రమే పన్నులుకింద పోవల సిన మొత్తాలతో సహా 11 కోట్ల 48 లక్షల లాభం చూపాయి. రెండు కంపెనీలు 8 లక్షల నష్టం చూపాయి. పన్నులకింద పోగల మొత్తాలను గత సంవత్సరం నష్టాలు వగైరాలను భర్తీ చేయగా ఈ కంపెనీ లన్నింటికి మిగులు తేలిన మొత్తం 885 లక్షలు. ఇందులో 655 లక్షల రూపాయలను రక రకాల రిజర్వు నిధుల కింద జమకట్టి, పోగా మిగిలిన 230 లక్షల రూపాయలను డివిడెండుగా ప్రకటించారు. చెల్లించిన మూల ధనం 156 కోట్లమీద చూస్తే ఈ డివిడెండు నూటికి ఒక రూపాయికంటె తక్కువగా ఉంది.

ప్లానింగ్ ప్రధాన లక్ష్యం తక్కువగా లభ్యమౌతున్న సంపత్తులను అత్యధిక ఫలితాలను సాధించడానికి వినియో గించడం. అందువల్ల ప్రభుత్వరంగానికి వినియోగించే నిధులమీద వచ్చే ప్రతిఫలానికి ప్రాధాన్యం ఉంది. వీనికి వినియోగించే సొత్తు ప్రజల వద్దనే ఉంటే వచ్చే ప్రతిఫలం హెచ్చుగా ఉండగల అవకాశాలు కలవన్నది కూడా ఈ సంద ర్భంలో గమనించాలి. కాని ప్రభుత్వ పరిశ్రమలలో అలాం టిది కానరావడంలేదు. చిత్తం వచ్చినట్లు పరిశ్రమలను నెలకొల్పి నిర్వహించడం జరుగుతూ ఉంది. భిలాయ్, దుర్గా పూర్ రూర్కేలా ఉక్కు కర్మాగారాలలో ఈ స్థితి ఎలా ఉన్నదీ, అంచనావేసిన పెట్టుబడికి, చివరకు వ్యయపరచిన

మొత్తాలకు వ్యత్యాసం ఎలా ఉన్నదీ ఈ కింది పట్టిక ద్వారా నివేదిక వెల్లడించింది:

అంచనాలు:	మొత్తాలు	నివాస వసతులు వగైరా
ఆదిలో	353 కోట్లు	119.36 కోట్లు
1957 లో మార్పు	439 ,,	———
1961 లో మార్పు	478.35 ,,	129.07 ,,
1963 లో మార్పు	479.19 ,,	136.76 ,,
1962 మార్చి నిఖరం	474.74 ,,	118.48 ,,

ఈ ఫ్యాక్టరీలలోని వివిధ విభాగాలలో పని ప్రారంభించడంలో 12 నుంచి 18 నెలలు ఆలస్యం కావడానికి సంబంధించిన పెద్ద లోపాలు అనేకం ఈ నివేదిక బయట పెట్టింది. ఇవన్నీకాక, ఈ మూడు ఉక్కు ఫ్యాక్టరీలలోను 1962 మార్చి 31 నాటికి మొత్తం 40 లక్షలు నష్టం వచ్చింది. 1963 మార్చి 31 నాటికి ఈ ఫ్యాక్టరీలకు 698 కోట్లు పెట్టుబడి పెట్టారని, నష్టం 61 కోట్ల 50 లక్షలు పార్లమెంటులో ప్రకటించారు. నష్టాల వివరాలు చూడగా, రూర్కేలాలో ఆదిలో 16 కోట్లు ఖర్చు కాగలదని అంచనావేసి, చివరకు 26 కోట్లు వ్యయపరచిన ఎరువుల ఫ్యాక్టరీ ఇప్పటికీ నిరుపయోగంగా ఉంది. గౌహతి నూనెశుద్ధి కర్మాగారంలో కిరోసిన్ విభాగాన్ని మూసివేసినందున ఉత్పత్తిలో వచ్చిన నష్టం 30 లక్షలకు పైగా ఉంది. జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ అమ్మకాలు 1956—57 నుంచి 1961—62 నాటికి 282 కోట్ల 30 లక్షలనుంచి 1317 కోట్ల 65 లక్షలకు పెరిగినా, ఆ కాలంలోనే దాని లాభాలు 25 కోట్ల 92 లక్షల నుంచి 11 కోట్ల 89 లక్షలకు తగ్గాయి. 22 కోట్ల 88 లక్షల కిమ్మతులతో దిగుమతి చేసిన ఒక యంత్రం వచ్చి పదేళ్లు అయినా దానిని పూర్తిగా బిగించి, పని చేయించడాన్ని ప్రారంభించలేదు. 38 లక్షల రూపాయల బిల్లులు చెల్లించడంలో ఆలస్యమైనందున 97 వేల రిబేటు నష్టపోవలసివచ్చింది.

కేంద్ర ప్రభుత్వపరంగావున్న పరిశ్రమల స్థితి ఇలా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పరిశ్రమల స్థితి కూడా ఆందోళనకరంగా ఉంది 1961—62 ఒరిస్సా ప్రభుత్వం ఆడిట్ రిపోర్టులో 1959—60 లో ఒక ప్రభుత్వ పరిశ్రమ తాలూకు నివేదిక, 1960—61 లో 11 నివేదికలు, 1961—62 లో 27 నివేదికలు ఆడిట్‌కు రాలేదని ఉంది. పశ్చిమ బెంగాల్ ఆడిట్ నివేదికలో ప్రభుత్వ పరిశ్రమల జమా ఖర్చుల నివేదికలు ఆలస్యమౌతున్నాయని ఉదాహరించారు. ఇక ప్రయివేటు కంపెనీల నివేదికలకు స్వల్పమైన ఆలస్యాలు జరిగినా జుల్మానాలు వేయడం కద్దు. పశ్చిమ బెంగాల్‌లో మత్స్య పరిశ్రమాభివృద్ధి పథకానికి 591 వేలు వ్యయపరచి, రెండు పడవలు కొని, 10 లక్షలతో మరమ్మతులు చేయించి, చివరకు వేలం పాటలో 25 వేల రూపాయలకు విక్రయించినట్లు శాసన సభలో ఆ శాఖమంత్రి అంగీకరించాడు. మైసూరులో 34 ప్రభుత్వ పరిశ్రమలు ఉండగా 1961—62 ఆడిట్ నివేదికలో 20 కంపెనీల సంగతి మాత్రమే ఉంది. వీనిలో 13 కంపెనీలు నూటికి 5.5 చొప్పున లాభాలు తీశాయి. 11 కంపెనీలు నూటికి 12 8 వంతున నష్టం తెచ్చాయి.

ఇక ఆచరణలో జాతీయకరణ ఫలితాలు కూడా ఈ రీతిగనే ఉన్నాయి. బెంగుళూరులో జాతీయం చేసిన బస్సు సర్వీసు 1961—62 లో 13 లక్షల నష్టం తెచ్చింది. ఈ సర్వీసు ప్రయివేటు యాజమాన్యంకింద ఉన్నప్పుడు 1956—57 లో మైలుకు 14.2 నయా పైసల లాభం తీయగా దీనిని జాతీయం చేసిన తర్వాత 1961—62 లో మైలుకు 16 నయా పైసలు చొప్పున నష్టం వస్తున్నమాట నిజమని మైసూరు రవాణామంత్రి అంగీకరించాడు. మహారాష్ట్రంలో BEST బస్సు సర్వీసు టిక్కట్ల ముద్రణ ప్రయివేటు కంపెనీనుంచి ఆ సర్వీసు సొంతంగా ఏర్పరచుకున్న ప్రెస్‌కు మార్చడంతో అందు కింద నూటికి 25 వంతులు హెచ్చు వ్యయం అవుతున్నది. అంతేకాదు. ఈ ప్రెస్‌లో ఒక భాగం పని చేయక పోవడంతో రోజుకు 5000 టిక్కట్లు మాత్రమే అంటే, రోజా అవసరమయ్యే వానిలో నూటికి 2.5 వంతులు మాత్రమే ముద్రించడానికి వీలు పడింది. జాతీయం చేసిన విమాన సర్వీసులు కూడా సరైన ఫలితాలు ఇవ్వడం లేదు. గత నాలుగు సంవత్సరాలలో ఇండియన్ ఏర్‌లైన్సు వారు మూడు దఫాలు టిక్కట్ల ధరలు పెంచారు. విమానాల రాక పోకలు తరచుగా ఆలస్యమవడం, చివరి నిముషంలో ప్రయాణం రద్దు కావడం కూడా పెక్కు సందర్భాలలో సంభవమవుతున్నది. దీనివల్ల ప్రయాణీకులు, యాత్రికులు అనేక రకాల చిక్కులకు గురి కావలసి వస్తున్నది. "విమానాలలో ప్రయాణం చేయదలచిన వారిని రైళ్లలో వెళ్లేటట్లు చేయడంలో బహుశా ఇండియా ఏర్‌లైన్సుది అగ్రస్థానం కావచ్చు" అని ఒక విమాన ప్రయాణాల సంస్థ ఏజెంటు హేళన చేశాడు.

ఎగుమతి—దిగుమతి వాణిజ్యంలో ప్రభుత్వ గుత్తాధికార సంస్థగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వ్యాపార సంస్థ (State trading Corporation) నిర్వహణ తీరు భారత విదేశ వాణిజ్యానికి తీరని నష్టం తెస్తున్నది. జపాన్‌కు

ఇల్‌మనైట్‌ను ఎగుమతి చేయడంలో పరమాణు శక్తి సంస్థ, ప్రభుత్వ వ్యాపార సంస్థ ఒక దాని కొకటి పోటీ పడి 1963 ఫిబ్రవరిలో పరిస్థితిని గందరగోళం చేశాయి. దీని వల్ల సాలుకు కోటి రూపాయల కిమ్మతుచేసే విదేశ ద్రవ్యాన్ని దేశం నష్టపోయింది. కేరళలో 3000 మంది కార్మికులు నిరుద్యోగు లయ్యారు. బ్రెజిల్, కెనడా, లంకలు తమ ఎగుమతులను పెంచుకొని లాభం పొందుతున్నాయి. ఇలాగే కేరళలో నిమ్మగూనె వ్యాపారంలో ప్రభుత్వ వ్యాపార సంస్థ నష్టం తెచ్చింది. ఈ విధంగా జాతీయకరణ అనేది వ్యాపార రంగంలో దేశానికి నష్టాలు కలిగించింది.

చివరకు ప్రభుత్వ పరంగా నడిచే పరిశ్రమలు ఆదర్శ మైన యజమానిగా ఇతరులకు మార్గ దర్శకమై, కార్మికులకు లాభాలు కలిగించడంలేదు. శ్రీ కందూభాయ్ దేశాయ్‌వంటి జాతీయ కార్మిక నాయకులు చేస్తున్న విమర్శలను దీనికి ఉదాహరణగా పేర్కొనవచ్చు. పోనీ ప్రభుత్వ పరిశ్రమలవల్ల వాడకందారులకైనా మేలు కలుగుతున్నదా అంటే అదీ కనిపించదు. రైల్వేవారు స్వయంగా ఫలహారాల శాలలను నిర్వహిస్తున్నారు. దక్షిణాదిని వీరు రేట్లు పెంచినందుకు ఆందోళన వచ్చింది. చివరకు రైల్వే ఉద్యోగులు కూడా బయట హోటళ్లకు వచ్చి ఫలహారాలు తీసుకొనే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ యాజమాన్యం క్రింద వున్న హిందూస్తాన్ యాంటీ బైయాటిక్ కంపెనీల మందుల ధరలు హెచ్చుగా ఉన్నవని పార్లమెంటుకు చెందిన పబ్లిక్ అకౌంట్సు కమిటీ విమర్శించింది. ఒక మందు ఉత్పత్తి ధర యూనిట్‌కు 18 నయాపైసలుకాగా 32 నయా పైసలకు విక్రయించి లాభాలు తీస్తున్నట్లు ఉదాహరించింది. ప్రభుత్వపరంగావున్న జీవిత భీమా సంస్థ ఆయుః ప్రమాణం పెరిగిన ఫలితంగా పట్టాల ప్రీమియం రేట్లు తగ్గించలేదు. అంతేకాదు. ప్రయివేటు కంపెనీలలో కాన వచ్చిన అనేక లోపాలు ప్రభుత్వ భీమా సంస్థలో గూడా పదిమంది దృష్టికి రావడం గమనార్హం. ఇక సహకార సంఘాల ద్వారా జరిగే వ్యవహారాలు జగద్విదితం. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగ మవుతున్న దనడానికి అనేక రకాల సహకార సంఘాలనుంచి పెక్కు ఉదాహరణలు అధికార నివేదికలనుంచి చూపవచ్చు.

ఇక కేంద్రీకృత ప్రణాళికల నిర్వహణను గురించి కూడా భారతదేశం అనుభవాలు ఇతర దేశాల అనుభవానికి అనువుగా ఉన్నాయి. తృతీయ ప్రణాళిక అమలును గురించి 1963 డిశంబరులో పార్లమెంటులో జరిగిన విమర్శలు దీనికి ఉదాహరణగా ఉన్నాయి. చివరకు ప్రధాని శ్రీ నెహ్రూ కూడా అక్టోబరు 7 న ఢిల్లీలో ప్రసంగిస్తూ ప్రణాళికా సంఘం పెరుగుదల పద్ధతులపట్ల ఆందోళన ప్రకటించారు. చివరకు నవంబరు 8 న జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో ప్రసంగిస్తూ, సోషలిస్టు ప్లానింగ్ పద్ధతిని అంటే వ్యవసాయాన్ని కాదని, భారీ పరిశ్రమలపై దృష్టి కేంద్రీకరించడాన్ని విమర్శించారు. కేవలం పరిశ్రమలవల్లనే సర్వ సమస్యలు పరిష్కారం కాగలవన్న ధోరణిని ఖండించారు. ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి కూడా పార్లమెంటులో ఈ అభిప్రాయాలనే పునరుద్ఘాటన చేశారు.

3

ఈ విధంగా జాతీయకరణ, ప్రభుత్వ యాజమాన్యం, కేంద్రీకృత ప్రణాళికల విషయంలో భారతదేశం అనుభవాలు, ఆలోచనలు ఇతర దేశాల అనుభవంతో సరిపోతున్నవి. ఇందువల్ల తేలిన సారాంశ మేమంటే ప్రభుత్వ రంగం అనేది ప్రముఖమైన పాత్ర నిర్వహించ గలదనడం నిస్సందేహం. అయితే కేవలం సిద్ధాంత బలంతో వానిని నెలకొల్పరాదు. ఎక్కడైతే ప్రజలు స్వశక్తితో ఒక పరిశ్రమను నెలకొల్పలేరో, జాతీయ శ్రేయస్సు దృష్ట్యా ఆయుధ నిర్మాణంవంటివి ప్రభుత్వపరంగానే సాగవలసి ఉంటే మినహా, ప్రభుత్వం తనకు తానే ముందుకు రాకూడదు. అలాగే జాతీయకరణ అనేది ప్రభుత్వ గుత్తాధికారానికి దారి తీయరాదు. యాజమాన్యాన్ని కేవలం ప్రయివేటు వర్గాలనుంచి ప్రభుత్వానికి దత్తం చేయరాదు. ఒక పరిశ్రమను జాతీయం చేయడానికి ముందు, దానికి సంబంధించిన అన్ని వర్గాలను విచారించి ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయడానికిగాను జాతీయకరణల సంఘం అనే దానిని స్వతంత్ర సంస్థగా నెలకొల్పడం కూడా మంచిదే. అలాగే ఇప్పటి సోషలిస్టు పద్ధతి ప్లానింగ్ స్థానే—త్వరిగతిని ఆర్థికాభివృద్ధిని సాధించగల, లక్షలమంది ప్రజల జీవన పరిస్థితిని మెరుగుపరచగల వాస్తవిక ప్రణాళికా పద్ధతులను అనుసరించాలి. ప్రజల నిత్య జీవితానికి సంబంధించిన వైద్య, విద్యా వసతులు వగైరా ప్రధాన బాధ్యతల నిర్వహణకు రాష్ట్ర—కేంద్ర ప్రభుత్వాలు హెచ్చు శ్రద్ధ చూపాలి. పరిశ్రమల అభివృద్ధికే కాక, వ్యవసాయాభివృద్ధికి తొలి ప్రాధాన్య మివ్వాలి. అంటే విఫలమైనవని ధృవపడిన సోషలిస్టు ప్రణాళికా పద్ధతులకు స్వస్తి చెప్పాలి. కొత్త పద్ధతులను అనుసరించాలి.

ఇందుకు ఫ్రెంచివారి పద్ధతి అనుకరించ దగినదిగా ఉంది. 1965 నాటికి ఫ్రాంసులో "ప్రజామోదంతో ప్రణాళికలు" అమలు జరపడం ప్రారంభించి రెండు దశాబ్దాలు పూర్తి అవుతుంది. దీని లక్ష్యాలను ఫ్రెంచి ప్రణాళికా సంఘం అధ్యక్షుడు పెర్రీమాసీ ఇలా వివరించాడు. "భవి

స్వత్తును గురించి సమష్టిగా ఊహించడం అనేది ఫ్రెంచి ప్రణాళికకు పునాది. సమాజంలోని వివిధ వర్గాల ద్వారా తుది నిర్ణయాలు జరుగుతాయి. మార్కెట్ స్వేచ్ఛ కావాలనేవారికి, కేంద్రీకృత ప్రణాళికలు కావాలనే వారికి మధ్య మార్గంగా ఇవి ఉంటాయి. అందువల్ల ఫ్రెంచి ప్రణాళిక సర్దుబాటులకు అనువైనదిగా, అన్ని వర్గాల శ్రేయస్సును సమన్వయ పరచేదిగా ఉంటున్నది. 140 మందితో కూడిన ఫ్రెంచి ప్రణాళికా సంఘం స్థూలంగా సాధించదలచిన కోటాలను నిర్ణయిస్తుంది. రంగాల వారీగా ఇందుకు సంబంధించిన వివరాలను తయారు చేయడానికి 3150 మంది సహాయం పొందుతారు. వీరిలో రైతుల, వ్యాపారుల, పారిశ్రామికుల, కార్మికుల నిపుణుల, విద్యావేత్తల ప్రతినిధులు ఉంటారు. ఈ విధంగా ఫ్రెంచి ఆర్థిక వ్యవస్థ సమాజంలోని విభిన్న వర్గాల సమష్టి యోజనలకు తుది రూపంగా ఉంటున్నది. యుద్ధానంతరం జాతీయాభివృద్ధి అధికంగా జరిగింది.

ఇలాంటి ఏర్పాట్లు చేసుకొనవలసిన సమయం భారత దేశానికి కూడా వచ్చింది. గతంలో జరిగిన తప్పులు లేదా ఇతరులు చేసిన పొరపాట్లు చేయగలిగిన స్థితిలో మనం లేము. ఇంకా ప్రయోగాలు చేసి చూడాలనడం ప్రమాదకరం. ఆర్థిక శక్తులు అప్రతి హతాలు. పశ్చిమ జర్మని ఛాన్సల్లర్ డాక్టర్ ఎర్హార్డ్ చెప్పినట్లు ఆ శక్తులను కొంతకాలం మాత్రమే అణచి ఉంచగలం. చివర దశలో అవి అతి భయంకరంగా విజృంభించగలవు. అందువల్లనే ఆర్థిక శక్తులకు సంబంధించిన సూత్రాలను గౌరవిస్తూ, ప్రతి వ్యక్తిలోని మంచితనాన్ని విశ్వసిస్తూ, అతనిలో నిగూఢంగా ఉండే చొరవను ప్రోత్సహిస్తూ వచ్చినప్పుడే మానవ సంక్షేమ లక్ష్యాలు సాధ్యాలు కాగలవు. అత్యున్నతమైన మానవ విలువలను గౌరవించే మహత్తర సాంప్రదాయాలు గల భారతదేశం వాస్తవిక దృష్టితో ఆర్థిక రంగంలో మాత్రం ఆ అంతస్తును కాపాడుకుంటూ తన భవితవ్యాన్ని తీర్చి దిద్దుకొనలేదా? (1963 డిసెంబరు 17 న బొంబాయిలో జరిగిన ఫోరం ఆఫ్ ఫ్రీ ఎన్ ట్రప్రయిజ్ ఏడవ వార్షిక సభలో చేసిన అధ్యక్షోపన్యాసములోని భాగాలు)

ఉత్తమ కులంబుతోడ ప్రయోజనంబు
లేదు సచ్ఛీల మొకటి కల్గినను జాలు
మంచి క్షేత్రంబునందు జన్మించి కంట
కద్రుమంబులు నభివృద్ధి గాంచకున్నె.

—తిరుపతి వెంకటకవులు.

'శ్రీ పురందరదాసులు'

★

శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావు

"దురిత వ్రాతము లెల్లను
బరిమార్చెడి హరి గుణముల పాడుచునెపుడున్
పరవశుడై వెలయు పురం
దర దాసుని మహిమములను దలచెద మదిలోన్"

అని, తమ 'ప్రహ్లాద భక్త విజయము' అను యక్షగాన రచనము నందు త్యాగరాజ స్వాములు శ్రీపురందర దాసులను పొగడుచూ పై పద్యమును రచించిరి. హరిగుణములను పాడుచు పరవశుడై వెలయు ప్రహ్లాదుని గురువులు నారదులు. "నారదరె ఈ రూప దిందలి తోరిదరుశన నీడుత— గురుపురందరదాసరే నిమ్మచరణ సరసిజనంబిదె" అంటూ శ్రీ విజయదాసులు సెలవిచ్చిరి. సాక్షాత్తు నారదులే ఈ పురందరుల రూపముతో లోకోద్ధారకమగు జ్ఞానభక్తి వైరాగ్య సంపదను ప్రజల కందించుటకు అవతరించి యున్నారని— అపరోక్ష జ్ఞానమును పొందిన మహా భక్తులు విజయదాసుల వారనిరి. ఈ పురందరదాసుని 'మహిమ'లను మదిలో దలచెదనని త్యాగయ్య నోట రావడం— సామాన్యమా ! దైవాంశ సంభూతులయి, దేవుని మహిమను అప్పుడప్పుడు ప్రజలు మరువకుండుటకు ఈ దేవ దూతలు అనేక తావులందు అవతరించుట భగవత్సంకల్ప మనదగును. తామే "ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే" అని సెలవిప్పించిరి కదా— గీతలో ! అట్టి మహిమాన్వితులు పురందరదాసులు. వీరు స్వర్గస్థులయి రమారమి నాలుగు వందల సంవత్సరములయినది — మొన్న పుష్యబహుళ అమావాస్య నాటికి— జనవరి 14, 1964— తేదీ అన్న మాట.

శ్రీ పురందరదాసుల జీవిత చరిత్రను గురించిన కొన్ని ముఖ్య మయిన అంశములేవి ? వారు కర్నాటక సంగీతమునకు చేసిన సేవ ఎట్టిది ? వారు ఏర్పరచిన గేయరీతులెట్టివి ? వాటిలో నేటికి మనకు దక్కిన సంపద ఎంత మాత్ర మయినది ? ఆ సంపద నుండి మనము నేడు పొంద గల ప్రయోజనము లేవి ? ఇవి ముఖ్యముగా గమనించ తగిన అంశములు.

భక్తుల చరిత్రములన్నీ భగవంతుని మహిమను ప్రదర్శించు జీవితములై యుండును. "భక్త విజయము" అను గ్రంథములోని జ్ఞానదేవ్, నామదేవ్, తుకారాం, సంత్ తులసీదాస్, ఇటు అన్నమాచార్యులు, తీర్థ నారాయణులు, భక్త రామదాసులు— అందరి జీవితములందును భక్తి మార్గ మవలంబించి భగవంతుని కరుణకు పాత్రులగువారి జీవితము లోని సంఘటనలు, వారి బోధనలు— ఇంచుమించు ఒకే ధోరణిలో నుండును. కొన్ని మామూలు నమ్మకములకు అతి క్రమించిన అతిశయము లుండును. నేటికిని శ్రీ సాయిబాబా, నారియల్ స్వామిజీ లాంటి మహా పురుషులు భగవంతుని అణిమాద్యష్ట సిద్ధుల ప్రభావమును ప్రజలకు చూపెట్టు చున్నారు కదా ! అట్టి మహా భక్తులు భగవంతుని సాన్నిధ్యమును పొంది, ఆత్మ సంస్కార బలముతో రచించిన తమ ప్రతిభా యుతములగు రచనలతో ప్రజలకు ఉత్తమ మయిన మనో వికాసమును కలుగ చేయుచున్నారు. సామాన్య ప్రజలు సంసార తాపత్రయములందు నిమగ్నులయి యున్నను ఇట్టి భక్తుల రచనలు చదివిన, వారి హృదయము కొంతవరకు దేవునివైపు మరలును.

పురందర దాసుల చరిత్ర అత్యద్భుత మయినది. తమ జీవితములోని సంఘటనలను, అనుభవములను సూచించు కీర్తనలను అప్పటి కప్పుడు పాడెడి వారు. వారి తర్వాత రెండు శతాబ్దములకు అవతరించిన శ్రీ విజయదాసులు (వీరి నివాస స్థానము గుంతకల్లు జంక్షన్ నుండి ఆలూరుకు వెళ్లు రోడ్డునకు ఆరవమైలులో నుండు చిప్పగిరి యను గ్రామము)— వారి శిష్యులు గోపాలదాసులు, వారి ప్రశిష్యులు శ్రీ జగన్నాథదాసులు స్తుతించి పాడిన కీర్తనలందు శ్రీ పురందర దాసుల వారి జీవిత చరిత్ర సంక్షేపముగా లభించును. దైవాంశ సంభూతులయిన దాస కూటమను భక్త గోష్టికి చెంది అపరోక్ష జ్ఞానమును పొందినట్లు వారి కీర్తనల కంటె విశ్వస నీయములయిన ఆధారములేవి ? ఇవిగాక ఇటీవల వెలువడిన శ్రీ తాళ్ళపాక హరి రచనలందు అన్నమాచార్యులకూ శ్రీ పురందర దాసుల వారికీ జరిగిన సమావేశమును గురించి అన్నమాచార్యుల మనమడు రచించినది (జనపద) అచ్చయినది. తమ గురువు వ్యాసరాయలు ప్రహ్లా

దాంశ సంభూతులని, ఐతిహ్యము. వారే శిష్యుని వేనోళ్ల పొగడిరి. "దాసరెందరె పురందర దాసరయ్యా." "దాసులంటే పురందర దాసులే దాసులు" అని అర్థము. తరువాతి వారి స్తోత్రములందు 'మన్మనోభీష్ట వరదం సర్వాభీష్ట ఫలప్రదం— పురందర గురుం వందే దాసశ్రేష్ఠం దయానిధిం" అన్న శ్లోకము సుప్రసిద్ధము.

రెండు మూడు తరములకు మునుపు వెలసిన వాగ్గేయకారుల జీవిత చరిత్రకూడ ఇదమిత్థమని నిష్కర్షగా చెప్పుటకు వీలుండుట లేదు. సంగీత రచనలపైన గల ఆసక్తి, ఆ రచయితల జీవితములోని ఘట్టముల పైన కొంచెము కూడ ఉండదు. వేలకొలది సంవత్సరాలుగా లెక్కకు మించి సంతమంది బుుషులు మునులు, చక్రవర్తులు, కవులు, వాగ్గేయకారులు వెలసిన మన భరత ఖండమునందు వారి రచనల సారాంశమును తెలుసుకొనుటకు గూడ ఒక జీవితకాలము చాలదు! అట్టియెడ వారి జీవితమునకు చెందిన సంఘటనలను ఎవరు గమనించ గలరు? ముత్తుస్వామి దీక్షితులు, త్యాగరాజ స్వాముల చరిత్రలను వారివారి శిష్య పరంపరకు చెందిన వారు ఒకరితో నొకరు పోటీలు వేసుకొని లేనిపోని కట్టుకథలు కల్పనలు తయారు చేసినందువలన శ్రోతల బుద్ధి వికాసములు అసలు సంగీతము నుండి అవలకు మరలు చున్నవి. సంగీతమునకు సంబంధించని ఇట్టి పుక్కిటి పురాణములకు రసికులు స్వస్తి చెప్పినగాని తెలుసుకో దగిన లక్షణములు మాసి పోవు దురవస్థ వాటిల్లుట తప్పనిసరి. నాలుగు వందల శతాబ్దములకు మునుపు, విజయ నగర సామ్రాజ్యము అంతరించుటకు ఒక సంవత్సరము మునుపు, పురందర దాసులు పరమ పదించిరి. విజయనగరము నందు విద్యారణ్యులు మొదలుగా రామామాత్యులు అహోబలులు, ఘట్టుమూర్తి, పురందర దాసులు మొదలగు మహా పురుషుల రచనలు తురుష్కుల విధ్వంసక చర్యలలో మరుగి పోయినవి.

అప్పటికే అనేకులు విద్వాంసులు, విద్యాపిపాసగల ప్రజలు వీలున్నంత వరకును గ్రంథములను దక్షిణ దిశకు తీసుకొని తుదకు తంజావూరిలో 'శరణు' చేర్చిరి. ప్రబంధములు, గ్రామ మూర్ఛనాది వివరణములు— సంగీత రత్నాకరము నాటికి, తరువాత విద్యారణ్యుల నాటికి, ఆటు పిమ్మట వెంకట మఖి తన చతుర్దండి వ్రాయు నాటికి పెద్దమార్పులు పొందినవి. ఈ ఎడతెగని సంగీత విద్యావాహిని భరతుని కాలము నుండి ప్రస్తుతము నాటి వరకు ఏయే రీతులలో, మార్పులతో, వంకర టింకరలతో ప్రవహించెనో, నేడు గ్రహించుటకు శక్యముగాదు. అందుకే అప్పుడప్పుడు గ్రంథ గత లక్షణమునకు, వాడుకలోని లక్ష్యమునకు చాల పెద్ద తేడాలు వైరుధ్యములు ఏర్పడుట, ఆ మార్పులను సరిదిద్ది లక్షణమును లక్ష్యమును పరస్పరము సమన్వయింప చేయుటకు సంగీత రత్నాకరము, రాగ విబోధము, స్వరమేళ కళానిధి, చతుర్దండి ప్రకాశిక మొదలగు గ్రంథములు వెలువడుతూ వచ్చినవి. మన వేదాలు శ్రుతులు స్మృతులు ప్రజలలో ముఖాముఖిగా కర్ణాకర్ణిగా పాడ బడుచూ వచ్చిన విధముగా మన సంగీత విద్య ప్రజలలో లక్ష్య రూపముగా నవీన రుచులను జీర్ణించుకొని తన స్వభావమునకు విరుద్ధముకాని చేర్పులతో శతాబ్దముల తరబడి దీక్షతో శ్రద్ధాసక్తులతో కాపాడ బడుచూ వచ్చినది. ఇదే మన సంప్రదాయములోని వైశిష్ట్యత. అందుకే మన సంగీతము లక్ష్య ప్రధాన మయినది.

శ్రీ పురందర దాసుల పదాలు అప్పటప్పుడు పరంపరగా పాడుచూ రావడము వలన కొన్ని పాటలయిన వాటి మూసపటి సంగీత శైలిలో మనకు దక్కినవి. సంప్రదాయ ప్రసిద్ధ మగు రాగములలో మామూలు వర్ణమెట్లతో (Keytunes) కొన్ని మాత్రమే మిగిలి యున్నవి. ప్రజల శ్రద్ధా భక్తులే మాత్రము మిగుల చేసినవి. ఇట్టి అదృష్టము అన్నమాచార్యుల కీర్తనలకు పూర్తిగా పట్టలేదు. భద్రాచల రామదాసు కీర్తనలు, తరంగాలు, అధ్యాత్మ రామాయణ కీర్తనలు ఇంకా వర్ణమెట్టులతో లభించు వాటిని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక్ అకాడమీ వారు రికార్డు చేయించియూ, స్వర సహితముగా పుస్తకములను అచ్చు వేయించియూ, పాడు వారికి ఇతోధికమయిన ప్రోత్సాహము నిచ్చియూ, తమ కనీస ధర్మమును నెరవేర్చుకో వలసి యున్నది.

పురందర దాసుల జీవిత చరిత్రలోని ముఖ్యమయిన ఘట్టములను ప్రచురించు పుస్తకాలు ఇటీవల వెలువడినవి. సంప్రదాయ ప్రదర్శిని యందు దాసుల వారిని గురించి ఇట్లు వ్రాయ బడియున్నది. "8—'పురందర విఠల దాసులు' ఇతడు కర్ణాటక బ్రాహ్మణుడు. మధ్వమతస్థుడు. కర్ణాటక భాషలో గొప్ప పండితుడు. భక్తాగ్రేసరుడు. ఇతడు మొట్టమొదట పూనాలో సాహుకర్తై కోటీశ్వరుడుగా నుండి పాండురంగ విఠలుని భక్త్యతిశయము వలన విరక్తి గలిగి మహా భక్తుడై సంగీత సాహిత్యములలో మిక్కిలి ప్రజ్ఞగల వాడై యొక్కొక్క సందర్భమందును చేసిన కీర్తనములచే శ్రీ పాండురంగ విఠలుని ప్రసన్నతను చెందిన వాడై యుండెను. ఇతని యద్భుత చరిత్రములు నెవరికిని వ్రాయ నలవి గాదు. ఇప్పటికిని వాడుకలోగల సరళి, వరుసలు, అలంకారములు, పిళ్లారిగీతములు ఇవి ఈ మహానుభావుని వలన నేర్పడినవిగా నున్నవి. ఆళ్వారులచే చేయబడిన తిరువాయ్ మొళి అను ద్రావిడ దివ్య ప్రబంధమును శ్రీ వైష్ణవ

'శ్రీ పురందరదాసులు'

బ్రాహ్మణ [illegible] సేవించుచున్నారో [illegible] అనే మధ్వమత మఠాధిపతులు వారివారి యాస్థాన దేవతా సన్నిధులందు ఈ పురందర దాసుల వారి కీర్తనలను పాడి కొనియాడుచున్నట్లు [illegible] యుండుట నేటికినీ జూడవచ్చును. ఇతని వలన జూడబడిన సూళాదులు పెక్కులు గలవు. ఈతని కీర్తనలు వేదాంత విషయముగా ననేకములున్నవి. ఈతని కీర్తనములు ఇన్ని యున్నవని చెప్పుట కసాధ్యము. ఈ పురందర విఠల దాసులు అహోబలుని కాలమునకు మునుపే యుండవచ్చును. ఈతని సంగీత సాహిత్య ప్రబంధ ధోరణి ఈ పుస్తకములో గల సూళాదులచే స్పష్టమగును.'' సంప్రదాయ ప్రదర్శినిలో మూడు సూళాదులు స్వరములో ప్రచురింప బడినవి. అవి తప్ప నూర్ల కొలది సూళాదుల సంగీతము అంతరించి పోయినది. సాహిత్యములు మాత్రమే మిగిలి యున్నవి. ఇది సంగీత ప్రపంచమునకు తీరని నష్టము. పురందర దాసులను గురించి విస్తారముగా పరిశీలన చేసిన కీ. శే. టి. వి. సుబ్బరావు గారి ఆంగ్ల వ్యాసము 1942 సంవత్సరము మ్యూజిక్ అకాడమీ జర్నలులో పాఠకులు తప్పక చదివెదరని ఆశిస్తున్నాను.

పూనా నగరమునకు చేరువగా నున్న పురందర ఘడ్ అను పేటలో కీ. శ. 1484లో వరదప్ప నాయకులను మహారాష్ట్ర బ్రాహ్మణునికి దైవాను గ్రహము వలన ఒక కుమారుడు కలిగెను. అతనికి శ్రీనివాస నాయకుడని నామకరణము చేసిరి. తండ్రి వజ్రములను నాణెము చేయుటలో అతి నిపుణులు. శ్రీనివాసుడు బాల్యము నందు వేదాధ్యయనము, సంస్కృత, మరాఠీ, కన్నడ భాషలందు అసాధారణ మయిన ప్రజ్ఞ గడించుకొన్నాడు. తండ్రివద్ద నేర్చిన వజ్ర వ్యాపారమును దక్షతతో కొనసాగించి అపరకుబేరుడై ''నవకోటి నారాయణ'' అను బిరుదును పొందెను. లోభత్వమునకు ఇతనికిలడే సాటి. యాచకులంటే యమ భటులను చూచినంత దిగులీయనకు ! భార్య సరస్వతీ బాయి మహా భక్త శిఖామణి. భర్తకు పారమార్థ దృష్టి ఇంతైన కలుగదాయని సదా దేవుని ప్రార్థించుచుండెడిది. నలుగురు పుత్రులు ఒక అమ్మాయి జనించిరి. ఇతని పుట్టుక వ్యాపారమునకు కాదన్నది నిరూపించు సమయము ఆసన్న మయినది. దేవుడు బ్రాహ్మణ రూపములో తన కుమారునికి ఉపనయనమునకని యాచించెను. ఆరు నెలలు విసుగులేక రోజూ తయారుగా వచ్చు బ్రాహ్మణుని పట్టుదలను భరింపజాలని శ్రీనివాస నాయక్ ఒక చెల్లని రాగి నాణెమును అతని వంక విసరి ''ఇక దయచేయండి'' అన్నారు. ఆ బ్రహ్మణుడు పెరటి వైపున తులసి పూజ చేయుచున్న సరస్వతీ బాయిని దీనముగా ప్రార్థించినాడు. ఆమె దయామయురాలు. ముందు వెనుక లాలోచింపక ముక్కుపుడకను ఇచ్చినది. ఆ బ్రాహ్మణుడు వెంటనే ఆ ముక్కు పుడకను— ఇంకొక చోటికి తీసుకొని వెళ్లక సరాసరి శ్రీనివాస నాయకునకిచ్చి— ''దీనిని నీకు అమ్ముచున్నాను. వెల ఇమ్ము'' అన్నాడు. తక్షణమే ఆ ముక్కుపుడక తన భార్యదేనని గుర్తించినాడు. దానిని పెట్టిలో భద్రపరచి— ఇదే వస్తున్నానని— భార్యవద్దకువెళ్లి ''ఏదీ నీ ముక్కుపుడక'' అని గద్దించి అడిగినాడు. పతిభక్తి— బ్రాహ్మణ విశ్వాసము— రెంటి నడుమ ఆమె గుండె నీరయినది. అయ్యో అభ్య జనస్నానపు ఏర్పాటులో ఉన్నాను. ఇదో చూపెట్టెద నని ఇంటిలోనికి వెళ్లి, వేరు మార్గముతోచక, గిన్నెలో విషము నింపి కృష్ణా నీవే దిక్కని మింగ పోయినది. ఆ ముక్కు పుడక సర్వాంతర్యామి కదా ! తటాలున గిన్నెలో పడినది. స్వామీ ! స్వామీ ! తీసుకొండన్నది. శ్రీనివాస నాయకుని ఆత్మలోని జ్ఞానము ఒక క్షణములో వెలుగొందినది. తులసి దళమును తన ఇంటిపైవైచి కృష్ణార్పణ మన్నాడు. భార్యాబిడ్డలపై విరక్తి చెంది భగవదన్వేషణకు వీధిని వెళ్లడం ప్రారంభించెను. తిరిగి తిరిగి విజయనగరం (నేటి హంపి) చేరుకున్నారు. అచ్చట రాచ వైభవముతో శ్రీ మధ్వాచార్యుల భాష్యములకు చంద్రికా వాఖ్యానము రచియించి నలు మూలల నుండి వచ్చిన మహా విద్వాంసులకు తత్త్వబోధ చేయుచుండిరి: శ్రీ వ్యాసరాయులు శ్రీనివాసునికి ''పురందర విఠ్ఠల'' అని అంకితము నిచ్చిరి. గురూపదేశముతో తన పూర్వ జన్మ వాసనాఫలము మరల కైవశ మయినది. నాలుగు లక్షల దెబ్బదియనిమిది వేల సంకీర్తనలు రచించిరి. సామాన్య మయిన వాడుక భాషలో శ్రుతిస్మృతి సారములను అందించు వీరి కీర్తనలకు శ్రీ వ్యాస రాయులే ''పురందరోపనిషత్తు'' అన్నారు. వీరిని స్తుతించుచూ విజయదాసులన్నారు—''నారదరె ఈ రూప తిందలి తోరి దరుశన నీడుత.'' అని. జగన్నాథ దాసులన్నారు—''ప్రాకృత భాషెలి నీ కృతి పేళి అప్రాకృత హరియింది నీ కృత వెనిసిదో'' తత్త్వ సారములను జ్ఞాన భక్తి వైరాగ్యములను, పురాణ ఇతిహాసాదులను, అనేక క్షేత్ర మూర్తులను స్తుతించి పామర్‌లకు ఆత్మ వికాసమును కలిగించి భగవత్ప్రసాదమునకు పాత్రుడయ్యెను. అనేక పర్యాయములు భగవంతుని సాన్నిధ్యమున్న వ్యక్త పరచు సంఘటలను పాడికొనియాడిరి. తుదకు 80వ సంవత్సరమున కైవల్యమును పొందు వరకును దాస శ్రేష్ఠులయి— దాసాగ్రగణ్యులయిరి.

దాసులందు ఈ కర్ణాటక హరిదాసులు నామ సంకీర్తనమును భక్తి భావమును మోక్ష మార్గమునకు మంచి సాధనోపాయములని చాటిరి. వీరి జీవిత విధానము

అప్పటి మయిన సాత్విక వృత్తిలో నడచినది. మధ్వాచార్యుల శిష్యులు నరహరి తీర్థులు మొదటిసారిగా కన్నడ పదములను రచించిరి. అంతకు మున్ను జయదేవుని అడుగు జాడలలో లింగాయత 'శరణ్యులు' రచించినవి, అచలానంద స్వాముల రచనలు కన్నడ గేయ రచనలకు మూల హేతువు లయినవి. వాడుక భాషలో గొప్ప విషయాలను ప్రజల మనస్సును ఆకర్షించునట్లు రచించు ప్రతిభ అసామాన్య మయినది. దీనికి ఆత్మ సంస్కారము, మానవ స్వభావములోని లోతు పాతులు తెలిసియుండుట అవసరము. ఇతిహాస పురాణములను, ఆచార్యుల భాష్యములను క్షుణ్ణంగా అభ్యసించి రమ్యంగా వివరంగా మామూలు జీవనములోని సన్నివేశముల నుండి భగవంతుని ప్రమేయముల మర్మముల వరకూ అన్ని విషయము లనూ సుబభ శైలిలో చెప్పగల్గు భావనా విశేషము, భాషా సౌభాగ్యము ఈ భక్తుల గేయములందు కానవచ్చును. నవ విధ భక్తిని, వేరువేరు రసములందు ఊహించి రచించియున్నారు. ఈ భక్తి గేయములు పాడుటకు సుభబముగా నుండును. అట్టి రచనలను గొప్ప రీతిగా రచించిన మహా పురుషులు శ్రీ పాదరాయులు, వారి శిష్యులు వ్యాసరాయులు, వారి శిష్యులు పురందర దాసులు, కనకదాసులు, వాదిరాజ స్వాములు వైకుంఠదాసులు. పురందర దాసుల తరువాత చెప్పుకో తగిన పదకర్తలు విజయదాసులు, గోపాలదాసులు, జగన్నాథ దాసులు. ఇట్టి మహనీయుల సంఖ్య — నూటికి పైబడి యున్నది. సంప్రదాయ రాగములను ముఖ్య మయిన తాళము లను భక్తి పారవశ్యమున ప్రజలందరూ ఆడిపాడి పరవశు లయి— తమ జీవనము నందు మేల్మియయిన సంస్కార మును పొందుటతో బాటు మన సంగీతములోని మూల వస్తువన దగు ప్రధాన రాగములను పాడగల్గిరి. అందుకే మన సంగీతమునకు కర్ణాటక సంగీతమన్న పేరు రావడం.

నమశ్శ్రీ పాద రాజాయ నమస్తే వ్యాసయోగినే
నమః పురందరార్యాయ విజయార్యాయ తేనమః.

ఇందరి దాసుల నడుమ పురందర దాసులు దాస శ్రేష్ఠు లనిపించుకొనిరి. మహా వాగ్గేయ కారకుల నడుమ శ్యామశాస్త్రి, త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితులు త్రిమూర్తు లనిపించుకొనిరి కదా !

శ్రీ పురందర దాసుల కీర్తనలలో అక్షర రమ్యత మెండు. సమూహ గానమునకు వీరి పాటలు మంచి సాధనలు. తాళమునకు కవచము వలె నుండి, మంచి లయపుష్టి నాధారముగా గొన్న ఆ సాహిత్యములను పాడుటకు ఎంత సులభమో వినుట కంత ఉత్సాహముగా నుండును. కల్యాణిలో 'నన్ను బ్రోవమని చెప్పవే సీతమ్మతల్లి' లాంటి వర్ణ మట్టులో 'నంబి కెట్టవ రిల్లవో' మొదలుగా గల కీర్తనలున్నవి. "గోవింద ఘటయ" కాంభోజి రాగానికి, "తారక మంత్రము" ధన్యాసికి— సూత్ర ప్రాయము లనదగు పాటలు. ఇట్టివే రక్తి రాగములు ముఖ్యమయిన ప్రయోగములను రమ్యంగ చిత్రించ గలవు. చక్కని నడక లర్థపుష్టిగల్గి— ప్రజలకు ఆకర్షణీయముగా నుండును. వీటిని రాగ సూత్రము లనవచ్చును.

కావ్య రచనలకు సీసములు కందములు ఉపకరించు నట్లు సుభబమయిన ఈ రాగ తాళపు చట్రము లనదగు మట్టులలో భక్తి గేయముల సంగీత రచనలు అమరియుండును. సంగీతపు గడ బిడలను మినహాయించి, హృదయంతో సాహిత్యార్థమును తాను ఆస్వాదించి, విను వారికి కూడ అనుభవము నందు వచ్చులాగ గంభీరమయిన సుబభ మార్గములో పాడుట ఉత్తమము. పురందర దాసుల వారి పదాలు కొన్ని వందలు నేటికినీ సామాన్య ప్రజలు వారి వారికి తోచినట్లు పాడినప్పటికినీ— ఈ రాగ సూత్రములను (Key Tunes) అంటటూ ఒకే రీతిగా నుండుటను రసికులు గమనించి యుందురు. వాటిని సముద్ధరించి వాటి నైజమును వదలక పాడుటకు ప్రయత్నించిన చక్కని సంగీత రచనలు లభించ గలవు. నాలుగయిదు ప్రాంతములందు సంగీతమును అభ్యసించక ఏదో లక్ష్యముగా పాడుకొను వారు ఒక పదాన్ని ఇంచు మించు ఒకే రాగములో పాడిన దానిని ప్రాచీన శైలిగా సంగ్రహించుట సమంజసము. పాడినప్పుడు సాహిత్యము యతిప్రాసల నియమమునను సరించి తాళానికి సహజంగా అమరును. కర్ణ పరంపర లేని నూతనముగా కల్పితమగు వర్ణ మట్లు, బలవంతముగా సాహిత్యమును తాళ అంగములకు బిగించు పాంటనములూ, దాసుల పదముల నాద సంపదను, సౌలభ్యమును అంద చందాలను అడుగంట నాశము చేయ గలవు. త్యాగయ్యగారి కీర్తనలను అనుకరించి నవీన రాగము లందు ఈ పదాలను పాడు ప్రయత్నము శోచనీయమయి నది. హారతి పాటలు, లాలిపాటలు, గజేంద్ర మోక్షములాంటి మంచి గేయ కథలు, నిందాస్తుతి, దశావతార స్తోత్రములు జానపద రీతుల ననుకరించు చిన్న పాటలు వందలు వేలుగా గలవు. ఈ పదాలకు కర్ణాటక బాణీ ఎక్కువగా నప్పును. కాని వర్ణమట్లు అసలు లేక వట్టి సాహిత్యములుగా పుస్తకము లందు మూలగుచున్న సాహిత్యములను హిందుస్థానీ పద్ధతి కలవాటు పడిన ధార్వాడ ప్రాంతము వారు ఆ సంగీత ఫక్కిలో పాడుట కూడ మెచ్చుకో దగినదే. తోడి, కానడ, మాలవరాళి, ఝంఝూటి, యమున్, బేహాగు, ఖమాసు, ఫరజు మొదలగు హిందుస్థానీ రాగములు కర్ణాటక పద్ధతిలో ఇంత బాగుగ పొత్తుకొని పోవుటకు పురందర దాసులవారి పదాలు చాల

ఉపకరించినది. సామాన్య ప్రజలలో పేరు ప్రసిద్ధ రాగముల రుచిని ఏర్పరచుటకు ప్రతి వారికి భజన పద్ధతి మేరకు ఇరువది కీర్తనలు నేర్పిన సంగీత ప్రపంచములో అభూత పూర్వ మయిన విజ్ఞానము వెలుగొందును.

నిజంగా పురందరదాసులవారి పదాలు, వాటి సహజ సులభశైలి, మనకు కొద్దిగా దక్కిన సంపద. మధ్వమత ప్రచారము కొంత ఘాటుగా కొనసాగినది— కొన్ని పదాలలో. వాటిని విని ఏవగించుకొను వారు లేకపోరు. అది సహజము. కాని శ్రీ వైష్ణవమే అతి శ్రేష్టమను అన్నమయ్య రచనలు ఇతరులకు కష్టమనిపించునా ? అద్వైత మతమే శ్రేయస్కరమను త్యాగయ్య, దీక్షితుల కీర్తనలు ఇతరులకు నిషిద్ధమా. లింగాయతుల రచనలందు వారి మతమును పొగడు రచన లుండును. ఎవరి రచన లందు వారి మతమును ప్రశంసించుట తప్పని సరి. పాడునప్పుడు ఇట్టి మనోవృత్తిని బొందుట హానికరము. త్యాగయ్యగారి కీర్తనలు పాడినంతనే నాద్వైతదీక్ష తొలగునా ? అట్లయిన ఎవరి మతము రచనలు వారు పాడుకొను దురవస్థ వాటిల్లును. సంగీతము నందాజ్ఞాపకాన్ని రానివ్వరాదని వినయ పూర్వకముగ విన్నవించుకొనుచున్నాను.

పురందర దాసులను 'కర్ణాటక సంగీత పితా మహులను సంప్రదాయమునకు కారణములేవి ? వేలకొలది కీర్తనలతో ఆది, ఝంపె, త్రిపుట, రూపక తాళములందు ప్రధానంగా రచనలు కొనసాగించి నందున నూట ఎనిమిది తాళములను లెక్కించు అనవసరపు ఇక్కట్టు తొలగినది. ప్రజా సామాన్యమునకు 'శృతిగతి' అనే మూలాధార వస్తువులతో పరిచయ మేర్పడినది. ప్రసిద్ధ రాగములగు కల్యాణి, ధన్యాసి, ఆనందభైరవి, పంతువరాళి, సావేరి బిలహరి, కానడ— శంకరాభరణము, ఆరభి, భైరవి, మోహన కాంభోజి, యదుకుల కాంభోజి, మొదలగు రాగముల మూల సూత్రములు ప్రజల చెవులందు నిండినవి. ఇది వారి భక్తి గేయముల ప్రభావము. నేటికిని ప్రజలందు సంగీతపు చెవిని, రాగ రసమును గుర్తించు వినికిడిని, ఏర్పడునట్లు చేయుటకు భజన సంప్రదాయము ఊరూర, ఇంటింట వ్యాప్తి చెందునట్లు చేయుటయే శ్రేష్టతమమయిన మార్గము. స్వరావళులను నేర్పుచూ అప్పుడప్పుడు ఈ భక్తి గేయాలను సులభముగా నేర్పిన సంగీత విద్యా బోధ ఉత్సాహవంతమయిన, ఇంకను సులభముగా దృఢముగా, రాజమార్గ మనదగు ప్రాచీన సంప్రదాయము ననుసరించు రీతిగా కొనసాగును. మన కర్ణాటక సంప్రదాయము తన ఉన్నత స్థితిలో నుండవలయునన్న, సామాన్య ప్రజలలో ప్రసిద్ధ మయిన రక్తి రాగముల స్వరూపమును గుర్తించి ఆరుచిని గుర్తించు అలవాటు ఏర్పడ వలయును. అమెరికా దేశములోని కళాశాల విద్యార్థులు చర్చులలో పాడే పాటలను—ఇంకా ఇతర గోష్టి గేయాలను (Community singing) అందరూ కలసి పాడుచుందురట. ప్రతి వారికీ పాడేశక్తి ఇంత మాత్ర ముండి తీరుతుంది. ':శీరామ జయరామ', 'సీతమ్మకు చేయిస్తి చింతాకు పదకము ? అన్న పాటలు ప్రతివారూ కలసి అంతోఇంతో అనవచ్చును. అట్టి యత్నమును కొంత జంకును వదలి ఒకటి రెండు పర్యాయములు పాడిన, యదుకుల కాంభోజి చెవిలో నిలిచి పోవును. ఆ రోజున భజనలో హాజరయిన వారు, పాల్గొన ప్రయత్నించినవారు, ఇక పాడిన వారు తప్పక కర్ణాటక సంగీత రసికులయి, ఆ రాగ రూపములను కాపాడు వారయి— సంగీతమునకు పెద్ద కోటలాగ మారి పోగలరు. ఇట్టి విద్యావ్యాప్తి పురందర దాసుల పదాలతో విస్మయము గొలుపునంత సులువుగా గాఢముగా ఏర్పడును. సంగీత కళాశాల లందు, స్త్రీల బడులందు ఇట్టి భక్తిగేయములను నెల కొక్కటి నేర్పించిననూ బుద్ధి మనోవికాసము లేర్పడి విద్యార్థుల మనోవృత్తిలోని అలజడి కొంత శమియించును.

పురందర దాసులవారు సంగీత శాస్త్ర నిపుణులు. వారి కీర్తనలందు సంగీత ప్రశంస, గళశుద్ధికి గల ప్రాశస్త్యము— త్యాగయ్య కీర్తన అందు సూచించినట్లే యుండును. కేవలము బుద్ధి చమత్కారములతో సంగీత ప్రదర్శనలు ఆగిపోరాదు. ఆ గానమునకు కొంత హృదయములోని అనురాగము— భావము — (Feeling) ఆత్మానుభూతి— చేరవలయును. అట్టి అలవాటు మన శాస్త్రీయ సంగీతమును పాడువారికి తక్కువ. హిందూస్థానీ గానములో ఆ అంశానికి కొంత తావున్నది. ఇట్టిది స్వరరాగ సుధారసమును స్వాధీనము చేసుకొను విద్వాంసులు కొంత పరికించిన సంగీతము చెవికి హాయినిచ్చి, బుద్ధికి బలమునిచ్చి, ఆత్మానందమును కూడ కలుగ చేయును. వందల కొలది పురందర పదాలను తన తల్లి పాడగా వింటూ నిద్రమేల్కొని క్రమంగా తానే పాడ నారంభించిన చిన్న బాలకుడయిన త్యాగయ్యకు ఈ ఆత్మను రాగ రసములో లయింప చేయుశక్తి మరింత ఎక్కువగా కల్గినది. వారి వేష భాషలు, మాటల నడక, దేవుని తన స్వాధీన నాయకునిగా భావించు ఒక స్వాతంత్ర్యము, ఇద్దరికీ సామ్యములు. పురందర దాసులవారి సంగీత శైలిని ముత్తుస్వామి దీక్షితులు ఇంకనూ రూఢిగా అవలంబించిరి. మాయా మాళవగౌళ రాగములోని జన్యములయిన బౌళి, గౌరి, గౌళిపంతు, ఫరజ్, మంగళ కైశికి, సావేరి, మలహరి, పూరి మొదలగు రాగములందు ముత్తుస్వామి దీక్షితుల కీర్తనలు పాఠము చేసి ఆ రాగములు కొంత మనసుకు దెచ్చుకున్న తరువాత దాసుల పదాలను పరిశీలించిన ఒక కొత్త మార్గము గోచరించును. 'సూళాది సప్త తాళము' లందు దీక్షితులు సవ్యగూ కీర్తనలు రచించిరి. దీక్షితుల సంప్రదాయమునందే పురందర దాసుల గీతాలు, సూళాదులు ఎక్కువగా వాడుకలో నుండి కాపాడ బడుచూ నుండెడివి. సంప్రదాయ ప్రదర్శిని లోని మూడు సూళాదులయిన మనకు దక్కనిచ్చిన సుబ్బరామ దీక్షితులు వారికి సంగీత ప్రపంచము ఋణపడి యున్నది.

శాస్త్రీయ సంగీతమునందు అసాధారణ ప్రజ్ఞగల పురందరదాసులు, జ్ఞానమును వ్యాప్తి చేయు గురువు అవ

తారము కదా : నారదుల అంశమున వారికి తోచిన ఆరంభ అభ్యాసగాన విధానము సాటిలేనిది.

నేటికిని వాడుకలో నుండు స్వరావళి (సరళి), అలంకారములు, పిళ్లారి గీతములు, కొన్ని లక్షణ గీతములు పురందర దాసుల సంగీతములోని అవశిష్ట సంపద. స్వరావళిని మాయామాళవ గౌళ రాగములో ఏర్పరచిరి. ఇది శ్రేష్ఠమయిన పద్ధతి. గమకములు లేకనే శుద్ధముగ నిండుగా 'పద్ధతప్పక వేకువజామున వేయుచు దండిగ చేకొని' సాధన చేసిన శారీరము నందు పండయిన పరిశుద్ధమయిన నాదము, సంగరులందు వివరము, గళశుద్ధి, నదాను భూతి ఏర్పడును. స్ఫురిత గమకములతో మంద్ర మధ్య స్థాయి లందు జంట వరుసలను 1, 2, 3 కాలము లందు పాడు కొన్న మంచి పట్టు ఏర్పడును. వాద్యములందీ సాధన గంటల తరబడి సాధించి వాద్యములను స్వాధీన పరచుకొన్న వారే నేడు సభలందు ప్రజల మన్ననను పొందు చున్నారు. అలంకారములను అయిదు కాలములందు తప్పక పాడుకో వలయును. పిళ్లారి గీతములను, మూడు కాలములందు గమనించి పాడిన 'తాన' ఆలప్తి రూఢియగును. 'ఠాయము' అను తానము పాడు క్రమమును పురందర దాసుల వారు వివరిగా వ్రాసి యుంచిరి. 'నాట' రాగములో స్వర సంచారములు, వాటి క్రింద తాన లక్షణములు గల 'నాట ఠాయము' —తంజావూరి సరస్వతీ మహలు పుస్తక భండాగారములోని వ్రాతప్రతిలో చూడనగును. ఇట్టివి ఎన్నో కాల వాహినిలో కలిసినవి. ఒక స్థాయి యందు నిలచి నిలకడగా పాడజాలని వారు తానము నెరవలు జోలికి పోరాదు. రాగమును విస్తారముగా ఆలపించుటకు ఇట్టి మనో ధర్మమును తప్పక అలవర్చుకో వలెను. పురందరుల 'సూళాదులు' కొన్ని పందలు సాహిత్యా వశిష్టములయి పోయినవి.

పురందర దాసుల వారి రచనలందు అనేక రకము లున్నవి. కీర్తనములను బోలు 'పదాలు' మరికొన్ని ఉగా భోగములనే వృత్తములు. ఇవి ఉపనిషత్సారాంశములను అందమయిన శైలిలో సంపుటీకరించు గద్యములు కొన్నిటిని రాగమాలికలుగను, లేక ఒక పదమును పాడుటకు మునుపు ఆ సాహిత్యార్థమునకు సామ్యముగల ఈ 'ఉగా భోగములను' రాగ ఆలాపనకు బదులు పాడవచ్చును. మచ్చుకు రెండు చూడుడు :

''నిన్నధ్యానవకొడో ఎన్న ధన్యన మాడో
పన్నగ శయనశ్రీ పురందర విఠల.''

''పంకజ వదననె సంకజనయనసె
పంకజనాభశ్రీ పురందర విఠల.''

ఇట్టి గద్యములను పల్లవి అంతమునందు మనకు నచ్చిన ఒక రుచించు చిన్నరాగంలో సర్వలఘుతో పాడవచ్చును. — గావతి, పహాడ్, హంసానంది లాంటి రాగాలలో పాడుటకు వీలుగా నుండును

పురందర దాసులు రచించిన ''ఠాయములు'' తాన ఆలప్తికి మార్గ దర్శకములు, రాగ విస్తార క్రమమును విశదీకరించు ఠాయ ప్రయోగములను తెలిసికొన్న అనేక రాగములను అర్థము చేసికొనుటకు ప్రయోజన పడగలవు. త్యాగరాజ స్వాములకు ఒక తరము మునుపు తంజావూరి సంస్థానము నేలిన తులజా మహరాజు రచించిన ''సంగీత సారామృతము'' అను గ్రంథమునందు అనేక రాగముల లక్షణములను వివరించుచూ కడపట ''ఇతి ఠాయ ప్రయోగః''— లేక సూళాదుల నుండి కొన్ని పంక్తులను వ్రాసి ''ఇతి పురందర విఠలాఖ్య సూళాది ప్రయోగాని'' అని ఉదహరించి యున్నారు.

మచ్చుకు రెండు మూడు గుర్తు వేయుచున్నాను.

(1) రీతి గౌళ :

''ని ని స ని ద ని ప ని దమ గరి సా సా''

శృతిపాతి తియ గతిచువరేల్లదే—ఇతి సూళాది ప్రయోగః.

(2) హిందోల వసంత :

స స ని ద పదసస్స మగస మగరి గసా—ఇతి ఠాయే ప్రయోగః.

మగరిగసా నిధ ధని ధమ గసా—ఇతిసూళాది ప్రయోగః.

క అరవగె త ఇ ఇ ర స అలదె

(3) ముఖారి :

స స రి రి మపధ ధని నిధ దసని దపమగరిస

సందే. . . . ఎ. ఎహమలదె సరువోత్తమ

ఇతి సూళాది ప్రయోగః

(ఈ ఉదాహరణము లందు కన్నడ భాష తారుమారయినది !)

ఇట్లే ఆ 'సారామృతము'లో సూళాది ప్రయోగములను, ఠాయముల ప్రయోగములను అనేక రాగములకు తార్కాణముగా సూచింప బడియున్నది. ఆ రాగముల పేర్లు మాత్రము సూచించెదను. (1) కన్నడ గౌళ, (2) శ్రీ, (3) దేవగాంధారి, (4) సాలగభైరవి, (5) మాధవ మనోహరి, (6) శుద్ధదేశి, (7) మాళవశ్రీ (8) ఆర్ద్రదేశి, (దురిత దభయ వేకె) (9) ఛాయా గౌళ— సత్వరిగె సదాచారిరరిగె (10) గుర్జరీ, (11) తక్క, (12) మారువ, (13) బిభాసు (14) గౌళ, (15) మలహరి రాగంలో ఠాయం, సుళాది, 'పరుపేక్ష కరుణాకర' - గీతము ఉదహరింప బడినది. (16) వరాళి, (17) రామక్రియ, (నేటి పంతు వరాళి) (18) ఆరభి, (19) నారాయణ దేశాక్షి, (20) కేదార రాగమునందు ''పనిసరి సానిప నిపమ గరిస'' ఇతి అష్ట తాళ సూళాది ప్రయోగః అన్నారు. (21) భైరవి, (22) రీతిగౌళ, (23) హిందోళ వసంత, (42) భూపాలము.

పై నుదహరించిన రాగములందే కాకుండ గౌళ పంతు రాగములో 'గాళి బందకయ్యాలి' అనే సూళాది, మోహన రాగంలో 'నారాయణ సరసిజాసన' అనే త్రికాల, త్రితాళ సూళాది, 'ఆ పాద ఆనందం' అనురాగ మాలిగా సూళాదులు కొంత ప్రయత్నించిన లభించు నట్టివి. ఏడు తాళములందు తాన ప్రయోగములతో రాగ సంచారములతో బాటు భగవత్పరమగు సాహిత్య రచనలు గల ఈ తాళ మాలికలు— 'సూడ' అను ప్రాచీన గేయ రచనను పోలినవి. 'గీతములకన్న ఒక్క పుట్టెక్కువ' అనవచ్చును. రాగ తాళములతో బాటు భగవంతుని మహిమను చాటి ఇహ పరములకు పనికి వచ్చునవి గనుక వీటిని 'సూళాది' అంటే 'సులభ వాద హాది' సులభ మార్గము అని కొందరు అభిప్రాయ పడినారు. ఈ తాళ మాలికలు అభ్యాసగానమునకు తాన ఆలప్తికి ఉపకరించగలవు. మాయా మాళ గౌళ రాగము నెందుకు ప్రారంభ రాగముగా ఎంచిరో అనేక హేతువుల నిదివరకే శాస్త్రజ్ఞులు వ్రాసినారు. సరి గమ పద నిస అను నాలుగు స్వరములు సమానాంతరములు గలవి. ఇందులో సరిగమ పదనిస సరిగా వాది సంవాదినియమము ననుసరించినవి. 'ప'ను షడ్జంగా మార్చిన, షడ్జమును పంచమంగా మార్చిననూ ధ్వని అట్లే యుండును. రి కోమలము, 'గ' తీవ్రము. అట్లే 'ద' కోమలము 'ని' తీవ్రము. గమకము లేకున్ననూ అందమునిచ్చుశుద్ధ స్వరములు గలది. ఈ రాగము పరమ మంగళకర మయినదిదని సంప్రదాయము. హిందుస్థానీ పద్ధతిలో నాడ ప్రాచీన ఘరానాలలో రాగమునకు ప్రతియయిన 'భైరవ్'లోనే స్వరావళులను నేర్పించుట కద్దు. మాయా మాళవ గౌళ రాగము నందలి జన్య రాగముల సంఖ్య చాల ఎక్కువ. ఈ రాగములందు నేటికినీ స్వరూపమును అంతో ఇంతో ఊహించుటకు శక్యమగు రీతిగా అమరిన లక్ష్యములు ముత్తుస్వామి దీక్షితులు కీర్తనలే.

'సంగీత జ్ఞానము భక్తి వినా సన్మార్గము గలదే' అన్న సూక్తి లాంటిదే దాసుల వారి కీర్తన— ''తాళ మేళగళిద్దు ప్రేమ విల్లదగాన— కేళనో హరి తాళనో'' అన్నారు. ఈ కీర్తన సాహిత్యము సారాంశము— నానా విధములయిన రాగ ఆలపన రీతులు తెలుసుకొనియు, తాళ మేళముల సంపద గల్గియు, అడుగడుగుకు భక్తి పారవశ్యమున మై పులకరించ ఆనందాశ్రువులు నిండ— భగవంతుని సాదృశ్యమునకు తాను, తన శ్రోతలను తీసుకొని వెళ్లగల సారయుత మయిన గానము భగవదా సక్తితో పిలుగునని తాత్పర్యము. తుంబురు నారదుల గానమును సదా విను చుండు దేవుడు ఆంభా చారపు అరపులకు, గడబిడలకు మోసపోడు సుమా అని హెచ్చరించిరి. ప్రజాసామాన్యమునకు ఇట్టి తామస సంగీతము నందే కదా రుచి ఎక్కువ !

''ఎపుడున్ పరవశుడై వెలయు'' ఈ హరిదాసాగ్రణి, శ్రేష్టమయిన గానము ఎట్లుండ వలయునో తెలుపు ఒక కీర్తనను ప్రసాదించి యున్నారు. అది ఇచ్చట ఉదహరించు చున్నాను. మధ్యమావతి : ఆది :

ప. ''తాళబేకు తక్కమేళబేకు— శాంత
అ. ప. వేళ బేకు గానవన్ను కేళబేకెంబు వరిగె॥
చ. 1. యతి ప్రాస విరబేకు గతి గెనిల్లిస బేకు
రతి పతి నొళు అతి ప్రేమ విరబేకు॥
2. గళశుద్ధ విరబేకు తిళదు పేళలు బేకః
కళవళ బిడబేకు కళెముఖ విరబేకు॥
3. అరిత వరిరబేకు హరుష హెచ్చలిబేకు
గురు మధ్వపతి విడలనె పరదైవ వెనదేకు॥

అర్థము రెండుసార్లు చదివిన తెలియును.

కీర్తన సారాంశ మిది : (బేకు—కావలెను). తాళముండవలెను. యతి ప్రాస లుండవలెను. గతికి నిలుప వలెను. (కాల ప్రమాణము చెదరనివ్వకూడదన్నమాట). రతిపతివిడ ప్రేమ యుండ వలయును. గళ శుద్ధి యుండవలెను. తెలిసి ఉచ్చరించ వలయును. కలవరము పోనాడవలెను. కళ ముఖ ముండ వలయును. తెలిసినవారుండ వలెను. ఆనంద మతిశయింప వలయును. పురందర విఠలుడే పరదైన మనవలెను.

మహిమగల పురందర దాసుల అభ్యాస గానమును దీక్షతో సాధించిన, త్యాగయ్య నిర్దేశించిన — ''నిగమశిరోర్థము గల్గిన నిజ వాక్కులతో స్వర శుద్ధముతో సొగసుగా మృదంగ తాళము జత గూర్చి నిన్ను (శ్రీరాముని) నొక్క జేయు ధీరుడెవడో'' అన్నట్లు— దేవుని మెప్పించు సాత్విక గానమును సాధింప వచ్చును.

పెంచఁగఁ బెంచఁగ బెరిఁగీ నాసలు
తుంచఁగఁ దుంచఁగఁ దొలఁగనవి
తడవఁగఁ దడవఁగఁ దగిలీబంధము
విడువఁగ విడువఁగ వీడునది.

——తా. అన్నమయ్య. అధ్యా. సం.

భారతప్రభుత్వ ఋణభారము

★

శ్రీ సి. హెచ్. భాభా

భారత ప్రభుత్వం ఋణభార సమస్య నిరంతరం ప్రజల పరిశీలనలో ఉండడం మంచిది. సరిగా, అందులోను 1951లో పంచవర్ష ప్రణాళికలు ప్రారంభించిన నాటి నుంచి చేస్తున్న ఋణాల సంఖ్యలు విపరీతంగా పెరిగి పోతున్నందున, అద్యతన భవిలోనే ఈ ఋణభారానికి సంబంధించిన సమస్యలు జాతికి చికాకు కలిగించగలవు. అదీకాక, ఈ సమస్య భావితరాల వారి సంక్షేమంలో సన్నిహితంగా ముడిపడి ఉన్నందున, సహృదయులైన పౌరులు నిర్మోహమాటంగాను, సూటిగాను విమర్శలు చేస్తూ అధికారంలో ఉన్న వారిదృష్టి దీని మీద ప్రసరించేటట్లు చేయటం కూడా అవసరం.

ఏమైనప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఋణభారాన్ని స్థూలంగా పరిశీలించినప్పుడు గొప్పగా ప్రచారం చేయబడుతున్న ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు దేశ ప్రజలలో హెచ్చుమందికి ఎంతవరకు సహాయపడుతున్నదీ, లేనిదీ, గతంలో నిర్ణయించుకున్న పద్ధతులలోనే ఇక ముందుకూడా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడం శ్రేయస్కరం అవునో, కాదో స్పష్టంగా తెలియవస్తుంది.

కేంద్ర ప్రభుత్వం చేసే అప్పులలో (1) దేశంలో అప్పులు— రూపాయలలో చెల్లించ వలసినవి (2) విదేశాలలో అప్పులు— విదేశాల వారికి వారి దేశాల నాణెములలో మాత్రమే చెల్లించ వలసినవి చేరి ఉన్నాయి. దేశంలో అప్పులలో (1) ప్రావిడెంటు ఫండు నిల్వలు (2) ట్రెజరీ సేవింగ్స్ డిపాజిట్లు (3) అడ్వాన్సుగా చెల్లించిన పన్నులు (4) రైల్వేలు, అంచె తపాలా వగైరాలు తరుగుదల నిధులు చేరి ఉన్నాయి. వీటన్నింటినీ (Unfunded debt) అంటారు. మార్కెట్‌లోని సెక్యూరిటీలు, ట్రెజరీబిల్లులు దీనిలో చేరవు. వీటన్నింటికీ, మినహాయింపులనేది లేకుండా వడ్డీ చెల్లించవలసినబాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉంది.

1939 నాటికి, ఆ నాటి అవిభాజ్య భారత ప్రభుత్వానికి ఉన్న అప్పు 1180 కోట్ల రూపాయలు. ఇది 1951—52 నాటికి అంటే తొలి పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరానికి 2773 కోట్లుగా పెరిగింది. 1962—63 చివరకు మన కేంద్ర ప్రభుత్వం అప్పు 7996 కోట్లు కాగలదని అంచనా వేశారు. అంటే 1939 నుంచి 1962 నాటికి కేంద్ర ప్రభుత్వ ఋణ భారం ఏడురెట్లు పెరిగిందన్న మాట. ఇంకా చెప్పాలంటే గతపది, పదకొండు సంవత్సరాలలోను నూటికి 185 వంతులకు పైగా పెరిగిందన్న మాట. 1964 మార్చి నాటికి ఈ అప్పు 9364 కోట్ల రూపాయలు కావచ్చునన్న సూచనలు కూడా ఉన్నాయి. అంటే గత పన్నెండు— సంవత్సరాలలోను కేంద్ర ప్రభుత్వం ఋణభారం నాటికి 250 వంతులు పెరుగుతుందన్న మాట.

ఈ అంకెలను మరింత వివరంగా పరిశీలించినప్పుడు మార్కెట్‌లో క్రయ— విక్రయాలు జరిగే సెక్యూరిటీల ద్వారా చేసిన అప్పు 1951లో 2102 కోట్ల రూపాయలు కాగా 1963 మార్చి నాటికి చేసిన అప్పు 5276 కోట్లుగా ఉంది. ఇలా మార్కెట్‌లో చేసిన అప్పులో నూటికి 40 వంతుల వరకు స్వల్పకాల వ్యవధుల ట్రెజరీ బిల్లులు వగైరాలుగా ఉండడం ఆందోళనకు కారణం అవుతున్నది. దీని అర్థం ఏమంటే, మన కేంద్ర ప్రభుత్వం పొదుపు చేసిన మొత్తాల నుంచి, మార్కెట్ నుంచి తన అవసరాల మేరకు అప్పు పొందలేక పోతున్నది. గత కొన్ని సంవత్సరాల నుంచి, గతంలో కంటే హెచ్చుగా చాలవరకు స్వల్పకాలం వ్యవధి గల అప్పులు చేసి తన అవసరాలను తీర్చుకుంటున్న దన్నమాట.

అంటే ఈ స్వల్పకాలపు అప్పులను సమయం వచ్చినప్పుడు మధ్యకాలపు, దీర్ఘకాలపు అప్పులుగా మార్చవలసి ఉంటుంది.. అంటే ప్రథమంలో వీనిని రిజర్వు బ్యాంకి వాటి తరఫు పెట్టుబడుల కాతాకు తీసుకోనైనా తీసుకోవాలి, లేదా జారీచేసిన కరెన్సీ నోట్లకు కొంత భాగపు పూచీగనైనా ఉంచుకోవాలి.

1962 మార్చి నాటికి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న ఋణభారం 7089 కోట్లు. వచ్చే రెండు మూడేళ్లలోను పి. యల్. 480 కింద వచ్చే దానితో సహా చేర్చి విదేశ ఆర్థిక సహాయం (తృతీయ పంచవర్ష ప్రణాళిక హెచ్చుగా దీని మీద ఆధారపడుతున్నది) 3600 కోట్లు వరకు ఉండగలదని అంచనా వేశారు. దేశంలో పొదుపు చేసిన మొత్తాలు, మార్కెట్‌లో అప్పులు వగైరాలు చేర్చి 1400 కోట్లు కాగలవని అంచనా వేశారు. ఈ కాలంలో కేంద్ర ప్రభుత్వం Unfunded debt కూడా 1200 కోట్లు కాగలదని భావించారు. అంటే తృతీయ పంచవర్ష ప్రణాళిక చివరకు కేంద్ర ప్రభుత్వ ఋణభారం 13,600 కోట్లు కాగలదన్న మాట. అంటే దేశం సాలుసరి ఆదాయాన్ని మించిన మొత్తం అప్పుగా ఉంటుందన్న మాట. ఈ పరిస్థితి ఇలా కావడం ఇదే ప్రథమం.

భారత ప్రభుత్వ ఋణభారము

అయితే, భారత ప్రభుత్వం ఋణభారాన్ని గురించి చర్చించే సందర్భంలో సమాధానమైన వాదన ఒకటి జరుగుతూ ఉంది — పరిస్థితి ఆందోళన చెందవలసినట్టుగా లేదని, తలసరిని వచ్చే అప్పును, ప్రపంచంలోని ఇతర దేశాల అంకెలతో పోల్చి చూచినప్పుడు ఋణభారం హెచ్చుకాదని. ఇలాంటి అవాంఛనీయమైన, పోల్చడానికి వీలులేని పోలికల వల్ల మనం తప్పుడు నిర్లక్ష్యానికి గురికావచ్చు. ప్రమాద భూయిష్టమైన ద్రవ్యోల్బణ స్థితికి, జాతీయంగా దివాళా తీసేస్థితికి రావచ్చు. అయితే భారత ప్రభుత్వ ఋణభారం పెరిగిపోతున్న తీరు యోచనా పరులకు, సహృదయులకు ఆందోళన కలిగించక మానదు. మనదేశం ఋణభారాన్ని గురించి యోచించేటప్పుడు లేదా పరిశీలించేటప్పుడు పరిగణించ వలసింది— నిగూఢంగా ఉన్న సంపదలు, నిల్వ బంగారం నూనె గనులు, తలసరిని ఉండే ఋణ భారం దేశ జనాభా విపరీతంగా ఎదిగిపోతూ ఉండి, ఆర్థిక విధానాలకు రకరకాల చిక్కులు కలిగిస్తూ ఉన్నందున సాలీనా జాతీయోత్పత్తి ఎంతగా పెరుగుతున్నదీ అంచనావేసి, పోల్చి చూడవలసి ఉంది, ఈ దృష్టి నుంచి చూస్తే మన దేశం సాలుసరి రాబడి స్థిరమైన ధరవరుల ప్రకారం 1951—52లో ఉన్న 9970 కోట్ల రూపాయల నుంచి 1961—62 నాటికి 14630 కోట్లకు పెరిగింది. అంటే పదేళ్లలో జాతీయాదాయాభివృద్ధి నూటికి 46 వంతులు, ఇదే కాలంలో ఋణభారం 2773 కోట్లనుంచి 7402 కోట్లవరకు పెరిగింది. అంటే నూటికి 160 వంతులు పెరిగిందన్న మాట. మరొక విధంగా చెప్పుకోవాలంటే జాతీయ రాబడికి మూడు రెట్లుగా ఋణభారం పెరిగిందన్న మాట : ఈ పరిస్థితినే తీవ్రంగా పరిశీలించ వలసి ఉంది. జాతీయోత్పత్తి, జాతీయ రాబడిని మించిన— మితి మించిన రీతిగా ఋణభారాన్ని పెరగనివ్వడమనేది విజ్ఞత కలిగిన ప్రభుత్వ ఆర్థిక విధానం అనిపించుకోవదు.

భారత ప్రభుత్వం ఋణభారాన్ని పరిశీలించే సందర్భంలో నిరంతరం గమనించ సిన సాలీనా ప్రభుత్వానికి పెరుగుతూ ఉండే ఆస్తులు. 1939లో మన కేంద్ర ప్రభుత్వానికి 896 కోట్ల కిమ్మతు చేసే ఆస్తులు ఉన్నాయి. అప్పటి కేంద్ర ప్రభుత్వానికి గల ఋణ భారంలో నూటికి 76 వంతులుగా ఇవి ఉన్నాయి. ఆ నాటి నుంచి పరిస్థితి మారింది. తలక్రిందులైనది. కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యను సాలుకు నూటికి ¼ వంతు ప్రతిఫలం కూడా ఇవ్వని వానికి 900 కోట్ల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడాన్ని గురించి నేను వివర్శించ దలచలేదు. అయితే వడ్డీ చెల్లించ వలసిన అప్పుల మొత్తాన్ని, ప్రతిఫలం రాగల ఆస్తుల వివరాలను పోల్చి చూచినప్పుడు కానవచ్చే వ్యత్యాసం నిజానికి ఆందోళన కలిగించేదిగానే ఉంటుంది. 1951 లో ఈ వ్యత్యాసం చాలా స్వల్పంగా ఉంది. తొలి పంచవర్ష ప్రణాళిక పూర్తి అయిన సంవత్సరానికి (1956) ఈ వ్యత్యాసం 792 కోట్ల రూపాయలుగా ఉంది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరకు ఈ వ్యత్యాసం ఇంకా పెరిగి 1116 కోట్లు అయింది. ఆర్థిక వ్యవస్థను విస్తరింప జేస్తున్న తీరును బట్టి చూడగా తృతీయ ప్రణాళిక చివరకు ఈ వ్యత్యాసం 2500 కోట్ల రూపాయలు కావచ్చు. అంటే ప్రతిఫలం రాగల ఆస్తులను మించి వడ్డీ చెల్లించ వలసిన అప్పు ఈ అంకె మేరకు అధికంగా ఉండగలదన్న మాట. ఒక వ్యక్తి గాని, ఒక కంపెనీ గాని ఈ విధంగా రాబడి రాగల ఆస్తిని మించి, వడ్డీ చెల్లించవలసిన అప్పు ఇంత హెచ్చుగా కలిగి ఉండడాన్ని ఎవ్వరూ ఎంత మాత్రం సమర్థించరు : పోతే పాకిస్తాన్ నుంచి రావలసిన 300 కోట్ల రూపాయల బకాయిని వడ్డీ వచ్చే ఆస్తిగా మన ప్రభుత్వం వారు ఏ కారణాల వల్ల బడ్జెట్టులో చూపుతున్నారో తెలియదు. ఈ అప్పు, ఇందులో కొంత భాగమైనా ఎంత వరకు రాగలదో, రాబట్టగల అవకాశాలు ఎంతవరకు ఉన్నాయో అందరికీ తెలుసు. దీని మీద వడ్డీగా ఇంతవరకు ఒక దమ్మిడీ రాలేదు. అలా వచ్చినట్లు రెవెన్యూ పద్దులలో ఎక్కడా జమపడలేదు.

కేంద్ర ప్రభుత్వం ఋణ భారం పెరిగి పోతూ ఉన్నప్పుడు దానికి చెల్లించ వలసిఉన్న వడ్డీ మొత్తం కూడా సాలీనా పెరిగిపోవడ మనేది సహజం. 1951 బడ్జెట్టులో వడ్డీగా చెల్లగట్టడానికి 67 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ మొత్తం 1956—57లో 103 కోట్లుగాను, 1963—64లో 275 కోట్లగాను పెరిగింది. ఇలా పెరిగిపోతున్న ఈ మొత్తాల వత్తిడి మన బడ్జెట్టు ఆదాయం మీద ఎంతగా ఉండేదీ సూచిత మవుతున్నది. అయితే మరింత స్పష్టంగా పరిస్థితులు తెలుసుకోవాలంటే, కేంద్ర బడ్జెట్టులోని రెవెన్యూకు దీనికి ఉన్న నిష్పత్తి తెలుసుకుంటే మంచిది. ఆ దృష్ట్యా చూస్తే, 1951లో వడ్డీల కింద చెల్లించ వలసిన మొత్తం, కేంద్రం మొత్తం రాబడిలోనూటికి 13 వంతులుగా ఉంది. 1956లో ఈ నిష్పత్తి నూటికి 17 వంతులు అయింది. ఈ నాడు బహుశా నూటి 19 వంతులుగా ఉండవచ్చు, కేంద్ర ప్రభుత్వం రెవెన్యూ సాలీనా పెరుగుతూ 1962—63లో 1500 కోట్ల రూపాయలు అయినప్పటికి ఈ నిష్పత్తి ఇంత హెచ్చుగా ఉండడం గమనార్హం.

ఇక విదేశాల నుంచి తీసుకునే అప్పుల సంగతి చూడగా, 1947 నాటికి, అంటే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి అవిభాజ్య భారత ప్రభుత్వానికి 1800 కోట్ల రూపాయల విదేశ కరెన్సీ నిల్వలు ఉన్నాయి. ప్రజలు కష్టపడి, చెమటోడ్చి నిల్వ చేసిన మొత్తం ఇది. విదేశీయుల వద్ద ఇంత మొత్తం నిల్వచేరి ఉండడం వారికే కష్టం కలిగించింది. పాకిస్తాన్ విభజన సందర్భంలో ఇతర ఆస్తిపాస్తులతో పాటు, విదేశ నిల్వలలో కొంతభాగం కొత్తగా ఏర్పడే ఆ ప్రభుత్వానికి కేటాయించారు. అయినప్పటికి భారత ప్రభుత్వం సుమారు 1300 కోట్ల రూపాయల విదేశ కరెన్సీ నిల్వలతో తన ఆర్థిక, రాజకీయ జీవితాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత సుమారు మూడు సంవత్సరాలలో ఏక రకాల స్వభావాలు, సిద్ధాంతాలు [illegible] ఈ విదేశ

నిల్వలలో చాలా భాగం హరించుకు పోయింది. తొలి పంచవర్ష ప్రణాళికను ప్రారంభించిన (1951) నాటికి భారత ప్రభుత్వానికి ఉన్న విదేశాల అప్పు 57 కోట్లు. తొలి ప్రణాళిక చివరకు ఇది 140 కోట్లకు పెరిగింది. ఆ తర్వాత ఈ అప్పు ఎంత ఎక్కువగా పెరిగిందంటే, విదేశాలకు వారి కరెన్సీలలోనే మనం చెల్లించ వలసి ఉన్న అప్పుల మొత్తం 2041 కోట్లు అయ్యేటంతగా పెరిగింది. చేసుకున్న ఒప్పందాలు, ఆర్థికాభివృద్ధికి తలపెట్టిన పథకాల అవసరాలను బట్టి తృతీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అగునాటికి, విదేశాలకు చెల్లించ వలసిన అప్పు మొత్తం 2500 కోట్లకు మించ వచ్చునని అంచనా వేస్తున్నారు.

ప్రపంచ బ్యాంకి నుంచి అప్పులు తీసుకొనే దేశాలలో భారత దేశం అగ్రగామిగా ఉంది. మనదేశానికి లభిస్తున్న విదేశ ఆర్థిక సహాయంలో నూటికి 60 వంతులు అమెరికా నుంచి వస్తున్నది. ఇక సోవియట్ రష్యా, దాని ఉపగ్రహ రాజ్యాలు కలిసి చేస్తున్న సహాయం, దేశానికి లభిస్తున్న విదేశ ఆర్థిక సహాయంలో నూటికి 7½ వంతులుగా ఉంది.

ఈ విధంగా విదేశాల అప్పులు, విదేశాల పెట్టుబడుల వల్ల సాలీనా మన విదేశ ద్రవ్య నిధుల మీద ఎలాంటి ప్రభావం ఉంటుందీ అంచనా వేయడం కష్టం. వానికి చెల్లించ వలసిన వడ్డీలు వగైరాలను గురించి అధికార వర్గాల ద్వారా మనం తెలుసుకొనవచ్చు. అయితే ప్రజలు అనుకునే దానికి విరుద్ధమైన సంగతి ఒకటి ఇందులో ఉంది. దేశంలో చేసిన అప్పుల మీదకంటె విదేశాలలో చేసే అప్పులకు చెల్లించ వలసిన వడ్డీలు అధికంగా ఉండడం అనేదే ఆ సంగతి. భారత ప్రభుత్వం మొత్తం బుణభారంలో విదేశాలకు చెందిన మొత్తాలు నూటికి 16 వంతులకు మించి ఉండనప్పటికీ, వడ్డీల కింద ప్రభుత్వం చెల్లించే మొత్తంలో నూటికి 25 వంతులు విదేశాలకు చెందుతున్నది.

ఈ విదేశ ఆర్థిక సహాయం యావత్తు మన ఆర్థికాభివృద్ధి ప్రణాళికల దృష్ట్యా అత్యవసరం. అయితే ఈ సహాయంలో చాలా భాగం ప్రతిఫల మివ్వని ప్రాజెక్టులకు, వృథా ఖర్చులకు, నిత్య వాడకాల కింద పోతున్నదని నిష్పాక్షిక పరిశీలకులు కొందరు భావిస్తున్నారు. ముందు సంవత్సరాలలో విదేశ అప్పుల మీద వడ్డీలనే కాక, అసలుకు సంబంధించిన వాయిదా మొత్తాలను కూడా చేర్చి చెల్లగట్టడం సాధ్యపడక పోవచ్చునని కూడా ఈ పరిశీలకులు భావిస్తున్నారు. విదేశాల నుంచి అప్పును పెట్టుబడి పెట్టి నిర్మించుకున్న ప్రాజెక్టులలో అనేకం చాలా కాలం గడిచిన తర్వాతగాని మంచి ప్రతిఫల మివ్వవు. ప్రపంచ బ్యాంకి నుంచి తీసుకున్న అప్పులో నూటికి 60 వంతులకు పైగా ప్రభుత్వ రంగానికి చెందిన ప్రాజెక్టులకు పెట్టుబడిగా ఉపయోగించామని చెబుతున్నారు. కనుక, ఈ ప్రాజెక్టులకు వినియోగించిన విదేశ ద్రవ్యనిధులు, వాని మీద వడ్డీలు చెల్లగట్టగల శక్తి ఎంతగా ఉన్నదీ తెలుసు కొనడానికి నిష్పాక్షికమైన దర్యాప్తు జరిపించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. పెక్కు సంగతులు వెల్లడి కాగలవుకూడ.

విదేశాల అప్పు విషయంలో, దానిని చెల్లగట్టడాన్ని గురించి అతి ముఖ్యమైన ఒక విషయాన్ని మనస్సులో ఉంచుకోవాలి. ప్రపంచంలో భారత దేశం ప్రతిష్ఠ హెచ్చుగా ఉంది. అప్పులకు సంబంధించిన ఒకాయిలు ఏ నాడు దానికి లేవు. అవి చెల్లించలేక పోవడం అనేది ఇంతవరకు జరగలేదు. కనుక విదేశాల అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ ఉండడమే కాక, అసలు మొత్తాల చెల్లింపు బాధ్యతలను కూడా నిరంతరం మనస్సులో ఉంచుకొనాలి. ఏదో ఒక అవాంతర పరిస్థితుల వల్లను లేదా మరింతగా స్నేహభావంతో జరిగే సహాయం లేదా అప్పు చెల్లింపు వాయిదా ఏర్పాట్లు వగైరాలు మినహా, విదేశాల అప్పులు తీర్చడానికి ఉన్న సక్రమమైన ఏకైక మార్గం— దేశం నుంచి విరివిగా ఎగుమతులు చేయడం. అయితే ఇందులో కూడా మన స్థితి గతకొన్ని సంవత్సరాలుగా సుముఖంగాను, ప్రోత్సాహకరంగాను లేదు. ప్రణాళికా కర్తలు వగైరాలు నిర్ణయించిన కోటాలను భర్తీ చేయలేక పోవడమే కాక, గత పాతికేళ్ళుగా విదేశాలలో సాంప్రదాయ సిద్ధంగా మనకు ఉన్న మార్కెట్ల నుంచి కొత్తగా లభించిన మార్కెట్ల నుంచి క్రమక్రమంగా త్రోసివేయ బడుతున్నాము. గత కొన్ని సంవత్సరాల అంకెల వల్ల, ఎగుమతులలో అభివృద్ధి కానవస్తున్నా తృతీయ ప్రణాళికలో లక్షించినట్లుగా సాలుకు 750 కోట్ల రూపాయల మేరకు ఎగుమతులు జరగడం లేదు. అందువల్లనే వచ్చే కొన్ని సంవత్సరాలలోను మనం గతంలో ఏర్పడిన ఎగుమతుల కొరతను భర్తీ చేయాలి: నిర్ణయించిన కోటాలను అందుకుంటూ ఉండాలి, ఇలా జరగనందునే భారత దేశానికి సగటున సాలీనా విదేశ వాణిజ్యంలో 300 కోట్ల రూపాయల మేరకు లోటు కనిపిస్తున్నది.

ప్రణాళికా బద్ధంగా ఆర్థికాభివృద్ధిని లక్షించినప్పుడు విదేశ వాణిజ్యంలో వస్తున్న లోటును భర్తీ చేయడానికి దిగుమతులను అతిగా కత్తిరించడానికి చేసే ప్రయత్నాలు ప్రతిష్టాకరంగా కనిపించవు. ఇవన్నీ తెలియని తనంతో చేస్తున్న ప్రయోగాలు. గత పది సంవత్సరాలుగా అంతర్జాతీయ వాణిజ్యంలో నూటికి రెండు వంతులు అభివృద్ధి కానవస్తున్నా, మన మొత్తం వాణిజ్యాభివృద్ధి దానిలో స్వల్పమైన వంతగానైనా లేకపోగా, క్షీణిస్తున్న సూచనలు కనవస్తున్నాయి. కనుక మన దేశంలోని ప్రధాన వస్తువుల ఉత్పత్తి వ్యయం ఎలా ఉన్నదీ పూర్తిగా పరిశీలింప జేయడం అత్యవసర సమస్యగా ఉంది. దీనితో పాటు మన విధానాలను— యంత్రాల అమరిక, శాస్త్రీయమైన ఏర్పాట్లు, కార్మికుల వసతులు, పన్ను విధానాలు వగైరాలు— పునః పరిశీలించ వలసి ఉంది. ఇలా చేసినప్పుడు గాని మన ఆర్థిక వ్యవస్థ సక్రమ పద్ధతిని ముందుకు సాగదు. మన కరెన్సీకి, ఆర్థిక వనరులకు స్థిరత్వం సమకూరదు.

గ్రంథవిమర్శలు

మధురశాకుంతలము

కర్త: చర్ల గణపతిశాస్త్రిగారు. వెల: రూ. 1.25. ప్రాప్తిస్థానము: చర్ల గణపతిశాస్త్రి, ఆర్ష గ్రంథమాల, సమిశ్రగూడెము, నిడదవోలు (పి. ఒ.) పశ్చిమ గోదావరి జిల్లా.

కవి కులగురువగు కాళిదాసుని యభిజ్ఞాన శాకుంతలమును చర్ల గణపతిశాస్త్రిగారు మధురశాకుంతల మనుపేరితో అనువదించిరి. కాళిదాసుని ఈ నాటక రాజమున కిదివరకే ఎన్నో యనువాదము లున్నవి. సుప్రసిద్ధ పండిత ప్రకాండు లెందరో శకుంతలను తెల్గువారి యాడుపడుచుగా చేసిరి. వీరేశలింగము గారి "అభిజ్ఞాన శాకుంతల నాటకము" సాహితీ ప్రపంచమున గుణమునుబట్టి చిరయశస్సు సంపాదించినది. ఇప్పుడు గణపతి శాస్త్రిగారి యనువాద మొకటి యున్నదిగదా! ఇక మున్ముందీ నాటక మెన్ని మారు లెందరచే అనువదింపబడునో తెలియదు. "కాళిదాస సుకవీశుని వాగమృతంబులాని యాతీయన సుంతయుం జెడని తీరుల నీయగ సాహసించితిన్", అని గణపతిశాస్త్రిగారి మున్నుడి. నిజముగా శాస్త్రిగారు సాహసమే చేసిరి. వారేల ఈ సాహసమునకు గడంగిరో తెలియదు.

ఈ యనువాదమునకు మధుర శాకుంతలమను పేరిడుటలో గల ఔచిత్యమును గణపతిశాస్త్రిగారు వివరింపలేదు. మాతృక నామము అభిజ్ఞాన శాకుంతలము. ఆ యభిజ్ఞాన పదము సార్థకము. అది నాటక శరీరమునకు హృదయము. సామాన్యముగా నాయికా నాయకులనుబట్టిగాని, ప్రధాన సన్నివేశమును బట్టిగాని, కథా భాగ స్థానమును బట్టిగాని, కథోపయోగకర ప్రముఖ వస్తువునుబట్టిగాని యా యా రూపకముల కా యా నామములు నిర్దేశితము లగును. కాళిదాస మహాకవి నాటకములో అంగుళీయకమున కత్యధిక ప్రాధాన్యమున్నది. నాయికా నాయకుల సంయోగ వియోగములు ఆ యంగుళీయక ప్రభావితము లయినవి. అంగుళీయక వృత్తాంతమును వ్యంగ్యముచేసి కాళిదాస మహాకవి యభిజ్ఞాన పదముపయోగించెను. ఈ రహస్యము గణపతిశాస్త్రిగారికి తెలియదా? తెలియును. కాని వారికి కాళిదాస నాటక ప్రశస్తి యందు గాక, ఆత్మానువాద ప్రశస్తియందే ప్రబల విశ్వాసము జనించినది. లేనిచో అభిజ్ఞాన స్థానములో మధుర శబ్దము నంగీకరింపరు. పిన వీరభద్రునితో, వేదమువారితో, కందుకూరి రితో, వడ్డాది వారితో ప్రతి స్పర్ధ వహించి అనువాద గుణ దోష పరామర్శ చేయబూనరు. ఇది వీరి సాహసమునకు మచ్చుతునక.

గణపతి శాస్త్రిగారు మధుర శాకుంతలమని యన్నారు గదా! ఆ మాధుర్య మెట్టిది? అలంకారికులు ప్రతిపాదించిన గుణములలో మాధుర్య మొకటి. వామనుడు "పృథక్పదత్వం మాధుర్యం" అని నిర్వచించెను. "విడి విడిగా ననగా దీర్ఘ సమాసములు లేక సరసములగు పదములు గూర్చుచో నది మాధుర్య గుణము" అని యొక విద్వాంసుని వ్యాఖ్య. "దానిని చర్ల గణపతిశాస్త్రి మధురముగ ననువదింప సాహసించెను" అని ప్రస్తావన. "కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలమునకు మధురమైన తెలుగు" అని పుస్తకము రెండవవైపు అట్టపై నున్నది. వ్యాఖ్య యందలి "సరసములగు పదములు" అనునది, గణపతిశాస్త్రిగారి "మధురముగ, మధురమైన తెలుగు" అనునవి సమానములుగావు. ఆలంకారికులు పేర్కొన్న మాధుర్య గుణము సరసములైన, వ్యస్తములయిన పదముల ప్రయోగమునకు సంబంధించినట్టిది. వలయుచో కించిత్సమాస రచనయు తగును. గణపతిశాస్త్రిగారి "మధురమైన తెలుగు" పదముల తత్త్వమునకు సంబంధించి నట్టిది. ఆంధ్ర భాష యున్నది. దానిలో ఎన్నో మాటలు కలవు. ఆ మాటలలో కొన్ని మృదులములు, మరికొన్ని పరుషములు. ఇక కొన్ని మధురములు. గణపతిశాస్త్రిగారు మధురమైన తెలుగు మాటలతో ఈ యనువాదము నవతరింపజేసిరని మన మనుకొనవలయును. అంతేగాని యాలంకారికుల మాధుర్య గుణము నాశ్రయించిరని చెప్పుటకు వీలులేదు. ఏలయన మధుర శాకుంతలములో మాధుర్య గుణము హుళక్కి. పోనిండు. వారు తియ్య తియ్యనైన తేట తెలుగు పలుకులను వాడిరా? అదియు లేదు. భావములు కాళిదాసువి. భాష శాస్త్రిగారిది. ఆ భాషలో మాధుర్యము లేదు. దానిని సాధించినవారు వీరేశలింగముగారు. ఈ విధముగా ననుటకు మధుర శాకుంతల మంతయు సాక్ష్యము. సారాంశ మేమనగా మధుర శాకుంతలమను నామధేయము రెంటికిం జెడిన రేవడు సామెతకు దగ్గర దగ్గరగా నున్నది. అభిజ్ఞాన పదమును వీడి నామ సార్థక్యమును కోల్పోయినది. ప్రతిజ్ఞానురూపముగా అనువాదము మధుమయ ఫణితులతో కూడినదియు గాదు.

ఇక అనువాదము నందలి మంచి సెబ్బరలు: సమీక్షాకర్తకు వడ్డాదివారి యనువాదము లభింపలేదు. కందుకూరి వారి, వేదము వారి యనువాదములు లభించినవి. గణపతిశాస్త్రిగారు "అనువాదముల తీరులు" అను శీర్షిక క్రింద తా మనువదించిన పద్యముల నొక కొన్నిటిని కందుకూరి వేదముల పద్యములతో పోల్చి చూపి తన పద్యములు మూల శ్లోక ప్రతిపదానువాద యుతము లనియు, ఇతరుల పద్యములలో మూల పద స్వారస్యమంతయు సరిగా చేర లేదనియు నొక్కి చెప్పిరి. "అనాఘ్రాతం పుష్పం" శ్లోకముకడ పిన వీరభద్రుని పద్యమును పోలికకు తెచ్చిరి. శాస్త్రిగారేమనుకొనుచున్నారో తెలి

యదుగాని వేదమువారి యనువాద శిల్ప గాంభీర్యముగాని, కందుకూరివారి యనువాద ప్రసాద సౌకుమార్య మాధుర్యములు గాని మధుర శాకుంతలములో లేవు. కందుకూరి, వేదముల శైలి పరిణత శైలి. గణపతిశాస్త్రిగారి శైలి యపరిపక్వ మయినట్టిది. మూల శ్లోకముల ననువదించువేళ వ్రాసిన పద్యములలో ఈ శైలి శైశవదశ కొట్టవచ్చినట్లుగా కన్పడును. ఉదాహరణము లెన్నేని చూపవచ్చును. "గ్రీవాభంగాభి రామం", "తీవ్రాఘాత ప్రతిహత", "ఇదమ శిశిరై రంతస్తా పాద్వివర్ణ", "కింశిత లైః" "రమ్యాణి వీక్ష్య", "నియను యః" "ఇ మువసమేవం" "చరాల నాం చిర నిర్గతాపి" "రమ్యం ద్వేష్టి యథాపురం" "అలక్ష్యదన్త" "మోహా న్మయా సుతను" "ప్రాహూర్ద్వ్య దశధా" అను శ్లోకాను వాదములు చూడదగును. శైలియందులో రమ్యతను పోగొట్టు కొన్నది. రూపకాన వాదము ప్రతి పదోపాధేయముగా నుండ వలయు ననుట వాస్తవమే. గణపతిశాస్త్రిగారు యధా మూలా నువాదమా? కాదా? యని పరీక్షించిరే కాని, శయ్యా సౌంద ర్యము చేకూరినదా? లేదా? యని భావింపలేదు. యధాను వాద మెంత ముఖ్యమో ప్రకరణోచిత శయ్యా సౌందర్యము నంతే ముఖ్యము. మూలాను గుణముగనే యెల్లెడల యను వాదము సాగినదని శాస్త్రిగారు చెప్పగలరా?

గణపతిశాస్త్రిగా రెవరు ప్రచురించిన ప్రతిని మాతృ కగా స్వీకరించిరో తెలియదు. కాళిదాస నాటక ప్రథమాంక ములో "నఖలు నఖలు బాణః" "కుల్యాంభోభిః పవన చపలైః" అను రెండు శ్లోకము లున్నవి. ఇవి యార్యావర్త ప్రతులలో నున్నవి. వావిళ్లవారు ప్రచురించిన శ్రీనివాసాచార్య వ్యాఖ్యా సహిత ప్రతియందు నున్నవి. గణపతిశాస్త్రిగారు మనోహరము లగు నీ రెండు శ్లోకముల ననువదింపలేదు. కారణము తెలి యదు. యథా మూలార్థము నెల్ల తెలుగులోనికి దించిరే కాని గణపతిశాస్త్రిగారు ఆంధ్ర భాషా స్వభావమునుబట్టి మనోహర రచనము చేయలేకపోయిరి. ఒక కొన్ని యుదాహరణములు: ముందు మూలము—తరువాత శాస్త్రిగారి యనువాదము.

"ఆయుష్మన్, ఉత్ఖాతినీ భూమిరితి మయారశ్మి సంయ మనా ద్రథస్య మందీకృతోవేగః తేన మృగ ఏష విప్రకృష్టాం తరః సంవృత్తః. సంప్రతి సమ దేశవర్తినస్తేన దురాసదో భవి ష్యతి!!

"ఆయుష్మంతుడా! నేల ఎగుడు దిగుడుగా నున్నదని వగ్గములను గట్టిగా బట్టుకొని లాగి రథ వేగమును తగ్గించి తిని. కనుక మనకు ఈ లేడి దూరమైనది. ఇప్పుడు సమప్రదే శమునకు వచ్చితిమి గాన ఇదిగో ఇప్పు డిది నీ చేతికందుబాటులోఁ గలదు."

"తమావయోః ప్రియ సఖ్యాః ప్రభవ మవగచ్ఛ. ఉజ్ఝి తాయాః శరీర సంవర్ధనాది భిస్తాత కాశ్యపోఽస్యాః పితా"

"అతడే మా ప్రియసఖిని గన్నతండ్రి. వదిలి వేయ బడిన ఈమెను పెంచుట మొదలైన వానిచేతఁ బూజ్యులయిన కాశ్యపులు ఈమెకుఁ దండ్రి యయిరి"

"మిథః ప్రస్థానే పునః శాలీన తయాఽపి కామమా విష్కృతోభావస్తత్ర భవత్యాః తథాహి" (మిథస్సఖీభ్యాం ప్రస్థానే శాలీన తయాపి భూయిష్ఠ మావిష్కృతో భావః తథాహి. ఇది వావిళ్ల ప్రతిపాఠము) "ఒంటరులము బయలు దేరి వెళ్లునపుడు మాత్రము అమాయకత్వముతో గూడ ఆ పూజ్యురాలిచేత మిగుల తన భావము ప్రకటము చేయబడి నది. ఎట్లనగా"

"అహో! కుంభీరక! కథయ కుత్రత్వయా తన్మణి బంధనోత్కీర్ణ నామధేయం రాజకీయ మంగుళీయకం సమా సాదితమ్" "ఓరి! కుంభీరక! చెప్పు. మణులు పొదిగిన పేరు చెక్కిన ఈ రాజకీయమైన యుంగరం నీ కెక్కడ దొరికిం దిరా?"

మూల సౌందర్యముతోపాటు ఆంధ్ర భాషాకారకము చెడిన చోటులు, మూల భిన్నాను వాదముగల పట్టులు పెక్కు లు. "దర్భైరర్ధావలీఢైః శ్రమ వివృత ముఖభ్రంశిభిః కీర్ణ వర్త్మా" యని మూలము—"తినుతిన్ దర్భకొనల్ శ్రమం దెరుచు మూతిన్ రాలి దారిన్ బడన్" అని యనువాదము.

"ప్రస్నిగ్ధాః క్వచిదింగుదీ ఫల భిదః సూచ్యన్త ఏవోపలాః" యని మూలము. "గారకాయలిట నూఱగ నూనగు రాళ్లివే తగున్" అని యనువాదము. "నిష్ఠ్యూత శ్చరణోప భోగ సులభో లాక్షారసః కేనచిత్" అని మూలము. "కాళ్లకుఁ బూ యందగు లాక్షరంగును జివుళ్లన్ జిమ్మె జెట్టొండ" అని యనువాదము. మూలమునందలి లాక్షారసము అనువాదములో లాక్షరంగు అయినది. లేని చివుళ్లు వచ్చినవి. ఈ శ్లోకాను వాద మిట్లే యుండును.

"పీడ్యంతే గృహిణః కథంను తనయా విశ్లేష దుః ఖై ర్నవైః" అని మూలము. "ఇంకెట్టి దుఃఖపు పాట్లొం దుదురో సుతానవ వియోగార్తిన్ గృహస్థుల్ జనుల్" అని యనువాదము. గృహస్థు లనిన చాలదా? జనులనుట ఎందు లకు? "అతనుషు విభవేషు జ్ఞాతయః సంతునామ, త్వయితు పరిసమాప్తః బంధు కృత్యం ప్రజానామ్" అని మూలము. "బంధు లెల్లరు మహోన్నత సంపద లందెచేరనీ, నిండుగ బంధు కార్యమిది నీ యెడనే ప్రజకుం బ్రపూర్ణమౌ" అని యనువాదము. ఇతరానువాదకులలో నేదోషము లున్నవని గణపతిశాస్త్రిగారు చూపిరో వారు కూడ ఆ దోషములనే పరిహరించికొనలేక పోయిరి. కొన్నిచోట్ల వృత్తముల నుపయో గించుటయే పద్య రచనములో సడలిం పెక్కువ యయినది.

గణపతిశాస్త్రిగారు వ్యాకరణ చ్ఛందో రంగములలో అతి స్వేచ్ఛ ననుభవించిరి. ప్రాచీన కావ్యములలో అఖండ యతు లున్నవి. ద్రుతమునకు అచ్చు పరమయినపుడు ద్విత్వము సిద్ధించు ననుటకు పోతనాది మహాకవుల ప్రయోగవు లున్నవి. (అన్నిష్ట సఖి యను ప్రథమాచార్యుని ప్రయోగ మిట గ్రాహ్య మన్నారు సీతా రామాచార్యులవారు) కాని ప్రాచీన కావ్యము లలో అవి క్వాచిత్కములు. గణపతిశాస్త్రిగారి అనువాదములో అవి బహుళములు. ప్రయోగము లున్నవిగదా యని సాహస

ముతో వానిని బహుళముగా వాడిన కూర్పు సొబగు తూలి పోవును. "నలుసుగ నేది కానబడు నయ్యది" వంటి యఖండ యతులు, "విసరన్నలు చేతు లెత్తినా" వంటి ద్విత్వ సిద్ధ రూపములు మితిమీరినవి. "లలిత మదేది కాదు. మధురాకృతి గల్గిన వారి కెయ్యెడన్" ఇటు అఖండయతి, అభేదయతి రెండు నేకమయినవి. "నింతెవ్వి"—"తరునీడ"—"కండ్లు"—"అడుగు లేసి"—"విలాసగ"—"తాల్తసూక్తి"—"అయినదో చూడమని యాజ్ఞాపించిరి"—"రాక్షరంగు"—"మోచగ"—"ఒకరికివ్వ దగిన వారే గదా"—"రమణీయంబులఁ జూచి"—"రమణీయంబులఁ దూరు"—"ముందుఁ నిలిపినాఁడున్‌గాని" (ఇది వినడును గానడున్ వంటిదా?) "ఏరియ వైచిన వచ్చి రెండెడగా" "మధ్యన్ ప్రసక్తో మెత్కొయి"—"కూలే యేటి యొడ్డు" (నూం దాటే వానికిన్ వంటిది) ఈ శ్రుతి కటు సంధుల వలన, ఈ యసాధు శబ్దముల వలన, ఈ దుష్ట సమాసములవలన ఏ మాధుర్య మూరునో తెలియదు. "పశున్ బలి క్రియ పథింతు"నని శాస్త్రిగారి ప్రయోగము. ఉవర్ణకేతర విభక్తి పరమయినచో గో శబ్దమునకు నిత్యముగా, ఉకారాంతములకు బహుళముగా నుగాగమునగునని చిన్నయసూరి వాక్కు. బహుళ పదమునుబట్టి ఉకారాంతములకు సైతము ద్వితీయాద్యేక వచనము పరమయినపుడు నుగాగమము నిత్యముగా నగునని యనుకొనుచున్నాడను. దూసివారు బాల వ్యాకరణ వ్యాఖ్యలో "తరువుచేత—తరుచేత" అని యన్నారు. ఆ పక్షమున "పశువును—పశును" అను వైకల్పిక రూపములు సిద్ధించుట కవకాశమున్నది. దీని విషయము ప్రాజ్ఞు లింకను బాగుగా నాలోచింతురు గాక!

గణపతిశాస్త్రిగారు చిత్తశుద్ధితో యథా మూలాను వాదము యథాభావ రసావహముగా చేయ ప్రయత్నించుట ప్రశంసనీయమే. కాని వారు విజయము పొందలేదు. ఈనాడు విశ్వ విద్యాలయములలో పాఠ్య గ్రంథములుగా చెల్లుటకు ఎన్నో సంస్కృత రూపకము లనువదింపబడుచున్నవి. అవి యథా మూలములు కావచ్చునుగాక! సాహిత్యాలంకారములు మాత్రముగావు. మధుర శాకుంతలమూ తెగడే చెందును.

—శాక్యసింహ.

ఆంధ్ర నాటకదర్శిని

కూర్పు: శ్రీనివాస చక్రవర్తి. క్రౌను సైజులో 524 పుటలు. వెల: ఎనిమిది రూపాయలు. ప్రచురణ: జయంతి పబ్లికేషన్స్, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ—2.

ఆంధ్ర నాటకవాఙ్మయ ప్రస్తుత స్వరూపములో ప్రారంభమైనది 1860 లో 'మంజరీ మధుకరీయము'తో నన్నియం దురు. తొలుత ముద్రణ పొందిన నాటకము నరకాసుర విజయము 1872 లో. నాటినుండి నేటివరకు ఈ నూరేండ్ల లోను తెలుగులో వచ్చిన నాటకములు నాలుగు వేల పై సంఖ్య దాటి యుండును. ఇట్టి నాటకములలోను, నాటికలలోను ప్రదర్శన యోగ్యమైనవి, తరచు రంగస్థలముమీద ప్రదర్శనలు పొందుచున్నవి తక్కువగానే ఉండును. ఇట్టి నాటకము లను, నాటికలను సేకరించి వానిలో పాత్రలు, ఇతివృత్తము, హక్కులు మొదలయిన వివరణములతో శ్రీనివాస చక్రవర్తిగా రొక పట్టిక సిద్ధపరచినారు. యునెస్కో ఆధ్వర్యముక్రింద బరోడా విశ్వ విద్యాలయములో నాటక శాఖ నిర్వాహకులు ప్రారంభించిన పథకము ప్రకారము భారతీయ భాషలన్నింటి లోను ప్రదర్శన యోగ్యతగల నాటకముల పట్టిక సేకరించు యత్నము జరిగినది. తెనుగులో ఆ కార్య భారము శ్రీనివాస చక్రవర్తిగారికి అప్పగింపగా వారు సమర్థతలో ఒక పట్టికను అందజేసినారు. ఆ పట్టిక ఇంగ్లీషులో అచ్చయి వెలువడినది. అదే పట్టికకు మరికొన్ని హెచ్చు విశేషములు చేర్చి, ఇపుడీ యాంధ్ర నాటక దర్శిని యను గ్రంథ రూపమున సేకరణ కర్త ప్రకటించినారు. ఈ గ్రంథము మూడు విభాగములుగా నున్నది. మొదటి భాగము నాటకముల పట్టిక 287 పుటలు ఆక్రమించినది. రెండవ భాగము నాటికలు గూర్చినది, మరి 250 పుటలు నిండినది. చివర ఏక పాత్రాభినయమునకు వీలయిన కొన్ని రచనములు, 14 ప్రసిద్ధ రంగస్థల నాటక ములలో స్వగతములను ఒక్కరే నటియించుటకు వీలయిన దృశ్య భాగములు కూడ పొందుపరచినారు. నాటకములు, వెయ్యి వరకున్నూ, నాటికలు ఐయిదు వందల వరకు సేకరించిన ఈ గ్రంథము నాటక సమాజముల వారికి మిక్కిలి ప్రయోజనకారిగా ఉండు ననుటలో సందేహములేదు. ఆకారాది సూచిక లలో లచ్చు వేసిన ఈ నాటకముల కోశములో ఏది కావలసి నను సులువుగా చూచుకోవచ్చును. ఒక్కొక్క రూపకముగూర్చి రచయిత పేరు, ప్రచురణ కర్తపేరు, హక్కులు గల వారి పేరుతోపాటు, నాటకములో వచ్చు అంకములు, రంగములు, సెట్టింగులు, పాత్రలు, స్త్రీలు, పురుషులు, పిల్లలు అను విభిన్న రకములుగా వివరణలు, ఇతివృత్తము తెలిపియున్నారు. ఇట్టిది ఇంగ్లీషులో సేమ్యూల్ ఫ్రెంచి కంపెనీ చేసి క్యాట లాగుగా ప్రకటించుదురు. 'క్యాటలాగు' లాగున ప్రకటించుట తప్ప దీనికి వేరు సాహిత్యపు విలువలేదు. ఉదాహరణకు ప్రసిద్ధ నాటకము 'కన్యాశుల్కము'ను గూర్చి ఈ గ్రంథ ములో తెలిపిన అంశములు.

"కన్యాశుల్కము: రచన: గురజాడ వెంకట అప్పారావు. హక్కులు: కొండపల్లి వీర వెంకయ్య అండ్ సన్స్, రాజమండ్రి. ప్రచురణ: డిటో. ప్రథమ ముద్రణ: 1896. అం. 7. రం:32. సెట్లు 12: మొ. పా 14 పు. పా 8: స్త్రీ. పా 5: చి. పా. 1: వచన సాంఘిక నాటకం. ఇతి: కన్యాశుల్కము. కన్యలను విక్రయించుటవల్ల వచ్చే అనర్థకాలు." మిగిలిన నాటకములు డిటో డిటో. మొత్తము గ్రంథములో పొందుపరచిన వివరణ లన్నీ ఈ ధోరణిలోనే ఉన్నవి. ఇట్టి గ్రంథ సేకరణలో కొన్ని టిని విడిచి పెట్టుట, కొన్ని కొరగాని వాటిని చేర్చుట తప్పదు. అయినను ప్రదర్శన యోగ్యమైనవి, ఆంధ్ర నాటక చరిత్రలో అత్యధిక ప్రశస్తి నందినవి, సాధ్యమైనంతవరకు ఈ గ్రంథములో సమకూర్చుటకు శ్రీనివాస చక్రవర్తిగారు ప్రయత్నము చేసినారు. అందుచేత ముద్రితా ముద్రిత నాటకముల

లలో పది పదిహేను వందల వరకు ఈ 'దర్శి'నిలో చేరినవి. సంతోషము. ప్రసిద్ధ నటుడుగాను, నాటక ప్రయోక్తగాను తన జీవితమును నాటక కళకే అంకితము చేసిన కీ. శే. డాక్టరు జి. రాజారావుగారికి పుస్తకము అంకిత మిచ్చుట సముచిత ముగా నున్నది.

'రిఫరెన్సు' కొరకయి ఉద్దేశించిన ఇట్టి గ్రంథములో భభ్రు వాహన, 'ధ్రువ విజయము' వంటి వర్ణ క్రమ దోషము. లతోపాటు 'జండా', ఝాన్సీ లక్ష్మీబాయి, 'ఆత్మ గౌరవము' 'ఆత్మస్మృతి', 'ఆత్మ శాంతి' వంటి అచ్చు తప్పులు వచ్చుట శోచనీయము. ప్రాయికముగా ఒత్తులు లేని చోట్ల వచ్చి, ఉండవలసిన చోట్ల పోయినవి. ఆంధ్ర నాటక చరిత్రలో పేరె న్నిక గన్న "స్వరాజ్య రథము" ముక్కపాటి వారి "సుబ్బారా యుడు", "శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి "శ్రీనాథ కవి రాజీయము", చింతా దీక్షితులుగారి 'శబరి' సెట్టి లక్ష్మీ నర సింహముగారి 'రుక్మిణీ కళ్యాణము', కోటమర్తి చిన రఘుపతి రావుగారి 'సుయోధన విజయము' ప్రసిద్ధులైన నాదెళ్ల పురు షోత్తమ కవిగారు రచించిన అనేక నాటకములు ఈ గ్రంథ మున ఉదాహృతములు కాలేదు. అట్లే నాటికంలో చలం, దీక్షితులు, సత్యనారాయణశాస్త్రిగారలు కలిసి వ్రాసిన ప్రహ సనము మాట, నోరి నరసింహశాస్త్రిగారి 'సర్ప యాగము', సంగం నేంలాం శివరామశాస్త్రిగారి 'సుల్తానా' మాట, భమిడిపాటి కామేశ్వరరావుగారి 'కచట తపలు' పేరు చలంగారి 'పురూరవ' ఇందులో లేవు.

ప్రథమాంధ్ర నాటక కర్తలయిన కొండూరు సుబ్ర హ్మణ్యశాస్త్రిగారు మొదలైన వారి ప్రస్తావన దీనిలో రాలేదు.

ఇటీవలి రచయిత లయిన గోరాశాస్త్రిగారి ఆనంద నిల యం అశ ఖరీదు లక్షా, కొడవటిగంటి కుటుంబరావుగారి 'యథార్థ వాది', కవికొండల వేంకటరావుగారి ఏకాంకికలు, గోపీచంద్ గారి చీకటి కోణాలు, ఇంక పలువురి ఎన్నో ఏకాంక నాటికల ప్రసక్తి లేదు. కొన్ని అనువాద నాటకములను, అముద్రిత నాట కములను ఉదాహరించినపుడు చరిత్రలో చెప్పుకోదగిన ఉత్తమ నాటకములను, నాటికలను పేర్కొనకపోవుట పెద్ద లోపముగనే తోచును. కొన్ని నాటకములకు ఆంగ్లములోను, ఇతర భాషల లోను మూలగ్రంథములను తెలుపక అనుసరణలని మాత్రము చెప్పినారు. కొన్ని రచనలను తెలిపినపుడు ఎవరో అప్రసిద్ధులు వ్రాసిన వాటిని పేర్కొనుట, అవే నాటకములు సుప్రసిద్ధులు వ్రాసి ప్రదర్శన పొందినవి విడిచిపెట్టి వేయుట జరిగినది. ఉదాహరణకు 'గండికోట పతనము' గూడపల్లి రామబ్రహ్మము గారి పేరుతో వచ్చిన గ్రంథ ప్రసక్తి లేదు. మరి ఎవ్వరి రచ నగా అముద్రితమైనది ఉదాహరించినారు. అట్లే 'అశ్వ ఘోషుడు' నాటిక ఆత్రేయ రచించినది సుప్రసిద్ధము. దాని ప్రసక్తి లేదు. 'సక్కుబాయి' నాటకము మల్లాదివారి రచనలో పాటు సోమరాజు రామానుజరావు గారిది కూడ సువిది తమే. దాని మాటలేదు. ఇట్లే ఎన్నో నాటకములు దీనిలో రాలేదు. మరి ముద్రణములోనైనను ఇట్టి లోపమును సవ రించి సమగ్రమైన నాటక దర్శిని ముద్రించెదరు గాక.

ఈ పుస్తకము 'రిఫరెన్సు' కోసము ప్రకటించినంద లకు, సెక్షన్ కుట్టు కుట్టి ఇంతకంటె చక్కగా దృఢముగా 'బయిండు' చేయించవలసినది. కొన్నిచోట్ల తప్పు వివరణ ము లిచ్చుట జరిగినది. ఉదాహరణకు 'అరూపరత్నం' అను రచనము—రవీంద్రనాథ్ టాగూరు 'ప్రిన్స్ ఆఫ్ ది డార్క్ ఛేంబర్'కు అనువాదం' అని తెలిపినారు. నిజమునకు రవీం ద్రుని నాటిక ఆంగ్లములో "కింగ్ ఆఫ్ ది డార్క్ ఛేంబర్"— 'ప్రిన్స్' కాదు. అట్లే 'ప్రఫుల్ల' యను బెంగాలీ నాటకము రచించినవారు 'గౌరీశ చంద్రఘోష్' అన్నారు. ఆయన పేరు 'గిరీశ చంద్రఘోష్. ప్రసిద్ధ నటుడు, ప్రయోక్త, నాటక కర్త.

నాటకముల పేరులు అకారాదిలో నున్నట్లే నాటక కర్తల పేరులు కూడ అకారాదిగా ప్రకటించినచో చాల ఉప యోగ కరముగా ఉండెడిది.

మొత్తముమీద— తెనుగులో ఇంతవరకు ఎవ్వరును చేయని కృషి చేసి, ఈ రూపములో ప్రదర్శన యోగ్యము లయిన నాటకములకు, నాటికలకు ఒక క్యాటలాగు వంటిది తయారు చేసినందులకు ఈ గ్రంథమును 'కూర్పు' చేసిన శ్రీనివాస చక్రవర్తిగారు మిక్కిలి అభినందన పాత్రులను టలో సందేహములేదు.

—(శ్రీ) వాత్సవ.

నవత

త్రైమాస పత్రిక : ప్రధాన సంపాదకులు : శ్రీ శ్రీ. ప్రచురణ : సెవెన్ స్టార్స్ సిండికేట్, విద్యానగర్, హైదరా బాదు—7. ప్రతి వెల : రు. 1.

అభ్యుదయ కవితకూ, ఆధునిక ప్రక్రియలకూ అంకితంచేస్తూ 'నక్షత్రసప్తకం' అనే పేరుతో సంపాదక మండలిగా ఏర్పడి శ్రీ శ్రీ అజంతా, ఆరుద్ర, గోపాల చక్రవర్తి, కుందుర్తి, కేశవరావ్, బోయి భీమన్నగారలు ప్రచురింపబూనుకొన్న త్రైమాస పత్రిక ప్రథమ సంచిక యిది. కొత్తదనం ఉట్టి పడే ముఖపత్రంతో మామూలు పుస్తకం సైజులో గట్టి అట్టతో ఆకర్షణీయంగా ఉన్నది. ఇందులో శ్రీ శ్రీ "నా తొలి రచన", ఆరుద్ర "అంత్యప్రాస చరిత్ర" అనే రెండు చిన్న వ్యాసాలు మినహాయిస్తే మిగిలిందంతా ముక్త ఛందస్సులో వ్రాయబడిన ఆధునిక కవిత్వం.

"భావ కవిత్వాన్ని, అభ్యుదయ చిత్రకళతో సమన్వయ పరచి వాటికి ఒక క్రొంగొత్త వన్నె కల్పించడానికి చేసిన తొలి ప్రయత్నమే ఈ 'నవత'" అని చెప్పుకున్నారు సంపా దకవర్గం. ప్రాత క్రొత్తల కలయికతో సంకీర్ణమైన విలువల్నీ, సమకాలీన నాగరక జీవన విధానంలో సందిగ్ధాలనూ, క్రమంగా ఏర్పడుతున్న నూతన దృక్పథాన్నీ ప్రతిబింబిస్తున్న ఈ రచ నల్లో బాలగంగాధర్ తిలక్ "నీడలు", వరవరరావు "హిమ యవనిక" ఎన్నదగినవిగా ఉన్నాయి. మిగతా రచనల్లో జీవితాన్ని గూర్చి ఏదో ఒక అభిప్రాయం తెలిబుచ్చితీరాలనే పట్టు దల, తాపత్రయం ఒకే ధోరణిలో సాగి వైవిధ్యం లోపించి

నట్లుగా అనిపిస్తోంది. "ఇది జీవితం, ఇది పతనం" ఇది రెండు వైపులా వెలుగుతున్న కొవ్వొత్తి కథ" (గోపాల చక్రవర్తి) .... "సంఘటనల అతుకులబొంతే జీవితం అయి ఊరుకున్నప్పుడు ప్రతి క్షణం కేవలం సమయం గడిచిపోవటానికి ఒక సంకేతం!" (మురళీధర్) .... "గెలుస్తూ చచ్చినవాడి కంటె ఓడిపోయి బతికినవాడు ఘనుడు, అన్నిటికన్న బతకటం ముఖ్యం" (అరిపిరాల విశ్వం) .... "ఇది సామాన్యుడి జీవితం .... స్వప్న జాగ్రదావస్థల గండ సంధి" (కైవల్య) ..... ఇలా జీవితాన్ని గూర్చి తక్షణం ఒక నిర్ణయానికి వచ్చి, అనుభూతిని పుక్కిలించి ఉమ్మెయ్యాలనే ధోరణి మారితే బాగుంటుందేమో

సీత స్వగతాలు

రచయిత : సత్యం శంకరమంచి. ప్రచురణ : శాంతి సాహితి, ఏలూరు. వెల : రు 2. పుటలు : 118.

సీత కళాశాల విద్యార్థిని. అనె ప్రణయాన్వేషణం యిందులో యితివృత్తం. రాజు డిబేట్స్‌లో బాగా మాట్లాడుతాడు, కవిత్వం వ్రాస్తాడు, కాని కలుపుగోలుతనం తక్కువ. శర్మ డబ్బున్నవాడు, బహుమతు లిస్తాడు. స్నేహం కలుపుతాడు. కాని గాంభీర్యం తక్కువ—వీళ్లిద్దరిలో కథ నడిచింది. చివరకు రాజు సీతను ముద్దెట్టుకుంటాడు. శర్మ పడకటింట్లోకి ఆహ్వానిస్తాడు. కాని, ఇద్దరూ వివాహం చేసుకునే ఉద్దేశం మాత్రం తమకు లేనట్లు ముందుగానే స్పష్టంగా చెప్పేస్తారు. అంతమాత్రం నిజాయితీకి వాళ్లని అభినందించాల్సిందే! ఈ అడ్వెంచర్స్ తర్వాత సీత ఎం. ఏ. ప్యాసై వచ్చిన మేనమామను మనసారా పెళ్లి చేసుకుంటుంది. సీత మనస్తత్వ చిత్రణంలో కనిపించే లోపం—ఒక ఆడపిల్ల ఊహ ఎలా ఉంటే బాగుంటుందని కాలేజీల్లోని మగపిల్లలు సాధారణంగా కలలుకంటూ ఉంటారో ఆ ధోరణిలో సీత ఆలోచనల్ని రూపొందించటం. ఈ రకం 'ఆరోపణ' (Projection) ప్రస్తుతం పత్రికల్లో వస్తున్న అబ్బాయీ, అమ్మాయీ కథల్లోనూ, సినిమా సన్నివేశాల్లోను ఎక్కువగా కనిపిస్తోంది. Life imitates art (Oscar wilde). క్రమంగా ఆడపిల్లల ప్రవర్తన సినిమాల్నీ, కథల్నీ అనుకరించే సూచనలు కూడ ఇప్పుడు లేకపోలేదు.

శుభలేఖ

రచయిత : బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు, ప్రచురణ : నవోదయ పబ్లిషర్స్, విజయవాడ—2. వెల : రు. 1. పుటలు : 88.

ఇతివృత్తంలో రచయిత 'పీఠికలో సూచించిన క్రొత్తదనం ఎంత వెదికినా ఏమీ కనిపించటంలేదు యీ పాడు రంగాల నాటకంలో. కమల అనే అమ్మాయిని పెళ్లిచేసుకునే ఉద్దేశంతో వచ్చిన ముగ్గురు యువకుల్లో, యిద్దరు చెడ్డవాళ్లని నిరూపణ కావటంతో మూడోవాడు ఆమెకు వరుడు కానటం కథ. ఇందులోని హాస్యం కాలేజీ కుర్రవాళ్ల హాస్యం. అంతకుమించిన స్థాయి దానికి లేదు. ఉదాహరణకు— మార్కండేయుల్ని 'మిస్టర్ మార్క్స్' అని పిలవటం. "హత్య చేసే మనిషిలా లేడే!" "హత్య చేసినట్టు మొహంమీద రాసి ఉంటుందా?" అంటే, "హత్య కాకపోతే ఆత్మహత్య" అనటం 'విట్టు' క్రింద లెక్క! ఇందులో రాజారావు పాత్ర గిరీశానికి అనుకరణ—"అవును వెళ్తా నంకుల్ వెళ్తాను. నాకీ దేశమంటే మొహం మొత్తింది. అందుకే అమెరికా వెళ్తాను. "ఇట్‌యీజ్ ది లాండ్ ఆఫ్ ది ఫ్రీ అండ్ ది హోం ఆఫ్ ది బ్రేవ్ అన్నాడు గదూ ఎఫ్. యస్. కీ అనే పొయట్." ఈ ధోరణిలో మాట్లాడే రాజారావు చివరకు ఒక యాయవారపు బ్రాహ్మణుడి కూతుర్ని, విధవా వివాహం, అందరి బలవంతం మీదా, చేసుకోవలసి వస్తుంది. కాలక్షేపానికి ప్రదర్శించుకోదగ్గ నాటకం.

మీరీ బాల

నవల— రచయిత : రజనీకాంత బర్దలై. అనువాదకుడు : భారతుల మార్కండేయ శర్మ., ప్రచురణ : సాహిత్య అకాడెమీ, న్యూఢిల్లీ. సోల్ డిస్ట్రిబ్యూటర్స్ : ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, సికింద్రాబాద్. వెల : రు. 2.50. పుటలు : 107.

అసామీ భాషలో రజనీకాంత బర్దలై వ్రాసిన "మీరీ జియరీ" అను నవలకు ఆంధ్రానువాదము. అసాములో బ్రహ్మపుత్రకు ఉపనది అయిన సోవనశిరి (సువర్ణశ్రీ) ప్రాంతంలో నివసించే ఆదిమజాతి వారిలో 'మీరీ' తెగ ఒకటి. ఆ తెగకు చెందిన పానేయూ— జంకీ' అను యువతీ— యువకుల ప్రణయగాథ నవలలో ఇతివృత్తము. మీరీజనుల ఆచార వ్యవహారాలను, పండుగ పబ్బాలను, ఆట పాటలను విపులంగా వర్ణిస్తూ, వారి వ్యక్తిగతమైన గుణ గణాలను హృదయంగమంగా చిత్రించే ఈ కల్పనా కథను ప్రభుత్వోద్యోగి అయిన రజనీకాంతుడు 1895లో తన ప్రథమ ప్రయత్నంగా అసామీ భాషలో రచించాడు. ఈ నవలలో సర్‌వాల్టర్ స్కాట్ రచనా ధోరణి కనిపిస్తుంది. విషాదాంతమైన ఈ ప్రేమగాథ రోమియో— జూలియట్‌ల కథను జ్ఞప్తికి తెస్తుంది. 'మీరీలు కడు పట్టుదల కలవారనియు, ఏ ఒక్కడును పట్టుదల నుండి దిగి రాగలడన్న మాట ఉదాహరణమునకైనను ఉండబోదనియును. . . . ఈ పట్టుదల వారికొక పుణ్య ప్రతాపము" మీరీల ఈ ఒక్క గుణం వారి జీవితాల్లో మంచికీ చెడ్డకీ ఎలా కారణ మవుతుందో నిరూపించే ఈ నవల మానవ ప్రకృతికి ఒక చక్కని వ్యాఖ్య అని చెప్పాలి.

ఎటొచ్చీ తెలుగులో అనువాదం చేసిన తీరు, ముఖ్యంగా తెలుగు వాక్య రచన, ఏమీ సంతృప్తికరంగా లేదు. ఉదాహరణకు "ఏలయా, సరళ ప్రాణములతో నీవు నీ హృదయమునకు ఇట్టి దుర్గతిని కొనితెచ్చి పెట్టుకొనుట ఎందు కొరకు? నీ నోట వచ్చిన ఈ ఒక్క మాట ఎవరెకో ఇంకొక వ్యక్తికి ఎటువంటి మర్మభేది దుఃఖమును కలిగించుచున్నదో— మరి కలిగింప గలదో— ఇంత మాత్రము గూడ ఎరుగలేవా?"

"కచుని అత్తవారింటిలోని మనుగుడుపుల విషయము అతని కొరకు ఎంత సుఖకరమై ధృవపడి ఉన్నదో ? ఏర్పడగలదో ? వారికి తెలియకేమి ?". . . ఎక్కడో కొన్ని చోట్ల కాదు, సర్వత్ర వాక్యాలిట్లానే ఉన్నాయి. చదువుకోవటానికి పోయినా, కనీసం సాఫీగా లేదు ఈ అనువాదం. అకాడెమీ వారి పర్యవేక్షణ ఎంతెంత మాత్రంగా ఉంటుందో దీనివల్ల అర్థమవుతుంది.

అదృష్టహీనులు

నవల— రచయిత : కొవ్వే జోగయ్య, ప్రచురణ : గ్రంథకర్త : ప్రకాశరావుపేట, విశాఖపట్నం—2. పుటలు : 100.

'ఓ భగవంతుడా ! పసిపిల్లలు సరదా కోసమై తూనీగల్ని ముండ్లు గుచ్చి ఎగురవేసినట్లు మానవులం మమ్మల్నెందుకిలా బాధిస్తావ్ ?" అనే వాక్యాన్ని ముఖపత్రం మీద అచ్చు వేయించిన ఈ రచయిత థామస్ హార్డీని ఆదర్శంగా పెట్టుకుని నవల వ్రాసినట్లు తెలుస్తోంది. లక్ష్మి గోపీ అనే యువతీ యువకుల్ని అర్థం పర్థం లేని విధంగా కష్టాలకు గురి చెయ్యటం తప్ప రచయిత సాధించిన ప్రయోజన మేమీ కనిపించటం లేదు. సన్నివేశాలూ, పాత్రలూ— అంటే కోర్టు సీనులు, రోగవయ్య మీద చావులు, హత్యలు, అన్వేషణలు లాంటివి— నిత్యమూ తెలుగు సినిమాల్లో చూడలేక విసుగెత్తి పోతున్నవే, ఇందులోనూ ప్రవేశ పెట్టాడు రచయిత. అంతకంటె విశేషం లేదు.

అమృతకలశం

పురాణ కథలు : రచయిత : ఉషశ్రీ. ప్రచురణ : ఆంధ్ర విశ్వసాహితి, 208, బోయిగూడ, సికింద్రాబాదు. పుటలు : 144. మూల్యం : రు 2.25.

అమృతకలశం (క్షీర సాగర మథనం) విశ్వశాంతి (కుమార సంభవము), మేనక (విశ్వామిత్రుని తపోభంగం) దేవయాని (కచుడు అమృత సంజీవనిని సాధించటం) అను నాల్గు పురాణ కథలు ఈ పుస్తకంలో పునరుక్తం అయ్యాయి. శైలి కోసం శైలి అన్నట్లుగా ఒక క్రొత్త ధోరణిలో చెప్పాలనే రచయిత ఆ కాంక్షే ఇందులో వ్యక్త మవుతోంది. ఒక విధంగా ఈ పద్ధతి సినిమాలో కెమెరా, కథనడిపించే పద్ధతిని పోలి ఉంది. ఉదాహరణలు : "టపటప రెక్కలార్చిన మామిడి గుబురులోని పావురం. రెపరెపలాడి ఎగిరినది వేరొక పావురం. గుసగుసలాడినాడు విశ్వామిత్రుడు. మేనక రుసరుస లాడినది. నవ్వినవి శకుంత సంతతులు, కిలకిల. దివ్యవ నందన వన వీధుల కెగిసే మేనక నొకకంట— విచిత్రంగా రోదించే పసి పాప నొక కంట చూచే విశ్వామిత్రుని కక్షంలోని దండం బిగిసింది". . . . "ఆషాఢ ప్రథమ దివసాంత వేళా వ్యాప్త పుష్కలావర్త కాంభోధరోద్భూత సౌదామనీ మాలా సదృశ దీప్త భ్రమణ మహావేగంతో కదలే కచుని పదములు శక్యాన ఆగినవి. ఆగిన కచునివైపు దేవయాని క్రీగన్ను దరహాసిత వదన కాంతితో కదిలింది. కదలిన దేవయాని కేల్దోయి అంజలి ఘటించింది. అంజలి ఘటించిన దేవయాని ఆశించినట్లు ఆశీర్వదించలేదు ఆచార్య సూనుడు. ఆచార్య సూనుని నిర్లిప్తత దేవయాని గుండెలో చురుక్కున గుచ్చుకున్నది.." అను ప్రాసలూ, ముక్తపద గ్రస్తాలూ విరివిగా వాడబడినవి. ఆకర్షణీయమైన ప్రయోగం.

బాలగీతి

గీతాలు—రచయిత : చలసాని హనుమంతరావు బరంపేట, నర్సారావుపేట.

ఇవి చిన్న పిల్లల గీతాలు. చాలవరకు స్వతంత్ర రచనలు "బాల కృష్ణు"ని గూర్చి వ్రాసిన గీతాల్లో పదహారు వ్రజ భాషా కవి సూరదాసు రచనలకు సరళమైన అనువాదాలు. పిల్లలు చదివేందుకు అనువుగా పెద్ద అచ్చులో చక్కగా ఉంది ముద్రణ.

రాగమయి

గీతాలు. రచయిత:—మురళీ ప్రసాద్, ప్రచురణ జాబిల్లి సీరియల్స్, గ్రీవ్స్‌పేట, చిత్తూరు. వెల: రు. 1.

మాత్రా ఛందస్సులో వివిధ శీర్షికల క్రింద వ్రాయబడిన ప్రేమ కవిత్వం ఇది. పులకరింత, కోన, జవరాలి బాగు, నెలరాజపీఠం, వగలి కలిమి, నిరీక్ష, తన్మయత, మదనసీమ, మొదలైన శీర్షికల క్రింద ప్రేమ కలాపం సాగిన తీరు, రహస్య సమాగమాలు సూచిత మయ్యాయి. తర్వాత అంతరాయం, గుడ్డిలోకం, నైరాశ్యం, పయనం వంటి శీర్షికల క్రింద కుల భేదం కారణంగా ప్రేయసికి వేరొక వరుని నిశ్చయింప బడటం, ఆమె పెళ్ళై అత్తవారింటికి వెళ్ళటం జరిగినట్లు తెలుస్తోంది. పోతే, ఈ ప్రేమికుడు చల్లగా, చప్పగా "మరచిపో నా సఖీ తెరచాటు కథలెల్ల, తార పోయిరా సుఖముగా పూబోడి నీవు, గతము మరచుట మంచిది....." అని సలహాయిస్తూ గుడ్‌బై చెప్పటమూ ఇందులో వ్యక్తమైన కొత్త నీతి! పైగా సిగ్గు లేకుండా "పసిపాప హస్తాన పసియింప నిను జూచి మనసార సుఖియింతు" అని కూడా అంటాడు. ప్రేమను గూర్చి పలకటంలో "నే లేని నీ బ్రతుకు ఇల చీక గారె" అంటాడే గాని 'నీవు లేని నా బ్రతుకు చీకటి' అని చస్తే అనడు! భావ కవిత్వంతో ప్రారంభమైన 'ప్రేమ' సినిమాల్లోకి దిగి ప్రస్తుతం ఏ గతిలో ఉందో స్పష్టంగా తెలుపుతోంది ఈ పుస్తకం—దీనికి ఇంకో విలువంటూ ఏదీ లేకపోయినా!

పేదరైతు

నాటకం. రచయిత: వంగూరి వెంకట్రామయ్య, సిద్ధాంతం, ప. గో. జిల్లా. వెల: రు. 1.

మద్య నిషేధం చట్ట రీత్యా అమలులో ఉన్నప్పటికీ దొంగ సారా (అనధికారికా సారా) తయారవుతూ ఉండటం సాం

మంది తాగుతూ ఉండటం అందరికీ తెలిసిన విషయమే. గ్రామాల్లో రైతుల కూలీల జీవితాలమీద ఈ పరిస్థితి ప్రభావం ఎలా ఉంటున్నదో చిత్రిస్తున్న తొమ్మిది దృశ్యాల నాటకం ఇది. ప్రభుత్వ యంత్రాంగం న్యాయం జరుపుతుందనే నమ్మకం, శాసనాలమీద ఉండవలసిన గౌరవం, సంఘ వ్యవస్థను శాంతియుతంగా కృషి ద్వారా సుసంఘటితం చేసికోవచ్చుననే ఆశాభావం—వీటిని ప్రజల మనస్సుల్లోనుం పడలించి వేస్తోంది. మద్య నిషేధానికి ప్రస్తుత పరిస్థితి రచయిత నకు గాంధిగారి పట్ల గల భక్తి విశ్వాసాలను గూర్చి 'విజ్ఞప్తి'లో చెప్పుకున్నారు. కాని మద్య నిషేధం సంస్కరణోద్యమంనుంచీ చట్టం కావటంతో సత్ఫలితాలకు బదులు ఏ విధంగా దుష్ఫలితాన్ని కలిగిస్తోందో ఆ సత్యాన్ని గుర్తించి, దాన్ని నాటకం ద్వారా బహిరంగంగా చాటి చెప్పటానికి వెనుదీయని వీరి నిజాయితీ మెచ్చుకోదగింది. నాటకంలోని పాత్రలు ఏడుమంది. స్త్రీ పాత్రలేదు. సులువుగా ప్రదర్శించుకోవచ్చు

పోస్టుమన్ చేసిన తమాషా...

కథలు. రచయిత వానమూర్తి. ప్రచురణ: తెలుగు వెలుగు ప్రచురణ, అమలాపురం, వెల: రు. 2.

ఇందులో అయిదు కథ లున్నాయి. కథలన్నీ పూర్వం వేరు వేరు పత్రికల్లో ప్రచురితమైనవే. మధ్య తరగతి వాళ్ళను గురించిన ఈ కథల్లో సన్నివేశానికే ఎక్కువ ప్రాధాన్యం. కథ చెప్పటంలో రచయిత చూపిన నేర్పూ, అక్కడక్కడ సహజమైన చక్కని హాస్యం. ఒక విధంగా ముని మాణిక్యం కథల్ని జ్ఞాపకం చేస్తున్నవి. "ఇందులోని కథలు కాలక్షేపం కథలే..... మనో విశ్లేషణా, విశిష్ట పాత్ర చిత్రణా కానరాక పోవచ్చు" అని రచయితే చెప్పుకున్నా మనస్తత్వం చిత్రించిన కథలూ లేకపోలేదు. 'ఐకమత్యం' కథలో వృద్ధ దంపతుల మనస్తత్వం, 'అన్వేషణ' కథలో పిల్లలు కలగాలని తాపత్రయపడే భార్యాభర్తల మనస్తత్వం చక్కగా విశ్లేషింప బడటమేకాదు, ఆ కథల ముగింపుల్లో స్ఫురించే వ్యంగ్యం కూడా ఉత్తమంగా ఉంది.

రణభేరి

గేయ సంపుటి. వెల్యం : 0.25 న. పై.

దేశరక్షణ కృషికి దోహదంగా, ప్రజల్లో ఉత్తేజం కలిగించటానికి తయారైన గేయాల సంపుటి ఇది. వీటిలో కొన్నింటిని దినదినమూ ఆకాశవాణి ప్రసారం చేస్తున్నది. గేయాలు చాలమంది ప్రసిద్ధులైన కవులచేతనే వ్రాయించారు—దేవులపల్లి, రాయప్రోలు, జాషువా, కరుణశ్రీ, కొనకళ్ల, ఇంద్రకంటి, రజనీకాంతరావు, తదితరుల గేయాలు ఇందులో కూర్చబడినవి. గేయాలు అన్నీ ఉత్తమ కవిత్వపు స్థాయిని అందుకోకపోవటంలో ఆశ్చర్యమేమీ లేదు. "పాడవే సోదరీ వేడివేడి పదాలు .... కొట్టరా సోదరా గట్టిగా రణభేరి" లాంటి పట్టుల్లో కవియొక్క ముసలితనం బయటపడుతూ జాలి కలిగిస్తోంది. పాపం, వయసుమళ్లిన వాళ్ళను రిటైర్ కానివ్వక వేడివేడి కవిత్వం వ్రాయమని బలవంత పెట్టడం ఏం న్యాయం ?

"ఎగుభుజమ్ముల హిమాలయ మియ్యదే లేచి
ఇక్ష్వాకు కుల తిలకు భీకరాకృతి దాల్చి
శత్రువుం నిశ్శేష మొనరింప సమకట్టి
రాముబాణము బట్టు—తిరుగులేదిక మనకు ...."

ఇటువంటి చక్కని కవిత్వం కొన్ని గేయాల్లో లేక పోలేదు. ఒకే విషయాన్ని గూర్చి వ్రాసిన గేయాలైనా, ఒక్కొక్క కవి వయస్సుకూ, మనస్తత్వానికీ అనుగుణంగా యీ రచనలు రూపొందిన తీరు గమనింపదగ్గ విషయం ! "చావు గెలుపుల మధ్య మన కొక సంధి మార్గము లేదురా!" అంటూ కర్తవ్యాన్ని నిష్కర్షగా నిర్వచించేవారూ ఉన్నారు. "కాగల కార్యం మనకై గంధర్వులె తీర్చాలి" అని చల్లగా జార్చేవారూ ఉన్నారు.

చైనా ద్రోహం, వీరభారత్

రచయిత : బుర్రకథలు—ప్రచురణ : లక్ష్మీకాంత మోహన్, హరిగోపాలకృష్ణమూర్తి.

ఈ బుర్రకథలు చైనావారి దురాక్రమణకు సంబంధించిన కథలు.

"చైనా ద్రోహం" లో అమర్‌సింగ్ అనే వీరుడి దేశభక్తి, త్యాగం అభివర్ణింపబడ్డాయి. "వీరభారత్" దేశ చరిత్రనూ, స్వాతంత్ర్య సమరాన్నీ జ్ఞప్తికి తెస్తూ కర్తవ్యాన్ని ప్రబోధిస్తుంది. ఇందులో చైనా విద్రోహాని సద్యో ఫలితంగా దేశంలో ప్రస్ఫుటమైన ఉజ్జ్వల సమైక్యతా, దేశభక్తి, వీరోత్సాహమూ చిత్రింపబడ్డాయి. "కనువిప్పు" దేశంయొక్క ఆర్థిక, సాంఘి పరిస్థితిని వర్ణిస్తూ, చైనాతో మనకు గల వివాదాన్ని గూర్చి సాకల్యంగా వివరించి

ఉపయోగకరమైన
సరిక్రొత్త గ్రంథములు

వ్యవసాయము – ఫిషరి – కోళ్ళ పెంపకం – అడవులు – తోట పని – యింజనీరింగ్ – వైద్యము – వివిధ సాంకేతిక విషయములపై గ్రంథములు గలవు కేటలాగు ఉచితము.

ఇంగ్లీషులో వ్రాయండి :

N. K. PAUL & SONS,
P. B. No. 12202, Calcutta—5.

చెబుతుంది. ఈ కథలు ప్రభుత్వం చేతిలో అవసరమైన చక్కని సాధనాలు అనటంలో సందేహంలేదు.

అగ్గిగుండెలు....

రచన : చిల్లర భావనారాయణ , సరిహద్దుసమరం : గిద్దలూరు గోపాలరావు, త్యాగభూమి—కాంక్షశ్రీ. మూల్యం : రూ. 1.

భావనారాయణగారి "అగ్గిగుండెలు" చక్కని నాటిక. హిమాలయ సరిహద్దు ప్రాంతంలో మన సైనికులు ఏ పరిస్థితుల్లో ఎన్ని విధాలుగా శత్రువు నెదుర్కొని పోరాటం నడుపవలసి ఉన్నదీ వాస్తవికంగా, చక్కగా చిత్రించే నాటిక యిది. బౌద్ధభిక్షువుల వేషంలోనో, భారతీయ సైనిక వేషంలోనో, సరిహద్దు ప్రజల్లో అపోహలు కల్పించటం మొదలు కొని విషప్రయోగం చేసేదాకా, చైనీయుల యుద్ధతంత్రం, మాయోపాయాలు ఎలా ఉంటాయో వివరిస్తూనే, మానవత్వపు విలువలు అంటే ఏమిటో సిపాయి, గంగి పాత్రల ద్వారా చాలా సమర్థంగా నిరూపించటం జరిగింది. అతిశయోక్తికి తావివ్వకుండా నిగ్రహంతో పరిస్థితిని, వ్యక్తులను చిత్రించాడు రచయిత. ఈ పోరాటం కేవలం రెండు దేశాల మధ్య, ఏదో భూభాగం కోసం కాదు—మానవత్వపు విలువల అస్తిత్వాన్ని బుజువుపరచేందుకు. "యుగయుగాలుగా తపస్సమాధిలో మునిగిన మహర్షి" వంటి హిమాలయం మేలుకోవటం "భారత ప్రజా మనోబలం కదలటం" అందుకే ! అంటూ నొక్కి చెప్పాడు రచయిత. నాటకంలో కథానాయకుడు సిపాయి, నాయిక గంగి. ఈ యిద్దరిమధ్యా మానవత్వమూ, మంచితనమూ ఏర్పరచిన బంధం తప్ప మరే అనుబంధమూ లేదు. నాటకాంతం సిపాయి చైనీయుల మోసానికి బలి కావటం— ఆ దృశ్యాన్ని కన్నులారా చూచిన గంగి "మా గుండెల్లో అగ్గి రేగింది ! ఇవి అగ్గి గుండెలు, అగ్గి సిమ్ముతున్నాయి—అగ్గిగుండెలు !" అంటూ కాళీమాత సమక్షంలో సిపాయి రక్తంతో నొసట తిలకం దిద్దుకుని కర్తవ్యోన్ముఖురాలు కావటం—చక్కని ఔచిత్య పోషణే కాదు—చైనా భారతదేశానికి చేసిన మోసానికి ఒక వ్యక్తిగతమైన స్ఫూర్తి కలిగిస్తూ, ప్రేక్షకుల హృదయాల్లో ఆరని అగ్నిశిఖల వెలిగించే దివిటీగా ఉంది.

"సరిహద్దు సమరం" నాటికలో యిద్దరు రైతుల పొలాల సరిహద్దు తగాదా ద్వారా చైనా భారతదేశాల మధ్య వచ్చిన తగాదాకు అన్వయం కుదిర్చి వివరించే యత్నం జరిగింది. కాని, సాఫల్యం పూర్తిగా సిద్ధించిందని చెప్పటానికి వీల్లేదు. "త్యాగభూమి" నాటికలో కర్తవ్యాన్ని గూర్చిన వాదోపవాదాలూ, పర్యవసానం ముఖ్యం. సాధారణంగా ప్రజల్లో ఎటువంటి అభిప్రాయాలు ఉంటాయో వాటిని తీసుకొని విమర్శించి, నిగ్గుతేల్చి, కర్తవ్యప్రబోధం చేస్తుందీ నాటిక. సాహిత్యపు విలువల దృష్ట్యా యీ రెండు నాటికలూ మొదటి నాటిక శ్రేణిలో చేరవు. కాని, ప్రచారానికీ, ప్రబోధానికీ బాగా ఉపయుక్తమనటానికి అభ్యంతరము లేదు.

ఆఫీరి, చైనా ద్రోహం, వీరభరత్, అగ్గిగుండెలు ప్రచురించినది — సమాచార పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ ప్రభుత్వం, హైదరాబాదు.

—ఆర్. ఎస్.

బాలల వివేకానందుడు

రచయిత : కరణం రంగనాధరావు. బెంగాలీ భాషలో శ్రీనిరామయానందస్వామి రచియించిన దానికి అనువాదము. ఇది శ్రీ వివేకానందస్వామి శతతమ జయంతి ప్రచురణము. శ్రీ వివేకానంద జీవితము బాలబాలికలకు పఠనీయమగు సులభ శైలిలో వ్రాయబడినది. పుటలు : 56. వెల : 50 నయాపైసలు. ప్రతులకు : శ్రీ రామకృష్ణ మఠము, మద్రాసు.

గీతోపదేశము

గ్రంథకర్త : ధనకుధరం వరదాచార్యులు. ఇందు, భగవద్గీతలోని పదునెనిమిది అధ్యాయములలోను గల ముఖ్య విషయములు అధ్యాయక్రమమున సరళ వచన శైలిలో ననువదింప బడినవి. చిన్న సైజు 48 పుటలు. గ్రంథము వెల: 10 నయాపైసలు. తపాలా బిళ్లలు పంపుచు యీ క్రింది చిరునామాకు వ్రాయవలెను.

ధనకుధరం వరదాచార్యులు, ఎడిటర్, శ్రీ రామానుజ కీర్తి కౌముది, లక్ష్మీనారాయణపురము, గుంటూరు—4.

లేఖలు

భేరీయోగము

భారతి సంపాదకులకు:

ఆర్యా !

1963 డిసెంబరు నెల భారతి 90 పుటలో శ్రీ కవితా కామేశ్వరశర్మగారు భేరీయోగమును గురించి సందేహముగా నున్న శ్లోకమును ప్రచురించినారు. జనవరినెల భారతిలో భేరియోగ విషయమై బ్రహ్మశ్రీ పిడపర్తి శేషాచల శాస్త్రి గారు వ్రాసిన ప్రత్యుత్తరములోని సంగతులను తెలుపుచూ తమ సందేహము తీరినట్లు వ్రాసియున్నారు. శ్రీ సి. హెచ్. వీరభద్రరావుగారి లేఖలో బృహత్పరాశరహోరలోని శ్లోకము నుదాహరించి భేరీయోగము ఇంకొక విధముగ నుండునని వ్రాయబడినది.

బ్రహ్మశ్రీ నాదెళ్ల పురుషోత్తమ కవిగారు జాతక దర్పణము (78 పుట) లో ఈ శ్లోకమునకు "లగ్నేశుడు ధనరాశి నుండి పరమోచ్చాంశ నందగా 10 స్వామి చూచిన భేరీయోగ మగును" అను భావమును వ్రాసియున్నారు. ఈ శ్లోకమున కర్థ మీవిధముగనే గ్రహించవలసి యున్నది. శ్లోకము తప్పుకాదు. ఇక్కడ పరమోచ్చస్థ గ్రహమనగా శుభవర్గములను బొందిన బలీయమైన గ్రహమని భావించ వలయును. రాజయోగము గ్రహబలముమీద ఆధారపడియున్న దనుట నిస్పష్టము. రాశి, రాశ్యాధిపతి, భావ కారకుల బలము ననుసరించి యోగము చెప్పవలసి యున్నది. ఇందులకు ప్రమాణములు :—

'నాథకారక భావానాం బలాబల వశాత్తథా'
(రత్నపంచకము)

'భవనాధిపై స్వమస్తం జాతకవిహితం విచింతయే న్మతిమాన్,
ఏ భిర్వినానశక్యం పదమపిగన్తుం మహా శాస్త్రే.'
(సారావళి)

భేరీయోగమును వేరొక రీతిగ వివరించుచు శ్రీకృష్ణ మిశ్రీయ దశాభుక్తి నిర్ణయము (దశమాధ్యాయము)న నిట్టి శ్లోకమే యున్నది. దాని నిట నుదాహరించు చున్నాను.

'లాభేశః పరమోచ్చస్థే ధనరాశి సమన్వితే,
రాశినాథేన సంయుక్తే భేరీయోగ ఇతీరితః.

[illegible] కైనను, లాభాధిపతి లగ్నా ద్ద్వితీయ మున పరమోచ్చను పొందుట సంభవించదుగదా ? కనుక లాభాధిపతి పరమోచ్చ స్థితులను పొంది ధనరాశియందు రాశి నాథునితో కలిసి యున్నప్పుడు భేరీయోగ మగునని అన్వయించుకొనవలయును. కేరళ సూత్రభాష్యమున నిదే విధ ముగ వ్యాఖ్యానించబడినది. ఇట్టి సమాన ప్రయోగములు గల శ్లోకము లనేకముగ శంభుహోరా ప్రకాశిక, భృగు సంహిత యోగావళీ ఖండములలో నున్నవి.

తమిళ భాషలో నున్న జాతక చింతామణిలో 2125 నుంచి 2131 వరకు గల వృత్తములలో భేరీయోగము చాలా రకములుగా నుండునని విశదీకరించబడినది. మణికంఠ కేరళమున భేరీయోగ మింకొక పద్ధతిగ నున్నది. అనుభవ సిద్ధులగు మహనీయుల సిద్ధాంతముల ననుసరించి ఒకే పేరుగల యోగము పెక్కు విధములుగ నుండునని విశ్వ సించవలసి యున్నది.

ధేనువకొండ భానుమూర్తి పండితారాధ్య.
మల్లాయపాలెం.

ఆర్యా,

శ్లో. స్వాంత్యోదయా స్తభవనేషు వియచ్చరేషు
కర్మాధిపే బలయుతే యదిభేరియోగః
కేంద్రం గతే సురగురోః సితలగ్న వారౌ
భాగ్యేశ్వరే బలయుతేతు, తదైవ వాచ్యం.

తా. లగ్న ద్వాదశ సప్తమ స్థానములయందు గ్రహ ములు ఉండగా కర్మాధిపతి బలవంతుడై యుండునేని భేరీ యోగమని తెలియవలయును. మరియు శుక్రుడు, లగ్నాధిపతి యును బృహస్పతికి కేంద్రమందు ఉండగా భాగ్యాధిపతి బల వంతుడై యుండినపుడు కూడ భేరీయోగం కల్గును.

పై ప్రకారం కల్గినప్పుడే భేరీయోగం పట్టును. గవి డిశంబరు సంచికలో యిచ్చిన అభిప్రాయం కేవలం తప్పు కాగలదు. జ్యోతిష శాస్త్రరీత్యా ఆ విధానం ఇంతవరకూ లేదు. శతయోగ మంజరిలో భేరీయోగం పత్రిక మాదిరిగానే గలదు. నా తాలూకు అభిప్రాయం జాతక పారిజాతం రీత్యా యిచ్చితిని.

షరా : లగ్నాధిపతి తృతీయ స్థానమందు ఉచ్ఛపట్టి మిగతా ప్రకారం గ్రహసంపత్తి యుండిన బాగుగా యుండును, గాన ఇంతవరకూ ఏ గ్రంథములోను పై ప్రకారం వ్రాసి యుండలేదు గవున భారతిలో యిచ్చిన అభిప్రాయం తప్పు భావమని పాఠకులు గ్రహించ గోర్తాను.

రాపల్లి సుబ్రహ్మణ్యశర్మ,
యలమంచిలి.

భేరీయోగ చర్చ

ఆర్యా !

1963 డిసెంబర్ భారతిలో పై యంశమును గూర్చి శ్రీ అవనిగడ్డ కామేశ్వర శర్మగారు వ్రాసిన వాక్యము లను కుతూహలముతోను, 1964 జనవరి భారతిలో, శ్రీ పాడగట్లపల్లె పిడపర్తి శేషాచల శాస్త్రి వారును, కదిరి, సి. హెచ్. వీరభద్రరావుగారును వ్రాసిన సమన్వయములను [illegible] ఔత్సుక్యముతో పరిశీలించితిని.

మొదటి వారు భేరీయోగ శ్లోకము యథాతథముగా నుల్లంఖించినట్లున్నది. కాని శ్లోక కర్త పేరుగాని ఫలశ్రుతి గాని వివరింప లేదు. కానీ కథ పెంచి వ్రాయుటకు నవకాశము తక్కువగా నున్నది.

శ్రీ శాస్త్రులవారు శ్లోక సమన్వయమును దూరాన్వయ ముతో నొనర్పగా, శ్రీ కామేశ్వర శర్మగారు కొంత తృప్తి వెల డించిరి.

శ్రీ రావుగారు బృహత్పారాశర హోరలోని భేరీ యోగ భేదమును వ్రాసిరి. ఇంత వఱకు చర్చ ప్రతి చర్చలు చక్కగా సాగినవి. కాని, శ్రీ వీరభద్రరావుగారు పై శ్లోకము నందుఁ బొందు పరచిన యభిప్రాయ మసంభవ మనిరి. ఇట్లను టతగునా యనిపించు చున్నది.

'స్థితస్య గతిశ్చింతనీయా' యని పూర్వోక్తి. పూర్వా పర సందర్భములఁ నా మూలాగ్రముగఁ బరిశీలించి యొక యంశము యొక్క సంభవాసంభవములను నిర్ణయించుట మంచిదనుటలో నభిప్రాయ భేదమున కవకాశ ముండదను కొందును.

శ్లో. లగ్నేశే పరమోచ్చస్థే, ధనరాశి సమన్వితే, రాజ్య నాథేన సందృష్టే, భేరీ యోగ ముశంతిహి— ఇందుకు కష్టపడి వ్యవధానముగా సమన్వయింప వలసిన దేమియుఁ గనఁబడదు. శ్లోకములో పాద పూరణమునకై యుటంకించిన 'హి, తప్ప నిరర్థక పదము లేదు.

ఒకే యొక యోగమిది. లగ్నాధిపతి పరమోచ్చ భాగంలో నుండుట, ధనరాశిలో స్పష్టముగ నుండుట, దశమాధిపతి దృష్టిని గలిగి యుండుట అనునవి కాదను. గలిగిననే 'భేరీ యోగము.

ఇందు, లగ్నము, రాశి, యను పదములు సాభిప్రాయ ములు. మొదటిది సూక్ష్మము. రెండవది స్థూలము లగ్నము స్థూలము కాన, లగ్న నిర్ణయముపై, భావస్ఫుట మాధారపడి యుండును. ముఖ్యముగా దశమ భావము నిర్ణయమై లక్కిన భావములు స్పష్టములగును. కాఁగా లగ్నరాశియందు పది యవ రాశియే రాజ్యభావము తప్పక కావలసిన యక్కఱ యుండదు. నవమ రాశిలో రాజ్యభావబిందువు పడి ఆధిపత్యము మారిపోవును. 'రాఫెల్స్, మహాశయుని భావ నిర్ణయ పథకము ననుసరించు వారి కీయంశము స్పష్టమగును. 'రాఫెల్స్, పథక మనుసరణీయమా కాదా యనునది ముక్కాకలు తేరిన సిద్ధాంత లకు సంబంధించిన యంశము.

రాఫెల్స్, పథకము ననుసరించి చూచినచో 'భేరీ యోగము' సంభవించును. ఇది యొక కన్యా రాశిలోనే, ఆగస్టు, సెప్టెంబర్ నెలలలోనే 42 అక్షాంశల ప్రాంతమున సంభ వించుట కవకాశమున్నది. కన్యారాశిలో 1వ భాగ లగ్న మైనచో వృషభ రాశిలో 25.30 భాగ దశమము అగును. అపుడు లగ్నాధిపత్యము బుధునికి వచ్చును. భావస్ఫుటము చేసినచో 15 భాగ కన్యలో ధనభావమగును. ధనరాశి ధన భావమునకు సంబంధించినదే కదా !

1948 ఆగస్టు 25వ తేదిని ఈ భేరీ యోగ ము పై అక్షాంశ ప్రాంతమున సంభవించు చున్నది. భాగ్యాధి పతి శుక్రుఁడు కర్కాటక రాశిలో నుండి కష్టాల పరమోచ్చలో నున్న బుధుని తృతీయార్థకోణ దృష్టితో చూచుచున్నాఁడు. కాన భేరీ యోగము సిద్ధించుట కవకాశమున్నది. సాయన పద్ధతితో నీ యోగ సమన్వయ మగును. సాయన పద్ధతి యనురణీయమా కాదా ? యనునది వేరు మాట.

విద్వాన్ టి. రంగాచార్యులు
ధర్మవరము

(ఈ చర్చకు ఇంతటితో స్వస్తి — భా. సం.)

ఫీలీస్ అంటే

ఆర్యా,

జనవరి 1964 భారతిలో శ్రీ బుచ్చిబాబు 'అల్డస్ హక్స్లీ' వ్యాసంలో 'బ్రేవ్ న్యూ వరల్డ్' ని గురించి రాస్తూ "ఇంద్రియ సౌఖ్యం కోసం కావల్సినప్పుడల్లా 'సోమా' బిళ్లలు తీసుకుంటారు. కులాసాగా గడపాలంటే 'ఫీలిస్' పుచ్చు గుంటారు" అని రాశారు.

ఫీలిస్ (Feelies) అంటే స్పర్శానుభూతిని కూడా కలి గించే సినిమాలు. ఆ మాట యీ క్రింది మాటల్లో స్పష్టంగా తెలుస్తూంది.

"The house lights went down; fiery letters stood out solid and as though self-supported in the darkness. THREE WEEKS IN A HELICOPTER. AN ALL-SUPER-SINGING. SYNTHETIC TALKING, COLOURED, STEREOSCOPIC FEELY. WITH SYNCHRONIZED SCENT-ORGAN ACCOMPANIMENT."

(BRAVE NEW WORLD-chapter eleven)

మరి శ్రీ బుచ్చిబాబుగారు "ఫీలిస్ పుచ్చుగుంటారు" అని ఎల్లాగ రాశారో ?

న. చ. రామానుజ ... ,
విశాఖపట్నం.

Printed & Published For Nageswara Rao Estates (Private) Ltd , by S. Radhakrishna at The AndhraPatrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1
Editor : S. Sambhu Prasad.